Telugu Classics - Popular Edition Series

శ్రీ

ఆంధ్రమహాభారతము

(శల్య పర్వము)

సంపాదకుడు

డాక్టర్. కేతవరపు వెంకట రామకోటిశాస్త్రి

ప్రచురణ

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి

కళాభవన్ - సైఫాబాద్ - హైదరాబాదు-4

C۴

Telugu Classics - Popular Edition Series

శ్రీ

ఆంధ్రమహాభారతము

(భీష్మ పర్వము)

సంపాదకులు

డాక్టర్. కేతవరపు వేంకట రామకోటిశాస్త్రి



ప్రచురణ

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి

కళాభవన్ – సైఫాబాద్ – హైదరాబాదు-4

నవంబరు 1971
ప్రతులు : 5000

★

వెల : రూ. 2.75
(రెండురూపాయల డెబ్బదియైదు పైసలు)

★

ముద్రణ :
మురళీ పవర్ ప్రెస్
కుత్బీగూడ, హైదరాబాదు-27.

తొలిపలుకు

ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రివర్యులు శ్రీ యం. ఆర్. అప్పారావుగారు చేసిన సూచన ననుసరించి ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి తెలుగుభాషలోని ప్రాచీన సాహిత్యము అందరికి అందుబాటులో నుండునట్లుగా ముద్రించి ప్రకటింపవలె నని నిశ్చయించినది. తెలుగుభాషలోని పూర్వగ్రంథ సముదాయము యీనాడు పాఠకునకు సక్రమముగా సరసమైన ధరకు లభ్యమగుటలేదు. ఈ లోటును తీర్చి ప్రాచీనగ్రంథసంచయమును విడివిడిగా ప్రకటించుటకు సాహిత్య అకాడమి ఒక ప్రణాళికను సిద్ధము చేసినది. ఈ ప్రణాళిక ప్రకారము యీ కార్యక్రమము మూడు తరగతులుగా విభజించబడినది. మొదటిది ప్రాచీన ప్రబంధాలప్రకటన; రెండవది మహాభారతము ప్రచురణ; మూడవది హరివంశము, భాస్కర రామాయణము, బసవపురాణము, భోజ రాజీయములను సంగ్రహించి ప్రకటించుట; ఈ ప్రణాళిక ప్రకారము ప్రచురింపబడు ప్రతి గ్రంథములో గ్రంథకర్తను గూర్చి, గ్రంథ ప్రాశస్త్యమును గూర్చి వివరించు సుమారు 40 పేజీల పీఠికను చేర్చవలెనని నిశ్చయించబడినది.

ఈ కార్యక్రమములో ప్రాచీన ప్రబంధాల ప్రకటనము పూర్తి యైనది. సంక్షిప్త గ్రంథ ప్రచురణ కార్యక్రమములో బసవపురాణ, భాస్కరరామాయణ, హరివంశ, భోజరాజీయములు ప్రచురింపబడినవి. ప్రస్తుతము ఆంధ్ర-మహాభారత ప్రకటనము చేపట్టబడినది. ప్రసిద్ధులైన విద్వాంసులచే మహాభారత సంపుటముల పరిష్కారము నిర్వహింపబడుచున్నది.

ఆంధ్ర మహాభారత సంపుటములలో ఆరవదైన భీష్మ పర్వమును పరిష్కరించి, పీఠిక వెలయించి మా కందజేసిన డాక్టర్ కేతవరపు వేంకట రామకోటిశాస్త్రిగారికి అకాడమి పక్షాన కృతజ్ఞతలు.

పైన పేర్కొనబడిన గ్రంథ సంపుటాల ద్రాతప్రతులను సిద్ధము చేసి ముద్రించుటకు అవసరమైన డబ్బును పూర్తిగా అకాడమికి యిచ్చుటకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వాగ్దానము గావించి అందులో చాలమట్టుకు డబ్బును విడుదలకూడ చేసినవి. అందుకు అకాడమి పక్షాన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ధన్యవాదాలు. సాధ్యమైనంత త్వరలో మహాభారత సంపుటముల నన్నింటిని సిద్ధము చేసి, ఆంధ్రపాఠకలోకానికి అందజేయుట జరుగగలదని విశ్వసించుచున్నాను.

హైదరాబాదు,
20–11–71.

దేవులపల్లి రామానుజరావు
కార్యదర్శి

విషయసూచిక

భీష్మపర్వము - ప్రథమాశ్వాసము

విషయము		పుట.
ఉపోద్ఘాతము		i
ధృతరాష్ట్రునికడకు వేదవ్యాసుండు వచ్చుట	6-2-1	1
సంజయుఁడు ధృతరాష్ట్రునకు భూపరిమాణంబు సెప్పుట	6-5-9	4
సంజయుఁడు ధృతరాష్ట్రునకు భారతవర్షంబునం గల విశేషంబులు సెప్పుట	6.10-1	8
ధృతరాష్ట్రుఁడు భీష్మమరణంబు విని విలపించుట	6-14-1	11
సంజయుఁడు ధృతరాష్ట్రునకు భారతయుద్ధంబు సెప్పఁ బూనుట	6-16-7	14
భీష్ముఁడు నిజయోధుల కెల్ల నుత్సాహంబుగాఁ దెగువసెప్పుట	6-17-7	19
పాండవయోధులు యుద్ధంబునకు వెడలుట		21
ధర్మజునకు నర్జునుఁ డుత్సాహంబు గలిగించుట	6-1-93	26
ధర్మరాజు పాదచారియై భీష్మునియొద్దకుఁ బోవుట	6-41-6	29
ధర్మరాజు గురుకృపశల్యులచేత యుద్ధమున కనుజ్ఞాతుండగుట	6-41-43	32
అర్జునుఁడు స్వజనసంహారంబునకు శంకించి మోహావిష్టుండగుట	6-23-30	36
శ్రీకృష్ణుఁ డర్జునునకుఁ దత్త్వజ్ఞానోపదేశంబు సేయుట	6-24-19	39
అర్జునుఁడు శ్రీకృష్ణునిఐశ్వర్యరూపంబు గనుంగొని స్తుతించుట	6-33.5	41
భీష్మునిప్రథమదివసయుద్ధము	6.42-1	45
భీష్ముఁడు దుర్యోధనప్రేరితుండై పాండవవీరుల నొప్పించుట	6.45-1	58

భీష్మపర్వము - ద్వితీయాశ్వాసము

ధర్మజుఁడు గోపాలదేవుపాలికిం జనుట	6-46-1	60
భీష్ముని ద్వితీయదివసయుద్ధక్రమము	6-47-1	63
అర్జునుఁడు భీష్మునిమీఁదికి రథంబు దోలించి విజృంభించుట	6-48-2	65
ధృష్టద్యుమ్న ద్రోణాచార్యులయుద్ధము	6-49-1	67
భీమసేనునిచేత భానుమంతుండు చచ్చుట	6-50-80	70
భీష్ముని తృతీయదివసయుద్ధము	6-52-1	75
దుర్యోధనుఁడు భీమునితో యుద్ధము సేసి మూర్ఛిల్లుట	6-54-15	78
అర్జునుఁడు శ్రీకృష్ణప్రేరితుఁడై భీష్మునిపైఁ గవియుట	6-55-10	83
శ్రీకృష్ణుఁడు చక్రంబు ధరించి భీష్మునిమీఁది కురుకుట	6-55-84	85
భీష్ముని చతుర్థదివసయుద్ధము	6-56-1	88
శల్యనందనుఁడు ధృష్టద్యుమ్ననితో యుద్ధంబుసేసి చచ్చుట	6-57-25	91
దుర్యోధనుఁడు భీముని మార్కొని మూర్ఛఁ బొందించుట	6-61-7	97
ఘటోత్కచుండు మాయాబలంబున గౌరవసేనపై విజృంభించుట	6-68-40	100
భీష్ముని పంచమదివసయుద్ధక్రమము	6-65-1	104
ద్రోణుండు దుర్యోధనప్రేరితుండై పాండవసైన్యంబుపైఁ గవియుట	6-65-21	108
అభిమన్యు లక్ష్మణకుమారులయుద్ధము	6-69-30	112
భీష్ముని షష్ఠదివస యుద్ధక్రమము	6-71-1	115
ధృష్టద్యుమ్నుఁడు భీమసేనునకుఁ దోడ్పడుట	6-73-31	119
ధృష్టద్యుమ్నుఁడు ద్రోణునితో యుద్ధము సేయుట	6-73-67	122

భీష్మపర్వము - తృతీయాశ్వాసము

భీష్మగాంధారేయుల సంవాదము	6-76-3	127
భీష్ముని సప్తమదివస యుద్ధక్రమము	6-77-11	128

ధృష్టద్యుమ్నునిచే దుర్యోధనుఁడు విరథుఁడై పోవుట	6-78-44	181
చేకితాన కృపాచార్య ద్వంద్వయుద్ధము	6-80-20	184
భీష్ముని యష్టమదివస యుద్ధక్రమము	6-83-1	139
సునాభుఁడు మొదలగు కురుక మారులు భీమునిచేఁజచ్చుట	6-84-12	140
అలంబుసునిచేత నిరావంతుఁడు మృతుం డగుట	6-86-48	144
ఘటోత్కచుఁడు ద్రోణాచార్యప్రభృతులతో యుద్ధంబు సేయుట	6-88-25	148
అర్జునుఁ డిరావంతునిచచ్చుట భీమునిచే విని దుఃఖించుట	6-92-1	152
భీష్ముని నవమదివసయుద్ధక్రమము	6-95-1	157
అలఁబుసుఁడు దుర్యోధనప్రేరితుఁడై యభిమన్యుపైఁ గవియుట	6-96-24	159
అర్జునుఁడు ద్రోణాచార్యులతో యుద్ధము సేయుట	6-98-4	162
దుర్యోధనుఁడు శకునిదుశ్శాసనుల భీష్మునకు సహాయముగాఁ బంపుట	6-101-52	170
ధర్మరాజు రహస్యప్రకారంబున భీష్మునియొద్దకుఁ బోవుట	6-103-50	175
భీష్ముని దశమదివసయుద్ధానుక్రమము	6-104-3	179
అర్జునుఁడు శిఖండికి బ్రోత్సాహంబు గలిగించి భీష్మునిపైఁ గవియించుట	6-104-51	181
ద్రోణాచార్య లశ్వత్థామను భీష్మునకు సహాయంబుగాఁ బంపుట	6-108-1	184
విరటుతమ్ముఁ డగు శతానీకుండు భీష్మునిచేఁ జచ్చుట	6-113-24	190
భీష్ముఁడు శరతల్పగతుఁ డగుట	6-114-80	194
కర్ణుఁడు భీష్మునియొద్దకుఁబోయి వినతుం డగుట	6-117-1	198

KSR01 B 215

ఉపోద్ఘాతము

వ్యాసభట్టారకుడు

శ్రీమన్నారాయణుడే వ్యాసభట్టారకుడుగా అవతరించెను. భగవంతుడు ధర్మసంస్థాపనార్థ మప్పుడప్పు డవతరించుట కద్దు. ధర్మ సంస్థాపనము కొరకే వ్యాసుడు మహాభారతమును రచించెను. ఇంత మహాభారతమును రచించుటచేతనే ఆయన భగవంతుడై యుండునను విశ్వాసము పరివ్యాప్తమైనది. అంత పరమాశ్చర్యకరమైన బుద్ధివైభవము భగవంతుడు తప్ప అన్యము కాదు. మహాభారతము పంచమవేదము. అనాదులైన ఋగ్యజుస్సామాథర్వణ వేదములు నాల్గును భగవన్ముఖ నిర్గతములు. అందువలన వ్యాసుడు భగవంతుడే కావలయును. కానిచో ఇట్లింతటి లోకహితనిష్ఠాపరు డగుట కాతని కేమిపట్టినది? ఆతని బుద్ధి ఆగమ విధాన నిధానము. యోగ సాంఖ్యము లతని మనస్సు నుండి సముదితములైనవి. ఆగమ విధానమంతయును యజ్ఞయాగాది కర్మ లక్షణము. యోగసాంఖ్యము లవి రెండు పృథగ్విషయములు కావు. ఒకటి జ్ఞానము యొక్క మొదలు. రెండవది దాని తుది. వ్యాసుడు కర్మజ్ఞానైక మూర్తి. భగవంతు డవతరించినప్పు డట్లే యుండును. ఆపనుల నిమిత్తమే భగవంతు డవతరించును. ధర్మ సంస్థాపన మనగా కర్మజ్ఞానములను సక్రమముచేసి నెలకొల్పుటయే. కర్మ జ్ఞానములకు ధర్మ రూపమున అద్వైతము సిద్ధించును. మరియు ధర్మ మనగా కర్మ. అద్వైతము జ్ఞానము. ధర్మాద్వైత స్థితి యనగా కర్మజ్ఞానముల యునికి. వ్యాసు డాయునికివాడు. మహాభారత మాయునికి కలది. లోకమును ద్వివిధానిష్ఠము—జ్ఞానయోగము నందును, కర్మ యోగమునందును. లోకమును వలెనే మహాభారతము. లోకము ననుసరించియే వ్యాసుడు. సమాజమువల్లనే లోకము. తానున్న మహా భారత సమాజమునందు వ్యాసభట్టారకుడు తన బాధ్యతను సంపూర్ణముగా నిర్వహించి చేతులు కడుగుకొనెను. భవ్య కవితావేశ మనగా నట్లు కడుగు

కొనుటయే. మౌసల పర్వము చూచినచో భగవదావేశము పర్యవసానము లక్షణము తెలియును. భవ్యకవితావేశము గల కవి సమాజమున కట్టు బాధ్యత వహించును. సమాజము కర్మజ్ఞానాత్మకము. వ్యాసుడు దానినే ప్రబోధించెను. మహాభారత మనగా అది.

మహాభారతము

ధర్మార్థకామమోక్షములు పురుషార్థములు. వీనిని సాధించిపెట్టుటకు మహాభారత మవతరించినది. వేదములు - స్మృతులు - పురాణములు-అన్నియును పురుషార్థ సిద్ధిని వివరించి చెప్పు తాత్పర్యము కలవియే. ఆయావిషయ నిరూపణములయం దవి ఎక్కడేని పరస్పరము విరోధింపవచ్చును. అట్టి చోట్ల ఆ విరోధమును పరిష్కరించుటకు తగిన ప్రామాణ్యబలము మహాభారతమున కున్నది. మనుస్మృతిమీద మేధాతిథి వ్యాఖ్య కలదు. ఆ వ్యాఖ్యానము చాల చోట్ల మహాభారత శ్లోకములను ప్రమాణముకొర కుద్ధరించి చూపినది. మనుస్మృతియందును మహాభారతమునందును కొన్ని వందల శ్లోకములు కొద్దిగనో, గొప్పగనో సమానముగా నున్నవి.[1] మరియు తంత్ర వార్తికమునందు కుమారిలభట్టును, న్యాయవార్తికమునందు ఉద్యోతకారుడును, మహాభారతమునుండి శ్లోకముల నుదాహరించియే విశేషవ్యాఖ్య చేసిరి. పతంజలి యోగభాష్యమునందుకూడ మహాభారత వాక్యములు ప్రమాణములుగా ఉదాహరింపబడినవి.[2] శ్రీమచ్ఛంకర భగవత్పాదాచార్యులవారు ఛాందోగ్యము, బృహదారణ్యకము మొదలైన ఉపనిషత్తులకు భాష్యము వ్రాయుచు మహాభారతమునుండి ప్రమాణవాక్యముల నుద్ధరించుకొనెను. శ్రీమద్భగవద్గీతాభాష్యమునందును మహాభారతవాక్యము లుద్ధరింపబడుటను మనము గుర్తింపవచ్చును. మరియు బ్రహ్మసూత్ర భాష్యమున శ్రీమచ్ఛంకర భగవత్పాదులు వేదాంత సూత్రార్థమును సమర్థించుటకు మహాభారతమునుండి వాక్యముల నుద్ధరించి సమన్వయపరచిన తావులు చాల యున్నవి.[3] మహా

---

1. A. B. R. (Annals of the Bhandarkar Oriental Research Institute, Poona.) Vol. XLVII. Parts I—IV. Page 33.
2. A. B. R. Vol. XIX, Part II. Pages 161—172.
3. A. B. R. XIX, Part II. Page 164.

భారతము వేదాంతసూత్రములకంటె ముందటి గ్రంథముగా శ్రీమద్భగవత్పా దులు భావించిరి. పూర్వమీమాంసాసూత్ర భాష్యమున శ్రీ శబరాచార్యులును మహాభారతమునుండి ప్రమాణవాక్యముల నుద్ధరించుకొనెను.[4]

లోకమున ధర్మార్థములు కలిసిపోవు. కామమోక్షములును పోవు. అంతే కాదు. అవి పరస్పరము విరోధము కలవిగా కూడ నున్నవి. తద్విరోధమును పరిహరించి సమాజమున కీ నాల్గుపురుషార్థములును కడు ప్రాధాన్యము కలవిగా చూపించుటకు మహాభారతము నడుము కట్టెను. అందుకే దాని విషయమున అంతటి ప్రామాణ్యబుద్ధి ప్రబలినది. పురుషార్థములన్న మాటయే చిత్రమైనది. శరీరమునం దుండువానిచేత కోరబడునవి మరియు ప్రార్థింపబడునవి అవి. శరీరమునం దుండువాడు శరీర ధర్మములను కలవాడు. ఈ ఉపాధివల్లనే అర్థకామములు కోరబడుచున్నవి. అవి దుఃఖమును గొనివచ్చుచున్నవి. శరీరమునం దుండువాడు దుఃఖ మలవాటులేనివాడు. వాని కాదుఃఖమునుండి మోక్షము కావలయును. కామమునుండి మోక్షబుద్ధి పుట్టుటకు వీలున్నది. అర్థమునుండి ధర్మబుద్ధి పుట్టదు. అందుకని లోకహితకాములు ధర్మమునుండి అర్థములను పురుషార్థముగా చెప్పిరి. సమాజము దేనిని కోరును? ధనమును కోరును. ఒకని నెందుకు ప్రార్థించును? ధనమునని ప్రార్థించును. కోరిక లీరికలెత్తు స్వభావము కలవి. ప్రార్థన యాచనాదైన్యమును తెచ్చునది. ప్రజ లా విధముగా దీనులు కాకుండుటకై ముందు ధర్మమును బోధించిరి. అర్థ కామములు మానవులకు తెలియును. తెలియనిది ధర్మము. మరియు మోక్షము. ధర్మము కర్మ. మోక్షము జ్ఞానము. కర్మజ్ఞానములు ప్రవృత్తిరూపములైన అర్థకామములను పాలించుట విశ్వశ్రేయము దృష్ట్యా అవసరము. ఆ యవసరమును తీర్చుటకే మహాభారతము రచింపబడినది.

సమాజమునకు ధర్మము కవచము. ఆ కవచమును రక్షించినచో అది మనలను రక్షించును. ధర్మరక్షణభారము నెందరు ఋషులు వహించిరో చెప్పలేము. ఇప్పటికి మనకు తెలియవచ్చుచున్నవారే మనువిష్ణు - యమ - అంగిర - వసిష్ఠ - దక్ష - సంవర్తన - శాతాతప - పరాశర - గౌతమ - శంఖలిఖిత - హారీత - ఆపస్తంబ - ఉశన - వ్యాస - యాజ్ఞవల్క్య -

4. A. B. R. Vol. XLVII, Parts I—IV. Page 16.

కాత్యాయన - బృహస్పతి - దేవల - నారద - వైఠీనస—ఈ మొదలుగా ఇరువదిమందికి వైగా కలరు. వీరందరు సమాజకపచమును యథాశక్తి రక్షించుటకు పాటుపడ్డవారే.

ధర్మ మనగా నేమి? ఏమి చెప్పిన ధర్మము చెప్పిన ట్లగును? ప్రజకు ముందు ధైర్యము కావలయును. ఓర్పు కావలయును. వారు ఏ రూపము గాను దొంగతనమునందు ప్రవర్తింపరాదు. సమాజము రోగములతో తీసి కొనరాదు. ఇంద్రియనిగ్రహము నలవాటుచేయవలయును. విషయవిచారణ చేయు బుద్ధిపాటవము ముఖ్యము. సత్యమునకు దూరమై సమాజము పోకూడదు. సమాజ మిట్లు సంపూర్ణముగా వికసించియుండుటను ప్రబోధించి నచో ధర్మమును ప్రబోధించినట్లు. మరియు హింసాప్రవృత్తి ప్రజల కలవాటు కారాదు. క్రోధము మంచిది కాదు. దయాదాక్షిణ్యములు మానవత్వ లక్షణ ములు. అవి భద్రముగా కాపాడుకోవలసినవి. శమదమాదు లెంత ముఖ్యమో కుటిలప్రవృత్తి లేకపోవుట అంతకంటె ముఖ్యము. ఆయా విషయములను ప్రబోధించినచో ధర్మ ప్రబోధము జరిగినట్లు. ఇంతమాత్రముతో సరిపోదు. ఇందుకు విరుద్ధమైన అధర్మప్రవృత్తిని నిర్ద్వంద్వముగా ఖండించివేయ వలయును. ఆదియును ధర్మప్రబోధములోని భాగమే. ఇంతకును ఈ ధర్మ ప్రబోధ మెందుకు? ఎండుకనగా లోకప్రవృత్తి సక్రమముగా నుండుటకు. లోకప్రవృత్తి అభ్యుదయమార్గమును వీడకుండుటయే సక్రమముగా నుండుట. ఆ మార్గమును వీడకుండుటయే లోకమునకు కావలసినది. అదే దానికి శ్రేయము. విశ్వశ్రేయము నెరిగి ప్రవర్తించుటయే లోకజ్ఞత్వము: మహాభారతము లోకజ్ఞ త్వమును పుక్కిలించుచున్నది. అది ధర్మశాస్త్రము. అర్థశాస్త్రము. కామ శాస్త్రము. మోక్షశాస్త్రము. ఈ చతుర్విధపురుషార్థములనుగురించి ఇందు చెప్పబడిన విషయములే తరువాత తరువాత వాఙ్మయమునందు బహుధా వెలసి నవి. ఇందు లేని వందును లేవు అందువల్లనే సాంగములైన వేదములు-అష్టా దశ మహాపురాణములు—అన్ని ధర్మశాస్త్రములు—ఈ మొత్తముతో ఒక్క మహాభారతము సమానముగా చెప్పబడుచు వచ్చుచున్నది. పురాణకర్తలు కూడ మహాభారతమును ఖనిగ్రంథముగా గౌరవించిరి. వైష్ణవపురాణములు మహాభారతమునకు చాల ఋణపడియున్నవి. శ్రీకృష్ణుడు విష్ణ్వవతారముగా మహాభారతమునను, హరివంశమునను నిరూపింపబడియుండుటను చూచి

ఆయా పురాణము లింకను మహనీయముగా రచింపబడినవి. మరియు కాళిదాసాది మహాకవులకు కావ్యవస్తువు నందించినది మహాభారతము. ఇక దేశభాషా కపుల విషయమున అది కామధేను వనియే చెప్పవలయును.

భారత ఉపఖండము భౌగోళికముగా ఎంత విచిత్రమైనదో సాంస్కృతికముగా కూడ అంత చిత్రమైనది. ప్రపంచమున చాల దేశముల సంస్కృతులు నాగరకతలు నశించిపోయినవి. గ్రీసు–రోములు కనిపించుచున్నవి కదా: రాజకీయముగా ఛిన్నాభిన్నమయ్యును సాంస్కృతికముగా మన దేశము ఆసేతుహిమాచలమును ఏకాకృతిగనే ఉన్నది. అట్లుండునట్లు పునాదులు గట్టిగా వేసిన మహర్షులు వ్యాసవాల్మీకులు. ఆ జాతీయమహాకవులు గానము చేసిన కావ్యము లిప్పుడును భారతీయులను ఆబాలగోపాలముగా నలరించుచున్నవి. ఇన్ని వందలసంవత్సరములుగా భారతీయుల నిత్యజీవితమున ఆలోచనావిధానమును సరిదిద్దుచు వచ్చుచున్న మహేతిహాసము మహాభారతము. హోమరు చేసిపోయినదాని ఫలితము ఆదేశీయులం దింకను కనిపించుచున్నదో లేదో చెప్పలేము. కాని వ్యాసుడు తన భవ్యకవితావేశమును మహాభారతముగా ఆవిష్కరించి భారతీయుల రక్తమాంసములుగా దానిని పరిణమింపజేసెను. మహాభారత మావిధముగా భారతజాతి నరమునకు పట్టియున్నది. మనము కర్మవాదులము. ఆమాట ఇప్పు డంత మంచిగా కనిపించుటలేదు. మానవులందరును కార్మికులు. కర్మ చేయవలె. తగిన ఫలము ననుభవింపవలె. నేను కర్మ చేయ ననుటకు మానవునకు హక్కు లేదు. ఈ సత్యమునే మహాభారతము బోధించినది. మరియు నీకు రావలసిన వాటాను నీవు వదలుకొనరాదు. అందుకు నీవు తిరుగబడితీరవలయును. నీది కానిదానిని నీవు కోరరాదు. అది నీ పతనహేతువు. ధర్మరాజున కెన్ని ధర్మములు తెలియును? ఆయన ఎంత శాంతమూర్తి? తన వాటాకొర కాయన యుద్ధము చేయవలసి వచ్చినప్పుడు చేయనే చేసెను. అందరి వాటాలను తానే అనుభవింపవలయు ననుకొన్న దుర్యోధనుని తొడలు విరుగగొట్టి పడగొట్టుటకు ధర్మరాజు వెనుకాడలేదు. అందుకే మానవజాతికి ధర్మరాజు ఆదర్శము. దుర్యోధనుడు కాదు. మహాభారతకథ ఏమి బోధించుచున్నది? సామాజికుడైన మానవుని యందు చైతన్యమును బోధించుచున్నది. ఆ మహేతిహాస మిన్నివందలసంవత్సరములు ప్రజల కతిసన్నిహితముగా బ్రతుకగలుగుట కదియే హేతువు.

శ్రామికులు బుద్ధి జీవులు ఎప్పుడును బానిసలు కారు. వారు కర్మ యోగులు, జ్ఞాన యోగులు. మానవజాతి ఏ రాజకీయ సిద్ధాంతవాదము బలము నీడను పరిపాలింపబడినను కర్మ చేయక తప్పదు-ఫలము ననుభవింపక తప్పదు. జ్ఞానమును పొందక తప్పదు. ఈ పరమార్థమునే మహా భారతము బహువిధములుగా ప్రతిపాదించినది. మానవుడు చేయు కర్మలలో శ్రేష్ఠమై నది యుద్ధము. యుద్ధము మానవజాతికి స్వధర్మము. యుద్ధము యుద్ధము కొరకు కాదు. ధర్మసముద్ధరణముకొరకు. అప్పుడే భగవంతు డవతరించును. మనలో నీవు నేను అని లేము. మనమంతా ఒకటి. ఇది జ్ఞానము. ఇంతకంటె సుఖము లేదు. ఈ విధముగా కర్మజ్ఞానముల విషయమును లోకహిత నిష్ఠతో వ్యాసుడు భవ్యకవితావేశమును తెచ్చుకొని ప్రవచించెను. మహా భారత మట్లు సిద్ధమైనది. మహాభారతము మనుష్యుల కొరకు. "యద్యదా త్మాని చేచ్చేత తత్పరస్యాపి చింతయేత్" నీవు నీకేమి కావలె నని కోరుకొం దువో దానిని ఇతరులకొరకుకూడ కోరుకొనుము. ఇది సార్వకాలికమైన దాని ప్రబోధము.

భారతయుద్ధము

మానవజాతిచరిత్రలో యుద్ధము లెందుకు జరుగుచున్నవో మహాభారత యుద్ధమును అందుకే జరిగినది. యుద్ధము లెప్పుడును ద్వేషమూలములు. కౌరవులకు పాండవులయందు ద్వేషము పుట్టినది. బడిచదువుల ఈడునుండియే దుర్యోధనునకు పాండవులతో పడలేదు. చదువులలో పాండవు లించుక చురుకు. కౌరవులు కొంచెము మందము. తాము స్థానికులు. పాండవు లెత్తి వచ్చిన వారు. తాము చక్రవర్తి బిడ్డలు. పాండవులు చక్రవర్తి తమ్ముని-చనిపోయిన వాని-బిడ్డలు. రాజ్యము తమది. రాజకుమారులకంటె అన్యులు అన్నింటిలోను తగ్గియే యుండవలయును. తమకంటె చదువులో పాండపులు ముందుకు పోరాదు. వారు పోవుచున్నారు. అది తమ కవమానము. పాండవులు తమ నవమానించుచున్నారు. దానిని సహించి తా మూరుకొనరాదు. వారి నంతకంటె అవమానముపాలుచేసి తమ ఆధిక్యమును తాము నిలబెట్టుకొనవలయును. మనస్సులో ఈ విధముగా దుర్యోధను డాలోచించుటకు మొదలు పెట్టెను. చిలికి చిలికి గాలివాన యైనది. మహాభారతయుద్ధము జరిగెను. ధర్మపక్షము జయించెను.

మహాభారత యుద్ధమే యుద్ధము. అదే భారతము. దానికి ముందున్న దంతయు అది యగుటకు కావలసిన ప్రాతిపదిక. దానికి తరువాత ఉన్న దంతయు ఇక దాని పరిణామము. ఈ విధముగా యుద్ధము మంచి కీలక స్థానమునం దున్నది. పదునెనిమిది దినములు పదునొకండక్షౌహిణుల సైన్యముతో ఏడక్షౌహిణులు ఐదుగురు సేనాపతులతో ఒక సేనాపతి తలపడి చేసిన మహాయుద్ధ మది. అది భీష్మ–ద్రోణ–కర్ణ–శల్య–సౌప్తిక పర్వముల మీద పరచబడి వర్ణింపబడినది. మొదటి నాల్గుపర్వముల కున్న పేర్లు కౌరవ సర్వసేనాధిపతులవి. సౌప్తికపర్వమున అశ్వత్థామ కౌరవసేనాధిపతి. పాండవపక్ష సైన్యములకు సేనాపతిత్వమునకు పూని తుదిదాక నడపినది ధృష్ట ద్యుమ్నుడు. ఆయన ద్రౌపదికి ఆన్నగారు. సౌప్తికపర్వమున అశ్వత్థామ వానిని పశువును చంపినట్లు చంపినాడు.

ఈ మహాభారతయుద్ధ మెప్పుడు జరిగినదియు కచ్చితముగా చెప్పుట కవకాశము లేదు. అందువలన భిన్నాభిప్రాయములు వెలువడినవి. ఇతిహా సమునందలి వస్తువు–యుద్ధము– చారిత్రక సత్యమై యుండుననుటనుబట్టి భారతయుద్ధము జరిగిన కాలమును చారిత్రకముగా నిరూపించుటకు చాలమంది ప్రయత్నము చేసిరి. శ్రీ కె.వి. అభయంకర్‌గారు ఖగోళ శాస్త్రమును పట్టు కొని జ్యోతిర్వేదము ననుసరించుచు మహాభారత యుద్ధము సరిగా సంవత్సర మును మాత్రమును చెప్పుటకు వీలుకాక మార్గశీర్ష శుక్ల త్రయోదశి రోహిణీ నక్షత్రమున మొదలైన దనియు, మార్గశీర్ష కృష్ణ చతుర్దశి సాయంకాలమునకు ముగిసిన దనియు వ్రాసిరి.[5] మహాభారత యుద్ధము బహుశః క్రీస్తు పూర్వము మూడువేల సంవత్సరములనాడు జరిగియుండవచ్చును. అప్పటినుండియే కలియుగము మొదలైనది. శ్రీ వి. ఆర్. చిదంబర అయ్యరుగారును ఈ విధ ముగానే లెక్కచేసి మహాభారతయుద్ధము కలియుగము ప్రవేశించిన తరువాత అరువదియైదు సంవత్సరములకు క్రీస్తుకు పూర్వము మూడువేల ముప్పది యెనిమిది సంవత్సరములనాడు జరిగియుండునని వ్రాసిరి.[6] ఈ విషయమున ఏకాభిప్రాయము వచ్చుటకు వీలులేదు. ప్రాచ్యపాశ్చాత్య విమర్శక విద్వాంసు లుభయులయందును ఈ విషయమున ఏ ఇద్దరికిని పొత్తు లేదు.[7]

---

5. A. B. R. XXV, Parts I, II, III. Page 133.
6. A. B. R. XXVIII, Parts I, II. Page 83.
7. A Mahabharata Primer, Pages 20—29 and A. B. R. XLVII, Parts I—IV. Pages 20—29.

ఒకరు మహాభారతయుద్ధము క్రీస్తు పూర్వము పదుమూడవ శతాబ్ద మున జరిగిన దందురు. ఇంకొకరు ఱువదియవ శతాబ్ద మందురు. మరొకరు పదిహేను పదహారు శతాబ్దములు—వేరొకరు పన్నెండవ శతాబ్దము—ఇంకొకరు క్రీస్తుపూర్వము ముప్పది రెండవ శతాబ్దము—ఇది ప్రాచ్యవిద్వాంసుల ధోరణి. ఇక పాశ్చాత్యులు—ఒకరు క్రీస్తు పూర్వము ఐదు వందల సంవత్సరము ప్రాంత మనగా వేరొకరు బుద్ధుడు పుట్టిన తరువాత యసును. మరొకరు క్రీస్తుపూర్వము పదియవ శతాబ్ద ప్రాంతమందురు.—ఈ విధముగా మహాభారతయుద్ధకాలము కౌరవుల కొలువుకూటము వలెనే నానాప్రకారములుగా నున్నది.

ధృతరాష్ట్రుడు గ్రుడ్డివాడు. ముసలివాడు కూడ. ఆయన యుద్ధ భూమికి వచ్చువాడు కాడు. నీకు యుద్ధము చూడవలయు నని యున్నచో దివ్య దృష్టిని ప్రసాదింతు నని వ్యాసుడు ధృతరాష్ట్రునితో అనినాడు. నే నా క్రూర ముగా పోరుటను కనుగొనలేను. వినగా వలతును. మీరు నా కది అనుగ్రహించిన చాలును. ఇట్లు ధృతరాష్ట్రు డనినమీదట వ్యాసు డొక ఏర్పాటు చేసినాడు.

ధృతరాష్ట్రు డింటివద్దనే యుండును. సంజయుడు యుద్ధభూమికి పోవును. ఆయన తిరిగివచ్చి అక్కడ జరిగినదంతయును ఈయనకు చెప్పును. ఆట్లు చెప్పుటకు కావలసిన శక్తిసామర్థ్యములను వ్యాసుడు సంజయున కనుగ్రహించెను. సంజయుడు యుద్ధము చూడబోయినవాడు ప్రతిదినము ధృతరాష్ట్రుని యొద్దకు రాడు. అప్పుడప్పుడు వచ్చి విశేషములు చెప్పిపోవును. మొదటిసారి పోయిన వాడు పది దినముల తరువాత వచ్చెను. తిరిగిపోయి అయిదు రోజుల విమ్మట వచ్చెను. మరల పోయి రెన్నాళ్లకు వచ్చెను. ఈసారి పోయినవాడు మర్నాడే వచ్చెను. ఈ విధముగా పదునెనిమిది దినముల యుద్ధమును నాల్గుసార్లుగా సంజ యుడు ధృతరాష్ట్రునకు వినిపించెను. సంజయు డెప్పుడు వచ్చినను రాత్రిపూట వచ్చును. తెల్లవార్లును యుద్ధమును చెప్పి తిరిగి తెల్లవారువరకు కురుక్షేత్రము చేరుకొనును. చిట్టచివరిసారి వచ్చినప్పుడుమాత్ర ముదయముపూట వచ్చెను. కౌరవపక్షమున సేనానాయకునకు మారకము వచ్చినదాక సంజయుడు ధృత రాష్ట్రునివద్దకు రాడు. వచ్చినవాడు రాగానే తమ పక్షమున నాయకుడు పడి పోవుటను వేర్కొనును. ధృతరాష్ట్రుడు నెత్తినోరు కొట్టుకొని ఏడ్చును. ఆ విమ్మట ఆ చనిపోయిన సర్వసైన్యాధిపతి జరిపించిన యుద్ధమునాళ్ల విశేష

ముల కథనము సాగును. అది ఎన్నాళ్ల యుద్ధమైనను కనీసము ఒక రాత్రిలో పూర్తికావలయును. తిరిగి తెల్లవారువరకు సంజయుడు ఆ తరువాతి యుద్ధమును చూచుటకు పోవలయును కదా! అందుకని. శల్యు డొక వగలు కౌరవ సేనలను నడిపించి ధర్మరాజు చేతిలో చచ్చినాడు. ఆ రాత్రికి సంజయుడు హస్తినా పురమునకు రావలసినదే. రాలేదు. అశ్వత్థామ కౌరవ సైన్యాధిపతియై ఆరాత్రి యుద్ధము సాగించినాడు. అందువలన దానిని గూడ చూచి దుర్యోధనుడు మర ణించుటను గూడ చూచి-యుద్ధము ముగిసినందున ఆ ఉదయమున సంజయుడు ధృతరాష్ట్రుని చూడవచ్చెను.

మన భారతయుద్ధ కథన విధానమును వ్యాసు డీవిధముగా అల్లికచేసి నాడు.

ఈ మహాభారతయుద్ధ మగుటకు దుర్యోధనుడే కారణము యుద్ధము కాక తప్పని పరిస్థితులు కల్పించినట్లే కురుక్షేత్రమున పాండవులమీదకు సైన్యములను నడిపించి యుద్ధము ప్రారంభము కాక తప్పని పరిస్థితిని కల్పించి నది కూడ దుర్యోధనుడే. ఆగ్రహోదగ్రుడై ఆజ్ఞాపించినది దుర్యోధనుడు. సైన్యమును పురికొల్పినది దుశ్శాసనుడు. సైన్యమును ముందుకు నడిపించినది భీష్ముడు పాండవుల పక్షమున కౌరవులను మొదట ఎదుర్కొన్నది భీముడు. కౌరవ పాండవ సైన్యములు ఒండొంటిని తలపడుటను గూర్చి తిక్కన్న గారిట్లు వ్రాసిరి:

"పదపడి దుర్యోధను డు
న్మదుడై తఱుమంగ ధర్మనందనుడు జయా
స్పదముగ పురికొల్పగ బె
ట్టిదముగ నొండొంటి దలపడియె సైన్యంబుల్". (1-241)

అటు ప్రతినాయకుడు దుర్యోధనుడు, ఇటు నాయకుడు ధర్మరాజు తమతమ సైన్యములను ముందుకు దూకించుటలోనే నాయకుడు జయాస్పదముగ పురికొల్పి విజయలక్ష్మిని వరింపబోవుటను సూచించిరి. దుర్మోధను డున్మదుడు గనుక వాని కెప్పుడైనను పతనము కావలసినదే. భారతయుద్ధముయొక్క పర్యవసానమును ఈ విధముగా యుద్ధము మొదలనే నిరూపించి రచించుట మిక్కిలి బుద్ధికుశలుడైన కవి చేయగలడు.

భీష్మ పర్వము

భీష్మపర్వము యుద్ధపర్వము లైదింటిలో మొదటిది. కౌరవులపక్షమున సర్వసేనాధిపతి భీష్ముడు. పదునెనిమిది దినముల మహాయుద్ధములో పది దినములు ఈ కురువృద్ధుడే నిర్వహించెను. యుద్ధపర్వముల పేర్లన్నియు కౌరవపక్షము సేనానాయకుల పేర్లమీద పెట్టబడినవి. పాండవపక్షమున మొత్తము పదునెనిమిది దినముల యుద్ధమును ఒక్క ధృష్టద్యుమ్నుడే నాయకుడై నడిపించెను. కౌరవపక్షమున నలుగురు సేనాపతులు నేల కొరిగిరి. వారువారు సేనాపతులుగా నున్నంతవరకు జరిగిన యుద్ధము వారు జరిపించి నట్లేకదా! అందువల్లనే ఆయా పర్వములకు వారి పేర్లు. సౌప్తిక పర్వమున నాయకుడు అశ్వత్థామ. ఆ పర్వమునకు వానిపేరు లేదు.

భీష్మపర్వమున 117 అధ్యాయములు. 5884 శ్లోకములు. అధ్యాయముల సంఖ్య కింకొకటి కలుపుటకు వీలున్నది. శ్లోకములకు లేదు. శ్లోకముల విషయమున ఇ ట్లేకవాక్యత కొదుగు ఆరు పర్వములలో భీష్మపర్వము మొదటిది. మిగిలినవి శల్య - సౌప్తిక - శాంతి - మౌసల - స్వర్గారోహణ పర్వములు.[8] నన్నయ్యగారును ఈ పర్వముల శ్లోకసంఖ్య నిట్లే చెప్పెను.[9] అధ్యాయముల సంఖ్య ఆయన ఏ పర్వమునకును చెప్పడు గనుక దీనికిని చెప్పలేదు.

నన్నయగారు పర్వానుక్రమణికలో ఇట్లు చెప్పిరి: జంబూషండ వినిర్మాణంబు, భూమి పర్వంబు, భీష్మాభిషేకంబు, భగవద్గీత, భీష్మవధ - ఇది భీష్మ పర్వము. పర్వ సంగ్రహమునందు కూడ ఇదే విషయ మించుకంత వివరించి చెప్పబడినది. నన్నయగారి పర్వసంగ్రహము ననుసరించియే తిక్కన్నగారు పదునైదు పర్వములను రచించిరి.

జంబూషండవినిర్మాణము, భూమిపర్వము రెండును మూలభారతమునకు తరువాత చేర్పబడియుండు నని చాలమంది అనుకొనుచున్నారు. జంబూషండ వినిర్మాణము పద్మ పురాణములోనిదట.[10]

---

8. A. B. R. Vol. XXIII, Parts I—IV. Pages 551, 553, 558.
9. ఆం. ఆ. 1–45.
10. *V. Venkatachellam Iyer*, The Mahabharata, Page 250.

"భూమికి గాగ ప్రాణముల పోక దలంపక రౌద్రఘోర సం
గ్రామము సేయుచుండుదురు రాజులు తొల్లియు నెంత తీపొకో
భూమి..... నాకు నీ
భూమి తెఱంగు సెప్పుము—" (1-15)

అని ధృతరాష్ట్రి డడిగినమీదట సంజయుడు జంబూషండవినిర్మాణ భూమిపర్వాములను వినిపించినాడు. వినిపించి,

"వెరవు లావు గలుగు నరనాథు లింత దే
శంబు గలదు తమకు చాలు ననరు
తండ్రి బిడ్డ యన్న తమ్ముడు నా కెత్తి
పోయి పోటులాడి పుడమి గొండ్రు." (1-42)

"కావున కౌరవ పాండవు లీ
వసుధకునై పెనంగు" (1-43)

దెగ్గు కాదని యుద్ధమును సమర్థించుచు మాట్లాడినాడు.

చారిత్రక విషయములను గాని, భౌగోళిక విషయములను గాని ప్రత్యేకముగా వివరించి చెప్పు గ్రంథములు మనకు లేవు. మన పురాణేతిహాసముల యం దాయా విషయము లప్పుడప్పుడు చోటు చేసికొనుచుండును. మరియు నక్క డొకటి అక్క డొకటిగా చెప్పబడియుండును. వాటినే జాగ్రత్తగా ఒక చోటికి చేర్చుకొని చూచుకొన్నచో మన పూర్వచరిత్ర తెలియును. మన భౌగోళిక విషయములు తెలియును.

భీష్మపర్వము ప్రధానముగా నాలుగు ఉపపర్వములతో సున్నది. 1) జంబూఖండ నిర్మాణ పర్వము. 2) భూమి పర్వము. 4) భగవద్గీతా పర్వము. 4) భారత యుద్ధము. ఇందులో ఏ విధమైన ఉపాఖ్యానములును గాని లేవు. మొదటి రెంటిని కలిపి భూమిపర్వ మనియు, చివరిదానిని భీష్మ వధపర్వ మనియు మనము వ్యవహరించుకొన్నచో విషయవివేచనమున కింకను వెసులుబా టెక్కువ దొరుకును.

జంబూద్వీపము ప్రపంచమును చేయుచున్న ఏడు ద్వీపములలో నొకటి.

మిగిలినవి - శక ద్వీపము, కుశ ద్వీపము, శ్యామల ద్వీపము, క్రౌంచ ద్వీపము, గోమేధ ద్వీపము మరియు పుష్కర ద్వీపము. జంబూద్వీపము భారత వర్షమే. జంబూద్వీపమును గూర్చి బౌద్ధమత గ్రంథములుగూడ చెప్పు చున్నవి. జంబూద్వీపము భారతదేశమే అనుట కుపపత్తు లంత అనుకూల ముగా లేవని చారిత్రకపరిశోధకు లందురు.[11]

జంబూ ద్వీపమునందు ఏడు వర్షము లున్నవి. 1) ఇలావర్త వర్షము 2) రమణక వర్షము 3) శ్వేత వర్షము 4) ఉత్తర కురు వర్షము 5) భారత వర్షము 6) కింపురుష వర్షము 7) హరి వర్షము. ఈ ఏడింటికిని తరువాత భద్రాశ్వ వర్షము, గంధమాదన వర్షము అని మరి రెండు కలుపబడినవి. మత్స్య, బ్రహ్మాండ పురాణములయందు ఈ పైన చెప్పబడిన పేర్లు భిన్ననామములతో నున్నవి. మహాభారతమునందున్న పేర్లు కూడ అన్నియు ఈ పురాణములయం దున్నట్లు లేవు.

భారతవర్షము మిక్కిలి దక్షిణమున కున్నది. ఉత్తరమున హిమాలయ పర్వతములనుండి దక్షిణమున సముద్రము వరకు ఇది వ్యాపించియున్నది.[12] మరియు పురాణములం దీభారతవర్షము నవఖండమండితముగా పేర్కొన బడినది. ఆయా విషయముల నన్నింటిని సమన్వయముమీద చూచినచో ప్రస్తుత మున్న మన భారతదేశమునకంటె అప్పటి భారతవర్షము మిక్కిలి విస్తృత మైనదిగా కనిపించుచున్నది. మరియు భారతవర్షములోని నవఖండము లలో ఒక్క కుమారీఖండము ఇప్పటి భారతదేశముగా నున్నది. మిగిలిన ఖండములను గుర్తించుటలో పరిశోధకులకు ఏకాభిప్రాయము కుదురలేదు.[13] భారతదేశమునకు కూర్మచక్ర మనికూడ వేరున్నది. పరాశర వరాహమిహి రాదు లట్లు పేర్కొనిరి. ఈదేశము కూర్మాకృతిగా నున్నట్లు వారు భావించిరి.

భారతీయు లీనాడును జంబూద్వీపమును, భరతవర్షమును, భరత ఖండమును మరియు నీభారతఖండము మేరువునకు దక్షిణ దిగ్భాగమున యందుండుటను సంధ్యావందనములందు స్మరించుచున్నారు.

---

11. A. B. R. XV, Parts I—II. Page 4.
12. విష్ణుపురాణము 2–3–1, నారదపురాణము 3–46.
13. A. B. R. XVII, Part III. Page 219.

వసుంధర సప్తద్వీపములుగా నున్న దనుమాటయు కలదు. జంబూ ద్వీపము పేరే కాశ్మీరములోని జమ్మూ రాష్ట్రమునం దింకను నిలచియున్నది [14] భారతవర్షము హిమాలయములనుండి దక్షిణమున సముద్రముదాక వ్యాపించి యుండుటను బట్టి జంబూద్వీప మింకను ఉత్తరము ముట్టియున్నది కావలయును.[15]

దీనిని అనంతగీత అనుటయు కలదు.[16] దీనిని కలుపుకొనియే బ్రహ్మ సూత్రములు- ఉపనిషత్తులు ప్రస్థానత్రయముగా ప్రసిద్ధి పొందినవి. బాదరాయణుని సూత్రములకే బ్రహ్మసూత్రము లని ప్రసిద్ధి. బాదరి- ఔడులోమి- మొదలైన వారి సూత్ర గ్రంథములకును బ్రహ్మసూత్రము లనియే పేరు. కాని అది బాదరాయణుని వేదాంత సూత్రగ్రంథమునందే రూఢము.[17]

ఇప్పుడు మన కున్న భగవద్గీత యందు మొత్తము ఏడు వందల శ్లోకములున్నవి. ఏడు వందల నలుబదియైదు శ్లోకములతో నొక భగవద్గీత యున్నది. శ్రీ భువనేశ్వరీ పీఠాధిపతులు (సౌరాష్ట్ర, గోండాల్) ఆచార్య శ్రీ చరణ తీర్థ మహారాజుగా రాగీతను సంపాదించి అసలు భగవద్గీత 745 శ్లోకములతో నున్నదే కాని 700 శ్లోకములతో నున్నది కాదని నిరూపించు పీఠికతో ప్రకటించిరి. దానివల్ల భగవద్గీతా విజ్ఞానములో హెచ్చుతగ్గు లేర్పడలేదు. మత త్రయమువారి భాష్యము 700 శ్లోకములకే యున్నది.

ప్రస్థానత్రయములో భగవద్గీత ఉపనిషత్తులతో సమానముగా నున్నది. బ్రహ్మసూత్రార్థనిరూపణమునకు ఉపనిషత్తులు ప్రమాణములు. ఇవన్నియును దుఃఖనివృత్తిని సాధించుటకు ప్రవర్తించినవి. దుఃఖనివృత్తి జ్ఞానమువల్ల కలుగును. జ్ఞానము చిత్తశుద్ధిద్వారా కలుగును. చిత్తశుద్ధి కర్మయోగము వల్ల కలుగును. దుఃఖనివృత్తియే మోక్షము.

14. A. B. R. XVIII, Part III. Page 231.
15. A. B. R. XIII, Part III. Page 231.
16. A. B. R. Vol. XLVII, Parts I—IV. Page 15.
17. Ibid. Page 16.

భగవద్గీత ఎప్పుడు ప్రవర్తించినది? కౌరవులు పాండవులు కురుక్షేత్ర మున యుద్ధమునకు తలపడిరి. ఇరుపక్షములును పరస్పరము ఎదురెదురై మీదబడుటకు సిద్ధముగా నిలబడిరి. అర్జునుడు ఇరుపక్షములను తేరిపార జూచి నాడు. ఇరుపక్షముల వారును బంధువులుగానే కనిపించినారు. హఠాత్తుగా కృపావిష్టుడై మోహమును పొందినాడు. యుద్ధము చేయ ననినాడు. యుద్ధము లో స్వజనమును చంపిన తరువాత వచ్చెడి శ్రేయ మేదియును లేదన్నవిశ్వాస మేర్పడిన దర్జునునకు. బంధుజనమును చంపినమాత్రమున సుఖ మెట్లు కలుగునో అర్జునున కర్థము కాలేదు, యుద్ధమున కనభిముఖుడై శోకసంవిగ్నమానసు డైనాడు. భగవంతుడు గీతను ప్రవర్తింప జేసినాడు. తత్ఫలితముగా అర్జు నుడు యుద్ధముచేసి జయించినాడు. మహాభారతములో భగవద్గీతకు సద్యఃప్ర యోజనము యుద్ధము చేయుటకు నిరాకరించిన అర్జునుడు యుద్ధమునందు సమ ధికోత్సాహముతో ప్రవర్తించుట.

మహాభారత సందర్భమును బట్టి ఇంత మహాదీర్ఘముగా భగవంతు డుప దేశించియుండుటలో ఔచిత్యము కానవచ్చుట లేదను అభిప్రాయ మొకటి దేశమున వ్యాపించి యున్నది. ఇక దానిమీద చిలవలు పలవలుగా ఎన్నేని ఊహలు చేయబడినవి. బౌద్ధమతము దేశమున వ్యాపించిన తరువాత తాత్త్విక మార్గ మొకవిధముగా లేని విపరీత పరిస్థితి ఏర్పడినది. దానినుండి భారతీయ తాత్త్విక తను సముద్ధరించుటకు జరిగిన ప్రయత్నములలో భగవద్గీతారచన ఒకటి. అందువల్లనే అది అంత పెద్దగ్రంథముగా తయారైనది. అవి ఈమాదిరిగా నుండును.

ఈ భగవద్గీతను తిక్కన్నగారు పూర్తిగా అనువదించలేదు. ఆంధ్ర మహాభారతమున భగవద్గీతాఘట్ట మున్నది. దానిని తిక్కన్నగారు నిర్వహించిన విధము మహాకుశలముగా నున్నది.

ఉభయకటకములవారును రణరంగమున సమావేశమైరి. అర్జునుడు కౌరవపాండవసైన్యసమూహములు రెండింటిని తేరిపారజూచినాడు. అప్పుడు వానికి పరమకృపావేశ మెత్తినది. విషాదము కలిగినది. తాను తనరక్త బంధువులతో యుద్ధమునకు దిగిన ట్లనిపించినది. అట్లు యుద్ధమును చేయుట తనకు తగదని తోచినది. దుఃఖము ముంచుకొనివచ్చినది. నే నీయుద్ధము

చేయలే నని గాండీవమును జారవిడిచి యతడు రథముమీద కూలబడినాడు. అప్పుడు శ్రీకృష్ణు డన్నాడు:

'దెప్పరపుఁజోట నీ కీ
యొప్పనివిధ మెచటనుండి యొదవెను విను మీ
చొ ప్పవివేకులయది యిది
దప్పించును సద్గతిఁము నుదాత్తయశంబున్.' (1-191)

అర్జునున కప్పుడు కలిగిన విషాదవిహ్వలత కలుగరానిది. ఆస్థలము దెప్పర మైనది. అచట అట్టియూహలు రాకూడదు, దెప్పర మనగా ఆపత్కరము మరియు విషమము అని. కౌరవ పాండవుల మధ్య గల లావాదేవీలు యుద్ధ భూమికి సన్నద్ధమై వచ్చి పరిష్కరించుకొనవలసినంతగా విషమించినవి, అంతగా ఆపద ముంచుకొని పచ్చినది. ఆస్థల మట్టిది. ఆసమయ మట్టిది. ఆ స్థలమునకు, ఆ సమయమునకు తగిన విధముగా అర్జునుడు ప్రవర్తించుట లేదు. అందుకనియే శ్రీకృష్ణు డనినాడు ఈ చొప్ప అవివేకులయది అని. భగవద్గీత కిది పునాది తీయుట. అవివేక మనగా వివేకము కానిది వివేకమనగా నేమి ? వివేక మనగా జ్ఞానము. ప్రకృతి నుండి పురుషుని వేరుగా ఎరుగుటయే జ్ఞానము. ప్రకృతియైన మాయకు అతీతుడుగా పరబ్రహ్మమైన ఆత్ముని తెలిసి కొనుట ఏది కలదో అది వివేకము. ఈవివేకము నశించుటచేతనే అర్జునునకు విషాదము పట్టుకొన్నది. దానిచే అతడట్లు పట్టుబడుట అవివేకము. అర్జు నుడవివే కి యని శ్రీకృష్ణుడు స్థాపించుచున్నాడు. అవివేక మిట్టిట్టి దని తెలసిన తరువాత వివేకము ద్వారా దానిని తొలగించుకొనవచ్చును. నీ వవివేకుడ వని శ్రీకృష్ణుడు అర్జునునకు చెప్పినాడు. వీరు బంధువులు వీరు నావారు, వీరిని నేను చంపబోవు చున్నాను. వీరిని నేను చంపను. ఈమొదలైన ఆలోచన అంతయు అవివేకము. అప్పటి అర్జునుని ఆలోచన అంతయు నదియె. బంధువులు లేరు. శత్రువులును లేరు. నావారు లేరు నావారు కానివారును లేరు. ఒకరినొకరు చంపువారు లేరు. ఎవరినివారు చంపుకొనరు. ఎవరును చంపరు. ఎవరును చావరు ఆత్మ నిత్యము. ఆత్మకానిది లేదు, అందుకనే అది అద్వైతము. ఉపాధి ఎప్పుడును శాశ్వతము కాదు. ఆత్మ ఎప్పుడును నశ్వరము కాదు. ఈవిషయమున నెరుకయే వివేకము. అదే జ్ఞానము. శ్రీకృష్ణుడు భగవద్గీతాముఖమున బోధింపదలచిన వివేకమంతయు

నిదియే. అందుకు ప్రాతిపదికగా అర్జునుని విషాదమును గూర్చి ఈచొప్పు అవివేకులయది అని శ్రీకృష్ణు డనినాడు. అవివేకిని వివేకినిగానేగదా సద్గురువు మార్చును. శ్రీకృష్ణుడు సద్గురుపు. భగవద్గీత అంతయు వట్టి వివేకము. మరియు భగవంతు డనినాడు. ఇది తప్పించును సద్గతియును ఉదాత్తయశమును అని. సత్ అనగా అద్వితీయ పరబ్రహ్మము. ఆబ్రహ్మమును గూర్చి పోపుటయేగతి. సద్గతి యనగా మోక్షము. బ్రహ్మమును పొందుట-బ్రహ్మమగుటయే మోక్షము. అవివేకము మోక్షమును తప్పించును. ఇది పారమార్థికవిషయము. మరి ఐహికము మాటయో? ఎవనిని అవివేకము ఆవరించునో వాని కిహమున యశోహానిని కలిగించును. మన అసమర్థతను మనశత్రువులు భావించుటయే మన కయశము. ఈజీవితమున నంతకంటె మిక్కిలికష్టము లేదు. అవివేకికి ఇహము లేదు పరము లేదు. వివేకికి ఇహము కలదు పరము కలదు. కృష్ణుడు గీతోపదేశము చేసినాడు. అర్జునుడు వివేకి యైనాడు. యుద్ధముచేసి విజయియై ఇహమున ఉదాత్తయశమును, కాలాంతరమున పరమున మోక్షమును పొందినాడు. భగవద్గీత ఇహపరసాధనమైనది. ఈదృశమైన భగవద్గీతను తిక్కన్నగా రనువదింపలేదు.

తిక్కన్నగారు భగవద్గీతను అనువదింపలే దని చెప్పటకు ముందు మరియు ఆలోచించవలెను.

అర్జునుని యుద్ధవిముఖతను నివారించుట సందర్భముగా భారతమున గీత ప్రసక్తించినది. అనగా రణోత్సాహకారణముగా స్వధర్మావలంబనము వదలదగమిని అర్జునుడు తెలిసికొనుట కేయేవిషయము లు శ్రీకృష్ణుడు చెప్పినాడో అదంతయును భగవద్గీత. పదునెనిమిది అధ్యాయము లలోని ఏడు వందల శ్లోకముల తాత్పర్యమును అదియే కావలయును. కేవలము శ్రీకృష్ణవరమాత్మ చేసిన ఉపదేశము ఐదువందల డెబ్బదినాల్గు శ్లోకము లమేర వ్యాపించియున్నది. కాని యథార్థమునకు గీత ఒక్కకర్మ ప్రాధాన్యము నే చెప్పటలేదు "లోకేఒస్మిన్ ద్వివిధా నిష్ఠా,జ్ఞానయోగేన సాంఖ్యానాం కర్మయోగేన యోగినామ్" (౩-౩) కర్మజ్ఞానము లు రెండింటిని గీత చెప్పినది. భాష్యకారులు నిష్కామ మైన కర్మను జ్ఞానసాధనము గా చెప్పినారు. మరి అర్జునుని విషయమునను ఈయర్థమునే భావించినచో వానియుద్ధమున ప్రవర్తించుట జ్ఞానమునకు సాధనము కావలయును. కాని కాలేదు. మహాభారతమున గీతకు అర్జునుడు యుద్ధమున ప్రవర్తించుటయే ఫలము. అశ్వమేధపర్వమున అర్జునుడు

శ్రీకృష్ణునితో ఇట్లనినాడు :

"అనికి దొడంగునప్పుడు మదాత్మ కలంగిన కొన్ని తత్త్వబో
ధన మహానీయవాక్యము లుదాత్తకృపం దగ నీవు నెప్పి తే
మనమున వానియర్థములు మాధవ నిల్పగజాల నైతి." (1.153)

శ్రీకృష్ణుని ఉపదేశము పూర్తిగా అర్జునున కప్పుడు పట్టలేదు. స్వధర్మమునందు ప్రవర్తించుట ఒక్కటే అర్జునున కానాడు పట్టినది. తదనుగుణముగా ప్రవర్తించినాడు.అట్టిచో భగవద్గీతను మొత్తముయథాతథముగా భీష్మపర్వమున తిక్కన్నగారు వ్రాసియున్నచో అర్జునునియందు ఫలము నకు రాని అనగా వానిబుద్ధి కెక్కని విషయముకూడ వ్రాయబడిన ట్లగునుకదా! ప్రయోజనరహిత మైన విషయము నంతగా నేల వ్రాయవలయును? అందువలన తిక్కన్నగారు భీష్మపర్వమున భగవద్గీతను మొత్తమునకు మొత్తముగా అనువదించలేదు.

అయినచో భగవద్గీతాగత బహువిషయములు తెనుగు భారతమున లేకుండ పోయినట్లే కదా అనవచ్చును. ఎక్కడకును పోలేదు. శాంత్యనుశాసనాశ్వమేధ పర్వములయందు గీతార్థము రకరకములుగా వ్యాపించియున్నది. మొదలు స్త్రీపర్వమున ధృతరాష్ట్రుని ఉపశమింపజేయుటకు విదురుడు చెప్పిన మాట లయందే గీతార్థము గుబాళించుచున్నది. ఎట్లును తరువాతిపర్వములలో ప్రయో జనసహితముగా జ్ఞానబోధ జరుగబోవునప్పుడు ప్రయోజనరహితముగా పదు నెనిమిది అధ్యాయముల గీతను ఏడువందలశ్లోకములతోడిదానిని తుచ తప్పక వ్రాయవలసిన పనిలేదు. అందుకే తిక్కన్నగారు వ్రాయలేదు.

భగవద్గీత ముఖ్యముగా సాంఖ్యయోగములనుగూర్చి చెప్పినది. శాంతిపర్వమున గల వేదాంత విషయమంతయు నదియే. భారతమున శాంతిపర్వ యాదికమునం దున్న సాంఖ్యయోగవిషయములను పరిశీలించినచో అవి గీత యందలివే అని తెలియగలదు. గీతకు అతిరిక్తములు కావు. అందువల్ల తిక్కన్న గారి భారతమున గీతార్థము లేకుండ పోయిన దన్నచింత అక్కరలేదు. అర్జు నుడు యుద్ధమున ప్రవర్తించుటకు భగవద్గీతలోని ఏభాగము మిక్కిలిగా తోడ్పడిన దని తిక్కన్నగారి కనిపించినదో ఆభాగమునే ఆయన వ్రాసెను.

లౌకికముగా చూచినచో శ్రీకృష్ణుడు చెప్పిన మాట అర్జునుడు వినుటయే జరిగినది. ఆయన యుద్ధము చేయుమనగా ఈయన చేసెను. నిత్యజీవితములో మనము చూచుచునేయున్నాము. ఒకడు చెప్పును. ఇంకొకడు చేయును. చేయువానికి చెప్పినవానియందు భయభక్తులుగాని గౌరవమర్యాదలుగాని ఉండవలయును. ఒకనిమాట నొకడు చేయుటకు భయభక్తులే ముఖ్యకారణము. గీతోపదేశసందర్భమున శ్రీకృష్ణుడు విశ్వరూపమును ప్రదర్శించి అర్జునునియం దాభావములను కల్పించినాడు. ఏకాదశాధ్యాయమునం దున్న అర్జునునిమాట లను నిదానముగా విచారించినచో ఆవిషయము స్పష్టము కాగలదు. విశ్వరూప మును చూచిచూచి అర్జునుడు చివర కనినాడుగదా "నహి ప్రజానామి తవ ప్రవృత్తిమ్" (11-31) ఈఘోరరూపముతో నీవు ప్రవర్తించుటలోని నీయాంత ర్యము నాకు బోధపడుట లేదు-అని. అప్పుడు నేను లోకనాశనముకొరకు వృద్ధి నొందిన యముడ నని చెప్పచు శ్రీకృష్ణుడు "ఉత్తిష్ఠ యశో లభస్వ జిత్వా శత్రూన్-" (33) లెమ్ము శత్రువులను జయించి యశమును పొందుము అని అర్జునుని హెచ్చరించినాడు. శ్రీకృష్ణుడు విశ్వరూపమును ప్రదర్శించినది అర్జునుడు శత్రువులను జయించుటకొరకు. అదియే శ్రీకృష్ణుని ఆంతర్యము. అర్జునుడు యుద్ధమున ప్రవర్తించుటకు పదునొకండవ అధ్యాయము ప్రబల మైన హేతువు.

'ధర్మక్షేత్రే కురుక్షేత్రే, - యత్ర యోగీశ్వరః కృష్ణో.' అను ఈ మొద లైన భగవద్గీతయొక్క ఆద్యంత శ్లోకములను యథాతథముగా తిక్కన్నగారు భీష్మపర్వమున గీతోపదేశమున కాద్యంతములుగా నిక్షేపించిరి. ఇందువల్ల ఆద్యంతములుగా వ్యాపించిన భగవద్గీతయొక్క తాత్పర్యము ఇందు మాచేతను నిక్షిప్త మగుచున్న దన్న సూచనను మనము భావించవచ్చును. మరియు జాగ్ర త్తగా పరిశీలించినచో తిక్కన్నగారు వ్రాసిన గీతోపదేశమున ఎక్కువగా ఏకాదశాధ్యాయమునందలి శ్లోకముల యర్థమునే మనము చూడగలము. అర్జు నుడు యుద్ధమున ప్రవర్తించుటకు శ్రీకృష్ణునిమాట వినుట కే అధ్యాయము ముఖ్యమో ఆఅధ్యాయమునందలి శ్లోకార్థముల నెక్కువగా గ్రహించి వ్రాసెను. మొత్తము గీతనుండి రెండు వంద ఏడునిటుగా నూరు శ్లోకముల యర్థమును తిక్కన్నగారు తెనుగున వ్రాసిరి. అందు నలుబది శ్లోకములయర్థ మొక్క ఏకాదశాధ్యాయమునుండి గ్రహింపబడినది. ఈభగవద్గీతానువాద విషయము

నెంత సూక్ష్మముగా విచారించి తిక్కన్నగారు సర్వతంత్రస్వతంత్రముగా ప్రవర్తించినదియు ఇక బుద్ధిమంతు లూహింపవచ్చును. కనుక గీతను మొత్తము భీష్మపర్వమున తిక్కన్నగా రనువదింపలేదు. అనువదింపక పోవుటయే ఔచిత్యవంతముగా నున్నది. మరియు నక్కడక్కడ గీతాశ్లోకముల కివి అనువాదపద్యములా అన్న ట్లున్నవి కొన్ని తిక్కన్నగారి భారతమున కనిపించునవి కలవు.

1) "శ్రేయాన్స్వధర్మో విగుణః"- (3-35) ఇత్యాది శ్లోకమునకు "ఒప్పకున్నను నాత్మకులో క్తకర్మ మూర్ధ్వగతి జేర్చు-" (శాంతి 1 279) అని తిక్కన్నగారి పద్యము.

2) "యదృచ్ఛాలాభ సంతుష్టో- (4.22)" ఇత్యాది శ్లోకమునకు శాంతి పర్వమున

"అనఘ సుఖదుఃఖములు వచ్చినపుడు మదవి
షాదములు లేక సంప్రాప్తసముపభోగ
రతుఁడు నప్రాప్యవాంఛానిరాసకుండు
నగుట సారతపోరూప మంద్రు బుధులు "(5-501) అని తెనుగుపద్యము.

3)' 'విద్యా వినయ సంపన్నే బ్రాహ్మణే గవి హస్తిని"- (5-18) ఇత్యాది శ్లోకమునకు తిక్కన్నగారి తెనుగుపద్యము

"వినయము విద్యయుం గలుగువిప్రునియందును గోవునందు నొ
ప్పునెఱయు హస్తియందు నొకపోకకుఁ బోవని కుక్కయందు దా
ని నడచి తెచ్చి వండి తిను నీచపుమాలనియందు తుల్యస
ర్శనులు తదంతరాత్ముని నిరంజనునిం గనునట్టి పండితుల్". (5-109)

4) "సర్వతః పాణి పాదం"- (13-14) ఇత్యాది శ్లోకమునకు తిక్కన్న గారి పద్యమును అశ్వమేధ పర్వమున (1-223) 'కలయంగ నెల్లయెడలం దలలును' అను ఈ మొదలైన పద్యమును చూచునది.

ఈవిధముగా మరికొన్ని శ్లోకములు పద్యములు ఏరి చూపించవచ్చును. ఇంతకును ఫలితార్థ మేమనగా భీష్మపర్వమున తిక్కన్నగారు భగవద్గీతను మొత్తముగా వ్రాయకపోవుటయే సముచితముగా నున్న దనియు, గీతార్థము తెలుగుభారతమున నష్టమై పోలేదనియు, అది తరువాతి శాంత్యాది పర్వములలో నిక్షిప్తమై యున్న దనియును.

భగవద్గీత ఏఅధ్యాయమునుండి ఏఏశ్లోకములను గ్రహించి తిక్కన్నగారు వ్రాసినదియు ఇక్కడ చూపబడుచున్నది.

శ్రీమద్భగవద్గీత		ఆంధ్ర మహాభారతము	శ్రీమద్భగవద్గీత		ఆంధ్ర మహాభారతము
అధ్యా.	శ్లోకములు	భీష్మ ప్ర. ఆ. పద్యములు	అధ్యా.	శ్లోకములు	భీష్మ ప్ర. ఆ. పద్యములు
1.	1	171	11.	5	208
	3	173		8	209
	4-13	174		9, 12, 14	210
	15-18	176		15-25	211-218
	19	177		26, 27, 31	214
	20	178		33-35	215
	21-23	179		38, 39	216
	24-27	180		41, 42	217
	29-32	181		44	218
	33	182		46	219
	34-42	183-187		48, 53, 54	220
	45-46	188		55	221
2.	1	189	18.	66	224
	2	190		67	226
	4, 5	192		72	227
	7	194		73	228
	11	195		74, 77	229
	13,17,20-23	196		78	231
	31, 32	201			

వ్యూహ రచన

భీష్మసేనాపతి భారతయుద్ధము మొదటినాడు తీర్చిన వ్యూహము మానుష వ్యూహము. కౌరవులు మానుషమును నమ్ముకొనియే యుద్ధమునకు

దిగినారు. వారికి దైవమునందు విశ్వాసము లేదు. దైవముముందు మాను షము పనికిరాదు. పాండవుల పక్షము దైవ పక్షము. వా రానాడు అచల వ్యూహము పన్నిరి. అచల పదార్థము పరమేశ్వరుడు. ఆయన అంతటను వ్యాపించి యున్నాడు. ఆయన చలించుట కవకాశము లేనివాడు. అందు వలన అచలుడు. పాండవులు యుద్ధప్రారంభదివసమున పన్నిన వ్యూహము భగవద్వ్యూహము. భగవంతుడు వ్యూహాత్మకుడు. యుద్ధభూమి యం దది అచల వ్యూహము. భీష్మసేనాపతి కౌరవుల యోగ్యతకు తగిన వ్యూహము పన్ని యుద్ధము ప్రారంభించినాడు.

దైవముముంను మానుషము జయించదు. ఆ యిరుపక్షములందలి వ్యూహములును ఆ విషయమునే సూచించుచున్నవి. భీష్ముడు మహాభక్తుడు. ఆయనకు భగవత్స్వరూపము తెలియును. భగవంతునిముందు మనుషు లెంత యన్నది నిరూపించుటకే భీష్ముడు పాండవుల కెదురై నిలిచినాడు. తన సైన్య మును మానుష వ్యూహమున నిలిపి దాని ఫలితమును వారికి కుడిపించినాడు.

మొత్తము పదునెనిమిది దినములు జరిగిన భారత యుద్ధమున ఒకటి-మూడు-ఐదారేడెనిమిది - పదునొకండు - పన్నెండు - పదునారు దినములందు మాత్రమే కౌరవ పాండవులు వ్యూహములు పన్ని యుద్ధములు చేసినది: నాలుగు-పది - పదునైదు దినములం దసలు వ్యూహములే లేవు. తొమ్మిది - పదమూడు - పదనాల్గు - పదునెనిమిది దినములం దొక్క కౌరవులే వ్యూహములు కట్టి మోహరించిరి. రెండవనాడు పదునేడవనాడు కేపలము పాండవులు మాత్రమే వ్యూహములు తీర్చి యుద్ధము చేసిరి. ఈయన్ని దినములందును పన్నబడిన వ్యూహములు 1) మానుష 2) అచల 3) క్రౌంచ 4) గరుడ 5) అర్ధేందు 6) మకర 7) శ్యేన 8) మండల 9) వజ్ర 10) కూర్మ 11) శృంగాటక 12) సర్వతోభద్ర 13) శకట 14) మండలార్ధ 15) చక్ర 16) సూచి 16) దుర్జయ నామక వ్యూహములు. క్రౌంచ వ్యూహమును రెండవనాడు, పదునొకొండవనాడు పాండవులు పన్నిరి. ఆరవనాడు కౌరవులు పన్నిరి. మూడవనాడు పన్నెండవనాడు కౌరవులు గరుడ వ్యూహమును తీర్చిరి. ఆరవనాడు పాండవులు మకర వ్యూహమును పన్నిరి. కౌరవులు ఐదవనాడు, పదునారవనాడును పన్నిరి. అర్ధేందు వ్యూహ మొక్క పాండవులచేతనే మూడవనాడు మరియు పదునారవనాడును పన్నబడినది. చక్ర

శకట వ్యూహములను పదునొకండు, పదుమూడు పదునాల్గు దినములయందు కౌరవులు పన్నుకొనిరి. మరియు వారు సర్వతోభద్ర వ్యూహములను తొమ్మిదవనాడు పదునెనిమిదవనాడును పన్నిరి. క్రౌంచ మకర వ్యూహములు రెండు మాత్రమే కౌరవ పాండవు లుభయులును పన్నిన వ్యూహములు.

భీష్ముని పది దినముల యుద్ధములో ఉభయ పక్షములవారును పన్నిన వ్యూహములు—కౌరవ పాండవులు వరుసగా మొదటినాడు మానుష అచల వ్యూహములు; రెండవనాడు పాండవులు మాత్రమే క్రౌంచ వ్యూహము; మూడవనాడు గరుడ అర్ధేందు వ్యూహములు; నాల్గవనా డసలు వ్యూహరచన లేదు; ఐదవనాడు మకరశ్యేన వ్యూహములు; ఆరవనాడు క్రౌంచ మకర వ్యూహములు; ఏడవనాడు మండల వజ్ర వ్యూహములు; ఎనిమిదవనాడు కూర్మ శృంగాటకములు; తొమ్మిదవనాడు కౌరవుల పక్షమేసర్వతో భద్ర వ్యూహము నొనర్చెను; పదియవనా డసలు వ్యూహరచన లేదు. మానుష అచల వ్యూహములు ఒకదాని కొకటి తగిన బంధుర వ్యూహములు. గరుడ అర్ధేందు వ్యూహములును ఒకదాని కొకటి తీసిపోనివి. మకర శ్యేన వ్యూహ ములు వెద్ద విశేషము కలవిగా లేవు. మకర వ్యూహమునకు ప్రతివ్యూహము క్రౌంచవ్యూహము. మండల వజ్ర వ్యూహములు రెండును ఒకపాటివి. కూర్మ వ్యూహమునకు శృంగాటక వ్యూహము ప్రతివ్యూహము.

భిన్న భిన్న వ్యూహములు పన్నబడిననాటి యుద్ధములును భిన్న భిన్న ములుగా వర్ణింపబడవలయును. తిక్కన్నగారియం దట్టి ప్రయత్నము కని పించుటలేదు. అదియునుగాక ఇందొకటి రెండు తప్ప మిగిలిన వ్యూహములు అంత ప్రయోజనకారులుగా కూడ కనిపించుటలేదు. సంస్కృత భారతమును మించి ఈ తెనుగు భారతమునందు వ్యూహములు చిత్ర విచిత్ర విన్యాసములతో వర్ణింపబడిన వని లోకమున నొక ప్రథ యున్నది. పరిశీలించిననీదట అట్టిదే మియు ననిపించుటలేదు.

క్రౌంచ వ్యూహమున చంచుత్వమును భజించియుండువాడు చాల గట్టి వాడుగా నుండవలయును. అట్టిచో నతడు శత్రుసేనలను సులభముగా నురు మాడగలడు. రెండవనాటి యుద్ధమున అర్జునుడు చంచుత్వము భజించి కౌరవ సేనలను కలచిన మాట నిజమే. మరి ఆరవనాడు పాండవుల మకర

వ్యూహమునకు భీష్ముడు ప్రతివ్యూహ మూహించి క్రౌంచమును పన్ని అందు చంచుత్వ'ము భజించుచు తాను నిలబడినాడు. నిలబడినాడే కాని శత్రుసంహార మాయన ఆనా డెక్కువగా చేసిన దేమియును లేదు. మరియు ఆనాడు భీముడు కురుకుమారులను మూకచావుగా చంపినాడు. భీష్మ డక్కడగూడ అడ్డుపడ లేదు. ఇక చంచుత్వము భజించి ఏమి లాభము? ఆ వ్యూహ మెంత అనుకూలముగా నున్నను భీష్ముడు పాండవులయందలి పక్షపాతముచేత విజృంభించ లేదనవచ్చును. మరి ద్రోణుని మొదటినాటి యుద్ధమున క్రౌంచ వ్యూహమున చంచుత్వము భజించి నిలిచినది అర్జునుడు. ఆనాడు అర్జునుడు గణనీయ ముగా చేసినదిలేదు. ధర్మరాజు చేసినాడు.

"చలమేది కౌరవ సైన్యముల్ వాపెడు
ధర్మనందనుని యుద్దండవృత్తి గంటె? (ఆ1. ప. 199)"

అని ద్రోణు డశ్వత్థామతో అనినాడు. చంచుత్వము భజించి ధర్మరాజు లేడు. ఉన్న అర్జునునకంటె లేని ధర్మరాజే గణనీయముగా విజృంభించినాడు. విజృంభణము లేకపోవుటయే కాదు. ఆనాడు పెద్దగా అర్జునుడు చేసిన యుద్ధ మేమియు వర్ణింపబడలేదు. ఈయన్నింటిని బట్టిచూడగా వ్యూహప్రయోజనము మీద దృష్టిపెట్టి విశిష్టముగా యుద్ధము వర్ణింపబడినజాడ కానవచ్చుటలేదు.

ఇంకను గరుడవ్యూహము కొంత పొసగియున్నది. మూడవనాడు భీష్ముడు గరుడవ్యూహమును పన్ని తా నగ్రభాగమున నిలచి మిక్కిలిగా పరా క్రమించినాడు. ఆనాటి భీష్ముని తీవ్రతకు తాళలేక శ్రీకృష్ణుడు చక్రము తీసి కొని రంగమునకు దూకవలసివచ్చినది. మరియు పన్నెండవనాడు ద్రోణుడు గరుడవ్యూహమును పన్ని తా నగ్రభాగమున నిలచి పాండవానీకమును నిలువ రించి పోరాడినాడు. ఆ యుద్ధము వినుచున్న "ధృతరాష్ట్రుం డచ్చెరువడి యిట్లుపేర్చిన యాచార్య శౌర్య భుజవీర్యంబులు సైరింప నక్కడ నెవ్వరు లేరైరిగదే" (వ. 300) అని ఆశ్చర్యసంతప్తు డైనట్లు చెప్పబడియున్నది. ద్రోణుని నాటి యుద్ధవిజృంభణవిధానమున కావాక్య మొక నిదర్శనము. ఇట్లు గరుడవ్యూహము భీష్మద్రోణులచేత పన్నబడినది. ఆయాదినములందు వారు ద్విగుణముగా శత్రుసంహారము చేయుట కా వ్యూహము లెంతయు అనుకూల పడినట్లు రచించబడియున్నది. మరియు అర్ధేందువ్యూహముతో మూడవనాడు

పాండవులు భీష్ముని ఎదుర్కొనలేకపోయిరి. పదునారవనా డదియే వ్యూహమును పన్నుకొని పాండవులు కర్ణు నెదుర్కొని ఆనాటివిజయమంతయును తమదే అనిపించుకొనిరి. ఆనాడు మకరవ్యూహమున నిలిచిన కర్ణుడు, ఐదవనాడు మకరవ్యూహమున నిలిచిన భీష్మునివలె కాలేదు. ఒకేవ్యూహమును పన్నుకొన్న వీరులలో ఒక డోడినాడు. మరొక డోడలేదు. ఈవిధముగా నున్న మహాభారత యుద్ధమునందలి వ్యూహములు ప్రయోజనదృష్టి కలిగి వర్ణింపబడినట్లు చెప్పవలనుకాదు. ఇది ఎట్లో అట్లే వ్యూహభేదములను పురస్కరించుకొని యుద్ధవర్ణనము భిన్నభిన్నముగా చేయబడలేదు.

యుద్ధవర్ణన

మహాభారతమున ప్రధాన రసము శాంతము. అది నివృత్తి. తిక్కన్న గారు వ్రాసిన పదునైదు పర్వములలో ఐదు పూర్తిగా యుద్ధపర్వములు. పరిమాణమును చూచి మాటాడినచో దాదాపు సగము గ్రంథము యుద్ధవర్ణనకైనదని చెప్పవలయును. యుద్ధ మనగానే వీరము, రౌద్రము, బీభత్సము ఈ మొదలైన రసనిష్యంది భావములు పోషింపబడవలయును. ఇవి ప్రధానములు కావు. శాంతమునకు వీరాదులంగభూతము లైనవి. ఇంతే కాదు. మిగిలినచోట్ల అక్కడక్కడ గల శృంగారాదికములుకూడ అంగములే. అంగభూతము లైనవి అలంకారప్రాయములు మాత్రమే.

ఒకటి రెండుచోట్ల అయినచో జాగ్రత్తగా అంగభూతములైన రసభావములను అలంకార ప్రాయములుగా నిరూపించవచ్చును. కాని భారతము విషయ మట్టిది కాదు. అయిను పర్వములమీద భీష్మద్రోణకర్ణాదులగుపది పదునైదు మంచి కురుపాండవవీరుల నాలంబన ఉద్దీపన విభావములుగా చేసి పదునెనిమిది దినములపాటు జరిగినయుద్ధమును వర్ణింపవలయును. ఎక్కడగూడ ప్రధానరసమైన శాంతము భంజింపబడునట్లుగా నంగములైన రౌద్రభయాన కాదులు రసములుగా పోషింపబడరాదు.అట్లని యుద్ధరసములకు యుద్ధరసస్ఫూర్తి లేకుండ చేయబడరాదు. స్ఫూర్తియే లేనిచో ఇంక యుద్ధవర్ణన ఏమున్నది గనుక? అనగా యుద్ధమును వర్ణించుచు తత్కాలమున తద్రసస్ఫూర్తి కలిగింపబడి అది అట్లే కొనసాగకుండ అరికట్టబడవలయును. అరికట్టబడనిచో ప్రధానరసము దెబ్బతినును. అపుడు నిర్వాణము లేదు.శిల్పము లేదు.కావ్యరసమును కొనియాడుట

లేదు. భారతమున యుద్ధపర్వములను వ్రాయుట అనగా అంతజాగ్రత్తగా వ్రాయ వలయును. తిక్కన్నగా రచ్చే వ్రాసిరి. తిక్కన్నగారి యుద్ధపర్వములు రక్తి గట్టుచున్న వనగా అర్థ మదియే. ప్రధానరసభావము వీగిపోకుండ, యుద్ధరస భావముల స్ఫూర్తి నశించకుండ చేసి చేయుటయే ఆయన శిల్పము. అంతగా విస్తరించిన మహాయుద్ధమును వర్ణించుట అందును యుద్ధరసములు పుంజు కోకుండ రచించుట అసామాన్యమైన మహాకవిలక్షణము కాని మరొక్కటి కాదు.

మహాభారతయుద్ధవర్ణనలో గల చమత్కార మంతయు యుద్ధరసము లను పుష్టము కానీయక అదుపుచేయుటలో నున్నది. ఇందు కనుసరింపబడిన మార్గము లనేకములు :

(1) విరుద్ధరసభావసమ్మేళనముచేత — యుద్ధవర్ణనమున యుద్ధరస ములు పుంజుకొనకుండ అడ్డువేయబడిన విరుద్ధరసములలో శృంగార మొకటి. శృంగారభావము యుద్ధతీవ్రతను వెనుకబట్టించినది.

భీష్ముని ఎనిమిదవనాటి యుద్ధ మైపోయినది. అప్పటి యుద్ధభూమిని వర్ణించు పద్య మిట్లు కలదు. (3-162)

"ధరణి నెర్తుట దోగి ఆభరణకాయ
శస్త్రఖండ జాలంబుల చాల నొప్పె
పలుచగాకుండ కుంకుమ మలది పెక్కు
తెంగు తొడపులు తొడిగిన తెంవవోలె." (భీ. 3-162)

ఈపద్యమున పూర్వార్ధము పట్టియుద్ధభూమి వర్ణనము. అది ఉపమేయము. యుద్ధభూమి రక్తముతో తడిసినది. నరికివేయబడిన సైనికులయొక్క ఆభరణ ములతోడి మొండెము లంతటను పడియున్నవి. బీభత్సస్ఫూర్తిమత్తయైనరచన అది. దాని నట్లే కొనసాగనీయక ఆపుటకు ఉపమానము శృంగారాత్మకము ప్రవేశ పెట్టబడినది. ఇది దానికి విరోధరసభావము. దీనిచేత పూర్వార్ధమునుండి ప్రతీతికి వచ్చెడు యుద్ధరసభావ ముపశమింపజేయబడినది. భావశాంతి ఎప్పుడు చేయబడు ననగా అనుభావములచేత పోషింపబడి ఆస్వాదయోగ్యము చేయబడ దానిభావము తప్పక చెప్పబడవలసివచ్చినప్పుడు. అనగా భావచర్వణ మాత్రము నభిలషించినప్పుడు -భీష్ముని ఎనిమిదవనాటి యుద్ధము ముగియునప్పటికి

యద్ధభూమి అంతయు రక్తసిక్తమై భయావహముగా నున్నది. ఈమాత్రము భావము చర్వణయోగ్యమై ఆనాటియుద్ధతీవ్రత హృదయసంవాది కావల యును. కాని దానియందు హృదయము లగ్నము కారాదు. మొదటినాటి నుండియు యుద్ధ వర్ణన వెంటబడివచ్చుచున్న సహృదయున కాపద్యము పూర్వార్ధము యుద్ధరసస్ఫూర్తి కలిగించుచున్నది. ఆస్ఫురించుటను వెంటనే తద్విరుద్ధముగా శృంగారాత్మకమైన ఉపమానముద్వారా కవి కావలయు నని కొనసాగ నీయకుండ అరికట్టుచున్నాడు. జుగుప్సాదిభావ మభ్యుదయము పొందకుండ శాంతి పొందింపబడినది. ఇక ఆయుపమేయము ఆఉపమానము ద్వారానే చూడబడును. రసస్థితికి పోనీయకుండ స్ఫూర్తిమాత్రపర్యవసితముగా రసనిష్యందు లైన భావనులను నిర్వహించుట యనగా నట్లుండును.

(2) కథానుస్యూతి రక్షణము. - అనగా కథాబీజము మొదటినుండి తుదిదాక విస్తరించియుండునట్లు చూచుకొనుట. మహాభారతమున ప్రధాన కథాబీజము దుర్యోధనుని రాజ్యమునందలి లుబ్ధబుద్ధి. మరియు ధృతరాష్ట్రుని యుపేక్ష. ఈరెండు భావములయొక్క స్థూలరూపములు లాక్షాగృహదహనము, దుర్ద్యూతము, ద్రౌపది వస్త్రాపహరణము మొదలైనవి. వీనిని మొత్తము గ్రంథము మీద విస్తరించిచూపుట యనగా ఎక్కడనెడ వేర్కొనుట యన్నమాట. ఏతా దృశము లైన బీజముల క్రమపరిణామమే ఈయుద్ధము. పాండవుల అరణ్య వాస కాలము పన్నెండు సంవత్సరాలు అజ్ఞాతవాససంవత్సరము మొత్తము పదుమూడు సంవత్సరాలు ప్రధానకథ ఎదుగుబొదుగులు లేక అట్లే యున్నది. కథ ఆగిపోయినది. తిరిగి యుద్ధముతో కథ సాగుట మొదలైనది. ఆయుద్ధము జరిగిన పదునెనిమిదినములును ఏతన్మూలభూతము లైన వెనుకటి కౌరవుల కృత్యములు పాండవులచేత తరచుగా నెమరునకు తీసుకొని రాబడుటతో కథా నుస్యూతి ఎడతెగకుండ రక్షింపబడిన దగుచున్నది. దీనికి రెండుప్రక్కలను వదు నున్నది. ఒకటి ఈవేరుతో యుద్ధరసభావముల విజృంభణమును తిక్కన్నగా రరికట్టగలిగిరి. రెండు పాండవపక్షమున కిది పెద్దఉద్దీపన విభా వముగా చేయబడినది. దీనిని ఆయన రకరకములుగా వర్ణించెను. ఒకచో పాండవవీరుల వీరాలాపము—మరొకచో కౌరవ సైనికులు పాండవుల యందు ఆదరము కలవారని చూపుట—ఇంకొకచో పాండవుల కున్న చేతనాచేతనముల మద్దత్తును నిరూపించుట- మరియు ముఖ్యముగా శ్రీకృష్ణుని కౌరవద్వేషమును

పాండవప్రీతిని చూపుట-ఇట్లీ కథానుస్యూతి పలుమందిచేత పలువిధములుగా రక్షింపబడినది. యుద్ధవర్ణనలో ఇదొక చమత్కార మైన విధానము

భీష్ముని ఎనిమిదవనాటి యుద్ధమున భీముడు లెస్సగా విజృంభించి సునాభుడు మొదలైన కురుకుమారులను ఏడెనిమిదిమందిని హతమార్చినాడు. తమ్ములు పడుటను చూచిన దుర్యోధనుడు శోకాతురుడై భీష్ముని తూలనాడినాడు. అప్పుడు భీష్ము డెదురు శోకించుచు వాని కిట్లనినాడు.

"ఇది మున్న యేను ద్రోణుఁడు
విదురుండును జెప్పినదియ విన వప్పుడు బె
ట్టిదు లగు పాండుతనూజుల
కెదు రై నిర్జింపవశమె యీశుస కైనన్.
మనకుమారులలోన నయ్యనిలతనయు
బారి కగపడువాని నెవ్వారి కైన
కావ దలకొన శక్యంబు గాదు మనకు
నడల పనిలేదు దీనికి నధిపతనయ." (3–79, 80)

మొదటి పద్యము కథాబీజమును స్పృశించుచున్నది. రెండవ పద్యము దుర్యోధనుడును దుశ్శాసనుడును భీమునిచేతిలో పడుటను, అప్పుడు వారిని రక్షించువా రెవరును లేకపోవుటను ఊహ కందించుచున్నది. అట్లనుటలో భీష్మని తాత్పర్య మదియే. అందువలన కౌరవవీరులకు పాండవులయందు పక్షి మున్న దన వలయును. కౌరవుల పక్షమున పాండవులతోడి యుద్ధమున కుత్సాహమంతగా లేకపోవుటనుగూడ భీష్మనితాత్పర్యము స్ఫురింప జేయుచున్నది. ప్రధానరసముదృష్ట్యా అంగరసముల తీవ్రత తగ్గుట కిట్టిచిట్కా లెన్నియో పనిచేసినవి. మరియు ఆనాటియుద్ధమున భీముడు సునాభుడు మొదలైనవారిని పడగొట్టుటచూచి దుర్యోధనునకు సాయము చేయవచ్చిన రాజులు తమలో ఇట్లను కొనిరి.

"నాడు సభ నాడినంతయు నేడ చేయు
నట్టు లున్నాడు మొనతల ననిలసుతుడు
విదురుపలుకులు తలకూడె వేయు నేల
అనుచు వెఱజూచుచుండిరి మనుజపతులు" (8–74)

మరియు భీష్మని తొమ్మిదవనాటి యుద్ధమున కౌరవసైనికులు తమలో ఇట్లనుకొనిరి.

"ధృతరాష్ట్రుండును పుత్రులు
నతిలోభంబున ప్రజాక్షయము చేసిరి ధ
ర్మతనూజు గెలువవచ్చునె
మతి లేరై రింక నేటి మాటలు మనకున్." (3-227)

ఈవిధముగా ప్రధానకథాబీజము, కౌరవ సేనానాయకులయొక్కయు సైనికుల యొక్కయు, తోడువచ్చిన వారియొక్కయు ముఖములనుండి వెలికి తీసుకొని రాబడి యుద్ధరసభావములు మాటిమాటికి అదువులో నుండునట్లు చూడబడినవి. ఈదృశమైన కథానుస్యూతి రక్షణము కౌరవపాండవుల మనోభావముల నభివ్యక్తము చేసినది. యుద్ధముయొక్క తీవ్రానుభూతిని అరికట్టినది. పాండవ విజయమును కౌరవుల ఓటమిని ఒకటికి పదిసార్లు హెచ్చరించినది. యుద్ధపర్వ ములను చదువుచున్నవానికి ఆది సభాపర్వములు అరణ్య విరాటోద్యోగ పర్వ ములతోసహా మనసున్నలో దిరుగునట్లుగా యుద్ధము వర్ణింపబడినది.

3) యుద్ధకథాకథన విధానము—యుద్ధరసములు పుష్టములై ఆస్వాద్య ములు కాకుండ చేయుటలో ప్రముఖపాత్రనే నిర్వహించినది. యుద్ధకథాకథనము రెండు విధములు. సంజయుడు ధృతరాష్ట్రునకు చెప్పుట ఒకటి. వైశంపా యనుడు జనమేజయునకు చెప్పుట మరొకటి. ఈరెండింటి వలనను యుద్ధ విషయ మూపబడి అన్యవిషయము ప్రవర్తించుటకు వీలుకలిగినది. సంజయుడు చెప్పుచున్నప్పుడు దుర్యోధనుని చేతలు తలచుకొని ధృతరాష్ట్రుడు దుఃఖించు టయు, ఇదంతయు నీవల్లనే అయిన దని సంజయుడు మర్మములు నాటనాడుట యుగా నుండును. ఇది కథాబీజము స్పృశింపబడుటయే. ఈవిధముగా పాఠకుల బుద్ధి యుద్ధమును వదలి అన్యవిషయముల యందు ప్రవర్తించునట్లుగా చేయబడి యుద్ధరసభావములు రసములుగా పరిణమించకుండ ఎక్కడికక్కడ తెగదెంపులు చేయబడుటను మనము గమనింపవచ్చును. మరియు కొన్నిచోట్ల సంజయుని సమాధానములు ధృతరాష్ట్రునిపట్ల చవేటములవలె నగుచు చమ త్కారకారిత్వము కలిగి తళతళ లాడుచుండును. భీష్మనియారవనాటియుద్ధ మును వినుచు ధృతరాష్ట్రుడు తన సహజధోరణిలో పశ్చాత్తాప దుఃఖమును ప్రకటింపగా సంజయు డనినాడు.

"సీతనూభవుండు నెఱిగుఱి యెఱుగమి
యెఱిఁగి యెఱిఁగి యతని నేల చెప్ప ?
మనయువేక్షవలన విను నాటి జూదంబ
నేడు కయ్య మయ్యె నృపవరేణ్య." (2-355)

ఈపద్యమున చమత్కార మంతయు మనయువేక్షలో నున్నది. లోకముతీ రెరిగి దానిని భావించినచో సంజయు డెంత ఆక్షేపించి మాటాడుచున్నాడో తెలియును.

సంజయుడు ధృతరాష్ట్రునకు చెప్పుటయే కథనము. ఆయన యుద్ధ భూమినుండి వచ్చు సందర్భమునను, కథన ముపక్రమించుటకు ముందును ఆయిరువుర శోకసంతప్తత వర్ణింపబడును. సంజయుడు వచ్చువాడు సేనాపతి మరణమును వేరొకని దుఃఖించుచు వచ్చును. అది విని ధృతరాష్ట్రుడును దుఃఖించును. ఈవిధముగా యుద్ధకథనము కరుణనాదములతో మొదలగు చుండుటకూడ యుద్ధోల్బణము నరికట్టుచున్నది.

4) కౌరవ పాండవ శిబిర వృత్తాంతము.—యుద్ధావసానమునకు యుద్ధ ప్రారంభమునకు మధ్య అనగా రాత్రిసమయమున కౌరవపాండవ శిబిరము లందు జరుగు వృత్తాంత కథనముకూడ యుద్ధము కాని అన్యవిషయ మై యుద్ధ రసభావముల తీవ్రతను తగ్గించుచున్నది.

ఎనిమిదవనాడు యుద్ధ మైపోయినది. దుర్యోధనుడు కర్ణుని బిలిపించు కొని మాటాడినాడు. ఇక యుద్ధమునుండి భీష్ముని విరమింపజేయుము. నేను వచ్చెదను అని కర్ణుడు ధైర్యము చెప్పగా దుర్యోధను డామాటలు నమ్మకము పట్టుకొని అప్పుడే భీష్ము డున్న శిబిరమునకు పోయి (3-170,171) నీవలన లాభము కనిపించుటలేదు.యుద్ధమునుండి విరమించుకొనుము.నీవు వైదొలగినచో కర్ణుడై నను వచ్చును. నీవలన ఉభయభ్రష్టుడ నగుచున్నాను. అని దుర్యోధను డనగా అందుకు భీష్ము డిట్లనినాడు. గాండీవిని గెలువరాదు. శిఖండిని చంప వీలులేదు. ఇక మిగిలినవారిని సంహరింతును. ఈ మాట నీకు మొదటనే చెప్పి తిని. నీవు పాండవులను సంహరింపుము. నేను పాండవసైన్యమును రూపు మాయింతును. అంతేగాని ఈ అర్ధరాత్రివూట వచ్చి నన్ను నిందించిన ఏమి

లాభము: భీష్ముని మాటలలో సరే యుద్ధమునుండి విరమించుకొందు నని లేదు. సేనాపతులయందు ప్రభువునకు విశ్వాసము లేదు. ప్రభువునకు కూర్చుటయందు సేనాపతుల కిష్టములేదు. విశ్వాసము లేని ప్రభువు ఇష్టము లేని సైన్యమును పెట్టుకొని కొనసాగించెడు యుద్ధముగా కౌరవపక్షమునుండి శిబిరవృత్తాంత కథన రూపముగా భారతయుద్ధము చూపబడినది. ప్రధాన కథాతాత్పర్యము దృష్ట్యా అంగ విషయ నిర్వహణమునం దిది యొక నేర్పరితనము. ఈ విధముగా శిబిరవృత్తాంతకథనము పాఠకుల మనస్సులను అన్యవిషయములయందు ప్రవర్తింప జేసి యుద్ధరసభావముల యనుభవమునుండి తప్పించుచున్నది.

ప్రధానవీరుల పోరు

రెండవనాటి యుద్ధమున భీష్మార్జునులు తీవ్రముగా నెదుర్కొనిరి. వారి యుద్ధమును చూచి సిద్ధచారణగంధర్వాదులు తమలో తా మిట్లనుకొని రని తిక్కన్నగా రొక పద్యము వ్రాసిరి.

"ఒండొరు చండవిక్రమము లోర్తురు వీరల కాక వీరితో
నొండొకరుండు మార్కొనగ నోపునె పూని కృతాంతుఁడైన నా
ఖండలుఁడైన నివ్విధపు కయ్యము లెక్కడ నైన గంటిమే
పాండవ కౌరవోత్తముల బాహువిలాసము లిట్టు లుండునే—" (2.47)

భీష్మార్జునులలో ఎక్కువ తక్కువలు లేవు. ఒకరి కొకరు తీసిపోని పోటు మానిసులు వారు. భీష్మార్జునుల యుద్ధ మెంతనేపు వర్ణించినను అది ఇట్లే యుండును. మొదటినాడును భీష్మార్జునులయుద్ధ మున్నది. అచట తిక్కన్నగారిట్లు వ్రాసిరి.

"కొఱవియ కొఱవియుఁ దాకిన
తెఱఁగున నర్జునుఁడు సురనదీసూనుఁడు చూ
పఱు వొగడఁ దాకుటయు ని
ద్దఱ దిక్కుల సైన్యములును దలపడియెన్." (1-238)

ఇది భీష్మార్జున వీరుల యుద్ధవర్ణనము. భీష్ముడు దేవతలు మెచ్చుకొను నట్లు అర్జునునకు తీసిపోక యుద్ధము చేయును. ఆయన మహాస్త్రము లేమియు ప్రయోగింపడు.

భీష్మునితో వేరొకనదగిన యుద్ధమును భీముడుగాని ధర్మరాజుగాని చేయలేదు.

ప్రకృతివర్ణనలు

యుద్ధపర్వములలో ఏమి ప్రకృతివర్ణనలు చేయుటకు వీలుండును? యుద్ధము సూర్యోదయముతో ప్రారంభ మగును. సూర్యాస్తమయముతో పరి సమాప్త మగును. అందువలన ఎన్ని దినములు యుద్ధము జరిగినదో అన్ని దినములును సూర్యోదయ సూర్యాస్తమయములు సూచింపబడవలయును. ఈ పర్వములలో కవికి వర్ణించుట కున్న ప్రకృతి తావన్మాత్రమే. ఆ యవకాశమును పనిగట్టుకొని అదేపనిగా విస్తరించి వర్ణించరాదు. అవి యుద్ధారంభమునకును యుద్ధవిరమణమునకును సూచనలు అంతమాత్రమే. ఒకగంట కొట్టియైనను ఆ సూచనమును నిర్వహించవచ్చును. గంట కొట్టుటను ఎంత విస్తరించి వర్ణించుటకు వీలున్నదో తాదృశ్యములైన సూర్యోదయ సూర్యాస్తమయములను వర్ణించుట కంతకంటె ఎక్కువ లేదు.

ప్రకృతి జడము. వర్ణన మనగనే అది సగుణ మగుచున్నది అట్లు సగుణము చేయబడినప్పు డది ఆయాప్రకరణముల కనుకూలమై గ్రంథసందర్భములను దీప్తికి తేవలయును. ఆ విధమైన ప్రకృతివర్ణనమే వర్ణనము. అనగా కవి తన ఊహాశక్తి చేత జడమునందు చేతనతను కల్పించి దానిని కావ్యార్థము నుద్దీప్తి హేతువుగా నిర్వహించుటయే శిల్పము. తిక్కన్నగా రీ పర్వమున ఈ విషయమును చక్కగానే నిర్వహించినారు.

"సోమాన్వయ ప్రదీపకుఁ
డీ మెయి తేజోవిశేష మెసకం బెసగం
గా మెఱయుట గనుగొని సి
గ్గై మఱువడు మాడ్కిఁ గ్రుంకె నర్కుం డంతన్."

దీనికి మీద ఒక పద్య మున్నది. (1-293, ‘ఓ)

'శాంతనవుఁడు తేజోదు
ర్దాంతుం డై నా వెలుంగు ధర కెల్లను జా
లింతు నినుఁ డస్తశైలో
పాంతమునకు జనిన నేమి యని నట్లుండెన్."

పై పద్యము తరువాత ఇం కొక పద్య మున్నది (300)

"జలరుహంబులు పాండవ సైనికుల మొ
గంబు లట్టుల విన్న నై కాంతి దఱిగె
వారి మనముల భీత్యంధకార మడరు
కరణి జీకటి యెడనెడ గవియుదెంచె".

ఈ మూడు పద్యములను మొదటిదినము సాయంకాలము యుద్ధము సమాప్త మగుటను చెప్పుచున్నవి. భీష్ముడు మొదటినాడు తీవ్రముగా విజృం భించి యుద్ధము చేసినాడు. అతడు రెండవసూర్యునివలె వెలిగిపోవుచున్నాడు. ఈ సూర్యు డస్తమించినచో ఏమియు కాదు. నే నున్నానుగదా అన్నట్లున్నాడు. భీష్ముడు చంద్రవంశములోనివాడు. తనముందు చంద్రుడే నిలువలేకుండ పోవు చున్నాడు. కాని ఇపు డీ భీష్ము డాతని వంశమున పుట్టినవాడు. తనను మించి వెలుగుచున్నాడు. ఈ పరిస్థితికి సూర్యుడు సిగ్గుపడినాడు. ఇక మొగము చూపించలేక చాటుచేసికొనినాడా అన్నట్లుగా అస్తంగతు డైనాడు. సూర్యా స్తమయము కాగా పద్మములు ముడుచుకొనును పాండవసైనికుల మొగములకు వలె ముడుచుకొన్నవి. చీకట్లువచ్చినవి. ఎట్లనగా పాండవపక్షము వారి మన సులనుండి భీత్యంధకారము వెలికివచ్చినట్లు.

మరియు నీ పద్యము లేమి చెప్పుచున్న వనగా ఆ రోజంతయు యుద్ధము చేసిన భీష్ముని చెప్పుచున్నవి. తత్ఫలము ననుభవించిన పాండవులను చెప్పు చున్నవి. మొదటినాటి యుద్ధము సమాప్తమగునప్పటి కున్న ఉభయపక్షముల పరిస్థితిని ఆ పద్యములు వ్యక్తముచేయుచున్నవి. భీష్ముడు సూర్యుడు జీవలోక మునువలె పాండవపక్షమును తపింపజేసినాడు. సూర్యుడు చూచి సిగ్గుపడవలసి నంత తేజోవిశేష మానాడు భీష్మునియందు వెలికివచ్చినది. సూర్యుడు సిగ్గుపడు టను కవి ఆపాదించి చెప్పుచున్నాడు.ఇట్లు చెప్పుటద్వారా భీష్ముని యుద్ధతీవ్రతను స్ఫురింపజేయుచున్నాడు. నిజముగా భీష్ము డంతగా విజృంభించినాడా? అవును. అందువల్లనే ఆనాటి రాత్రికి ధర్మరాజు శ్రీకృష్ణునివద్దకుపోయి తానిక యుద్ధమును విరమించు కొనుటనుగూర్చి చెప్పెను. భీష్ముని యుద్ధమునుచూచి ధర్మరాజు భయ పడినాడు. సూర్యుడు సిగ్గుపడుట యనగా ధర్మరాజు భయపడుట యని యర్థము

ధర్మరాజు వెఱగుపడుటను సమర్థించునట్లుగా కవి సూర్యాస్తమయము నూహించి ప్రాసెను. భీష్మునిచేతిలో దెబ్బతిన్న పాండుసైనికుల మొగములు సూర్యు డస్త మించిన పద్మములు. భీష్మునితో పోరుట అసాధ్యముగా నున్న దని వారు భయ పడినారు. ఆభయమే చీకటి. ఈవిధముగా ప్రకరణమునకు దీప్తి కల్గించు విధ ముగా ప్రకృతి విషయముల నుచిత రమణీయముగా వర్ణించుట శిల్పపారగుని వని.

భీష్ముని తొమ్మిదవనాటి యుద్ధమునను సూర్యాస్తమయ మైనది.

"తానస్త శిఖరి మఱువడఁ
బోనియపుడు పాండురాజపుత్రవిరాజ
త్సేన పొడ వడఁగు నను కృప
నో నలినాప్తుండు గ్రుంకె నుర్వీనాథా !" (3-270)

తొమ్మిదవనాడుకూడ భీష్ముడు తీవ్రముగానే యుద్ధము చేసినాడు. ఆపది దిన ముల యుద్ధములో శ్రీకృష్ణుడు చక్రము తీసికొని భీష్ముని సంహరింతు నని పూనికచేయుట రెండవసారి జరిగినరో జది. కృష్ణుడు యుద్ధమున మూడవనా డట్లే భీష్మునిమీదకు పోయినాడు.—ఈసూర్యాస్తమయ పద్యమును మొదటినాటి పద్యముతో పోల్చి చూడవలయును. ఆపద్యములో పాండవుల ప్రసక్తి లేదు. ఈ పద్యమున నున్నది. భీష్మునియుద్ధము పదిదినములు గనుక పది సూర్యాస్తసమ యము లున్నవి. ఈరెండురోజులలో తప్ప మరొకనా డవి ఈవిధముగా కథా పురుషుల తత్కాలపు స్థితిగతివిశేషముతో జోడించి వర్ణింపబడలేదు.

పాండురాజపుత్ర విరాజత్సేన పొడ వడగునను కృపతో సూర్యు డస్త మించుట ఉహింపబడినది. ప్రకాశించుచున్న సేన, విక్రమించుచున్నసేన అని విరాజత్సేన కర్థము. ప్రకాశింపతగినసేన అనికూడ చెప్పవచ్చునా? ప్రకాశించు చున్న సేన విక్రమించుచున్న సేన నశించు నని సూర్యునకు దయకలిగినది. అంత వరకు పాండవసేన విజృంభించుచునే యున్నది. ఆ విజృంభణము పొడవడగు టకు దగ్గర పడుచున్నది. ఇక విక్రమము చూపలేనిస్థితి రాబోవుచున్నది. సూర్యు డస్తమించినాడు. దీనికంతకు తాత్పర్య మేమనగా పాండవసేన విక్ర మించి శత్రునాశనము చేయవలయు నని సూర్యుని అభిలాష యని. అదే కృప. సూర్యునకు కృప యేమిఁ కవిచేత ఆపాదింపబడినది.

ఆనాటిరాత్రి ధర్మరాజుచేత ప్రార్థింపబడి భీష్ముడు పాండవులయందలి ప్రీతిచేత తాను యుద్ధమునుండి విరమించుటకు వా రేమి చేయవలెనో చెప్పి మరునాడు యుద్ధమునుండి విరమించినాడు. తనవలన పాండవసేనాబలము రూపు మాసిపోగలదు. తా నట్లు విజృంభించి యుద్ధము చేయరాదు. వారు మాసిపోదగిన వారు కారు. వారు ధర్మాత్ములు. ఆవిధముగా భీష్మునకు పాండవులపట్ల కృప యున్నది. అందువల్లనే ఆయన మిక్కిలిగా విక్రమించుటయే లేదు. ఆమాత్రము తాకుటనే వా రోర్చుకొనలేక పోవుచున్నారు- భీష్మునకు పాండవులు జయించుట యిష్టము. తాను యుద్ధరంగమున ఉన్నంతకాలము పాండవులు జయించలేరు. అందువలన తాను యుద్ధమును విరమించుట కొక ఉపాయమును ధర్మరాజుకు చెప్పినాడు.

మొదటినాటి యుద్ధావసానమునకు భీష్ముడు తేజోవిరాజితు డైన సూర్యుడు. తొమ్మిదవనాటి యుద్ధావసానమునకు సూర్యుడు పాండవులయందలి దయచేత అస్తగిరిమాటుకు పోయినాడు. అనగా భీష్ముడు పాండవులయందలి దయచేత ఆరాత్రికి ధర్మరాజుచేత ప్రార్థింపబడి యుద్ధమునుండి విరమించుకొన బోవుటను వ్యంజింప జేయుచున్నది. నిజముగా పాండవులయందు దయగలవాడు భీష్ముడు. అది సూర్యునియం దారోపించబడినది. దీనిమొత్తము తాత్పర్య మిట్లు: భీష్ముడు సూర్యునివలె ప్రతాపోష్మము కలవాడు. తా నింక యుద్ధమునుండి విరమించనిచో పాండురాజపుత్రులయొక్క విరాజత్సేన రూపుమాసిపోవును. అది కూడదు అని తొలగినాడు. అది ఎట్లున్నదనగా పాండవులందలి దయచేత సూర్యుడు తన వెలుగుల నుపసంహరించుకొని అస్తంగతుడైన ట్లున్నది. సూర్యాస్తమయమైన దనగా యుద్ధము ముగిసినట్లు. ఆతరువాతకూడ ఎనిమిది దినములు యుద్ధము జరిగినది. అయినను అది పాండవుల కంత భారము కాదు. భీష్మునితీవ్రతవంటి తీవ్రత తరువాతి కౌరవసేనావీరులలో లేదు. భీష్మునకు పాండవులయం దున్నంత కృప మరి యేకౌరవపక్షమునందలి ఇతర వీరున కును లేదు.

పాండవులయందు జాలిగొని సూర్యు డస్తమించుట ఆ పదునెనిమిది దినములయుద్ధములోను ఒక్క ఈ తొమ్మిదవనాడే చెప్పబడినది. భారతయుద్ధ మున భీష్ముడు ప్రదర్శించిన తీవ్రతను, పాండవులం దున్న వానిదయ మున్నగు వాటిని క్రమముగా సూర్యునియం దున్నట్లు అస్తమించుటయందు రూపించుచు

రెండు పద్యములు వ్రాసి తిక్కన్నగారు కావ్యగౌరవమును ప్రకరణౌచిత్యమును గల వర్ణనము నిమిడ్చి సాధించినారు. వర్ణనములయం దౌచిత్యమునా నిట్లుండ వలెను.

శిఖండి

విచిత్రవీర్యుని కొరకని భీష్ముడు కాశీరాజుకూతుండ్రను మువ్వురను అంబ - అంబిక - అంబాలిక అనువారిని బలిమిమై గొనివచ్చెను. అంబ అంతకు ముందటినుండియు సాళ్వ డనువానిని ప్రేమించుచున్నది. ఆమాట ఆమె భీష్మునకు చెప్పగా అందుకు సమ్మతించి ఆయన ఆమెను సాళ్వునివద్దకు పంపినాడు. ఇతరులకొరకు వరియింపబడి గొనిపోబడినందున అంబను సాళ్వ డంగీకరింప లేదు. ఒకరి నామె కా దన్నది. ఆమెకోరినవా డామెను కాదనినాడు. ఆమె రెంటికిం జెడినది.

అంబకు భీష్మునిమీద కోపము వచ్చినది. వానిఅంతు చూడవలయు ననుకొన్నది. ఘోరముగా తపస్సు చేసినది. ఆమెకు రుద్రుడు ప్రత్యక్షమై ఆమె కోరిన వరము నిచ్చెను. ఆ కోరిక సిద్ధించుట కామె ద్రుపదమహారాజుకు కూతురై పుట్టెను. వరముప్రకార మా తరువాత పురుషుడుగా మారును. ఎట్లును పురుషుడుగా మారుట కలదు గనుక చిన్నతనమునుండి ద్రుపదు డా పిల్లను పిల్లవా డట్లు పెంచెను. అందరును పురుష డనియే అనుకొనుచున్నారు. ద్రుపదుడు తొందరపడి దశార్ణదేశాధీశుని కుమా ర్తెను తెచ్చి తనకొడుకునకు వివాహము చేసెను. ద్రుపదమహారాజు కొడుకు పురుషుడు కాదనియు స్త్రీ అనియు పెండ్లి కూతురు కనిపెట్టినది. ఆమె తనతండ్రి కావిషయ మెరింగించినది. ద్రుపదుడు తనను మోసముచేసినా డని మండిపడి యుద్ధమునకు సిద్ధమై వచ్చెను. పాపము ద్రుపదునికొడుకువేషముకూతున కిది అంతయు అవమాన మనిపించి ఆమె అడవులుపట్టిపోయినది. అచ్చట ఆమె కొక యక్షుడు కనిపించి ఆమెయందు జాలికల వాడై కొంతకాలమునకు తనపుంస్త్వమును ఆమె కిచ్చి ఆమె స్త్రీత్వము తాను స్వీకరించెను. ఆవిధముగా ఆమె తనస్త్రీత్వమును విడిచి పురుషుడైనది. స్త్రీగా ఉన్నప్పు డామెవేరు శిఖండిని. పురుషుడుగా మారగానే పేరును మారి శిఖండి యైనది. శిఖండి యనగా భీష్ముని వధించుటకుగాను ద్రుపదునకు కూతురుగా బుట్టి కొడుకైన

అంబ యన్నమాట. అట్లు పురుషుడుగా ఉండుటకు కొంతకాలమే శిఖండికి వీలు న్నది. ఆ గంధర్వునకు శిఖండినికిని జరిగిన ఒప్పందములో ఆ కాలనియమ మున్నది. కాని శిఖండి ఎప్పటికి పురుషుడుగానే ఉండిపోయెను. ఎట్లనగా—శిఖం డినిస్త్రీత్వము తీసికొన్న యక్షుడు తిరిగి నగరమునకు పోలేదు. ఆ వనమునందే యుండెను. కుబేరుడు వానిని వెదకుకొనుచు ఆవనమునకు వచ్చెను. కుబేరుడు తనను పిలిపించునంతకు వాడు స్వామిని చూడబోలేదు. కుబేరునకు కోపము వచ్చి ఈ స్త్రీవేషముతో నిట్లే ఎల్లకాలము నుండు మని శపించెను. అందువలన యక్షుడు పురుష డగుటకు లేదు. కావున శిఖండి స్త్రీ యగుట లేదు. ఆ విధముగా శిఖండి పురుషుడైనాడు. శిఖండి మరణించినతరువాతగాని యక్షుడు పురుషుడు కాడు. శిఖండి ద్రోణాచార్యునివద్దనే ధనుర్విద్యలు నేర్చెను శిఖండితో భీష్ముడు యుద్ధము చేయడు. అది యొక ప్రతిజ్ఞ.

భీష్మవధ

యుద్ధ మింకను మొదలు కాలేదు. కాబోవుచున్నది. ధర్మరాజు పాద చారియై భీష్మునివద్దకు పోయి అతని కిట్లనెను.

'అనఘ నీ కెదిర్చి యని సేయువాఁడ నై
ము న్ననుజ్ఞ గొనఁగ నిన్ను గాన
నెమ్మి వచ్చినాఁడ నీచేత దీవన
వడసి చనిన నేను పగఱ గెలుతు.' (1-156)

'అన విని గాంగేయుఁ డక్కట నీ విట్లు
ననుదేక తక్కిన శాప మిత్తు
వచ్చితి మే లయ్యె వైరుల నిర్జింపు
మిఁగాకయును వర మెద్దియైన
నడుగుము నీకుగా నని నేయు టొక్కటి
దక్కంగ నావుడు ధర్మసుతుఁడు
రాజుపక్ష మై రణము నేయుము నాకు
హిత మగు కార్యంబు మతిఁ దలంపు

మనుడు నట్లకాక యట నీతలం పేమి
యనిన భీష్మతోడ సతఁడు నిన్ను
పోర గెలుచువిధము బోధింపు మనుటయు
సన్మితాస్యఁ డగుచు శాంతనవుఁడు.' (1.157)

భీష్మవధావిధానమున కివి రెండు పద్యములును బీజభూతములు. ధర్మరాజు యుద్ధము చేయుటకు భీష్ముని అనుజ్ఞ కావలయునా? అది దీవనవంటి దనియు ధర్మరా జనుచున్నాడు. అందువలన ధర్మరాజు శత్రువులను జయించును. ధర్మ రాజు శత్రువులను జయించునట్లుగా భీష్మ డాశీర్వదింపవలయును. అదే యుద్ధముచేయుట కనుమతి.

ధర్మరాజు సమరకౌతుకి. ఆయనకు జయము కావలయును. భీష్ముడు కౌరవపక్షమున సేనానాయకుడై యుండియు ధర్మరాజు జయించుటను కోరు చున్నాడు. యుద్ధమునకు ముం దొకసారి ధర్మరాజు వచ్చి తనతో మాట్లాడి పోవలయు నని భీష్ముడు మనస్సులో గాఢముగా ననుకొనినాడు. భీష్మ డను కొన్నట్లే ధర్మరాజు పోయినాడు. భీష్మునకు చాల సంతోషమైనది. శత్రువు లను జయించునట్లు యుద్ధముచేయుట కనుజ్ఞ యిచ్చినాడు. "వైరుల నిర్జింపుము" —ఎవరు వైరులు? తా నెవరికి సేనానాయకత్వము వహించినాడో వారే శత్రువులు. తనను జయించినచో పాండవులు శత్రువులను జయించినట్లే. పాండవులు శత్రువులను జయింపపచ్చును. పాండవులు తనను జయింప వచ్చును. తాను వారిని జయించుమాటయే లేదు ఈ పునాదిమీద భీష్మపర్వము నడచినది. పదిదినములయుద్ధము కొనసాగినది. ధర్మరాజు భీష్ముడు రాజు పక్షమే యుండవలయును. అటుండి ఇటు తన కాయన హితమును చేయవల యును. శల్యునివిషయమునకూడ ధర్మరా జిట్లే కోరినాడు.[18] శల్యునితో నీ విట్లిట్లు చేయమన్నట్లు ధర్మరాజు భీష్మునితో అనలేదు. అందుకే నీ ఆంతర్య మేమిటో చెప్ప మని భీష్మ డడిగినాడు. భీష్ముడు తనను యుద్ధమున గెలుచు నుపాయము బోధింపవలయును. అది ధర్మరాజు ఆంతర్యము. భీష్ముని ఎవరును జయించలేరు. ఆ విషయము ధర్మరాజుకు తెలియును. అందుకే ఇట్లు ప్రార్థించుట. నిన్ను యుద్ధములో గెలుచు ఉపాయము నీవు చెప్పకున్న మేము నిన్ను గెలువలే మనగానే భీష్మునకు చిన్ననవ్వు వచ్చినది. తన మహనీయ

18. ఉద్యోగపర్వము 1–109, 110

బలపరాక్రమ విషయము ధర్మరా జెరిగి మాటాడుచున్నాడు. అది తనకు నంతో షముగా నున్నది. ఆ నంతోషములో అనినాడు—'నను మార్కొ-ని గెలువగ న య్యనిమిషులకు నరిది'అని, 'అనుడు అట్లగుటగదా నిను వేడెదను-' (1-158) అని కుంతీతనయు డందుకొని పలికినాడు. కాని తనను పోర గెలుచు ఉపాయ మప్పుడు భీష్ముడు ధర్మరాజుకు చెప్పలేదు. తరువాత రమ్మన్నాడు. ఆ ఉపా యము చెప్పుట కిప్పుడు తగినసమయము కాదు. అనగా తగినసమయము రానీ చెప్పెదనులె మ్మని యర్థము. భీష్ముడు తనను పాండవు లెట్లు యుద్ధమున జయించవలెనో దానిని బోధించుట కుద్యుక్తుడైనాడు. దేనికైనను తగిన సమ యము రావలయును. తొందరవడిన పనులు గావు. ధర్మరాజు తొందరపడినట్లే భీష్ముడు భావించినాడు. అది నిజముకూడ. యుద్ధమే మొదలు కాలేదు. ని న్నెట్లు జయింపవలయునో చెప్పము - అని అడుగుట తొందరపడియే కావలయును. కొన్నాళ్లు యుద్ధము చేసినమీదట ఎంతకును భీష్ముని జయించుటకు వీలుగా నప్పుడు అప్పుడు పోయి తాతా అనినచో అది తొందరపడకపోపుట యగును. సమయము వచ్చినప్పు డడుగుట యగును. అట్లడుగు మని భీష్ముడు ధర్మ రాజుకు సలహా యిచ్చినాడు. యుద్ధము మొదలైనది.

భీష్ముడు యుద్ధము చేసినట్లే లేదు. యుద్ధము మూడవనాడు తొమ్మిదవ నాడు భీష్ముని మహావీరవిహారమును సహింపలేక శ్రీకృష్ణుడు స్వయముగా చక్రము తీసికొని భీష్మసంహారమునకు కడంగినాడు. ఆనాడు భీష్ముడు భీషణా కారుడు. పాంచాలబలముల నానా డాయన చలిచీమలసు కాలచమరినట్లుగా కూలగొట్టినాడు. ఎవరును ఏమియు చేయలేక పోయిరి. పాండవులు నివ్వెరపడి ప్రక్క కొదిగిరి. అప్పుడు సూర్యు డస్తమించి ఆనాటికి యుద్ధ మాగినది. కాబట్టి పాండవులు బ్రతికి బయటపడినారుగాని లేనిచో ఒక్కజీవుడును చేతికి వచ్చెడు వాడు కాడు. ఆనాడు ధర్మరాజే యుద్ధమును మాన్పించినాడు. గాంగేయునిచేత తాము భంగపడినట్లే పాండవులందరును తలచిరి. ఆనాడు దుర్యోధనాదులు భీష్ముని తెగ పొగడినారు. ధర్మరాజు తనబలము పెండువడిపోవుటను గమ నించి నిశాసమయమున రహస్యముగా భీష్మునివద్దకు పోయినాడు. దుర్యోధనుని వక్షమున యుద్ధముచేయుచున్నను భీష్ముడు తనకు హిత మైనదానిని చేయుటకు సంసిద్ధు డని ధర్మరాజుకు మంచినమ్మక మున్నదికదా! శ్రీకృష్ణుని, తమ్ములను తీసికొనిపోయినాడు. ఒక్కనికిగాను ఇంతమంది పోవుటచేత ఆపనియొక్క-

అవసరము తెలియుచున్నది, మరియు నాపని చేసిపెట్టువాని కిందరు పోవుట ఎంతో గౌరవము. భీష్ముడు నిజవధోపాయ మిట్లు చెప్పినాడు. "ఇందరు వచ్చి యిట్టు లడుగ మీకు ప్రియమైన కార్యంబు మెయికొనంగ గనుటకంటెను నుక్కృతంబు గలదెా నాకు. ఏ నాయుధవ్యాపారంబువలన నుదాసీనత్వంబు నొందినను నన్ను జయింప సమకూరు...మరియు నొక్కవ్రతంబు పూనినవాడ. వుట్టినప్పుడు లేక నడుమ దైవం బిచ్చిన పురుషత్వంబు గలవానితోడ కయ్యంబు సేయంగాన మీకు నుపాయంబు సెప్పెద. ద్రుపదునపత్యం బైన శిఖండి యట్టి వా డగుట...విశేషించి ముందటి పుట్టువున అంగన యగుట వాని కెదురేయ కుండుదు. అర్జునుండు వానిం బురస్కరించుకొని వచ్చి ఏ నేయుట మానిన యెడ నొప్పించి పడవైచునది. పదంపడి బంధుమిత్రు లగు ధార్తరాష్ట్రుల గెలుచుట సుకరం బగు నిది నాపనువు. ఏను వనిచినట్లు చేయుండు." (3-302)

ఈ ఉపాయంబును భీష్ముడు సహృదయముగానే చెప్పినాడు. అనగా పాండవుల మనస్సులో నున్నదానికి అనుకూలముగా చెప్పినాడు. అనగా ఏమి చేసియైనను భీష్మునిపెడద వదలించుకొనవలసిన అవసరము పాండవులకు కల్గి నది. భీష్మవధ పాండవుల పరాక్రమమువల్ల జరిగినది కాదు. భీష్ముని పాండవుల యందలి దయచేత జరిగినది.

యుద్ధము వదియపనాడు భీష్మునకు యుద్ధ మనగా విసుగు పుట్టినది. ధర్మరాజు నుద్దేశించి యి ట్లనినాడు. "ఆసురవిధి యైన యుద్ధములతోడనే జీవితము గడచిపోయినది. విసుగు వుట్టుచున్నది. మీరు సాహితమును కోరుదురు గాక. త్వరగా శిఖండిని ముందుబెట్టుకొని రండు. వచ్చి ఒక్కపెట్ట నాపై బడి యేయుడు. ఇక ఆలస్యము చేయవద్దు"- అని. పాండవుల విషయమున భీష్ముడు జాలిగొనుటను దేవత లగ్గించివలికిరి. అట్టిచో "శిఖండిచావము వెనుకం దన విల్లు నిల్పి వెస నాతం డేసిన భంగిగ నరుఁ డేసెను దొడ్డ నారసంబుల భీష్మున్." (3-402)

అర్జునుడు భీష్ముని పడద్రోసినాడు. ఉత్తరాయణము వచ్చువరకు ప్రాణములను శరీరమును విడిచిపోనీయక భీష్ముడుంచుకొనినాడు. అంతకాల మును అంపశయ్యను పవళించినాడు. అర్జునుడే అమ్ములతో తగిన ఉపధాన మునుగూడ చేసిపెట్టినాడు.

అట్లుండియుండి కాలము పక్వమైపచ్చినవాడు—"ధారణానుక్రమంబున సమాహితాత్ముం డయి వాయువుల సన్నిరుద్ధంబు జేసిన నవి యూర్ధ్వగతిం గైకొ నియె నమ్మహాత్ముం డవయవంబులం బ్రాణంబులు వావికొనుచు వచ్చునయ్యె చోట్ల శల్యరహితంబు లగుచుండె నట్లగుటం గాంచి కృష్ణాదు లగు నఖిలజనంబులు నాశ్చర్యభరితాంతఃకరణు లగుచు కీర్తించిరా సంయమచతురునిచే సర్వాయతన సన్నిరుద్ధం బై యాత్మ మూర్ధంబు భేదించి మహోల్కాకారంబున నాకసంబు కెగసి కొంతడ వ్వరిగి యంత నంతర్హితం బయ్యె నప్పుడు పుష్పవృష్టి గురిసె."[19]

భీష్ముడు

ఒక అభినివేశముతో మహాభారతయుద్ధము జరుగక తప్పనిపరిస్థితులు కల్పించిన ధృతరాష్ట్రుడును అతని నూర్గురు కుమారులును వారి మిత్రుడు కర్ణుడును . యుద్ధము చేయకతప్పక చేసిన పాండవులును భీష్మునితో రక్త సంబంధము కలవారు. అసలు కౌరవరాజ్యసింహాసనము భీష్మునిది. ఆహక్కును ఆయన స్వయముగా వదలుకొనెను. మరియు తనకు సంతానము లేకుండ ఆయన చేసికొనెను. మహాభారతపురుషులలో ఆయన ఉత్తాలతాలప్రమాణ కీర్తి తనూయష్టి.

భీష్ముని తల్లిదండ్రులు గంగాదేవియును శంతనుడును. శంతనున కింకొకభార్య కలదు. ఆమెపేరు సత్యవతి. ఆమె కిద్దరు కొడుకులు.చిత్రాంగదు డొకడు. విచిత్రవీర్యు డొకడు. సత్యవతిని శంతనునకు వివాహము చేయుటలోనే భీష్ముడు తాను వివాహ మాడ నని ప్రతిజ్ఞ చేసినది. భీష్మునకు విచిత్రవీర్యుడు సవతి తమ్ముడు. చిత్రాంగదుడు బాల్యముననే పోయినాడు. విచిత్రవీర్యునకు అంబిక-అంబాలికలతో భీష్ముడు వివాహము చేసినాడు. శంతనునితో వివాహము కాక మునుపు సత్యవతికి పరాశరమునీంద్రునివలన వేదవ్యాసుడు పుట్టినాడు. ఆ విధముగా భీష్మునకు వేదవ్యాసు డన్నగారు గాని తమ్ముడుగాని యగును. వేదవ్యాసుడు – భీష్ముడు - విచిత్రవీర్యుడు – ఈ ముగ్గురును అన్నదమ్ముల వరుసవారు. వేదవ్యాస విచిత్రవీర్య లేకగర్భజనితులు. తండ్రి ఒక దగుట చేత భీష్మున కాయిద్దరును అన్నదమ్ములవరుసలోనివా రైరి. విచిత్రవీర్యుడు సంతానము లేకుండ మరణించినాడు. భీష్ముడు వివాహ మాడుటకు వీలులేదు గనుక విచిత్రవీర్యుని భార్యలయందు వేదవ్యాసునివలన సత్యవతి నియమించుట

---

19. అనుశాసనికపర్వము 5–468

చేత దేవరన్యాయమున జేసి వరుసగా ధృతరాష్ట్ర పాండురాజులు పుట్టిరి. ధార్తరాష్ట్రులు నూర్గురు కౌరవులు. పాండవులైదుగురు పాండవులు. కౌరవ పాండవులమధ్య జరిగినది భారతయుద్ధము.

భీష్మునకు వివాహమాడుట యున్నచో రాజ్యమున కాయనయే వారసుడు. సత్యవతిసంతానమునకు రాజ్యము రావలయుట కొరకే భీష్ముడు వివాహమాడుట లేకుండచేయబడినది. ఆ విధముగా కౌరవపాండవులకు భీష్ముడు తాతగారు. శ్రీ మహాభారతమున భీష్మునిచరిత్ర యిట్టిది. భీష్ముడుగా పుట్టక మునుపుకూడ భీష్మునకు చరిత్ర యున్నది. అప్పుడాయన ఎనిమిదిమంది వసువులలో ఎనిమిదవవాడు. అతనిపేరు ప్రభాసుడు. ఈ ఎనిమిదిమందియు తమ తమ భార్యలతో విహారమునపోయి వసిష్ఠుని హోమధేనువును దొంగచాటుగా పట్టుకొనిపోయిరి. ఆవిషయమున ప్రధానుడుగా పనిచేసినది ప్రభాసుడు. తన భార్య ప్రేరణమువల్ల ఆయన అట్లు చేసెను. అందునిమిత్తమై వచ్చిన వసిష్ఠుని శాపమువల్లనే ప్రభాసుడు భీష్ముడై పుట్టి మర్త్యలోకమున వెడ్డకాలముండి అనపత్యుడై, భారతయుద్ధమును ప్రారంభము చేసి పదినములు నిర్వహించి అంపశయనమున పండి తనయిష్టము వచ్చినప్పుడు చనిపోయినాడు.

భీష్ముడు తల్లివద్దనే పెరిగినాడు. వానికి విద్యాబుద్ధులు నామెయే తీర్చిదిద్దినది. భీష్మునకు గురువు వసిష్ఠుడు. పూర్వజన్మకథ అది వేరు. భీష్ముడు వేదవేదాంగములు చదివినాడు. సకలశాస్త్రములు చదివినాడు. శుక్రబృహస్పతుల కేమాత్రము తీసిపోనట్లుగా చదివినాడు. అస్త్రవిద్యను పరశురాముని యంతటివాడైనాడు. ఆత్మజ్ఞానరూపమైన బ్రహ్మవిద్యయందు సనత్సుమారాదుల యట్టివాడుగా నయ్యెను. ఈ విధముగా భీష్ముడు సర్వజ్ఞుడు.

భీష్ముడు గొప్ప పితృభక్తుడు. తండ్రియభీష్టము నెరిగి, దాశరాజు కడకు పోయి వానికోరిక తీర్చుటకు రాజ్యపరిత్యాగమును, ఆజన్మబ్రహ్మచర్యవ్రతపరిగ్రహమును చేసి సత్యవతిని తెచ్చి తనతండ్రికి వివాహము చేసెను ఇంత పనిచేసినందుకని దేవతలు వానిని భీష్ముడు అని పొగడిరి. అంతకుముందాతనిపేరు గాంగేయుడు. అ తరువాతనుండియే భీష్ముడు. భీష్ముడు చేసిన ప్రతిజ్ఞ దేవతల కంతగా భయావహమైనది. రాజ్యమును త్యజించుటచేత లోభమును, బ్రహ్మచర్యవ్రతము నంగీకరించుటచేత కామమును ఏకకాలమున

జయించినవానిని చూచి దేవత లంతగా భయపడుదురు. భీష్మునిచేసిన త్యాగము దేవతల కెంత భీతావహ మైనదో, శంతనున కంతకుమించి సంతోషావహ మైనది. అందుకనే కుమారునకు స్వచ్ఛందమరణముగా వర మిచ్చినాడు.

విచిత్రవీర్యునకు కాశీరాజుకూతులను స్వయంవరమున జయించు కొని వచ్చి వివాహము చేసినాడు భీష్ముడు. విచిత్రవీర్యుని మరణానంత రము సత్యవతి భీష్ముని వివాహమాడు మని బలపంతపెట్టినది. కాని భీష్ముడు లొంగలేదు.

పాండురాజు మరణానంతరము అడవులనుండి తిరిగి వచ్చిన పాండు కుమారులను ధృతరాష్ట్రు డాదరించుటకు ప్రోద్బలముగా నుండి కురుపాండవు లకు ద్రోణాచార్యులవద్ద విద్య చెప్పించినది భీష్ముడు. ఆయన ఎప్పుడును ధర్మ పక్షము నవలంబించి మాటాడును. పాండవులు ధర్మాత్ములు. పాండవులు ద్రౌపదిని వివాహమాడినతరువాత దురాలోచనలు చేయుచున్న తండ్రికొడుకులకు ధృతరాష్ట్రు దుర్యోధనుల కుచితమును భీష్ము డుపదేశించినాడు. వారు విన లేదు. ధర్మరాజు రాజసూయయజ్ఞము నొనరించెను. యజ్ఞపురుషునిగా శ్రీకృష్ణుని పూజింపు మని భీష్ముడు ధర్మరాజుకు బోధించెను. శిశుపాలు డా మాటను కాదని ఎదురుతిరిగియే శ్రీకృష్ణునిచేత హతుడైనది.—ఇంతవరకు ఇది ఆది సభాపర్వములలో నున్న భీష్మునిచారిత్రక రేఖాచిత్రము. ఆరణ్య పర్వము భీష్మునికథను చెప్పదు. విరాటోద్యోగములలో తిరిగి భీష్ము డున్నాడు. ఉత్తరగోగ్రహణసందర్భమున పాండవుల అజ్ఞాతవాససమయకాల విషయమును నిరూపించి ఉన్నరూ పేర్పరచినది భీష్ముడు. ఉద్యోగపర్వమున సంజయుడు రాయబారము పోయి వచ్చినతరువాత కర్ణుని దుర్నయములను ధృతరాష్ట్రుని దృష్టికి భీష్ముడు తెచ్చి వానిని మందలింపవలసినదిగా కోరినాడు. ధృతరాష్ట్రు డొకరిమాట వినడు గనుక భీష్మునిమాటయు వినలేదు. కృష్ణరాయబారమున దుర్యోధనునకుగూడ భీష్ముడు హిత ముపదేశించినాడు. కాని అతడును వినలేదు. తనమాటను వారు విన లేదని వారిపక్షమును భీష్ముడు వదలి పాండవులను చేర లేదు. కౌరవసైన్యమును యుద్ధమునకు నడిపించిన సేనానాయకుడు భీష్ముడు ఎవరిబల మెంతయో ఆయనకు తెలియును. అయన పెద్దరిక మాయన కుంచియే దుర్యోధనుడును ప్రవర్తించినాడు. తనను అర్ధరథు డని నిర్ణయించినందుకు నిరసనగా కర్ణుడు భీష్ముడు మరణించినదాక తాను యుద్ధమునకు రాననినాడు;

కర్ణుడు రాకపోవుటకైనను దుర్యోధను డంగీకరించి భీష్మునే తన సర్వసేనాధ్యక్షుడుగా ఎన్నుకొనినాడు దుర్యోధనుని కోరికమేరకు భీష్ముడు పదిరోజుల పాటు మహాభారతయుద్ధమును నడిపించినాడు

మహాభారతయుద్ధ మైపోయినతరువాత శోకమోహగ్రస్తు డైన ధర్మరాజును ప్రశాంతచిత్తు డగునట్లు ప్రబోధించినది భీష్ముడు. ధర్మరాజు సర్వసంశయములను విచ్ఛేదము చేసి జ్ఞానసుస్థిరతను భీష్ముడు కల్పించినాడు. గంగాదేవి చిన్నప్పుడు సనత్కుమారాదులయంతటివాడుగా బ్రహ్మవిద్యాసంస్కారము కలిగించినదిగదా! భీష్ముని ఆత్మవిజ్ఞానమే శాంతి ఆనుశాసనిక పర్వముల యందు పరచు కొనియున్నది. భీష్ముడు ధర్మరాజు రాజ్యతంత్రమునందు చక్కగా ప్రవృత్తుడగుటకు కావలసిన ధర్మోపదేశము శాంత్యానుశాసనిక పర్వముల యందు చేసెను. అర్జునునకు శ్రీకృష్ణుడు భగవద్గీత నుపదేశించుటవంటిదే ధర్మరాజునకు భీష్ముని ధర్మోపదేశము.

ఉత్తరాయణము వచ్చినవెంటనే భీష్ముడు శ్రీకృష్ణుని అనుజ్ఞతీసికొని శరీరత్యాగము చేసి ప్రాణోత్క్రమణము చేసికొనిపోయి వసువులలో కలిసినాడు.

ఇంతటి పూర్ణపురుషుడు భీష్ముడు చిట్టచివరకు శ్రీకృష్ణునితో ఒక మాట అనినాడు. ఆయన ప్రవృత్తినిబట్టి ఆమాట ఆయన నోటివెంట వచ్చునని ఎవరును ఊహించలేదు. కాని హఠాత్తుగా వెలికి వచ్చినది.

‘బలము నీవ నాకు భక్తుఁడ నీయెడ
ఆలు బిడ్డ లేనియట్టివాడ
కావు నన్ను నధికకారుణ్యమున ని మ్మ
నుజ్ఞ కమలదళమనోజ్ఞనయన!” (ఆనుశా. 5-463)

ఆలుబిడ్డలు లేనియట్టివాడను స్వామీ అనుచున్నాడు. అందు కా జీవు డెంత వేదన పడినాడో! ఆ మూగవేదన ఆయన జీవితకాలములో ఎప్పుడునుగాని పొర పాటునైనను వెలికి రాలేదు. అంతజాగ్రత్తగా బ్రతుకు వెళ్ళదీసికొన్న భీష్ముడు చివరిక్షణములో భగవంతునిముందు తనచిత్తమున అట్టడుగుపొరక్రింద పడి యున్న అనుభవైకవేద్య మైన జీవసంస్కారలక్షణమును తీసివెట్టినాడు.

భార్యాపిల్లలు లేని జీవితముయొక్క దుర్భరత్వమును భీష్ముడు ఉచ్ఛ్వసించుచున్నాడు. జీవితము పరిపూర్ణ మగుటకు ఆలుబిడ్డలు కావలయునా? కావలయును కావలయును. భీష్మునికంటె ఆత్మజ్ఞాని యెవ్వడు?

ఒకవిధముగా శ్రీకృష్ణుని తరువాత మహాభారతములో భీష్మునే చెప్పవలయును. శ్రీకృష్ణుడు భగవంతుడు. భీష్ముడు భక్తుడు. శ్రీకృష్ణుని భగవత్తత్వమును లెస్సగా ఎరిగిన భక్తుడు. లోకహితార్థము బ్రతికిన మనిషి ఆయన. దుర్యోధనునిపక్షము వహించి పాండవులతో యుద్ధము చేయుటలో ఆయన తనవీలిక ఆజ్ఞప్తిని ధర్మజునికంటె మిన్నగా భావించెను. భావించలేదు. ఆజ్ఞప్తిని మన్నించి ప్రవర్తించుటనే ఎన్నుకొనెను. ధర్మపక్ష మెట్లును జయించు నన్న విశ్వాస మతని నట్లుగా ప్రవర్తింపజేసియుండును. శాంత్యానుశాసనిక పర్వములలో ధర్మరాజు కాయన చేసిన ప్రబోధము అదియొక విజ్ఞాన సర్వస్వము. వ్యక్తి నడవడికలు - సాంఘిక నైతికవిలువలు - రాజకీయ ఆర్థిక సూత్రములు - మత తాత్త్వికశాస్త్రములు- ఈ మొదలైన విజ్ఞానమునంతటిని ఆయన ఆ రెండుపర్వములలో ధర్మరాజునకు బోధించునెపమున సంపూర్ణముగా ప్రకటించెను. భీష్ముడు లోభకామములను త్యజించినవాడు. పరశురామున కీడైన పరాక్రమముకలవాడు. ప్రతిజ్ఞలను నిలబెట్టుకొనగలిగిన స్థితప్రజ్ఞుడు. ఆయన ఎంతటి యుద్ధవీరుడో అంతటి రాజకీయవేత్త. ఎంతటి రాజకీయవేత్తయో అంతటి మహర్షి. ఎంతటి మహర్షియో అంతటి మనీషి. ఆయన శాంతశూరుడు.

ఇది భీష్మపర్వమునకు ఉపోద్ఘాతము. దీని కిట్లు అవకాశమును కల్పించి యిచ్చిన ఆంధ్రప్రదేశ సాహిత్యఅకాడమివారికి కృతజ్ఞుడను.

హనుమకొండ,
1-11-1971.

కేతవరపు వేంకట రామకోటి శాస్త్రి

శ్రీమదాంధ్ర మహాభారతము

భీష్మపర్వము - ప్రథమాశ్వాసము

శ్రీ సంపాదిపదాంబుజ
నాసాగ్రనివాసరసిక నాదామృతధా
రాసారరూప వేద
వ్యాసవ్యంజితవిహార హరిహరనాథా. 1

ధృతరాష్ట్రునికడకు వేదవ్యాసుండు వచ్చుట
సం. 6-2-1

క. దేవా! జనమేజయవసు
ధావల్లభుఁ డధికవినయతత్పరుఁ డై సం
భావించి కుతూహలమునఁ
దా వైశంపాయనునకుఁ దగ నిట్లనియెన్. 2

క. ఒండొరుల గెలుచు తలఁపునఁ
బాండవులును గౌరవులును బాహాగర్వో
ద్దండత నెట్లు దొడంగిరి
భండన మెప్పాటఁ జెల్లెఁ బరమమునీంద్రా. 3

క. అనుటయు వైశంపాయనుఁ
డనుమోదరసార్ద్రహృదయుఁ డై యిట్లనియెన్
జనమేజయుమనమున సం
జనితం బగు కౌతుకంబు సఫలతఁ బొందన్. 4

వ. పుణ్యక్షేత్రోత్తమం బయిన యాకురుక్షేత్రంబున నారెండుదెఱంగుల
వారిఘటకంబులును విడిసి కయ్యంబునకు గాలుద్రవ్వునట్టి సమయంబున

ధృతరాష్ట్రుండు గొడుకుల దుర్వినయంబునకు నిర్వేదనంబు నొంది సంజయద్వితీయుం డై చింతించుచున్నయెడకుం త్రికాలవేది యగు వేదవ్యాసుండు విజయంచేసి యమ్మహీపతి సేయు నర్చనంబులం గైకొని యతని కిట్లనియె. 5

క. కాలం బగుటయు నృపులకు
నాలము సమకూరె దీని కడలకు మది నీ
వాలోకింపఁగ వలసిన
నే లోనికి దివ్యదృష్టి నిచ్చెదఁ బుత్రా. 6

చ. అనుఁడు నతండు ఘోరముగ నన్నలుఁ దమ్ములుఁ బోరు క్రూరతం
గనుఁగొనఁ జాల నేను వినఁగా వలతుం దదనుగ్రహంబు సే
సినఁ గడు లెస్స యన్న మునిచిత్తమునం గరుణించి సంజయుం
బనిచె మహారణంబు పరిపాటిమెయిన్ సకలంబుఁ జెప్పఁగన్. 7

వ. ఇట్లు ధృతరాష్ట్రునకుం గయ్యంబుతెఱంగు వినిపింప నియోగించి యా సూతనందనునకు నా రెండుదెఱంగులవారి దివారాత్రప్రవర్తనంబును గనునట్లును రహస్యప్రకారభాషణంబులు వినునట్లును మనోవృత్తంబు లెఱుంగునట్లునుంగా వరం బిచ్చి యతిశీఘ్రగమనంబు నొసంగి భారత సమరధరణిం దిరిగినను శస్త్రాస్త్రంబు లెవ్వియుం దాఁకకుండునట్టి ప్రభావంబుఁ బ్రసాదించి దివ్యుల యాలాపంబులు రూపఁబులుం దలం పులుం దేటపడునట్టి మహనీయబోధంబును గలుగ ననుగ్రహించి యావై చిత్రవీర్యు నాలోకించి యిది ప్రాప్తకాలం బై వచ్చిన భూ ప్రజాక్షయంబు దీనికి వగవం బని లేదు ధర్మ్మజయ తనుచు నిశ్చింతం బున నుండు మేనును గురుపాండవుల కీర్తిఁ బ్రకటింపగలవాఁడ నని యతని నాశ్వాసించి సాత్యవతేయుండు వెండియు. 8

క. మొగుళులు లేకయు నుఱుములు
గగనక్షోభంబు సేసెఁ గరిహయతతిఁ బె
ల్లుగ నశ్రు లురులఁ జొచ్చెను
మృగములు పక్షులను బసులు మృగముల నీనెన్. 9

క. నలువురు నేవురుబిడ్డలు
గలిగెద రొక్కొక్కవనితగర్భంబున వా
రలు పుట్టినపుడ యాడుచుఁ
గలకల నవ్వుచుఁ జెలంగఁ గనియెద మెందున్. 10

తే అర్కు నుదయా స్తమయములయందుఁ గృష్ణ
కాంతి ఘోరకబంధఁబు గప్పఁ జొచ్చె
నిందులాంఛనస్థితి తలక్రిందు గాఁగఁ
దోఁచుచున్నది ప్రజ యెల్లఁ ద్రుంగ కున్నె 11

వ. విశేషించియుం గౌరవనికేతనంబులఁ గేతనఁబులఁ బొగ లెగయుటయు నాయుధంబులు మండుటయు నివి మొదలుగా ననేకదుర్నిమి త్తంబులు పుట్టుచున్నయవి కులక్షయంబును నానానరేంద్రనాశంబును నగు నుపే క్షింపం దగదు దుష్పథవర్తు లగు దుర్యోధనాదికుమారుల వారించి నీతమ్మునిపా లతనికొడుకుల కొసంగి శాంతిసేయుట మేలు మము బోంట్ల మనంబులకుం బ్రియంబుగాని యీరాజ్యంబు నీకేటి కనిన విని యమ్మును జేంద్రుం డమ్మునీంద్రున కిట్లనియె. 12

చ. హితమును ధర్మముం దలఁచి యిమ్మెయిఁ జెప్పితి రిట్లు మున్ను నా
సుతుల నయంబుమై దటిమి చూచితి వారలఁ బంపునేయ నేఁ
జతురుఁడఁ గాను ప్రాభవము సాలదు నా దెసఁ దప్పు లేమి మీ
మతిఁ దలపోసి యీపలుకు మానుఁడు పాకము దప్పెఁ గార్యముల్. 13

వ. అనిన విని పరాశరసూనుం డది యట్లుండని మ్మింక నేమేనియుం జెప్పవలయునది గలదే యని పలికిన నాంబికేయుండు గయ్యంబున గెలుపు దెలుపు నిమిత్తంబు లడిగిన నమ్మునివరేణ్యుండు వహ్నులు హోమకాలఁబునం బుణ్యగంధఁబులతోఁ బ్రదక్షిణార్చి లగుటయు భేరీప్రముఖఁబులు గంభీరఘోషఁబు లగుటయు వాయువు లనుకూల మృదు మనోహర ప్రచారఁబు లగుటయు నివి మొదలుగాఁ గొన్ని శుభసూచకంబులు నిర్దేశించి కొంచెంబు పెద్ద యన లేదు సమరంబున జయంబు దైవాధీనంబు గావునం బెద్దలు వెనుకువ లొప్ప వని

చెప్పుదు రేను బోయివచ్చెద నని చెప్పి సముచితప్రకారంబున నంత
ర్ధానంబు సేసెఁ దదనంతరంబ యక్కొఁరవేంద్రుండు గొండొకసేపు
చింతించి నిట్టూర్పు నిగుడించి సంజయున కిట్లనియె. 14

ఉ. భూమికిఁ గాఁగఁ బ్రాణములపోక దలంపక రౌద్రఘోర సం
గ్రామము సేయుచుండుదురు రాజులు దొల్లియు నెంత దీపొకో
భూమి మునీంద్రసంగతి సుబుద్ధము నీకు జగంబు నాకు నీ
భూమి తెఱంగు సెప్పుము ప్రబోధనిరూఢముగా సమస్తమున్. 15

వ. అనిన విని సంజయుం డతని కిట్లను నాయెఱింగినఁతయు నెఱింగిం
చెద భూతత్త్వప్రకారం బవధరింపుము. 16

సంజయుఁడు ధృతరాష్ట్రునకు భూపరిమాణంబు సెప్పుట

సం. 6-5-9

తే. అధిప నానాప్రకారచరాచరంబు
లింద వేర్వేఱ జనియించు నింద పెరుఁగుఁ
బిదప నింద యడంగు నీపృథ్వి దాన
సకలమునకుఁ బరాయణస్థాన మగుట. 17

వ. అదియునుంగాక నీ మాకాశంబునకు గుణంబు శబ్దంబు వాయువు
నకు శబ్దస్పర్శంబులును దేజంబునకు శబ్దస్పర్శరూపంబులును నప్పులకు
శబ్దస్పర్శరూపరసంబులును గుణంబులు పృథివికి శబ్దస్పర్శరూపరస
గంధాత్మకం బైన గుణసముదయం బంతయుం గలదు గావున
నిమ్మహాభూతంబు లేనింటిలోనం బృథివి యెక్కుడు దీనియున్న
విధంబు వివరించెద నాకర్ణింపుము. 18

సి. ధాత్రీశ మేరువు దక్షిణంబున సుద
ర్శన మను నభిధానమునఁ బ్రభూత
విస్తారమై రెండువేలు నేనూఱు యో
జనముల పొడువు నై సరసమధుర

విపులశాశ్వతఫలవితతిసమేత మై
యెక్క జఁబూతరు వొప్పియుండు
దానిపండులు మహీస్థలి మహోరవముగ
ననిశఁబుఁ బడి రాలి యవియుచుండు

ఆ. వానిరసము పొంగి వాహినీమూ ర్తి న
న్నగమునకుఁ బ్రదక్షిణ ంబు గాఁగ
నొరసికొనుచుఁ దిరిగి యుత్తరకురుభూము
లందుఁ జొచ్చి పాఱు నంబునిధికి. 19

వ. జంబూనది యనం జరగిన యాతరంగిణినీరు సోఁకినచో నెల్లను సువర్ణం బగుటం జేసి కనకంబునకు జాంబూనదం బను నామంబునుం గలిగెఁ దదీయ జలపానంబు సేసిన మానవులకు ముదిమియుం దెవులును దప్పియు లేవని చెప్పుదు రయ్యేటి బడమటం బెరిఁగి పఱపు గలిగి శరనిధిచందఁబున జంబూషండంబు గాఱుకొనుచుండు నింతటికిం గారణం బయిన యాజంబూవృక్షంబు పేర నీద్వీపంబు జంబూద్వీపం బును సుదర్శనద్వీపంబు నన నెగడి లవణసముద్రముద్రితం బయి పొలుచు నద్దీవియందు. 20

సీ. నిడుపునఁ దూర్పును బడమర నై రెండు
గడలు నంభోనిధి గదిసియుండు
రత్నమయంబులు రమణీయములు సాధ్య
సిద్ధచారణగణ సేవితములు
నై హిమాచలమును వావల హేమకూ
టంబును నట నిషధంబు నొప్పు
లలితంబు లై ననీలశ్వేతశృంగవం
తంబులు గ్రమమునఁ దనరి పొలుచు

ఆ. నివుల మూఁటి కవల నవుల యమ్మూఁటికి
నివలఁ దేజరిల్లు దివిజనగము
గమలకర్ణికానుకారి యై కాంచన
మణిమయత్వమహిమమహిత మగుచు. 21

తే. అతివృధం బగు పాఁతు పదాఱువేల
యోజనము లండ్రు దానికి రాజముఖ్య
విందు మెనుబదినాలుగు వేలయోజ
నంబు లని హేమధాత్రీధరంబుపొడువు. 22

వ. ఋవ్విధంబున భూమధ్యఁబున నున్న యమ్మేరుమహీధరంబున దేవత లును దేవమునులును గంధర్వకింపురుషాది దేవయోనులును దేవేంద్ర ప్రముఖ దిక్పతులును బరమేష్ఠియుం దత్ప్రదేశంబులఁ బుణ్యవర్త నంబులం బరమసుఖంబు లనుభవింతు రుత్తరతటఁబునం గర్ణికార వనంబున గౌరీసమేతుఁడై సిద్ధగణంబులు పరివేష్టింప విశ్వేశ్వరుండు విహరించుచుండు. 23

క. తొమ్మిదిఖండము లై వ
ర్షమ్ము లనం జాల నొప్పెసఁగు జంబూద్వీ
పమ్మున జనపదములు విను
మమ్మహితాంశములు దెలియ ననువర్ణింతున్. 24

వ. ఉత్తరసముద్రంబు శృంగవంతంబు మధ్యమం బైరావతవర్షం బన నొప్పు శ్వేతపర్వతశృంగవంతఁబుల నడుము హైరణ్మయవర్షం బనం బొలుచు నీలశైలోత్తర దక్షిణదేశంబులు గ్రమంబున రమణకవర్ష ంబును నీలావృతవర్షంబును ననం జెలు వమరు మేరువునకుం బ్రాచ్య ప్రతీచ్యఁబు లగు భాగఁబులు వరుసన భద్రాశ్వవర్షంబును గేతుమాల వర్షఁబును ననం బొగడొందు హేమకూటోత్తరభూమి హరివర్షం బన నెగడు హిమవంతంబు నక్కడయు నిక్కడయు నోలిన కింపురుషవర్షం బును భారతవర్షంబును ననం బెంపారు ని ట్లున్న దీనియందు. 25

క. భారతవర్షముఁ దొడఁగి మ
హీరమణ యుదీచ్యము లను నెక్కుడు బలస
త్త్వారోగ్యాయుస్సుఖపు
ద్వారంభ గుణంబు లంత కంతకు నరయన్. 26

వ. అనిన విని వైచిత్రవీర్యుండు సమస్తద్వీపంబులు సకలజలనిధులు నున్న పరిపాటియుం బ్రమాణంబులుం బ్రకాశంబుగ నెఱిఁగింపు మనుటయు సూతసూనుండు జఁబూద్వీపవిష్కంభంబు కోలఁది యెనుబదివేలు నాలు నూఱుయోజనఁబులు దీని రెండంతలు దొడంగి లవణేక్షుసురా ఘృతదధిక్షీరశుద్ధజలమయంబు లయిన మహార్ణవంబుల విష్కంభంబులు గ్రమంబున నొకటి కొకటి రెట్టియై యుండుఁ బ్లక్షద్వీప శాల్మలీద్వీప క్రౌంచద్వీప కుశద్వీప శాకద్వీప పుష్కరద్వీపంబుల విష్కంభంబులును జంబూద్వీప విష్కంభద్విగుణప్రమాణంబు మొదలుగా నోలి నొకటి కొకటి యినుమడియై యుండు నయ్యాఱుదీవులును జంబూద్వీపంబు కంటె నెల్లదానను బొగడ్తపడి యనేకపర్వతంబులను నానానదులను బహుజనపదంబులను నొప్పి వరుస నొండొంటికి గుణవిశేషఁబుల నధికంబు లై యుండు నింతకుం గర్తయు భర్తయు హర్తయు నై దుగ్ధాంభుధియుత్తరంబునం గనకమయం బై యష్టచక్రంబును బ్రభూతభూతయుక్తంబును మనోజవంబును నగు మహనీయశకటంబున వినోదపరాయణుం డైన నారాయణుండు వికుంఠనిధానుం డగుచు వైకుంఠాభిధానంబున విఖ్యాతుం డై విహరించుచుండు నని చెప్పుటయు నతండు. 27

క. భారతవర్షమునకుఁగాఁ
గౌరవులును పాండవులును గాంక్షం గడుఁ బె
ల్లై రాసి యొండొరులతో
బోరం దెగి రిట్టి లుబ్ధబుద్ధులు గలరే. 28

వ. అనిన విని యమ్మనుజపతికి సంజయుం డి ట్లనియె. 29

ఆ అధిప పాండుసుతుల కరయంగ నతికాంక్ష
లేదు లుబ్ధబుద్ధి నీదు సుతుఁడు
శకునికహపు విని యసన్మార్గవృత్తికిఁ
జొచ్చి యిట్టియెడరు దెచ్చికొనియె. 30

సంజయుఁడు ధృతరాష్ట్రునకు భారతవర్షంబునం గల విశేషంబులు సెప్పుట
సం. 6-10-1

క. తమతమదేశంబులకై
మిముఁ గొని పాండవుల గెలుచు మెయికోలున భూ
రమణులుఁ గొందలు వచ్చిరి
సమగ్రసఖ్యమునఁ గూడుచందమునఁ దగన్. 31

తే. వారి నన నేల తొల్లియు వసుధకై య
నేకనృపతులు పోరాడి రిట్లు నేల
వ్రాలి కాదె భగీరథ రఘు యయాతి
నహుషముఖ్యులు విశ్రుతోన్నతులు గనిరి. 32

వ. భారతవర్షంబున నుదారవిభూతివిలాసంబున కాసపడి యీసునం
బెనంగ కుండుదురె దీని విస్తారంబు వినువివరించెద. 33

ఆ. మలయ మనఁగ శుక్తిమంతంబు నా వింధ్య
మనఁగఁ బారియాత్ర మన మహేంద్ర
మనఁగ ఋక్షవంత మన సహ్య మన నిందుఁ
గులనగంబు లేడు వొలుచు నధిప. 34

వ. వీనియందు వివిధమణిగణంబులు సమకూర్పవచ్చు ననిన ఖనివిశేషం
బులు సెప్పనేల మటియు నుసమహీధరంబు లనేకంబులు గలిగియుండు
వానియందు, 35

క. ఇనుమును రాగియుఁ దగరం
బును వెండియుఁ బసిఁడియుం బ్రభూతము లై పే
ర్చిన సిరిఁ జేయగ నొప్పెడు
ఖను లెడనెడఁ బెక్కు గలవు కౌరవనాథా. 36

క. వెండియు ధనార్జనంబులు
గొండలవలనన ఘటించికొన నగు నేర్పున్
దండితనంబును జాడియు
నొండొంటికి మిగుల గలిగి యున్నట్లయినన్. 37

వ. గంగయుఁ దుంగభద్రయు వేత్రవతియు వేదవతియుఁ గృష్ణవేణియుఁ
బెన్నయు యమునయుఁ దమసయు శిరావతియు గావేరియు గోదా
వరియు నర్మదయు బాహుదయును సరయువును శతద్రువును వితస్తయు విపాశయుఁ దామ్రపర్ణియు ననుమహానదులు మఱియు ననేక
సరిద్విశేషంబులునుం గలిగి వీనివలన నానాముఖంబులు ధనధాన్యాది
సంపదాగమంబులు సొంపు మిగిలి యుండు. 38

క. ఎడనెడఁ బఱపై యొప్పెడి
యడవు లనేకములు వానియం దర్థము సే
రెడువెరవులు పెక్కులు సొ
ప్పడి యుండు నయంబుతోడి బలిమి గలిగినన్. 39

వ. పాంచాల పాండ్య బర్బర వత్స మత్స్య మగధ మళయాళ కళింగ
కుళింగ కుకురు కోంకణ చేంకణ త్రిగర్త సామ్రాజ్య సాళ్వ శూరసేన
సుదేష్ణ సుహ్మ కురు కరూశ కాశ కోసల యవన యుగంధ రాంధ్ర
సింధు చేది చోళ పుళింద పుండ్రక పాండ్యాభీర సౌవీర సౌరాష్ట్ర మహా
రాష్ట్ర విదేహ విదర్భ ద్రవిళ దశార్ణ కర్ణాట గౌళాంగ వంగ మరాట
లాట బాహ్లీక బహుదాన కిరాత కేకయాళ్మంత కాశ్మీర గాంధార
కాంభోజ కేరళ మాళవ నేపాళ ఘూర్జర కుంత లావంతికానూపాది
జనపదంబులు సమస్తవస్తుసంపత్సంపాదనంబు లయిన గుణవిశేషంబుల
వెలసి పురుషార్థంబు లగు ధర్మార్థకామంబులకుం గారణంబు లై
కమనీయంబు లగుచుండు. 40

క. వినికి గలిగి రక్షించుచు
ననువున దయతోడిపాడి నాయతు లెల్లం
గొనుచు దగ నేలి పొగ డొం
దిన రాజున కుర్వి గామధేనువు గాదే. 41

ఆ. వెరవు లావుఁ గలుగు నరనాథు లింతదే
శంబు గలదు తమకుఁ జాలు ననరు
దండ్రి బిడ్డ యన్నదమ్ముఁడు నా కెత్తి
పోయి పోటులాడి పుడమిఁ గొండ్రు. 42

క. కావునఁ గౌరవపాండవు
లీవసుధకు నై పెన గు నెగ్గే దైవం
బేవంక వ్రాలె వా రిక
పోవుం గా కిది నరేంద్ర పొ రులకు మింకన్. 43

వ. అనిన విని యాఁబికేయుండు సంజయుతో నీ వింక సంగరఁబుఁ
జూడం బో మ్మని సముచితఁబుగ వీడుకొలిపినం బోయి భారతరణ
ప్రకారం బనుసంధించి యతండు కతిపయదినంబులకుం జనుదెంచి
తగినతెఱఁగునం గాంచి. 44

క. కొడుకులదెస నెవ్వగఁ జే
ర్పడి వందురి యున్న యాన్యపాలునడుగులం
బడి భీష్మ్మపాటు సెప్పుచు
నడలి కరుణనాద మెసఁగ నార్భ్రందించెన్. 45

వ. అయ్యేడ్పుతో ని ట్లని విలాపంబు సేయు. 46

సీ. ఆత్మయోధుల కెల్ల నాధార మగునట్టి
తనకు నస్త్రంబు లాధార మయ్యెఁ
బరశురామునకు మే ల్సర్వయైన తనయందుఁ
గలిగె భ·గంబు శిఖండిచేత
జనపతి దను నచ్చి మును జూడ మొనరించెఁ
దాను గయ్యంపుజూదమున నోడెఁ
దనయార్పు సెలుఁగునఁ దఁకఁ వైరులు వొంగ
నొఱలుచు నేలకు నొఱగె నేఁడు

ఆ. తీవ్రబాణజాలదీప్తులు పరగించి
పాఁడుతనయ సైన్యబహుళతమము
లీలఁ బదిదినంబు లోలి వినోదించి
యధిప భీష్మ్మభానుఁ డస్తమించె. 47

క. పదివేవురు రాజులు దన
కెదిరి పొలిసి రా శిఖండి యేమిటివాఁ డై
తుదిఁబోయి తన్ను నాజిం
గదియుచుఁ బొలియించె నియతిఁ గడవగ వశమే. 48

తే. చాపవక్త్రిండు భల్లదంష్ట్రాన్వితాన
ఘోరమూర్తి నారాచనఖుండు ఖడ్గ
జిహ్వాకాభీషణుఁడు నరసింహమూర్తి
గాక కేవలనరుఁడె గంగాసుతుండు. 49

ధృతరాష్ట్రుఁడు భీష్మమరణంబు విని విలపించుట.

సం. 6—14—1

వ. అని సంజయుండు పలవించుపలుకుఁకుఁ జిత్తంబు జల్లని యొల్లంబోయి మూర్ఛిల్లి కొండొకసేపునకు శిశిరవిధానంబుల సేద దేటి ధృతరాష్ట్రుండు గన్నీరు దొరంగ గద్గదకంఠుండై. 50

క. దేవాసురవరు లొక్కటి
యై వచ్చినఁ జిక్కువఱుచు నాహవమున నా
దేవవ్రతుఁడు శిఖండి శ
రావలిపా లయ్యె నేమి యనఁ గల దింకన్. 51

ఉ. అంచితతాలకేతుకిరణాళి మెఱుంగులు గాఁగ మౌర్వి భ్రమో
యించుట గర్జచందముగ నేచి విరోధిదవానలంబు మా
యించు శితాస్త్రవర్షమున నిట్టిది భీష్మమహాభ్ర మెట్లడం
గించెనొకో శిఖండి యనుకృత్రిమవాయువు దాఁకి దైవమా. 52

తే. పెరిఁగి పాండవాంబుధి వెల్లివిరిసినవుడు
నిలువ నిమ్మగు దీవిగా నిన్నుఁ దలఁచి
యుండ నత్యంతతుచ్ఛశిఖండిపల్వ
లాక్రమంబున మునిగితే యకట తండ్రి. 53

ఉ. వీరరసాంబుపూరమును విశ్రుతబాహుమహోగ్రసత్త్వముం
జారుగదాధ్వజాచలవిశాలము నంబకజాలవీచికా
స్ఫారము నైన భీష్ముఁ డను సాగరముం గడవంగ నీఁదఁగా
నేరిమి యెట్లొకో కలుగనేర్చె శిఖండికి నేమి సేయుదున్. 54

తే. అంబకై పూని వచ్చి బలాధికుండు
జామదగ్న్యుండు సాధింపఁ జాలకున్న
వాని భీష్ముఁ బాండవులకై పూనివచ్చి
కడిమి సాధించి తొర శిఖండి పోర. 55

క. ఆ శౌర్యం బా సత్త్వం
బా శీలం బా పరాక్రమాభీలత్వం
బా శుద్ధవ్రత మెఁదు న
నాశము లని భీష్ముఁ బెద్ద నమ్మితిమి గదే. 56

వ. అని బహుప్రకారంబులం బలవించి యా సూతనందను చేసేతం
గీలించి. 57

సీ. అతఁడు నొచ్చినతటి నడ్డంబు సొచ్చెన
మని వచ్చువారు లేరైరె యచట
నడిరి పోరాడక యన్ని యశ్వాహిణు
లొప్పరికించెనె యొకనిఁ గలన
నతని నోర్వఁగఁజాల వని నిశ్చయించితి
మంతకు నోపెనే యరిబలములు
ద్రోణుండుఁ గృపుఁడును ద్రోణసుతుండును
శల్యుండుఁ గ్రేడించి చనిరె యపుడు

తే. పాండుసుతులు శిఖండియుఁ జండశక్తి
మెఱయ నొక్కటఁ బైఁబడ్డ వెఱచి తాత
విడిచి నాపుత్త్రులందఱు విఱిగి యడవిఁ
గలిసిరొకో యాతనికిఁ బడవలసె నకట. 58

వ. దేవవ్రతుఁడు దెగినయప్పుడ తక్కినయంతవట్టును దెగియెనకాఁ
దలంచెద నని మఱియు ని ట్లనియె 59

సీ. కు-గురు వృద్ధు నిర్మలచిత్తు గాంగేయుఁ
జంపి రాజ్యము సేయ సమ్మతించి
తొడరిన పాండుపుత్రులకును ద్రోవంబుఁ
దోడయ్యె ధర్మంబు గీడుపఱిచి
పరగి యధర్మంబు వెరిఁగిన ట్లున్నది
వార లాతనిఁ గూల్చి వసుధఁ గొనఁగ
నిశ్చయించుట గడు నిష్ఠురత్వము దాని
కంటెను పాపంబు గాదె మనకు

తే. సంగరంబున నాతండు సచ్చు టొర్చి
సంపదకుఁగాఁ బెనంగినచంద మరయఁ
గులము లందెల్ల నీ రాచకులము సాల
బెట్టిదం బిక్కులంబునఁ బుట్ట నగునె. 60

వ. అని పలుమాట లాడివెండియు. 61

ఆ. మగఁడు లేని మగువమాడ్కి గాకున్నె నా
సేన భీష్ము లేమిఁజేసి నేఁడు
కురుకుమారు లెంత గుందిరో యెవ్వరే
మైరొ యింక నెట్టు లగుదు రొక్కొ. 62

క. రాజులు మంత్రులు ననియెడు
నాజూదరు లాత్మ నేమి యని తలఁచిరో యే
యోజం బలికి రొకో తమ
కాజికి నిట మీఁద నెవ్వ రాధారంబో. 63

వ. అని పలికి సంజయుకరంబు విడిచి కయ్యం బెయ్యోడం బొడిచిరి పదిదినం
బులు నుభయబలంబులవారును నెవ్విధంబున మోహరించి రెవ్వ రెవ్వ
రెపు డెప్పు డేమి నేసి రిన్నాళ్లుగా గాంగేయుఁ డెబ్బంగుల సంగరంబు

సేసెఁ దుది నెత్తెఅంగునం దెగియె నంతయు వివరించి పరిపాటిఁ
దేటపడంజెప్పుము. 64

ఉ. నెట్టన యాపగాసుతుఁడు నేలకు ద్రొలె ననంగ విన్న నా
కట్టిఁడి వీను లేమి వినుకాటియ కోర్వవు దుర్వినీతికిం
బుట్టినయిల్ల నై వినక పోవఁగ వచ్చునె యింక నాకు నే
దిట్టఁడ నైతి నెల్లవియుఁ దెల్లముగా వినవేర్తు సంజయా. 65

వ. అనిన విని సంజయుం డతని కిట్లనియె. 66

ఆ. అధిప నీవు సెప్పినట్టిద నీయవి
నీతిఁజేసి ధర్మనిరతు లైన
పాఁడుసుతుల కన్ని పాటులు వాటిల్లె
నింత దెచ్చికొంటి వంత నేసి. 67

క. కీ డొనరించినవారికిఁ
గీ డగు టరుదయ్య మేలు గీ డేమియు నీ
వాడక వినుఁ నమఁ గయ్యముఁ
జూడఁగఁ బుచ్చుట వినంగఁ జూచియ కాదే. 68

క. వేదవ్యాసమ నీశ్వరు
పాదంబులు దలఁచి మ్రొక్కి భక్తిరసైకా
స్వాదనసుకరానందో
త్వాదనదివ్యమతి నగుచుఁ దగ నెఱిఁగింతున్. 69

వ. అనిన వాంబికేయుండు నట్లకాక యెఱింగింపు మనుటయు సంజ
యుండు. 70

సంజయుఁడు గృతరాష్ట్రునకు భారతయుద్ధంబు సెప్పఁబూనుట

సం. 6–16–7

ఉ. ప్రాంశుఁ బయోపనీతతనుభాసితు నుజ్జ్వలదండధారుఁ బిం
గాంశుజటాచ్ఛటాభరణు నాగమపుంజపదార్థతత్త్వని

స్సంశయకారఁ గృష్ణమృగచర్మకృతాంబరకృత్య భారతీ
వంశవివర్ధనుం ద్రిదశవందితు సాత్యవతేయుఁ గొల్చెదన్. 71

వ. అని పలికి పారాశర్యుం జిత్తంబున నిలిపి నమస్కరించి ధృతరాష్ట్రుని కిట్లనియె. 72

క. వినినదియును నెయ్యెడనేఁ
గనినదియును మునికృపం బ్రకాశం బై తోఁ
చిన యదియును విశదంబుగ
వినిపించెద మొవలుకొని సవిస్తారముగన్. 73

వ. ఆరాత్రి నిన్ను వీడుకొని మనదండునకుం జని సీకొడుకునగరు సమ
చితప్రకారంబునం బ్రవేశించునప్పు డతండు గాంగేయాది కౌరవు
లనుపగు రాజులును బరివేష్టింపం బరిమితస్థానంబున నుండ నేనునుం
బొడసూపి యతని యాదరణంబు వడసి కొలిచియుండితిం బదంపడి
సమరవిషయంబు లైన సంభాషణంబుల సమయంబున నమ్మేదినీశ్వరుండు
దుశ్శాసనుం గనుఁగొని యిట్లనియె- 74

ఆ. మనకుఁ బాండురాజతనయవర్గమునకు
గయ్య మయ్యెఁ బెద్దకాలమేని
నెదురుచూచుచుండ నొదవె నివ్విభ మిందుఁ
బూని చేయవలయు దాని వినుము 75

క. కన్నాకు మనకు భీష్మం
డిన్నరవరుఁ గావవలయు నెమ్మొయి నైనం
దన్నుం గాచిన నితఁడు జ
గన్నుతముగ రణమునం బగఱ నడగించున్. 76

ఆ. ఎల్ల వారిఁ గాచు నితఁ డని యెప్పుడుఁ
దలఁతు మితనిఁ గావవలయు నేమి
యని తలంచెదేని విను మిందఱకు నిది
వినఁగవలయు నట్టిపని కుమార. 77

వ. సత్యవ్రతుం డగు నిమ్మహానుభావుండు. 78

క. వినుఁ డన్య లెవ్వరును నా
మునుమునఁ బడి బ్రదుక రాలమున నేను శిఖం
డిని నోర్వఁ జాలఁ జుండీ
యని మనయుద్యోగవేళ యప్పుడ చెప్పెన్. 79

ఉ. ఏమటి రక్ష సాలని మృగేంద్రుని నక్కయుఁ గోలుపుచ్చు సం
గ్రామములోనఁ గన్గలిగి కావక తక్కిన నాశిఖండిచే
నీమను జేంద్రుఁ గోల్పడమె యిట్టిది గోల్పులి నిద్రవోవ ను
ద్దామబలంబుమై గొఱియ దాఁకి వధించినయట్టు లుండదే. 80

క. కావున నీయుద్భటరథి
కావలి నివ్విభునిఁ గాచునట్లుగఁ బనుపం
గావలయు మీర లందఱు
నేవలఁ జూచిన శిఖండి కెదురుం డెపుడున్. 81

వ. అని నియమించి కొలువు విరిసి చని యుచితవిధంబున నుండె నంతఁ
బ్రభాతం బగుటయు నమ్మహీపతి పడవాళ్లం బనిచి బలుమానీసులను
బలంబులను బవరంబునకు వెడల నియోగించిన శంఖదుందుభి ప్రముఖ
మంగళతూర్య నిస్వనంబులను నయ్యోసాధనంబులు సమకట్ట సముచిత
పరివారంబునకుం జెప్పెడు దొరల పలుకుల గంభీరనాదంబులను
గట్టుమట్లు కదలఁ దిగిచినం జెలంగు కరితురంగంబుల బృంహిత హేషిత
ఘోషంబులను బూన్పం దిగుచు రథంబుల నేమిస్వనంబులనుం
బెలుచ నొండొరులం బిలుచు పదాతుల యెలుంగుల విపులధ్వనులనుం
బేర్చిన మహారవంబున శిబిరంబు చంద్రోదయపూర్ణమానమహార్ణవం
బును గ్రేణి సేయుచుండ సూర్యోదయం బైన సైన్యంబులు నెలంగుచు
వెడలునవ్వుడు. 82

తే. కనకభూషణజాలంబుకతన గజము
లెరవళులు వోవు కొండల నెనసి యొప్పె
వల్గనంబుల హేషలవలన నబ్ధి
ఘనతరంగంబు లనఁ దురంగములు వొలిచె. 83

క. అరదములు సవరణఁతోఁ
బర పై యొక్కొక్క యూరిపరపున నరిగెం
బరుసనిపలుకుల నాకృతి
పరుషత నసురాలివోలె భటతతి మెఱసెన్. 84

వ. అట్టియెడ, 85

మ. పరిధానంబును దేరు నశ్వములుఁ జాపంబుం బరిస్పీతవ
ర్తురుచివ్యాప్త సువర్ణతాళమయచంచత్కేతువున్ వర్మముం
గర మొప్పం దెలుపారు వెల్గొడుగుతో గంగాసుతుం డా సుధా
కరుఁడుంబోలె వెలింగె దర్ప మెసఁగం గౌరవ్యసైన్యాబ్ధికిన్. 86

సీ. కాంచనమయవేదికాకనత్కేతనో
జ్జ్వలవిభ్రమం బొప్పఁ గలశజుండు
గనకగోవృషసాంద్రకాంతికాఁతధ్వజ
విభవవిలాసంబు వెలయఁ గృపుఁడు
మణిసింహలాంగూలమహిత కేతుప్రభా
స్ఫురణంబు మెఱయంగ గురుసుతుఁడు
రత్నశిలారశ్మి రాజితకదళికా
మహిమ శోభిల్లంగ మద్రవిభుఁడు

తే. వెడలి తమతమ చతురంగవితతు లెల్ల
నుచితగతి నూల్కొనంగఁ జేయుచుఁ గడంగి
సంగరోత్సవసంభృతోత్సాహు లగుచు
నగుచు ఁగుమాట లాడుచు నడచి రెలమి. 87

క. సమరక్రీడాసన్నా
హము లొప్పగఁ దక్కుఁగలుగునట్టి దొరలు ద
ర్పము పల్లవింప వెడలిరి
తమతమ కేతువులు గ్రాల ధరణీనాథా. 88

వ. వారెవ్వ రంచేని వినుము. 89

క. కల్పితదృఢచతురంగా
నల్పం బై గండు మిగిలి యాదవబల మా
కల్పోజ్జ్వలతఁ గొలువ నవి
కల్పుఁడు గృతవర్మ సనియె గాఢస్ఫూర్తిన్. 90

క. రథములు దఱుచై చెలువగు
పృథుసైన్యముతోడ బంధుబృందముఁ దానుం
బ్రథనోత్సుకవృత్తి మహో
రథుఁడు జయద్రథుఁడు వొలిచెఁ బ్రస్ఫురితగతిన్. 91

మ. చలదుర్వీధరలీలఁ బ్రాలుమదవత్సాన్మోదభవస్తోమ మ
గ్గల మై యేచినసేన లొప్పఁగ ఢిళీ గంపింప విందానువిం
దులుఁ గాళింగ మహీవిభుండు భగదత్తుండున్ భవత్సేనయో
ధులకుం గన్నులపండు వై నడచి రుత్తుంగాంగసంరంభులై. 92

క. కొడుకులుఁ దమ్ములుఁ గుట్టపు
దడములుఁ బెక్కైన బలవిధానముఁ దగుమై
నడపించుచు మెలపున సం
గడములతో నరుగు శకుని గడునొప్పారెన్. 93

మ. తనతోఁ గాల్వురు సాలఁ గల్గు బలసంతానంబుతోఁ బ్రీతిఁ బు
త్రుని వీరోత్తము సోమదత్తు విశసద్ధ్వర్భర్పదుర్ధాంతుఁ బౌ
త్త్రిని భూరిశ్రవసుం గనుంగొనుచు నింద్రుం గ్రేణిసేయంగ నే
చినవెం పొప్పఁగ శాఖ్లికుం డరిగె నిశ్చింతంబునం బోరికిన్. 94

వ. కాంభోజరా జగు సుదక్షిణుం డక్షీణవిభవంబున వెడలె మఱియుం
గౌసలపతి యగు బృహద్బలుండును మాహిష్మతీపురనాథుం డగు నీలుం
డును ద్రిగర్తేశ్వరుం డగు సుశర్మయు నసురేంద్రు లగు నలంబస
హలాయుధులును సాల్వ సౌవీర శూరసేనాభీరయవన వసుధాధిపులును
లోనుగా ననేక దేశాధీశు లాత్మీయచతురంగబలసమన్వితులును నిజ
ధ్వజవిరాజమానులును నానాభరణోజ్జ్వలాంగులును నయి సంగర
కౌతుకంబు మొగంబులం దొంగలింప నరిగి రివ్విధంబునం బది

యక్షౌహిణులు నడవం బదునొకండవ యక్షౌహిణితోఁ గురుక్షోణీవల్ల
భుండు విస్ఫురితభూషణభూషితంబైన గంధసింధురంబు నెక్కి వెలి
గొడుగులు మెఱయం దొడవులం దఱచైన వజ్రంబుఁ యుద్దామంబు
లగు దీధితిస్తోమంబులఁను జామరంబులుం గలయం బొలయ బహురత్న
ప్రభావిభాసితం బయిన భుజంగకేతనంబు గ్రాలఁ గెలంకుల దుశ్శాసన
దుర్మర్షణ వివింశతి వికర్ణాదు లగు సోదరులు వాహనవల్గనంబులు
మెఱసి మెఱుఁగారు తమతమసిడంబు లుల్లసిల్లం జెలువు మిగిలి చను
దేరం జనియె నిట్లు కౌరవసైన్యంబు గూడికొని కోదండగదాదండ
కుంతశరికాముసలముద్గరతోమరపరశుభిందిపాలశూలప్రముఖ నిఖల
హేతిత్రాతంబులను భర్మపరికర్మ నిర్మాణశోభిత వర్మంబులను వివిధ
వర్ణవిచిత్ర తనుత్రాణంబులును మణిగణోజ్జ్వలజ్వాలాజటిలకేతనం
బులం బరమాభీలసుందరసమ్మర్దంబయ్యె నట్లునన్న యప్పుడు. 95

తే. అమరుతొడవుల వజ్రాంశు లంచపిండు
కరణి హరినీలములఁ బేర్చుకాంతి యళుల
పగిది మాణిక్యరుచి పద్మభంగి మెఱయఁ
గురుబలంబు గెందామర కొలనిఁ బోలె. 96

వ. అట్టియెడ భీష్ముండు భూవల్లభులనెల్లం గూడం బిలిపించి వారలతో
నిట్లనియె. 97

భీష్ముఁడు నిజయోధులకెల్ల నుత్సాహంబుగాఁ దెగువ నెప్పుట

సం. 6-17-7

క. ఆరయ వివృతస్వర్గ
ద్వారము రాజులకు నాహవం బందు మహో
దారులు దొల్లియు నరిగిరి
మీ రీమార్గమున నడవ మెయికొను టొప్పున్. 98

క. ఇంటం దెవులునఁ జచ్చుట
కంటెను శాపంబు లొండు గలవె నృపులకున్

బంటకలను పొలికల నిది
కంట నిధానంబు కంట గాదే మనకున్. 99

తే. అనిన విని వార లండఱు నగ్గలికలు
నెఱయుమాటలఁ దనతనతెఱఁగు మెఱయ
బహువిధంబుల నతనికి భాస యిచ్చి
యేచి నిజసైన్యములలోని కేగి రధిప. 100

వ. అయ్యవసరంబున గాంగేయుండు గాంధారేయు నాలోకించి మదీయ
సంగర సమయంబునఁ గర్ణుఁడు పుత్రమిత్రామాత్యబంధుసహితం
బుగాఁ గయ్యంబునకు రాకుండఁ గలవాఁ డని తేటపడం బలికిన.101

క. చలముకొని యొరుల నుడుపుట
బలియుం డై తెంపు సేసి బవరమునకుఁ దా
దెలియుటగాదే యని కురు
కులముఖ్యుఁడు వొంగి యతనిఁ గొనియాడెఁ దగన్. 102

వ. ఇట్లు పితామహునెత్తికోలునకుం జిత్తంబు వికసిల్ల ననుజసహితంబుగా
నతనిం బరివేష్టించి యన్నరపతి నిబిడచారుసన్నాహంబుగా నుచిత
వ్యూహం బమర్పు మని యతనికిం జెప్పిన నతండును బడమరమొగం
బయి తా ను ద్రోణుండును దాలధ్వజంబును వేదికాకేతనంబును
గ్రాలుచుండ ముందఱ నిలిచి వలపటఁ గృపాశ్వత్థామలును దాపటం
గృతవర్మమద్రేశ్వరులును వెనుక భాహ్లిక సోమదత్త భూరిశ్రవసు
లును నడుమం గురుకుమారసమేతంబుగా నమ్మహీనాథుండును నతని
యగ్రభాగంబున నర్జునుఁ జంపుదుము చత్తు మింతియ కాని యొండు
లే దని శపథంబులు పలికి సంశప్తకు లనం బ్రఖ్యాతు లయిన సుశర్మ
మొదలుగాఁ గల పదివేవురురథికముఖ్యులును గలయ నెడనెడం దక్కిన
యోధవీరులును నిలుచునట్లుగా నియమించి తగ నయ్యసైన్యంబుల
కేనుంగులు నేనుంగుల కరదంబులు నరదంబులకుం దురంగంబులఁ
దురంగంబులకు విండ్లవారు విండ్లవారికి నద్ధాయుధులు నడ్డం బగు
తెఱంగున నిలువ నియోగించి మానుషవ్యూహంబు సమకట్టిన నెన్నం

డును నిట్టి దృఢవ్యూహంబు గనియును వినియు నెఱుంగ మని యెల్ల
వారు నచ్చెరువుగం బొరయుచుఁ బ్రియంబందుచుండిరి బృందారక
ప్రముఖ దేవయోనులఁను దివంబున నున్న పురాతనధరారమణులఁను
భారతరణంబు గనుంగొను కుతూహలంబున వివిధవిమానారూఢులై
యేతెంచి రంతకుమున్న యక్కడ. 103

పాండవయోధులు యుద్ధంబునకు వెడలుట

సీ. ఏనికమదమున కెలయుతేఁటుల మొత్త
ములు వెలిగొడుగులచెలువు గెలువఁ
దురగఖురోద్ధూతదూళి యప్సరసల
యలకపూవులతోడఁ జెలిమిసేయఁ
గేతనంబుల మణిప్రాతంబురోచులు
రవికిరణంబుల నవలఁ ద్రోవ
ద్వైత్రభేరుల మహాస్వనములు సకల ప
ర్వతములఁ బ్రతివిరావములఁ గీన

తే. నంబరము రథఘోష భీమాభిరామ
కింకిణీగణఝణఝణత్కృతిమయముగఁ
బటుపదాతిహేతిప్రభాపటలి యెల్ల
దిశలు వెలిఁగింప వెడలె యుధిష్ఠిరుండు. 104

మ. ప్రమదం బాననకాంతిఁ గ్రొత్తవలుపం బాదాతిభూయిష్ఠ మై
న్యముతో భీముఁడు భూషణద్యుతినికాయంబున్ గదాద్యాయుధో
గ్రమరీచిప్రకరంబునుం గలిసి చిత్రస్ఫూర్తి శోభిల్లఁ గా
సమరక్రీడకు వచ్చె జృంభితభుజాస్తంభోజ్జ్వలాకారుఁడై. 105

సీ. దివ్యరథస్ఫారదీప్తిజాలంబులు
పద్మరాగోజ్జ్వలప్రభలు గాఁగ
మహనీయరథ్యావిగ్రహముల జిగిసొంపు
ఘనవజ్ర వసుసముత్కరము గాఁగ

నొగలపై నున్న కృష్ణుని మేనినుఁ జాయ
హరినీలకాంతివిస్ఫురణ గాఁగ
బ్రస్ఫీతకేతనాగ్రస్థితకపిదేహ
రోచులు గరుడాశ్మరుచులు గాఁగ

ఆ. నంపపొదుల నిగుడు నంశువితానంబు
దీప్రమరకతముల దీధితులుగఁ
దాలిమియును బెంపుఁ దనకు నైజములుగ
విజయరోహణాద్రి వెడలి వెలిఁగె. 106

క. అతులితరథప్రతానో
ద్ధతసైన్యము గొలువ దేవదత్తం బంగీ
కృతసకలతూర్యనాదో
ద్ధతి యగుచుఁ జెలంగఁ గ్రీడి గదు నొప్పారెన్. 107

తే. గాండివం బింద్రచావంబుకరణి నొప్ప
మెఱసి దివ్యకిరీటంబు మెఱుఁగు లడర
జ్యానినాదంబు గర్జగా మేనికృష్ణ
కాంతిఁ బోలిచేఁ గవ్వడియను కారుమొగులు. 108

మ. వివిధోద్దామహయావళీబహుళ మై విక్రాంతికేళీసము
త్సవకౌతూహలసుందరం బగు మహాసైన్యంబుతో మేదినీ
ధవసందోహము ప్రీతిఁ బొంద మహిమోదాత్తోగ్రయానంబులం
గవ లేతెంచిరి వేడ్క నొండొరులకుం గయ్యంబుమైఁ జెప్పుచున్. 109

మ. రభసక్షోభితమేదినీతలముపై రథ్యప్రచారంబు లొ
ప్ప భుజాగర్వము నెమ్మొగంబులఁ దలిర్పం గన్నెకయ్యంబు న
ర్థి భవత్పుత్రులమీఁది కోపమున నుద్దీపింప నేతెంచి ర
య్యభిమన్యుండును ద్రౌపదేయులును మాద్యద్దంతియూథాకృతిన్ 110

వ. ఇవ్విధంబున ప్రతివింధ్యుండును శ్రుతసోముండును శ్రుతకీర్తియు
శతానీకుండును శ్రుతసేనుండును సౌభద్రుండును దమకుం గన్నా

కుగాఁ జెన్నుమిగిలి చనుదేఱం గనుంకొని కౌంతేయబలంబులు సంత
సంబునం బొదలె నప్పుడు. 111

సి. కరులసందడి నొప్పు ఘనసేన దుర్దమ
లీలఁ దోనడవఁ జాంచాలవిభుఁడుఁ
దనుజులు ననుజులు దర్పదుర్జయసైన్య
మహిమఁ దో నేతేర మత్స్యాపతియు
యాదవానీకంబు లవని గ్రక్కదలఁ దోఁ
జనుదేరఁ బొలుపారి సాత్యకియును
యోధవీరులు ప్రతాపోగ్రవాక్యములతోఁ
దనుఁ జుట్టిరాఁ జేకితానవిభుడు

తే. జాససై వీరరథికులు బలసి యెలమి
నొండొరుల గరువంబుగ నుల్లసంబు
లాడుచును జేరి నడతేర నత్యుదార
గతి శిఖండియు నడచిరి కౌరవేంద్ర. 112

చ. బధిరితదిఙ్ముఖం బగుచు బంధురతూర్యనికాయనాద మం
బుధియును బోలె సేనకు విభూతి యొనర్పఁగ నేఁగుదెంచె మా
గధసహదేవుఁ డప్డు రణకౌతుక సల్లపనంబు నుజ్జ్వలా
యుధవిభవంబుఁ జెన్నొసఁగ నొప్పెడుతమ్మునిఁ బ్రీతిఁ జూచుచున్ 113

ఉ. చండభుజాబలంబుఁ బటుశౌర్యసముల్లసనంబుఁ దోఁప ను
ద్దండత నాత్మసైనికుల దర్ప మెలర్పఁగ నెమ్మిఁ బల్కుచుం
జాండవకోటి చూడ్కులకుఁ బండువుగాఁ జనుదెంచె ధృష్టకే
తుండు సహోదరుండు దనతో నడతేరఁ బరాక్రమోద్ధతిన్. 114

మ. విచలద్దండధరోపమాక్రియవపుర్విస్ఫార మై దానవ
ప్రచయం బుద్ధతలీలఁ గొల్వఁగఁ దమోరాశిప్రతీకాశఘో
రచలద్రూపము భంగికిం దగిన దంష్ట్రాయుగ్మ మొప్పన్ ఘటో
త్కచుఁ డేతెంచెఁ గరస్థశూలరుచు లాకాశంబునం బర్వఁగన్. 115

వ. పాండ్యవతియును గేకయపంచకంబును శైబ్యుండును మఱియుం గాశకరూశాది బహుదేశాధీశులును దమతమబలంబుల దళంబుల సవ రణల యొప్పును గయ్యంపుగడంకయు నెఱయం గేతనంబులు మెఱయం దోఁతెంచి రిత్తెఱంగునం గూడి సప్తాక్షౌహిణీబలధురంబుగాఁ బేర్చిన పాండవసేనమొగంబునకుం దిలకం బై. 116

ఖా. పుష్టోదంచితసారవీరరససంపూర్ణాంగమున్ సంగరా
వష్టంభోజ్జ్వల వీరరేఖయును భాస్వద్వాహ సంవల్గనో
త్కృష్టస్యందనమున్ గనద్ధనుపు నుద్దీప్తధ్వజంబుం దగన్
ధృష్టద్యుమ్నుఁడు వొల్చె నై జవిలసత్తేజోవిరాజద్గతిన్. 117

వ. ఇట్లొప్పి సేనాపతి యగు నాద్రుపదసుతుండు ముంగలి యై నడపించు చుండ. 118

సీ. ఇలధూళి యెసఁగ బలుచగా కుండంగ
రాసినతొడవుల రజము దొరఁగు
సమరవికాసంబు చెమట నొప్పఱకుండ
హేతిదీధితులు రేయెండ నొడుచు
భేరీధ్వనుల నింగి బీటలు వో కుండఁ
గరికరశీకరోత్కరము దడుపు
దర్పంబు గనుఁజాటు చాఁకకుండఁగ గొడు
గుల పెల్లు ఖచరదృక్కోటి నాఁగు

తే. ననిన నిజమైనయట్లుండె మనుజనాథ
ధరణి వడవడ పడఁకె దిక్తటము లద్రువ
భూరిచతురంగచండవిస్ఫూర్తిఁ బాండు
నందనులసేన గలనికి నడుచు నపుడు. 119

వ. ఇట్లు నడచి కురుక్షేత్రంబులోన నుత్తమప్రదేశం బగు శమంతపంచక సమీపస్థలంబు సేరుసమయంబున ధర్మనందనునకు దోఁచు దక్షిణాక్షి స్పందనాది శుభసూచకంబులకు మెఱుంగువెట్టినచందనంబున. 120

క. ఏనుఁగుల మదము తావియు
నై నికనికరానులేపసౌరభ్యముయిం
దా నుపలాలించుచుఁ బవ
మానుం డనుకూలమృదుగమనమునఁ బొలసెన్. 121

వ. దాని కయ్యుధిష్ఠిరుండు ప్రముదితచిత్తుం డగుచుఁ బ్రీతచేతస్కులగు తమ్ములుం శాంచాలమాత్స్యాధిపతులును సకలజనంబులును బరివేష్టింపం దూర్పుమొగం బై కొరవు లున్న చక్కటికిం గట్టెదురుగా నిలిచి యెల్లవారి సైన్యంబులుం గ్రమంబునఁ గొలంది వెట్టుకొనుచు నందఱకు సంజ్ఞలు నడియాలంబులుం గల్పించి దొరలదెసం గనుంగొని మన మీరణంబునందు ధరణీరాజ్యంబు వడసెద మొండెఁ బూజ్యం బగునాకలోకనివాసంబు గనియెద మొండె నని నిశ్చయించి నాకెలం కుల నిలువుం డని పలికిన విని వారలు ధీరోదాత్తంబు లగు వివిధ వాక్యంబులం బ్రతిజ్ఞలు సేసి నిజశంఖంబులు పూరించి తమతమ బలంబులలోనికిం జని రజ్జనపతియును దన కమర్చిన కజ్జంబులును బుష్పఫలకర్పూరకస్తూరికాదులును వారలకుం బుచ్చుచుండె. 122

క. అనిన విని యాంబికేయుఁడు
మనమొన గడుఁ బెద్ద దీని మార్కొనఁ గుంతీ
తనయులు గొంచెం బయ్యును
ననుమానింపక కడంగు టది యెట్లొక్కో. 123

వ. అనుటయు సంజయుం డదియునుం జెప్పెద విను మని యతని కిట్లనియెఁ గౌంతేయాగ్రజుండు గురుబలంబు గనుంగొని కొండొక విన్నై వివ్వచ్చు నాలోకించి. 124

చ. ఘన మయి తోఁచుచున్నయది కౌరవసైన్యము చూడ్కి కందు శాం
తనవుని శాలకేతన ముదగ్రత ముందటఁ బొల్చెఁ జూచితే
యనవుడుఁ బిన్ననవ్వ నగి యన్నరుఁ డన్న మొగంబుఁ జూచి నె
ట్టన బలుమాట లాడఁగఁ గడంగఁగ నొల్లక యత్యుదాత్తతన్. 125

ధర్మజునకు నర్జునుఁ డుత్సాహంబు గలిగించుట
సం. 6–1–93.

వ. అతనితో నిట్లనియె. 126

చ. మునివరుఁడైన నారదుడు ము న్నొకయప్పుడు సెప్పె ధర్మనా
శను లగువారలం బ్రబలసైన్యము గల్గినయేనిఁ గొంచె మై
నను రిపుసేన గెల్చు ననినాకు గురుండను దేవతానదీ
తనయుఁడు నేర్పడన్ వినఁగఁ దాను బరాశరసూనుఁడుం గృపన్. 127

వ. అది యట్లుండె నమానుషశక్తిసముద్దామం బగు భీముగదావిహారంబు
వైరిదుస్సహంబు ధృష్టద్యుమ్నశిఖండిప్రముఖపాంచాలివర్గం బనర్గళ
విక్రమంబు విరాటశంఖముఖ్యమాత్స్యానికరం బరిభయంకరంబు
సాత్యకిచేకితానాది యాదవనివహంబు భవజ్జయావహం బభిమన్యు
ప్రౌఢింబ్రభృతి కుమారలోకం బలోకసామాన్య బలశౌర్యధుర్యంబు
నీ కటాక్షంబును గృష్ణు సంరక్షణంబునుం గలిగి గాండీవం బను
పామునకు ఱెక్కలు వచ్చినట్లున్నయది యట్లుంగాక యేనుఁగుంబోలె
నీలావు నీవెఱుంగవు దివిజులకు నజేయుండవు నీ వలిగిన నెవ్వ
రెట్లయ్యెదరో యటు సూడు మనినం దెలివొంది సంక్రందననందను
నకు ధర్మనందనుం డిట్లనియె. 128

తే. కౌరవవ్యూహమునకుఁ దగంగ నొక్క
బంధురవ్యూహ మొనరింపఁ బంపు మనిన
నతఁడు ద్రుపదాత్మజుని నచలాఖ్య మైన
ఘనతరవ్యూహ మొనరింపఁ బనుచుటయును. 129

వ. ఆ ధృష్టద్యుమ్నుండును గలయ మెలంగి మోహరం బమర్చె నయ్య
చల వ్యూహంబునందుఁ దానగ్రభాగంబున నభిమన్యు ప్రభృతికుమార
నకుల సహదేవసహితంబుగా భీమసేనపరిపాలితుండై నిలిచెఁ దమతమ
బంధువులకును బలంబులకును బలువుతోడి చెలువు గలుగఁ జేకితాన
సాత్యకి సమేతంబుగాఁ బాంచాల మాత్స్యాదిపతులు దక్షిణో త్తర
భాగంబుల నిలచిరి నడుమ నడగొండగమియుబోని గజరాజితో రాజు

రథారూఢుండై ధవళచ్ఛత్రచామరంబులు మెఱయ విప్రవర్గంబునకు
నంబరజాంబూనదంబు లొసంగుచు విజయాశీర్వాదంబు లాదరించు
చుండె ముందటఁ బురందరనందన సంరక్షితుండై శిఖండి గాంగేయు
నకుఁ గట్టెదురుగా నిలిచి గండుమిగిలి యొప్పె నపరభాగస్థు లై
మాగధసహాదేవధృష్టకేతు లవష్టంభవిజృంభణంబునఁ బొలిచి రివ్విధం
బునం జారుభీషణం బై. 180

క. అరదములు దీవు లున్నత
కరులు గిరులు హరులు వీచిఁలు సుభటసము
త్కర ముగ్రసత్త్వములుగా
శరనిధిగతిఁ జాండుపుత్త్రసైన్యం బొప్పెన్. 181

క. ఉభయబలదీప్తకేతు
ప్రభలం గీడ్వఱచి కురుధరావల్లభ సై
న్యభయంకరమై శక్ర
ప్రభువుకపిధ్వజము వెలిఁగె బ్రకటస్ఫురణన్. 182

తే. అరుణములఁను సితంబులు నసితములఁను
నైన జోడులతో దొరలందు నిందు
నాలలోనియాఁబోతులఁ బోలి పొలిచి
రెసఁగు బెడిదంపుమూట లాకసము ముట్ట. 183

తే. కొన్నిభూముల బలములు గురున్నృపాలుఁ
జాండవులఁ గొన్నిభూముల బలము లీసు
గలిగి పాయలై కొన్నిభూముల బలములు
రెండుదిక్కులయందుఁ జేరినవి యధిప. 184

వ. కావున. 185

క. బాలురు వృద్ధులుఁ దక్కఁగ
వ్రాలి యిలం గలుగు పురుషవర్గంబు జయ
శ్రీలోలత నేతెంచుట
నేల యవిసి మూఁగినట్లు నెఱసె బలంబుల్. 186

వ. అనిన విన ధృతరాష్ట్రుం డప్పు డప్పాండవకౌరవసైన్యంబులలో నెయ్యది యుబ్బు గలిగి యుండె నని యడిగిన సంజయుం డతని కిట్లనియె. 137

క. రెండుబలంబులవారు
నొండొరువులకంటెఁ జాలనుక్కు మిగిలి యొం
డొండ కడ-గుచు నుజ్జ్వా
చండస్థితి నొప్పి రపుడు జగతీనాథా. 139

వ. అని వెండియు. 139

క. ఆ రెండుబలములందును
ధోరం బై యున్న యట్లు దోఁచెం బాండు
క్ష్మారమణసుతు బలము నర
నారాయణు లునికిఁ జేసి నాకుం జూడన్. 140

క. ఎఱసి పయి వారి దంతిఘ
టలు మదముల రాహు వెట్టుటయుఁ గౌరవ సే
నలయేనుంగుల మదధా
రలు డొంకెం బొలయు మధుకరము లు బ్బడఁగన్. 141

తే. అధిప నీతనయుండు గయ్యంబు వొడుచు
తెంపు వదలక విభవంబు పెంపు మెఱసె
సాహసానకు వచ్చినచందమునను
నెలమిఁ బొందిరి పాండవేయులును హరియు. 142

వ. ఇట్టియెడఁ గృష్ణార్జునులు పాంచజన్యదేవదత్తంబులు పూరించిన. 148

క. ఆనినదము విని పాండవ
సేన లలరె ధార్తరాష్ట్రసేనాగతయో
ధానీక ములికె నెత్తురు
వాన గురిసె నంతఁ గౌరవవ్యూహమునన్. 144

వ. మఱియు ననేక దుర్నిమిత్తంబులు పుట్టెఁబుట్ట కేల తక్కు దేవవ్రతుండును గురుఁడును గురునందనుండును గృపుండను నిచ్చలుఁగయ్యంబునకు వెడలు నప్పుడు పాండవులకు జయం బవశ్యంబు నయ్యెడు మనుచు వెడలుదు రదియ ట్లుండె నయ్యశుభసూచకంబులకు ధార్తరాష్ట్రులు దలంకక తూర్యంబులు మొరయింప నియోగించిన. 145

ఉ. అప్పుడు రెండుసైన్యములు నాహవకేళికి నుత్సహించి వె
ల్లొప్పెఁ జెలంగి యుబ్బినసముద్ధతిఁ బొల్పగు తొంటిచందముల్
దప్పి యుగాంతకాల చలితత్వము నొంది పరస్పరాకృతుల్
గప్ప నెదుర్చినంబుధియుగంబు మహోగ్రత గ్రేణి సేయుచున్. 146

వ. తదవసరంబున నుభయబలంబులవారను. 147

చ. బవరము సేయుచుండియును భాషణముల్ దగఁ బల్కుచుండఁగా
నవినయవృత్తిమై వలవ దాయుధ మార్చుటఁ దాఁకి పడ్డఁ గై
దువు వడినం దొలంగిరను దోర్బల మేది భయంబుఁ బొందినం
గవియక బీఱువోయినను గాదు వధింపఁగ నెట్టిశత్రునిన్. 148

వ. అని సమయంబు సేసి రాసమయంబున. 149

క. పలుచాయల నొప్పిన యా
బలము లొకటికొకటి కెదురఁ బల్లవపుష్పా
వలి గలవనములట్లియ ని
శ్చలత నిలిచి పొలిచె నసమసమధైర్యములన్. 150

క. అత్తటి సురఖచరాదుల
చిత్తము లనిఁ జూచువేడ్కఁ జిడిముడి వడఁగా
నొత్తొరవున లిరుదెఱఁగుల
యుత్తమవీరులును దాఁక నుంకింపంగన్. 151

ధర్మరాజు పాదచారియై భీష్మునియొద్దకుఁ బోవుట

సం 6-41-6

తే. సమరకౌతుకి యైన యజాతశత్రుఁ
డొప్పు మిగిలెడు మైమఱు వూడ్చి యాయు

ధములతోఁ గూడఁ దనయరదమునఁ బెట్టి
యిలకు డిగి మౌని యై కరంబులు మొగిడ్చి. 152

వ. భీష్మ్మదెసకుం జనుచున్నం గనుంగొని యమ్మహీవల్లభు తమ్ములును శౌరిసాత్యకులును బరమాప్త లగు ధరణీశులు నతని చేతోవృత్తం బెఱుంగమి నుత్తలపడు చిత్తంబులతో వాహనంబులు డిగ్గి యతనిం గూడం జని యప్పుడు. 153

సీ. ఏ మెల్ల నుండ నీ వి ట్లొంటి గాల్నడ
నేఁగుచున్కికి గత మెద్ది యొక్కొ
పన్నినపగఱ లై సన్నాహ మంతయు
నెడలించి నడచుట యెట్టులొక్కొ
రిపులు దేఁకువ నెడఁ గృపణత దుర్బలు
చాడ్పునఁ జను శేమిచంద మొక్కొ
యడరి పోరాటకు నదనై నచో నొప్పు
పొలివోవఁ బోవుట వోలునొక్కొ

తే. యని క్రమంబున నామరుత్తనయ విజయ
నకుల సహదేవు లడుగ భూనాథుఁ డొక్క
పలుకుఁ బలుకక యరుగంగఁ బద్మనాభుఁ
డక్కుమారులతో నిట్టు లనియె నగుచు. 154

వ. ఇతనితలం పే నెటింగితి నితండు భీష్మద్రోణకృపశల్యులకు నమస్కరించి వారలచేత ననుజ్ఞాతుం డై భండనంబు సేయువాఁడు గాఁ దలంచి చనియెడుఁ బెద్దలయనుజ్ఞ గొని కయ్యంబు సేసిన జయం బగుట నిశ్చయం బని యార్యులు సెప్పుదురు గావున నాసుకర్మం బాచరించుట మేల కాక యనిన విని యజాతశత్రు వెనుక నప్పు డరిగినవారలు పలుకు లుడిగి నిలిచి వెఱుపడి చిత్రరూపంబుల చందం బై చూచు చుండిరి కృష్ణార్జునులును భీముండును గవల ను దోన చనం గాంతే యాగ్రజుండు గాంగేయు తేరు సేరంబోవం గౌరవ సైన్యజనంబు లేపు మిగిలి మెడ లెత్తి కనుంగొని రయ్యవసరంబున నందలి యోధవీరు లితం డింత వెఱచునే యనువారును వెఱవ నిప్పు డితని కేమి వచ్చె

నను వారును వృకోదరుండు వివ్వచ్చుండు గవలు సౌభద్రుండు సాత్యకి విరాటుండు ద్రుపదుండు ధృష్టద్యుమ్నుండు శిఖండియుం గలుగఁ దన కింత యేల యనువారును ధర్మతనయుండు భీతుండు గాఁ డేమి తలంపున వచ్చెనో యనువారును మఱియు ననేక ప్రకారంబులం బలుకువార ను నై యుండిరి పాండవసైనికులు మానధనుం డగు నిమ్నానవనాథుండు నదీనందనుతో నే మనువాఁ డతం డితని నేమి భంగి సమ్మానించు మాధవధనంజయు లెట్లు పలుకువారు మారుత సుతుండును మాద్రీసూనులును నెత్తెఱంగున మాట లాడుదురు వీ రేమిటి కివ్విధంబునకుం దొడంగి రనుచు వగచి వెండియు వివిధవచన ముఖరు లగుచుండి రయ్యుధిష్ఠిరుండు సముద్యతనానాయుధబహుళం బైన కురు వ్యూహంబు డటిసి పితామహుపాలికిం బోయి తత్ప్రవణంబు లకుఁ బ్రణామంబుసేసి సవినయంబుగా నతని కిట్లనియె. 155

ఆ. అనఘ నీ కెదిర్చి యని సేయువాఁడనై
ము న్ననుజ్ఞ గొనఁగ నిన్నుఁ గాన
నెమ్మి వచ్చినాఁడ నీచేత దీవన
వడసి చనిన నేను బగఅ గెలుతు. 156

సీ. అన విని గాంగేయుఁ డక్కట నీ విట్లు
సనుదేక తక్కిన శాప మిత్తు
వచ్చితి మే లయ్యె వైరుల నిర్జింపు
మిది గాకయును వర మెద్ది యైన
నడుగుము నీకుఁగా ననిసేయు టొక్కటి
దక్కంగ నావుడు ధర్మసుతుఁడు
రారాజుపక్షమై రణముసేయుము నాకు
హిత మగు కార్యంబు మతిఁ దలంపు

ఆ. మనుడు నట్ల కాక యట నీతలం పేమి
యనిన భీష్ముతోడ నతఁడు నిన్నుఁ
బోర గెలుచువిధము బోధింపు మనుటయు
నస్మిశాస్యుఁ డగుచు శాంతనవుఁడు. 157

క. నను మార్కొని గెలువగ న
య్యనిమిషులకు నరిది యనుఁడు న ట్లగుటఁగదా
నిను వేఁడెద నని కుంతీ
తనయుఁడు వలుకఁటయు విని పితామహుఁడు గృపన్. 158

ఉ. చుట్టరికఁబునన్ మనసు సొచ్చి ననుఁ గరఁగించి వేఁడినన్
దిట్టతనంబు వోఁడిచి తీవ్రరణంబుకడంక దక్కఁ నేఁ
బట్టినయాయుధంబు వెడఁ బాసినఁ గాని వధింపఁ బోల ద
ట్టిట్టన కేఁగు మిప్పరుస యింతక కాలము గాదు దానికిన్. 159

ధర్మరాజు గురుకృపశల్యులచేత యుద్ధమున కనుజ్ఞాతుం డగుట
సం. 6-4 -18

తే. క్రమ్మఱంగ నేతెంచెదు గాక యనుఁడు
నతిముదంబునఁ బ్రణమిల్లి యతనివాక్య
మపుడు దలనిడుకొనినవాఁ డగుచు నప్పి
తామహుని నెమ్మి వీడ్కొని ధర్మసుతుఁడు 160

వ. కృష్ణార్జునాదులుం దోడన చనుదేర గురుకృపశల్యుల కడకుం గ్రమం
బున నరిగి పాదప్రణామంబు లాచరించి వారలచేత రణంబునకు
ననుజ్ఞ వడసి యమ్మనుజపతి దనకు జయం బాశాసింపు మని యభ్య
ర్థించిన నయ్యాచార్యుండు నీకుం గృష్ణుండు మంత్రియై యుండ
నొరుల జయం బాశాసింపు మన నేల ధర్మం బేవలనం గలుగు నవ్వలన
కృష్ణుండు గైకొను నవ్వలనికి జయం బగు ననియె నిజవధోపాయంబు
వేఁడిన నతండు నాచేత నాయుధం బున్నంతనేపు ననున్నం జంప నెట్టి
వారికి నశక్యం బేను బ్రాయోపవేశంబున సన్న్యస్తశస్త్రుండ నైనం
జంపుటకు నోపు నట్టివారికి నది దొరఁకొనుఁ బెద్దయు నమ్మఁ గల
వాఁడు చెప్ప నత్యఁతదుస్సహాం బై నకీడుమాట వింటినేని నట్టివాఁడ
నగుదు నప్పు డట్టి పగఱకు నప్పని దీర్ప ననువై యుండుమని చెప్పినఁ
గృపాచార్యునిం బరిమార్చుతెఱంగు నడుగం దొడంగి యేర్పడం
బలుకనేరకున్న నతం డెఱింగి తాను వధ్యుండు గామి యెఱింగించి

గెలువు మవి దీవించె మద్రపతితో నీవు రాధేయునకు సారథి వగుట
సంభవింప నోపు నని చెప్పి కయ్యంబు నప్పుడు కర్ణతేజంబు దూలం
బలికి యతనిఁ జిక్కువఱుపవలయు నని వరంబు గోరిన నతం డవ్వి
ధంబు నీ యుద్యోగసమయంబున నియ్యకొనినయది గాదే యట్ల
చేయుదు నని పలికె నిత్తెఱంగున నందఱు వీడ్కొని యజాతశత్రుం
డనుజవర్గానుగతుం డై మరలె నయ్యవసరంబున. 161

క. మొనల వినోదంబునకుం
గనుఁగొన నేతెంచి యున్న కర్ణునికడకుం
జని హరి యిట్లను నొండొరుఁ
గని యప్పటియుచితభంగి గడతేర్చి తగన్. 162

తే. అమరతటినీతనూజు వై యలుకఁ జేసి
యనికిఁ జొరవచె యట్లైన నతఁడు సచ్చు
నంతదాఁకఁ బాండవులకై కొంత సమర
కేలి వేడుకఁ జలుపుట వోల దొక్కొ. 163

వ. అనిన విని దేవకీనందనునకు రాధానందనుం డి ట్లనియె. 164

క. కినుక వొడమి గంగాపు
త్త్రిని కయ్యమునప్పు డనికిఁ దొలఁగితి నేనిం
జనుఁగా కేఁ గురుపతి కి
చ్చినప్రాణం బొండువలనఁ జేర్పం దగునే. 165

వ. అనవుడు నప్పలుకులకు సంతోషించినవాఁ డయి వాసుదేవుండు
గౌంతేయులం గూడఁ జనుదెంచె నివ్విధంబున ధర్మనందనుండు
గౌరవసైన్యంబు వెడలి నిలిచి యద్దిక్కు మొగంబు సేసి యెలుం
గెత్తి యిట్లనియె. 166

తే. మమ్మ నెమ్మిమైఁ గలయఁ జిత్తమ్మ గలుగు
వార లెవ్వరు గలిగిన వచ్చి కలయుఁ
డట్టివారిని నాతమ్ములంతవారిఁ
గాఁగఁ జాటీఁతు నెంతయు గారవమున. 167

వ. అనిన విని నీపుత్త్రుండు యుయుత్సుం డేను వచ్చెద నన్నుం గలిపికొను మని పలికిన దానికిం బాండవాగ్రజుండు ప్రియంబొందిన పలుకులు పలుకుటయును నతండు దుర్యోధనాదుల దుశ్చేష్టితంబు లుగ్గడించుచుఁ గౌంతేయుల గుణంబు లగ్గించుచు నిజసేనాసమేతంబుగా నిస్సాణాది రావంబులు సెలంగం జని ధర్మనందను బలంబులం గలసె నది యట్టిద కాక సవతా లి ప్రజలు పొంద నేర్తురే యది యట్లుండె నిట్లు దన్నుం గలసిన సంతుష్టాంతరంగుం డగుచు నయ్యుధిష్ఠిరుండు యుయుత్సునకు నత్యుపచార సమాచారంబులం బ్రమోదం బొనరించి. 168

తే. రథముమీఁదికి జనుదెంచి పృథుల సైన్య
హర్షభాషణధ్వనులుఁ దూర్యస్వనములు
నెగసి దివి ముట్ట మైనులు విడి తలిర్చు
నెలమిఁ గోదండతూణీరములు ధరించె. 169

వ. తదవసరంబున నితనితమ్ములుం దక్కటిదొరలును దమతమరథంబు లెక్కి యెప్పటి నెలవుల నిలిచినం దదీయవ్యూహంబు పూర్వప్రకార సన్నాహం బై యొప్పె నట్టియెడ రెండుబలంబులవారును బాండవులు దొల్లి పడినపాట్లు సెప్పికొని వగచుచు వారు సంధికై చేసిన యత్నంబు వాక్రుచ్చి మెచ్చుచు నప్పుడు గురుజనంబులయెడఁ బాటించిన వినయంబు వర్ణించి యనురాగించుచుండి రని చెప్పిన విని ధృతరాష్ట్రుండు సంజయున కిట్లనియె. 170

క. మానుగ ధర్మక్షేత్రం
బైన కురుక్షేత్రమున మహాహవమ నకుం
బూని మనబలముఁ బాండవ
సేనయు నిటు వన్ని యేమి సేసెం జెపుమా. 171

వ. అనిన విని సంజయుం డతని కిట్లను దుర్యోధనుండు పాండవవ్యూహంబు గనుంగొని గురునికడకుం బోయి. 172

తే. చూడు మాచార్య నీదుశిష్యుండు ద్రుపద
సుతుఁ డమర్చినయది పాండుసుతుల సేన

పెంపు బలుపును గలిగి యొప్పినది యందు
భీము నర్జునుఁ బోలిన బిరుదుమగలు. 173

వ. సాత్యకి విరాటుండు ద్రుపదుండు ధృష్టకేతుండు చేకితానుండు గాశి రాజు పురుజిత్తు కుంతిభోజుండు శైబ్యుండు యుధామన్యుండు నుత్తమౌజుండు నభిమన్యుండు ద్రౌపదేయులు వార లందఱుం జాలు మానిసుల యిట్లు గూడి భీమాభిరక్షితం బగు నబ్బలంబు సాల సమర్థంబునుం బోలె మెఱసె మన సేనానాయకులం జెప్పెద నిన్నును భీష్మునిఁ నెన్న నేల కృపాచార్యుం డశ్వత్థామ శల్యుండు వికర్ణుండు భూరిశ్రవసుండు మఱియు బెక్కండ్రు రథికులు గలరు నానాస్త్రకోవిదులు వివిధయుద్ధవిశారదులు వీర లందఱు నాకై ప్రాణంబులు విడిచెద మని యున్నవా రిట్లు బెరసి భీష్మపరిపాలితం బయిన యీ సైన్యంబు పెద్దయు సమర్థంబై తోఁచుచున్నయది మీరెల్లను వలయు నెడల నిలిచి భీష్మునకు గావలి గావలయు ననిన ద్రోణుం డట్లకాక యింత సెప్ప నేమిటి కనియె నప్పలుకులు విని యమ్మహీపతికిఁ బ్రియఁబు వుట్ట శాంతనవుండు సింహనాదఁబు సేసి శంఖంబు వూరించిన. 174

క. తనతనశంఖంబును ద
క్కును గల దొర లెల్ల ననికి గొనకొని వూరిం
చిన వివిధతూర్యనాదం
బును జెలఁగె నభంబు దిశలుఁ బూర్ణంబులు గాన్. 175

వ. అప్పుడు కృష్ణార్జునులు పాంచజన్యదేవదత్తంబులును భీమసేనుండు పౌండ్రంబును యధిష్ఠిరుం డనంతవిజయంబును నకులసహదేవులు సుఘోషమణిపుష్పకంబులును పాంచాలవిరాటసాత్యకిధృష్టద్యుమ్న శిఖండి ప్రముఖ దండనాయకులు దమతమశంఖంబులఁ బూరించిన. 176

క. అనయము నుగ్రం బగు త
ద్ధ్వని గాంధారేయహృదయదారణ మై పాం
డునరేంద్రపుత్త్రిసై నిక
మనోరమం బగుచుఁ జెలఁగె మనుజాధీశా. 177

వ. తదనంతరంబ శస్త్రసంపాతంబునకు సమయం బగుటయుఁ గపిధ్వ
జుండు గాండీవంబు పుచ్చికొని గుణంబు సారించి బాణపాణి యై నీ
కొడుకులం జూచి కృష్ణునితో ని ట్లనియె. 178

తే. కౌరవులలోన నిప్పు డెవ్వారి తోడ
ననికిఁ గడఁగుదునో చూచికొనఁగ వలయు
నరద మల్లన యుభయ సైన్యములనడిమి
నేల కటు వోవఁగా నిచ్చి నిలుపు మచట. 179

అర్జునుఁడు స్వజనసంహారంబునకు శంకించి మోహావిష్టుం డగుట

సం 6-23-30

వ. అనిన గుడాకేశుపలుకులకు హృషీకేశుండు భీష్మద్రోణప్రముఖ
యోధవీరులు గనుంగొనుచుండ నత్తెరంగున రథోత్తమంబు నిలిపి
యతనితో నీ వీ కూడివ కౌరవులం జూడు మనవుడు నప్పార్థుండు
రెండు బలంబుల యందు నున్న సోదర సుత మాతులాచార్యాదు
లగు బంధుశిష్టజనంబుల నాలోకించి పరమకృపావేశంబున నత్యంత
విషాదంబు నొంది గోవిందు మొగంబు గనుంగొని దుర్మదాంధుండయిన
దుర్యోధనుదుర్వినయంబున నిత వుట్టెం జూచితే యని పలి
వెండియు. 180

చ. సరసిజనాభ బంధుజనసంతతిఁ గయ్యపునేలఁ జూడఁగా
విరవిరఁ బోయి మేను నిడువెండ్రుక వెట్టుచుఁ గంప మొందఁ జే
నిరతము గాదు గాండివము నిల్వఁగ నోర్వవు గాళ్లు నేను ని
ష్ఠురతకుఁ జాల నొల్ల నొకఁడున్ మహి యేలుట యేటిసౌఖ్యముల్.

తే. ఎవ్వరికిఁ గాఁగ ధరణియు నెల్లసుఖముఁ
గోరెదము వార లందఱు వీరె వచ్చి
ప్రాణములు నర్థములు నొల్లఁబాటు సేసి
కయ్యమునఁ జావ నెఱుమట గంటి గాదె 182

ఉ. తాతల మామలన్ సుతులఁ దండ్రులఁ దమ్ముల నన్నలఁ గురు
వ్రాతము శిష్టకోటి సఖవర్గముఁ దుచ్ఛజనానురూపదు
ర్నీతి వధించి యేఁ బడయునెత్తుటఁ దోఁగిన రాజ్యభోగముల్
ప్రీతి యొనర్చునే యశము పెల్లొడఁగూర్చునె పెం పొనర్చునే. 183

క. అక్కడి బంధులఁ జంపుచు
నిక్కడి బాంధవులు సచ్చు టియ్యకొనుచు నిం
దెక్కడి వెంపొందెదఁ దుదిఁ
బ్రొక్కొనుఁ బాపంబు రణముతెరు వే నొల్లన్. 184

ఆ. ఎల్లభువనములను నేలుట కైనను
నట్టి క్రూరకర్మ మెట్లు సేయ
వచ్చుఁ గడఁగి యెదిరివా రేమి సేసిన
మాఱుసేయ నాకు మనసు రాదు. 185

చ. అకట నితాంతలోభమున నావలఁ బాటిలుకీడు గానఁ జా
లక ధృతరాష్ట్రసూనులు కులక్షయ మయ్యెడుదాని కోర్చి పో.
రికిఁ దెగి వచ్చి ర న్కలుచ రెండు నెఱింగెడు నీవు నేను దీ
నికిఁ జొర నేల వీరి నిటు నిర్దయఁ జంపిన నేమి యయ్యెడున్. 186

క, కులనాశము సేసినఁ ద
త్కులధర్మము లడఁగు నష్టకులధర్ములకుం
గలుగును దుస్సంకర మ
క్కులఘ్ను లేఁగుదురు నరకకూపంబులకున్. 187

తే. ఇంత పాపంబు సేయంగ నెత్తికొందు
మయ్య రాజ్యలోభఁబున నఖలబంధు
జనుల వధియింపఁ దొడఁగితి మని రథంబు
మీఁదఁ గూర్చుండఁ బడియెఁ జే యూఁదికొనుచు. 188

వ. ఇవ్విధంబున శోకసంవిగ్నమానసుండును విషాదవిహ్వలుండును బరమ
కరుణాభరితుండును నై శరశరాసనంబులు విడిచి కన్నీరు దొరంగ

నూరకున్న సవ్యసాచిం జూచి మధుసూదనుం డి ట్లనియె. 189

క. దెప్పరపుఁజోట నీ కీ
యొప్పనివిధ మెచటినుండి యొకవెను వినుమీ
చొ ప్పవివేక లయది యిది
దప్పించును సద్గతియు నుదాత్తయశంబున్. 190

వ. అని మఱియును. 191

తే. తగునె యర్జున యీ పెంటితనము నీకు
దండివై లెమ్ము మనసు పేదరిమి విడిచి
యనిన నట్లున్న భంగిన యల్ల నిట్టు
లనియె నాతండు పుండరీకాక్షుతోడ. 192

సీ. అక్కట పూజార్హు లగు ద్రోణభీష్ముల
నమ్మోల నొప్పింప నగునె చెపుమ
మాన్యులఁ జంపుట మగపాటి గాదు భి
క్షాశనం బైన నత్యంత సుఖము
కడఁగి యెవ్వరిఁ జంపఁగాఁ బెద్ద బ్రదు కయ్య
సూహింప బ్రదుకు గాకుండు నాకు
వినుమట్టి ధృతరాష్ట్రు తనయులు గారె యీ
యొడ్డిన మొనలలో నున్నవార

ఆ. లింద్రియముల నెల్ల నివురంగఁ జేయుచు
నడరు శోకవహ్ని యాఱ నేర
దింద్రపదవి నేరె నేనియుఁ గావున
భండనంబు సేయ కుండు వాఁడ. 198

వ. ఎల్లభంగుల గురుజనఁబుల నొప్పించుటకుం జాల వారిని గెలిపించుట
యును మనము వారల గెలిచినవారల మగుటయు ననునీ రెంటి
యందును బెద్ద మే లెయ్యది యేను గార్పణ్యదోషోపహతస్వభా
వుండను ధర్మసమ్మూఢచేతస్కుండను నై నిన్ను శరణు సొచ్చి

యడిగెద నీశిష్యుండ నగు నన్ను శాసింపు మనిన విని కలకల నవ్వి
నారాయణుండు నరున కిట్లనియె. 194

చ. వగవఁగ నేమియుం దగనివారికి నై హృదయంబు గుందఁగా
వగచెదు బుద్ధిమాటలును వారిరి నాడెదు నీవు పండితుల్
వగతురె యున్నవారికి నవశ్యవిధేయతఁ జన్నవారికిం
దెగు వగ లెల్లఁ జిత్తము ప్రదీప్తవివేకమయత్వ మొందినన్. 195

వ. ఆని పలికి పార్థునిం బరమజ్ఞానంబునకుఁ గారణంబు లగు వాక్యంబులు
వినుటకుం జొనిపి యిద్దేహంబునందు శైశవ్యంబు యౌవనంబు వార్ధ
కంబుననం గలుగు నవస్థలం బొందినట్లు జీర్ణంబు లైన వస్త్రంబులు
విడిచి నూతనంబు లైనవానిం గైకొనిన చాడ్పుననుం గాని దేహాంతర
గమనం బాత్మవానిం జేయ దనియుఁ బుట్టువుఁ జావు ననునివి లేమిం
జేసి శరీరంబువోలె శస్త్రచ్ఛేదనంబు మొదలైన వికృతికారణంబులకు
నాత్ముండు లోనుగాఁ డనియు నప్పురుషుండు నొప్పించువాఁడును
నొప్పింపఁబడియెడు వాఁడును గాఁ డనియుం జెప్పి మఱియు ననేక
వాక్యంబుల నాత్మకు నభావంబును శరీరంబునకు భావంబును గలు
గమి దెలిపి యాత్మతత్త్వంబు శాశ్వతం బగుట యెఱింగించి యి
ట్లనియె. 196

శ్రీకృష్ణుఁ డర్జునునకుఁ దత్త్వజ్ఞానోపదేశంబు సేయుట

సం. 6-24-19

ఆ. ఇట్టులగుటఁ జేసి యెవ్వరిదెసకు శో
కంబుఁ బొందఁ గారణంబు లేదు
జీవుఁ డెల్లభంగిఁ జెడియెడువాఁడు గాఁ
దలఁచితేని వగవవలదు మున్న. 197

క. పురుషుఁడు సెడు ననువాఁడును
పురుషుఁడు సెఱచు నని పలుకు పురుషుండును న
య్యిరువురు నవివేకుల య
పురుషుఁడు సెఱుపండు సెడఁడు భుజవీర్యనిధీ. 198

క. పురుషుఁ డన వే ఱొకండే
పురుషోత్తముఁ డైనయేన పురుషోత్తమతా
స్ఫురణకుఁ బురుషత్వం బను
మెరమెర గల దదియకాదె మెయికొనుఁ గ్రియఁ గన్. 199

వ. అని వెండియు వివిధవాక్యంబుల నాత్మునకు బాధ్యబాధకత్వంబులు లే
కునికి వివరించి విచ్ఛనకుం గృపాశోకంబులకు మూలంబు లగు
నహంకారంబులు వారించి యతనికి రణోత్సాహంబునకుం గారణం
బైన స్వకర్మావలంబనంబు వదలం దగమి దెలియుటకు వలయు
వాక్యంబుబు వెక్కు లుపన్యసించి. 200

క. సమరంబు రాజులకు ను
త్తమకర్మం బది యపావృతస్వర్గద్వా
రము సుమ్ము లెమ్ము దగఁ గ
య్యము సేయుము దీని కేల యనుమానింపన్. 201

క. ఫలములయెడ బ్రహ్మార్పణ
కలనపరుం డగుచుఁ గార్యకర్మము నడపన్
వలయుం దత్త్వజ్ఞానము
తలకొనినం గర్మశమము దానై కలుగున్. 202

వ. అని మఱియు నీవృశంబు లగు వాక్యంబు లనేకంబు లనుగ్రహించుచు
వివిధప్రకారంబుల వికల్పించి విజయుం డడిగినవాని కెల్ల సదుత్త
రంబు లిచ్చి సందేహంబు వాపుచు. 203

క. వైరమున నులిచి త్రెంపక
కారాకులు డల్లినట్లు కర్మము లెల్లం
దార పెడఁబాయవలయుట
సారకృపం దెలియఁ జెప్పె శౌరి యతనికిన్. 204

వ. ఇవ్విధంబునం జెప్పిన విని కవ్వడి సముత్థితుం డై జగన్నాథున
కిట్లనియె. 205

మ. అతిగుహ్యం బిది నీవు భూరికృప నీ యధ్యాత్మముం గానఁ జే
సితి నా కిమ్మొయి విన్కిఁ గొంత భ్రమ వాసెఁ యోగిహృద్ధ్యేయ మై
యతులై శ్వర్యవిభూతి నొప్పు భవదీయఁంబైన రూపంబు సూ
చుతలం పెత్తెడుఁ బోలునేని దయఁ జతుఃప్రీతిఁ గావింపవే. 206

వ. అనిన విని యచ్యుతుం డతనికి ట్లనియె. 207

క. నానాస్ఫుట వర్ణంబులు
నానాభంగులును గలుగు నారూపములో
నానాశ్చర్యవిధంబులు
గానఁగ నగుఁ జూవెపం బ్రకాశస్ఫూర్తిన్. 208

క. వినుమానుషచతుర్గతి
గనుఁగొన శక్యంబు గాదు గావున దానిం
గనుట కయి దివ్యచతు
ర్జననం బొనరింతు నీకు శత్రువిదారీ. 209

వ. అని యతనికి దివ్యదృష్టి యొసంగి యోగీశ్వరేశ్వరుం డైన యా
లక్ష్మీశ్వరుండు దనదివ్యరూపంబు సూపె నా విశ్వరూపుని దివ్యతేజంబు
సహస్రసూర్యప్రభానిభం బనుటయుం జాల కుండుం గావున వాక్రు
వ్యం గొఁలదిగా దట్టిమహామూర్తిఁ గనుఁగొని ధనంజయుండు విస్మయ
రోమహర్ష ణప్రహర్షోత్కర్ష ంబులతో దండప్రణామంబులు నేసి
నిలిచి కేలు మొగిడ్చి యి ట్లనియె. 210

అర్జునుఁడు శ్రీకృష్ణుని విశ్వరూపంబు గనుంగొని స్తుతించుట.

సం 6-33-5

సీ. దేవ నీదగు దివ్యదేహంబునందు సు
రాసురగంధర్వ లాది గాఁగ
గల దేవమౌనులుఁ గమలాసనుండును
సచరాచరం బైన జగము నాకు

దోఁచె మొగంబులు దోర్దండములును బా
దములుఁ గన్నులు ననేకములు గంటి
మకుటాది భూషణనికరంబుఁ జక్రగ
దాద్యాయుధములు మాల్యాంబరములుఁ

ఆ. బెక్కు గానవచ్చె నక్కజ మై యిది
నడుము మొదలు దుది యనంగ రాదు
తేజ మప్రమేయదేదీప్యమానని
ర్వికృతి మహిమ దుర్నిరీక్ష్య మయ్యె. 211

క. జగములకు నాదికారణ
మగు పరమజ్ఞేయ మీవ యని కనియెద భూ
గగనదిగంతర మంతయు
నగణితమూ ర్తి భవన్మయం బై తోఁచెన్. 213

వ. చంద్రార్కులు లోచనంబులు గాఁ గలిగి దంష్ట్రాకరాళంబు లైన నీ ముఖంబులు ప్రజ్వరిల్లుచున్న యవి నిన్ను రుద్రాదిత్య మరుద్వసువులు ప్రవేశించెదరు సంఘంబులై వచ్చి మహామునులు ప్రస్తుతించెదరు సిద్ధసాధ్యవియచ్చరులు వెఱఁగంది వీక్షించెద రిట్లు దీప్తోగ్రం బగుభవదీయదివ్యరూపంబు గనుంగొని నాకు విభ్రాంతి పొడమి ధృతి దూలి సుఖంబు వడయ నేరక చిక్కువడి యున్నవాఁడఁ బ్రసన్నుండ వగుము రక్షింపుము. 218

మ. అనలజ్వాలలు పర్వ సీముఖములం దా ధార్తరాష్ట్రీవ్రజం
బును భీష్మాదులు నిద్దెసం గలుగు నీభూపాలలోకంబు గ్ర
క్కున నొక్కుమ్మడి వచ్చి చొచ్చెదరు నాకుం జెప్పవే యెవ్వరో
యని శంకించెద నిన్ను భూరికరుణాయత్తైకచిత్తుండ వై. 214

వ. అనవుడు నప్పరమేశ్వరుం డేను లోకక్షయకర్త యగు కాలుండ నిచ్చో జనసమాజ సమాహరణంబునకుఁ బ్రవృత్తుండ నైతి నీవు సంహరణలయు నని లే దీగురుభీష్మాదు లెట్లును లేకుండువార నాచేతం జచ్చిన వీరి నెల్లను జయించినవాఁడ వగుటకు నిమిత్తమాత్రమ్ము

గమ్మ లెమ్మ రాజ్యమ్మ గైకొను మనిన విని వడవడ వడంకుచుం
జేతులు మొగిడ్చి గద్గదకంఠంబుతో గాండీవి యిట్లనియె. 215

తె. అంబుపవమానసూర్యచంద్రానలాది
వివిధతత్త్వంబులను నీవ విశ్వకోక
సంప్రవర్తనకరుఁడవు శాశ్వతుండ
వచ్యుతుండవు పుండరీకాక్ష నీవు. 216

క. నిను నెఱుఁగకుండి యాదవు
డని సఖుఁ డని మేనబావ యని యే సభాభో
జనములు సల్లాపంబులు
నొనరించుచు మేలమాడుచుండుదు నెపుడున్. 217

తే. మఱియుఁ బెక్కులు లోకసామాన్యభంగు
లాచరించితి నీదెస నంతవట్టుఁ
దల్లిదండ్రులు ప్రజలకుఁ దప్పుచారు
లెల్ల సైరించునట్లు సహింపవలయు. 218

వ అని సంప్రార్థనంబు సేసి పార్థుండు వెండియు నిట్లను నదృష్టపూర్వం
బైన భవదీయరూపంబు గనుంగొనం బడయుటం బ్రమోదంబును బిట్టు
చూచిన వెక్కసంబును హృదయవ్యథయునుం బట్టియున్నయది నీ
తొంటిసౌమ్యాకారంబు గైకొని నిలిచి నాకు నాహ్లాదంబు
సేయుము. 219

చ. అనుడు దయార్ద్రచిత్తుఁ డగు నప్పరమేశ్వరుఁ డక్కిరీటి కి
ట్లనుఁ దప మాచరించి నిగమాధ్యయనం బొనరించి కానరా
దనఘ మదీయదివ్యపరమాకృతి పేర్చిన యేకభక్తిభా
వనమునఁ దోచు దీని జనవర్గము గానదు నీక చూపితిన్. 220

వ. నీకు హృదయవ్యథం బొంద నేల మూఢత్వంబు విడిచి విగతభయుండ
వై సంప్రీతచేతస్కుండవు గమ్మని చెప్పి పూర్వప్రకారరూపంబు
దాల్చి నిల్చినం గనుంగొని కౌంతేయుం డాసౌమ్యరూపంబు సూచి

సచేతనత్వంబు నొందితిఁ బ్రకృతిస్థుండ నైతి నని పలుకుటయు వాసు
దేవుండు మత్కర్మపరుండును మద్భక్తుండును నైనవానికి సన్నుఁ
బడయవచ్చు నని యతని నాశ్వాసించి. 221

తే. అతఁడు మఱియును బ్రహ్మవిద్యాన్వయమునఁ
దనకు సందిగ్ధ మైనట్టి దాని నెల్ల
నడుగఁగా నమ్మహాత్ముఁ డత్యంతకరుణఁ
దెలియఁ జెప్పుచు హృదయపంచలత మాన్చె. 222

వ, ఇవ్విధంబునఁ బార్థున కుపనిషదర్థజాతం బవగతంబు సేసి మనసుకసటు
వాపి వివేకంబునకుం జేవ గలిగించి కృష్ణుం డీ గుహ్యాతరజ్ఞానం బుప
దేశించితి దీని నెఱింగికొని నీ కెట్లు సూడం బోలె నట్లు ప్రవర్తింపు
మను పలుకు వలికి యింతకంఱెం బరమరహస్యం బొక్కటి నెవ్వెద
వును మని యతని కిట్లనియె. 223

తే. క్రందుకొను సర్వధర్మవికల్పములను
నెడల విడిచి దృఢంబుగ నే నొకండ
శరణముగ నాశ్రయింపుము సకలదురిత
ములకుఁ దొలఁగింతు నిన్నుఁ బ్రమోద మొంద. 224

వ. ఇ ప్పరమోపాయంబు. 225

క. నియతియుఁ దపమును నీదెస
భయభక్తులుఁ గలిగి నాకు భక్తుం డై ని
శ్చయనిపుణుఁ డయినవానికిఁ
బ్రియమున నెఱిఁగింపు వలదు పెఱవారలకున్. 226

వ. అని వెండియుఁ బుండరీకాక్షుండు నా చెప్పిన యది లెస్సగా నాకర్ణిం
చితే నీ యజ్ఞానసమ్మోహం బంతయుం బాసెనే యనవుడు నర్జు
నుండు. 227

ఉ. మోహతమంబు వాసెఁ దుది ముట్టిననీదుప్రపత్తి వీతసం
దేహుఁడ నైతి గాఢపరిదీప్తమహాకృతిఁ గాంచి బోధస

న్నాహనిరామయస్థిరమనస్థితిఁ బొందితి సర్వలోకని
ర్వాహవినోద నీ నిమలవాక్యము చొప్పున నెల్లఁ జేసెదన్. 223

వ. అని పలికి యప్పరమపురషునకు సభక్తికసాష్టాంగదండప్రణామంబు
సేసి పార్థుండు గృతార్థుం డై ధృతాయుధుం డయ్యె నని చెప్పి
సంజయుండు వెండియు నిట్లనుం గురుకులేశ్వరా యేను మునిగణే
శ్వరుం డైన పారాశర్యకారుణ్యఁబునఁ గృష్ణార్జునుల యద్భుతపుణ్య
సంవాదఁబు వినుటకు మహాయోగీంద్రహృదయానందకరుం డైన
యద్దేవుని దివ్యరూపఁబు గనుటకుం బాత్రభూతుండ నైతి నమ్మహా
త్ముండు దన మధురవాక్యంబుల నుపదేశింప నత్యంతగుహ్యం బైన
యోగప్రకారంబు విశదంబుగా ననుసంధించితి నమ్మహానుభావుల
సంభాషణంబులు నవ్విశ్వరూపుని మహనీయాకారంబునుం దలంచి
తలంచి యచ్చెరు వందుచుఁ బ్రియం బందుచు నుండుదు నని
మటీయును. 229

తే. అధిప యోగీశ్వరేశ్వరుం డైన కృష్ణుఁ
డును ధనుర్ధరవర్యుఁ డర్జునుఁడు నెచట
నిలిచి రచ్చట విజయంబు నీతి సిరియు
భూతి నిత్యంబు లగు నిది నాతలంపు. 230

వ. అనిన విని ధృతరాష్ట్రుం డి ట్లనియె. 231

క. ఇవ్విధమున నాయిత మై
క్రొవ్వెలరారంగ నిలిచి కురుపాండవులం
దెవ్వరు మును గడఁగిరి రణ
మెవ్విధి నూలుకొని చెల్లె నెఱిఁగింపు తగన్. 232

భీష్ముని ప్రథమదివస యుద్ధము

సం. 6-12-1

వ. అనుటయు సంజయుం డతని కి ట్లనియె భవదగ్రనందనుం డత్యంతో
దగ్రవ్యగ్రుం డై యాగ్రహంబునం బనిచినం బ్రకటదోర్గర్వదుర్దముం
డగు దుశ్శాసనుండు పురికొలుపం గురుసైన్యంబులు శంఖభేరీమృదం

గాదినిస్వనంబులు సెలంగ గాంగేయుండు దొలుతం గదలఁ గేతు
శోభాభిరాముఁ డగుచు నుద్దామగతిం గవిసినం గనుంగొని. 283

ఉ. పాండుసృపాలనందనులు పావని మున్నుగ నేచి యప్డు భీ
ష్ముండు గడంకమై నడచుచోటికిఁ జక్కటి గాఁగఁ ద్రోచి యొం
డొండ కడఁగి సేన తమయుబ్బున కుబ్బఁగ నన్యసైన్యవే
దండముఖాంగముల్ దృణవితానముగాఁ గొని నిర్వికారు లై. 284

వ. ఉరవడించు సమయంబున. 285

క. ఘనతరగర్జాధ్వనులును
ఘనపథ మఖిలంబుఁ దూఁటుకట్టెడు తూర్య
స్వనములునుం గబలించుచు
ననిలతనయసింహనాద మడరెం బెలుచన్. 286

వ. ఇట్లు ప్రతిభటతురంగమాతంగంబుల గుండియ లవియ నందంద
యార్చి పేర్చిన భీము నెదిర్చి దుశ్శాసనుండును దుర్ముఖుండును
దుష్ప్రహుండును దుర్మర్షణుండును వివింశతియు వృషసేనుండును
జిత్రసేనుండును వికర్ణుండును బురుమిత్రుండును దుర్యోధనుచూడ్కికి
వేడ్క సేయుచుం దాఁకిన. 287

క. ఉద్యతు లై కవలును ధృ
ష్టద్యుమ్నుఁడుఁ గడఁగఁ దోన సౌభద్రుండున్
మాద్యద్గతిఁ గవియుడు నే
కోద్యోగత ద్రౌపదీసుతోత్కర మడరెన్. 288

వ. ఇవ్విధంబున వృకోదరునకుం బలకడచి తాఁకి వజ్రనిభమ్ము లగు వాల
మ్ములు సైలోపము లగు కౌరవపీనులపయిం గురియ నక్కుమార
వర్గంబు ననర్గళప్రసారం బగు శరాసారంబుల వారలఁ గప్పె నట్టి
యెడం గొండొకసేపు. 289

క. ఱిచ్చవడి యుభయబలములు
నచ్చెరువుగఁ జిత్రరూపు లట్లుండ ఖర

ప్రోచ్చలితచండదీప్తిస
ముచ్చయములు పెలుచఁ బరగె ముసుఁగు వడంగాన్. 240

క. పదపడి దుర్యోధనుఁ డు
న్మదుఁ డై తలుమంగ ధర్మనందనుఁడు జయా
స్పదముగఁ బురికొల్పఁగ బె
ట్టిదముగ నొండొంటిఁ డలపడియె సైన్యంబుల్. 241

సీ. కప్పారు రేణువు గమలాప్తబింబంబు
రాహుమండల మన రమణఁ గప్పుఁ
దెల్లనిరజము శోభిల్లు సంగ్రామ రం
గమునకుఁ దగుమేలుకట్టునట్లు
ఖచరకాంతల యలకములందుఁ గెందూళి
యళులై పుప్పొడి నమరించు
నడరి పచ్చనిపాంసు వమరు దిశాభిత్తి
తలములఁ గనకంపుఁ దగడుపగిది

తే. ఖాండవానీకమును గురుబలము నొక్క
పెట్ట రథగజహయభటాళీలచటుల
గతిఁ బరిక్షుణ్ణపంగరక్షితితలముగ
వీఁక బెగసిన యత్తోలుతాఁకు నపుడు. 242

మ. కరిఘంటానిచయస్వనంబులుఁ దురంగస్ఫీతహేషాసము
త్కరనాదంబులు హేతిపంక్తిపటుసంఘట్టోత్థరావంబులున్
ధరణీఖాగనభోంతరం బడరి యుద్యత్తూర్య నానాధ్వని
స్ఫురణం బేమియుఁ దోఁప నీవ మొనలన్ భూపాలచూడామణీ. 243

వ. తదనంతరంబ. 244

క. కరికరశీకరతురగో
త్కరలాలాజాలరక్తధారాపటలీ
పరిషిక్తం బై సంగర
ధరణీరజ మడఁగె నద్భుతం బలరారన్. 245

క. కురుపాండవ సైన్యంబుల
దొర లడియాలముల నొప్పుతో మెఱయు సము
ద్ధురవీరధ్వజములఁ బొలి
చిరి శౌర్యస్ఫూర్తి మూర్తి సేకొన్నక్రియన్. 246

వ. అట్టియెడ, 247

క. మీతండ్రి భవత్సుతులకుఁ
జేతోముద మొదవఁ గడఁగి సేన మిగిలి ప్ర
ద్యోతనుఁడు నభోమధ్య
స్థితుం డైనట్లు వెలిఁగె భీషణమూర్తిన్. 248

వ. ఇట్లు మెఱసిన. 249

ఉ. అర్జునుఁ డప్డు భీష్ముఁ గని యగ్గలికన్ గుణరావసంగమ
స్ఫూర్జితదేవదత్తరవళోభితుఁ డై రణకేళికౌతుకా
వర్జితచిత్తవృత్తి ననివార్యపరాక్రమలీలఁ దాఁక న
త్యూర్జితరౌద్ర మయ్యె బహుళోగ్రమహాస్త్రగతాగతంబులన్. 250

తే. తరిమి సాత్యకి గృతవర్మఁ దాఁక నలఁడు
నేచి మార్కొన నిరుమేను పూచి యొప్పు
మిగులు మోదుగు ప్రూఁకుల పగిది గాఁగ
నడరె మార్కొన్న రెండు వాలంపగములు. 251

చ. మదమునఁ గోసలేంద్రు నభిమన్యుఁడు దాఁకిన నాబృహద్బలుం
డెదిరి కడంగి సూతుఁ బడ నేసి హయంబులఁ జంపఁ జూడ్కిఁ గెం
పొదవఁగఁ బార్థసూనుఁడు మహోగ్రత నట్టుల చేసి కేతనం
బు దునిమి విల్లు ద్రుంచి శరపూరితగాత్రునిఁ జేసె నాతనిన్. 252

తే. భీమసేనునిపై మనభీష్ముఁ డలుక
నడరె నక్కూరముఖ్యుల యస్త్రశస్త్ర
కౌశలంబులు సూడ నక్కజము లైన
నచ్చెరువు నొంది సేనలు పిచ్చలింప. 253

సీ. వీకమై నకులునిఁ దాఁకి దుశ్శాసనుఁ
డత్యుగ్రబాణచయమునఁ బొదివె
నక్కుమారుఁడు దరహాసాభిరాముఁ డై
భల్లమొక్కటి దొడ్డి విల్లు దునిమె
యే డైన నిరువదియేనుదూపులు వడి
నడరింప రయమున నతడు నొండు
వి ల్లెత్తికొని శరవితతి నంతంతన
నటకి పాండవు కేతనంబు ద్రుంచె

తే. దుర్ముఖుఁడు సహదేవునితోడఁ దొడరి
మెఱుఁగు వాలమ్ము లేసిన నటక యాతఁ
డన్నియును మగిడించి రథ్యముల నొంచి
యతనిసారథిఁ దెగటార్చి యార్చి పేర్చె. 254

చ. సరభసుఁ డై యుధిష్ఠిరుఁడు శల్యునిఁ దాఁకుడు నాతఁ డమ్మహీ
శ్వరు మహనీయచాప మనివారణఁ ద్రుంచిన నొండువిల్లు భీ
కరతరశీఘ్రలీలఁ గొని కన్నుల నవ్వుచుఁ బాండవాగ్రజుం
డరిబల ముక్కు దక్క వడి నాతనిపైఁ గురిసెన్ శితాస్త్రముల్. 255

సీ. ఏచి ధృష్టద్యుమ్నుఁ డేడ్తెర ద్రోణుపై
నడరిన నవలీల నాతఁ డతని
ధనశరాసనముఁ ద్రిఖండంబుగాఁ జేసి
నారాచ మొక్కటి నాఁటె మేన
వేఱొక్కవి ల్లెత్తి వెసఁ బదునాలుగు
శాతబాణములఁ బాంచాలసుతుఁడు
గలశజు నేసె మాగధసహదేవుండు
భూరిశ్రవునిఁ దాఁకి భుజశిఖరము

తే. మెఱుఁగుటమ్ముల నొంచిన నటక యతఁడు
వాని యుర ముగ్రశరమున ద్రవ్యఁ జేయ
వార లిరువురు వృత్రుండు వాసవుండుఁ
బోలెఁ బోరిరి సేనలు వొగడుచుండ. 256

తే. ధృష్టకేతుండు కారవోత్కృష్టుఁ డైన
భాహ్లికుని మాఱుకొని తీవ్రబాణనవక
మేసె నాతండు లాఘవ మెసక మెసఁగ
ఘనశరంబులు పదినవకములు గురిసె. 257

క. అచలనిభుఁ డగు నలంబసుఁ
బ్రచలితభూభాగుఁ డగుచుఁ బఱతెంచి ఘటో
త్కచుఁడు దలపడిన నారజ
నిచరేంద్రులపోరు కీర్తనీయం బయ్యెన్. 258

సీ. గర్వంబు మెఱయ శిఖండి యశ్వత్థామ
నెదిరిన నాతండు మద మెలర్ప
నారాచ మురమున నాటింప నొచ్చియు
ద్రుపదనందనుఁ డతిక్రూరశరముఁ
దద్వక్షమునఁ గీలితము సేసె భగదత్తుఁ
డుఱక విరాటుపై నురవడించి
కదిసిన గగనంబు గప్పె బాణాసార
యుగమును బెరసి మహోగ్రభంగిఁ

గీ. గైకయాధీశుఁ డగుబృహత్క్షత్త్రివిభుఁడు
గృపుఁడుఁ దలపడి యొండొరుకేతనముల
హరుల ధనువులఁ దునిమి నిష్ఠురకృపాణ
దారుణాకారు లై యరదములు డిగిరి. 259

ఉ. అట్టియెడం గనుంగొని జయద్రథుఁడున్ ద్రుపదుండు వచ్చి యా
కట్టుపకాసు లిద్దఱకు గ్రక్కున నడ్డము సొచ్చి యొండొరున్
బెట్టుగఁ దాఁకి తీవ్రశరపీడితదేహులఁ జేసి రెట్టి లా
వెట్టి పరాక్రమస్ఫురణ యెట్టి రయం బని పిచ్చలింపఁగన్. 260

ఉ. మన్యుసముజ్జ్వలుండు నభిమానియు నైన వికర్ణుఁడన్ యుధా
మన్యుఁడు నేచి యొండొరుఁ మార్కొని రౌద్రరసం బలోకసా
మాన్యము గాఁగ నస్ఖలితమత్సరముల్ మెఱయంగఁ బోరి ర
న్యోన్యనిశాతసాయకనిరంతరవర్షములన్ మునుంగుచున్. 261

ఆ. ధరణినాథ చేకిళ నుండు గడఁగి సు
శర్మమీఁద నిశితశరచయంబు
గురియ నితఁడు నతనిఁ గ్రూరాస్త్రనికరసం
పిహితగాత్రుఁ జేసి వేర్చి యార్చె. 282

క. శకుని ప్రతివింధ్యుఁ డాఁకిన
బ్రకటబలుం డా యుధిష్ఠిరప్రియసుతుఁ డు
ద్భటకుటి యగుచుఁ గవిసెను సిం
హకిశోరము గజముఁ బొదువున ట్లతనిపయిన్. 283

తే. భీమనందనుఁ డగుశ్రుతసోముఁ గడిమి
డాఁకెఁ గాంభోజనృపతి సుదక్షిణుండు
వార లిరువురు నొండొరుం గ్రూరబాణ
జాలముల నెట్లుఁ దెరలుపఁజాల రైరి. 284

ఉ. అంతకవిక్రముండు మహిమాస్పదమూర్తి భుజంగకన్యకా
సంతతకీర్తనీయబలశాలి గిరీటితనూభవుం డిరా
వంతుఁడు బాహుగర్వధనవంతు శ్రుతాయువుఁ డాఁకె వార ల
త్యంతరయంబునన్ విరథు లైరి పరస్పరబాణఘట్టనన్. 285

సీ. విందానువిందులు గ్రందుగ వెసఁ గుంతి
భోజుని నాతనిపుత్రుఁ డాఁకి
రా పురజిత్తు బాణాసారమున విందుఁ
బొదివె నుగ్రతఁ గుంతిభోజుఁ డేయు
తూపులు వెనుగద దొలఁగంగ జడియుచు
ననువిందుఁ డతనిపై నడరె బెలుచఁ
గైకేయు లేవురు గాంధారరాజు లే
పురతోడఁ గ్రూరసంగర మొనర్చి

తే. రుత్తరునిమీఁద నీతనయుండు దీర్ఘ
బాహుఁ డురవడిఁ గదిసి యుత్సాహలీల
నెఱపె నకులాత్మజుఁడు శతానీకుఁ డేచి
వడి నులూకునిఁ దలపడి కడిమి మెఱసె. 286

వ. ఇవ్విధంబున వెండియు రెండుసేనలం జేయఁంగల దండిమగ లొండొ రులం దాఁకిన నధికసంరంభద్వంద్వయుద్ధంబు సిద్ధచారణఖేచరులు సూచి పొగడుచుండ నిగిడి చతురంగంబులుం దనతనజాతిం బదులు పదు లును నూఱులు నూఱులును వేలు వేలును బెక్కులు పెక్కులునుం దలపడి యొడనెడంగలయన్ బెరయం బ్రమంబున సందడికయ్యంబు నూలు కొనినఁ బ్రగ్గందునం దమకించి యుభయసైనికు లున్మత్తులగతిం గవియ శాణంబులుఁ గృపాణంబులుఁ గదిదంతంబులు నరదంబుల నొగలు నొండొంటిం దాఁకి తుత్తుమురు లయిన తుములంబు కతన భయఁకరం బగునతిసంకులంబున సామజ వాజి రథంబుల యురవడికి నోసరింపని కాలుబలంబులు నుత్తుంగమాతంగస్యందనసందోహంబులపయిం బఱపు రాహుతులును గరటిఘటావిఘటనంబు గావించు రథికులును నిది యది యనక నెల్లబలంబులం జొచ్చినమొగంబునఁ జిందఱవందఱ సేయు గజారోహకులు నగుచు నిర్మర్యాదంబుగాఁ జెనంగు సైన్యద్వితయంబు మందరక్షుభితాంబుధిచందం బగుటకుం దగి యుచ్చిపోయెడు శరంబులు నిరుమెయిన్ గెలిచిన కుంతశూరికాదులను బ్రవాళజాలంబులుం బోలెఁ బొలుపు మిగులుచుండ విశిఖంబులు ముఖంబులన్ బెట్టు నాటిన జిష్ణునం దిరుగు శుండాలంబులు ప్రళయకాలంబున సుర గరువలిచే దిర్దిరం దిరిగెడు కులనగంబులఁ బ్రగ్గిసేయఁ గరవాల గదాభల్లప్రముఖఁబు లగు శస్త్రాస్త్రంబులఁ గుంభికుంభతురంగముఖ భటకపాలాదు లవియు చప్పుళ్లును వివిధాయుధప్రహతుల నొఱలు హరి నరనాగంబులరావంబులును దారుణప్రకారంబున దిక్కటదారుణఁబు సేయుచుం జెలంగఁ జేయి దునిసినం దక్కటిచేతం గైదువు గొని కవియువారును గాలు దునిసిన నెదిరిమీఁదికి లంఘించువారును దల దునిపినం దారు మును గన్నిడినవారిం బొడిచి పడువారును దెగి పడియు నవుడుగఱచుటయు బొమముడి వడుటయును సడలని తలల నొప్పువారును మావంతులు నేనుంగులు వికలంబు లైన సమీపవర్తుల వాహనంబుల సమారోహణంబు సేసి పరాక్రమించువారును నొచ్చియు నీడం బోక చెలులకుం జుట్టంబులకు నడ్డపడువారును మార్భలంబునం జేరి చుట్టం బని తప్పింపక నొప్పించువారును సుభటులు సొచ్చి చెండిన వండం దఱిగిన ట్లుండు వేదండహాయచయంబు

లును నాళ్వికులు వైకొని మీఁదిమూనిసులం దునిసిన ప్రోడుపడు రథంబులును రథనేమిఘట్టంబున దట్టంబులగు పదాతిగాత్రంబులును నిశంబులు వొదివి నేలతో ప్రేసియుఁ జమరియుఁ దూల వైచియుఁ గొమ్మల గ్రుచ్చి యెత్తియు శారిఁమిన వికటాకారంబు లగు ఘోట కంబులు నై ఘోరభంగి యగు సంగరంబు సెల్లుచుండ మధ్యాహ్న సమయంబున. 267

భీష్మఁడు దుర్యోధనప్రేరితుం డై విజృంభించి పాండవవీరుల నొప్పించుట.

సం. 6-45-1

సీ. మనుజేంద్ర వినుము నీతనయుండు పనుపంగ
దుర్ముఖ కృప కృతవర్మ మద్ర
పతి వివింశతులు విస్ఫారబాణార్చులఁ
బంచాగ్నులనుబోలెఁ బ్రజ్వరిల్ల
తనకెలంకులఁ గోలుతల సేసి తఱుమంగఁ
దాలకేతువు మహోత్తాలమూర్తి
నాభీలమై ప్రకాల నడరి పాండవసేనఁ
దటిసి మందాకినీతనయుఁ డేచి

తే. చేదిపాంచాలకేకయ లాది గాఁగఁ
గల్గు భూపాలకోటి మొగ్గరము లెల్లఁ
గలఁగఁ దిరుగుడువడ నోరగిలఁగఁ బెల్ల
గిల్ల డల్లడపడ రణక్రీడ సల్పె. 268

క. పాయవడఁ జొచ్చు గుంపులు
సేయును మలఁకలఁ జరించి చించును గోణ
వ్యాయామగతుల వలయము
లై యుండం దిరిగి కలఁచు నరిసైన్యంబున్. 269

క. డొల్లెడుతలయును దునిసెడు
విల్లును ధర కొఱగుమేను విఱిగెడు సిడముం
బెల్లు దొరఁగు నెత్తురు నై
పల్లటిలం దొడఁగె నపుడు పాండవబలముల్. 270

వ. ఇట్లు ప్రళయకాలతాండవంబునం ప్రచండమూర్తి యగు నష్టమూర్తి యుంబోలె విజృంభించిన భీష్ము మార్కొను మగలు లేక పాండవ సైన్యంబు బెండువడియున్నయెడ నభిమన్యుండు గనకవర్ణతురంగంబులుం గర్ణికారధ్వజంబును మెఱయం జాఁకి. 271

సీ. శల్య నారాచపంచకమున నొప్పించి
యొకకోలఁ గృతవర్మయురము నొంచి
క్రూరశల్లమున దుర్ముఖసూతుతల ద్రుంచి
తఱిమి వివింశతిధనువుఁ దునిమి
వెడఁదయమ్మున నేసి వెండియు మూఁడు వా
లికయమ్ము లొడలఁ గీలించి కృపుని
హయముల శరచతుష్టయతాడనమున ను
బ్బడఁగించి భీష్మపై నడరి మేన

తే. విశిఖనవకంబు నాటించి వెగడుపఱిచి
వేర్చి యార్చిన సురకోటి పిచ్చలించె
మెచ్చి భీష్మాదు లెల్ల వివ్వచ్చుఁ బోలు
నెక్కు డగుఁ గాని యసదుగాఁ డీతఁ డనిరి. 272

చ. అమరతరంగణీతనయుఁ డర్జునానందనసూతుఁ గేతుద
ండము నిరుమూఁడుదూపులఁ బడం గడుబెట్టిద మేసి యుజ్జ్వలా
స్త్రము లడరింపఁ గూడికొని తక్కటియేవురుఁ బెక్కు లమ్ము లొ
క్కమొగి రయంబునం గురియఁగా గిరివోలె నతం డుదగ్రుఁ డై.

క. వారల శరవర్షంబులు
వారించుచు వేఱవేఱ వాలంపగముల్
వారలపైఁ గురియుచుఁ గురు
వీరుని కాలధ్వజంబు విఱుగఁగ నేసెన్. 274

ఆ. కాటిసిడము విఱిగి ధరణిపైఁ గూలినఁ
బాండురాజసుతుల బలము లెల్ల
నొక్కపెట్ట యార్చె నుక్కటి కౌరవ
సేన ఱోదుపిండు చిన్నఁబోయె. 275

తే. సింహనాదంబుతో భీమసేనుఁ డప్పు
డనుజతనయునిఁ జేకొని యరిబలంబు
దరలఁ దాఁకిన నతనియుత్తాలసింహ
కేతనముఁ గూల్చె సుగనదీసూతి యలిగి. 276

క. పవనజుఁడు మూఁడుశరముల
దివిజనదీసూను నేసి దృఢగతిఁ గృపుమే
నవియ నొకటఁ గృతవర్మని
యవయవతతి నెనిమిదింట నార్చుచు నేసెన్. 277

వ. మఱియు నమ్మారుతతనయుండు. 278

శా. మద్రేశున్ వెగడొంద నేసె నతనిన్ మన్నించుజోదుల్ ప్రతా
పోద్రేకంబున నొక్కఁ బెట్ట రథవేగోద్ధిప్తులై తాఁకినన్
రౌద్రం బాకృతిఁ బొంద సూతహయగాత్రంబుల్ వెసం ద్రుంచి చం
చద్రక్తోదకవీచులం దడపె నాశ్చర్యంబుగా నందఱిన్. 279

వ. తదనంతరంబ సాత్యకియు ధృష్టద్యుమ్నుండును గేకయపంచకంబును
విరాటుండు నతనికొడుకులం దలకడచి యురవడించిన. 280

క. అందఱి మేనుల గంగా
నందనుఁడు శరత్రయములు నాటించెను శ
ల్యుం దాఁకె నుత్తరుఁడు గరి
సందోహముతోడ నధికసంరంభమునన్. 281

క. నిజఘటకు మిగిలి యుత్తరు
గజ మమ్మద్రేశురథము గదిసి తురంగ
వ్రజముపయి కడరి కడున
క్కజముగ వెస నేలఁ బెట్టి కాలం జమరెన్. 282

తే. శల్యుఁ డుగ్రకోపంబున శక్తి యెత్తి
రయము మెఱయ వైచాటి యురస్థలంబు

దూఱ వైచిన నంకుశతోమరములు
విడచి నడుమన చచ్చుచు బుడమిఁ బడియె. 283

క. మద్రేశుఁ డంత నిలుపక
రౌద్రంబున వాలు వెఱికి రయము మెఱయ న
త్యుద్రేకత డాసి యుఱికి
భద్రకరిం గరముఁ దునిమి పడవైచె నిలన్. 284

క. తనవిక్రమంబు సేనలు
వినుతింపఁగ నిట్లు సేసి వేగమ కృతవ
ర్మ్మని రథము వైకి లంఘిం
చెను శల్యుఁడు గిరికి దాఁటు సింగము భంగిన్. 285

చ. అనుజుఁడు వడ్డ శంఖుఁడు మహోగ్రహవృత్తిఁ గడంగి శల్యువైఁ
దనరథరాజితోఁ గవియుదారుణదర్పముఁ జూచి దంతి ము
ట్టినఁ బరికాడుమొత్తము వడిం బఱతెంచినమాడ్కి నాపగా
తనయుఁడు లోనుగా రథికదంబము బిట్టడరెన్ సముద్ధతిన్. 286

తే. భీష్మునంపఱు కోర్వక పెల్లగిల్లి
శంఖుతోడి రథావళి జలదపంక్తి
భూరిమారుతహతిఁ దూలపోవునట్లు
వఱచెఁ గని క్రీడి యడ్డంబు వఱపెఁ దేరు. 287

క. కొఱవియుఁ గొఱవియు ధ్వాఁకిన
తెఱఁగున నర్జునుఁడు సురనదీసూనుఁడుఁ జూ
పఱు వొగడఁ దాఁకుటయు ని
ద్ధఱదిక్కుల సైన్యములును దలపడియె వడిన్. 288

వ. అంత నపరాహ్ణం బయ్యె నట్టియెడ. 289

క. కృతవర్మ్మరథము డిగి యు
ద్ధతుఁ డై మద్రపతి ఘనగదామండితహ

స్తత మెఱయఁ గవిసి రథ్య
ప్రతతిఁ ధరఁ గూల్చె శంఖుబలము దలంకన్. 290

క. విరథుఁ డయి మాత్స్యప్రుత్రుఁడు
గరవాలము గొని రథంబు గ్రక్కున డిగి యా
తురత సురరాజనందను
నరదముమాటునకు నతిరయంబున నరిగెన్. 291

క. దిక్కులఁ దనబాణంబుల
పిక్కటిలఁగ నుల్లసిల్లి భీష్ముఁడు నరుతే
రక్కడ డించి ద్రుపదవిభుఁ
డుక్కఱఁ దత్సేనమీఁద నురవడిఁ గవిసెన్. 292

వ. ఇట్లు గవిసి, 293

క. ఎండినయడవిన్ దరికొని
మండెడుకార్చిచ్చుమాడ్కి మారి మసఁగిన
ట్లొండొండ నేచి హయవే
దండస్యందనపదాతితతిఁ బొడ వడఁచెన్. 294

క. కేకయు లేవురబలములు
నాకులతం బొంద మార్గణాసారమునం
జీకాకుపఱిచె భీష్ముఁ డ
నేకగతులఁ దనరథఁబు నేడ్తెఱ మెఱయన్. 295

క. ఉఱక విరాటుబలము పై
గొఱియలపిండునకుఁ గవియు కోల్పులిక్రియ బి
ట్టఱఁ గవిసి నదీసూనుఁడు
నుఱుమాడె వియచ్చరులు వినుతి సేయంగన్. 296

తే. ఇట్లు పాండవసైన్యంబు లెల్లఁ గలఁగి
యిక్కడక్కడఁ బడుచుండ నక్కజంపుఁ

గడిమి కచ్చెరువడి యొక్కకడకు వచ్చి
పాండుసూనులు నివ్వెఱపాటు నొంద. 297

క. శాంతనవ్రుఁడు దేజోదు
ర్దాంతుండై నావెలుంగు ధర కెల్లను జా
లింతు నినుఁ డస్తశైలో
పాంతమునకుఁ జనక నేమి యనిన ట్లుండెన్. 298

క. సోమాన్వయప్రదీపకుఁ
డీమెయిఁ దేజోవిశేష మెసకం బెసఁగం
గా మెఱయుట గనుఁగొని సి
గ్గై మఱువడు మాడ్కిఁ గ్రుంకె నర్కుం డంతన్. 299

తే. జలరుహాంబులు పాండవసైనికుల మొ
గంబు లట్టుల విన్న నై కాంతి దఱిఁగె
వారి మనముల భీత్యంధకార మడరు
కరణిఁ జీఁకటి యెడనెడఁ గవియు దెంచె. 300

వ. అప్పుడు గయ్యంబు సాలించి. 301

తే. ఉభయసేనలుఁ దమతమ యునికిపట్ల
కరిగెఁ దాతపరాక్రమస్ఫురణమునకుఁ
గురువిభుండును దమ్ములుఁ బరమహర్ష
భరితహృదయు లై యుండిరి భరతముఖ్య. 302

వ. అని సంజయుండు భీష్మాటోపంబు నెప్పె ననిపలుకుటయుఁ దొలు
నాఁటి కయ్యంబున గాంగేయుచేత న ట్లయినఁ జాండునందనులు
పదంపడి యేమి సేసి రని యడిగిన, 303

చ. నిగమళిఖావిహారమహనీయ మునీశ్వరభావనీయ స
ర్వగురుమహానుభావ మధురప్రకటాప్రతిమస్వభావ దే
వగణనిషేవ్య వారిగిరివాసవినోదవిభావ్య విశ్వలో
కగతవపుర్వికస్వర వికారవిదూరవిలాసభాస్వరా. 304

క. దూరాంతికదుర్గమవి
ప్తార సుగమసన్నివేశ తావదచలస
ర్వారంభక నిష్క్రియ సం
స్కారోజ్జ్వల విశ్వసంప్రకాశనమూర్తీ 305

మాలిని. నిరతిశయమహత్త్వోన్మేష నిర్ధూతదోషా
విరతిప్రాదయరమ్యావేశ నిత్యప్రకాశా
భరితభువన తేజోభవ్య యోగానుభావ్యా
స్ఫురితగుణనమశ్రీపుణ్యనైర్గుణ్యగణ్యా. 306

గద్యము :

ఇది శ్రీమదుభయకవిమిత్ర కొమ్మనామాత్యపుత్ర
బుధారాధనవిరాజి తిక్కనసోమయాజి ప్రణీతం బయిన
శ్రీ మహాభారతంబున భీష్మపర్వంబునందుఁ
ప్రథమాశ్వాసము.

శ్రీమదాంధ్ర మహాభారతము

భీష్మపర్వము - ద్వితీయాశ్వాసము

శ్రీ నిర్మాణ విచక్షణ
తానిష్ఠాపరకటాక్ష ధర్మ్మపరోజా
సీన నిరంజన భక్తో
ద్యానవసంతాయమాన వారిహరనాథా. 1

ధర్మ్మజుఁడు గోపాలదేపుపాలికిం జనుట

సం. 6-48-1

వ. దేవా వైశంపాయనుండు జనమేజయున కి ట్లనియె, 2

తే. అట్లు దనవారు మేలుచే నైనభంగి
వినిన ధృతరాష్ట్రుఁ డాసూతతనయుతోడ
నెలమి నఁట మీఁదివృత్తాంత మెట్లు సెప్పు
మనినఁ గురువంశవర్య యి ట్లనియె నతఁడు. 3

వ. ఆరాత్రి ధర్మ్మతనయుండు విషణ్ణచిత్తుం డై తమ్ములం దగువారలం
గూర్చికొని గోపాలదేవుపాలికిం జని యతనితో ని ట్లనియె. 4

చ. ఎరగలిచిచ్చు గాఱడవి యెల్లను బెల్లుగ నొక్కపాయగా
దరికొని రూపడంచినవిధంబున నిక్కడిసేన యంతయుం
దరమిడి చంపె భీష్మ్మబలదర్పమహోగ్రత గంపె నింక నే
మిరుదొకో నీలమేఘ మనఁ బేర్చి యనిం దెగటార్చు నాతనిన్. 5

చ. అలవి యెఱుఁగ నేరక మహాత్ముని లోకముతోడిపాటిగాఁ
దలఁచితి బేల నైతి శరతాడనపీడితు లైరి సీమఱుం
దులు నమరాపగాతనయుతోడిగణంబునకున్ దిశాధినా
థులు నఱుమంగఁ జాల రని తోఁచుచునున్నది నామనంబునన్. 6

చ. అతని జయించు నంచు మన మర్జును నెంతయు నమ్మియుండఁగా
నితఁడును సంగరంబున నుపేక్షకుఁ డయ్యె వృకోదరుం డొకం
డ తటికిఁ జొచ్చి దోర్బలము డాఁపక పోరెడు నేమి సేయు నా
కితనిని నీతనిం దడవ నేటికిఁ గయ్యపుజోలి మానెదన్. 7

క. నరపతుల నెల్ల భీష్మున
కెరగా నొప్పింపఁజాల నే నడవులకున్
మరలం బోయెద నచటం
దిరిగెదఁ గూటాకు గోసి తినియెద ననఘా. 8

క. నీమాట మెయిన చేయుదు
మే మెయ్యది యైన నెందు నెప్పుడు మాకున్
దామోదర యశుభస్థితి
లేమి శుభము కలిమి నీదులీలయ కాదే. 9

వ. చేయం గలపని యెయ్యది పనుపు మనినం బద్మనాభుండు పాండ
వాగ్రజున కిట్లనియె. 10

ఉ. నెవ్వగ యింత యేల విను నీ కెదు రెవ్వరు నీదుతమ్ములం
దెవ్వరు సూచినన్ జగము లన్నియు గెల్వఁ గలారు లావునం
గ్రొవ్విన భీష్మ నోర్చు రణకోవిదుఁ డైన శిఖండి యేను నీ
కొవ్వనివారి నెల్లఁ గ్రమయుక్తి లయం బొనరింతు నెమ్మెయిన్. 11

క. సత్యపరాక్రముఁ డగునీ
సాత్యకిబాహాబలంబు సమరవిహారా
ద్ధత్యముఁ జూచెదు గాదే
యశ్చర్యంబు లితనియస్త్రవిధంబుల్. 12

శా. ఉద్యద్విక్రము లైనయీద్రుపదమత్స్యార్వీపతుల్ నిన్ను సం
పద్యోగోజ్జ్వలుఁ జేయఁ బూని కడఁకం ప్రాణంబు లీనున్న ని
ట్లుద్యోగం బెడలంగ నేమిటికి నీ కుర్వీశ వే యేల ధృ
ష్టద్యుమ్నుం డొకరుండ విద్విషదవష్టంభంబు మాన్పింపఁ డే. 13

వ. అనవుడు ధర్మతనయుఁడు ధృష్టద్యుమ్ను నాలోకించి. 14

ఉ. పాండవసైన్యసంఘపరిపాలన సేయు నితండ యంచుఁ గృ
ష్ణుం డభిషేకసంపదుపశోభితుఁ జేయఁగ నాధిపత్య ము
ద్దండతఁ బూని తీనృపులుఁ దమ్ములు నేనును జుట్టి రాఁ జమూ
మండలి నూలుకొల్పికొని మార్తర నోర్చినఁ గాక యెొప్పునే. 15

వ. అని యగ్గించినం బొంగి పృషతపౌత్త్రుండు గుంతీపుత్త్రున కిట్లనియె.

చ. జగ మెఱుఁగంగ ద్రోణు ననిఁ జంపుటకై సృజియించె ధాత న
న్మగఁటిమి గాఁగ దీనిఁ బలుమాఱు ననం బని లేమ భీష్మునిఁ డా
దిగఁ గురుసేనలోన గణుతింపఁగఁ బేర్చినయోధకోటి నా
మొగమునఁ బడ్డ నెట్లడరి ముట్టెదనో యటు సూచుచుండుమీ. 17

తే. పృషతకులముఖ్యుఁ డిమ్మెయిఁ బేర్చి పలుకు
సంగరోత్సాహకరవాక్యభంగి కపుడు
పాండుసుతులును సకలభూపతులు సంత
సంబు నొందిరి హరియుఁ బ్రియంబు నొందె. 18

వ. తదనంతరంబ యుధిష్ఠిరుండు ధృష్టద్యుమ్నున కిట్లనియె. 19

ఉ. తొల్లి గురుండు దానవులతోడిరణంబున వజ్రపాణికిం
దెల్లమి గాఁగఁ జెప్పె నది దీప్తతరం బగునొడ్డనంబు శో
భిల్లుచు వైరిదృష్టులకు భీకర మై చనుఁ గ్రౌంచనామకం
బెల్లి ఘటింపు నీదువెర వేర్పడ నమ్మొన యద్భుతంబుగన్. 20

వ. అనిన విని యతం డట్ల చేయువాఁడ నని పలికె నట్లు గలంకదేటి
కృష్ణు వీడ్కొని యెల్లవారల నిజనివాసంబులకుం బోవం బనిచి ధర్మ

తనయుం డభ్యంతరావాసంబున కరిగెం బ్రభాతం బగుటయుం పాండవ
సైనికుల డెందంబులతోడన యరవిందంబులు వికాసంబు నొందెం
బదంపడి తదీయ ప్రతాపోదయసహవర్తి యగుచు మార్తాండోద
యంబు వెలుంగుటయుం గాలోచితకృత్యంబులు నిర్వర్తించి కాంతే
యాగ్రజుండు వెడలెం గౌంచవ్యూహంబు సంఘటించు నెడం జంచు
త్వంబు భజించి ఫల్గునుండు గాండీవకపిధ్వజంబులు మెఱయం బొలిచి
నిలిచెం గుంతిభోజుండును సైబ్యుండును జక్రుస్థానంబులం దేజరిల్లి
ద్రుపదుండు శిఖండి నమరె దశార్ణశూరసేనకిరాతదేశాధీశులు కంతా
కారంబుం దాల్చిరి భీమసేను డును ధృష్టద్యుమ్నుండును దక్షిణవామ
పక్షంబు లయిరి సౌభద్రసాత్యకిద్రౌపదేయ పౌండ్రచోళపాండ్యులు
భీమసేనువలను నకులసహదేవపైడింబశంబరవత్సమహీపతులు ధృష్ట
ద్యుమ్నుదిక్కునం బన్నిరి కేకయకాశిరాజులతోడం గూడి విరా
టుండు జఘనభాగభంగికిం దగియుండె హూణపతిప్రముఖులు పరి
వేష్టింప వెన్నయి యుధిష్ఠిరుం డొప్పె నిర్విధంబున మోహరించిన
యప్పుడు. 21

భీష్ముని ద్వితీయదివస యుద్ధక్రమము

సం. 6-47-1

తే. పుండరీకంబు లుద్దండపుండరీక
చారుభంగి లేయెండ కెంజాయ నొప్పె
నంత నక్కడఁ గురుబల మధికరభస
తుములముగఁ ద్రోచి నడతెంచె సమరమునకు. 22

వ. అయ్యవసరంబున దుర్యోధనుఁడు భీష్మద్రోణాశ్వత్థామకృపశల్యకృత
వర్మల నాలోకించి. 23

క. ఒకఁ డొకడ పాండుపుత్త్రుల
సకలబలంబులను గెలువఁజాలుదు రుగ్రా
ధికశౌర్యసత్త్వులందఱు
నొకతల యగు మిమ్ము నోర్వ నోపునె హరుఁడున్. 24

క. ఐనను గ్రౌంచవ్యూహవి
ధానంబున మోహరించి దారుణచారు
స్థానక మై కుంతీసుత
సేన యొలిచె మనము నిర్విశేషంబునకున్. 25

క. అను రూపము లగు మాటో
డ్డనముల్ ప్రస్ఫురితములు దృఢంబులుగాఁ దీ
ర్చినఁ గాక తెఱం గగునే
యని మొన లేర్పరిచెఁ గౌరవాన్వయముఖ్యా 26

వ. దుశ్శాసన వికర్ణ విందానువిందులును శూరసేనయవన త్రిగర్తకురు
దేశంబులవారు నొక్కవలనను ద్రోణాచార్యుండును గుంతలదశార్ణ
విదర్భులును గాంధారసింధుసౌవీరపతులు నొక్కదిక్కునను భీష్ముండు
మహాసైన్యంబుతో నడుమనుం గా మూఁడుమోహరంబు లయ్యెఁ
గృతవర్మయు శల్యుండును నశ్మంతకాశ్మీరులు గొందఱు దమ్ములుం
దానును మానవేంద్రుండును వెనుకదెస నిలిచె నిత్తెరంగున రెండు
బలంబులు నాయితంబులై శంఖభేరీమృదంగాది తూర్యస్వనంబులు
సెలంగ నొండొంటిం గదియ నడచె ననిన విని ధృతరాష్ట్రుం డివ్విధం
బునం గదిసి యెప్ప రెట్లు గయ్యంబు సేసి రని యడిగిన నతనికి సంజ
యుం డిట్లనియె. 27

తే. ఏచి దుర్యోధనుండు చేపీచి యెలుఁగు
సూపి పురికొల్ప నెంతయు నేపుమిగిలి
మనబలంబులు పాండుకుమారసైన్య
సమితితోఁ దాఁకె నత్యంత సంకులముగ. 28

వ. అట్టియెడ. 29

ఉ ఱెక్కలు సించి కంఠమున ఱేకులు వాపి శిరంబు వ్రచ్చి పే
రుక్కునఁ గ్రొంచచంది మగు నొడ్డు గలంగఁగఁ జేసి భీష్ముఁ డే
దిక్కునఁ దాన యై దిశలు దీటుకొనన్ శరకోటి నింపఁ గెం
పెక్కినకంటిక్రేవ చెలు వెక్కుడు సేయఁగఁ గ్రీడి కృష్ణతోన్. 30

అర్జునుఁడు భీష్ముమీఁదికి రథంబు దోలించి విజృంభించుట

సం. 6-48-2

మ. మనసేనం గలగంగఁ జేయుచు మదిన్ మంచాకినీనందనుం
డు ననుం గైకొనకున్న వాఁ డితనియాటోపం బడంగించెదన్
నిను మెప్పించెదఁ జూడు ఖేచరులు వర్ణింపన్ విజృంభించెదన్
ఘనుజధ్వంసి రథంబు వే పరపు ముగ్యద్విక్రమప్రక్రియన్. 81

క. అనిన విని విష్ణుఁ డాజి
ష్ణునిఁ గనుఁగొని యేను నీమనోరథము తెఱుం
గునకుఁ దగ రథము గడపెద
వినుఁ తిర మై నాదు పలుకు వీరవినోదీ. 82

చ. గజిబిజి లేక యుబ్బక యఖండితశౌర్యము నస్త్రవీర్యముఁ
భుజబలముం బొగడ్త వడ భూరిపరాక్రమశాలి భీష్ము న
క్కజముగఁ దాఁకి యద్దెస నకంపితులై నడతెంచు శల్యకుం
భజకురురాజు లచ్చెరువుపాటు భయంబును బొందఁజేయుమీ. 83

వ. అని పలికి యచ్యుతుం డుచితరయంబున రథంబు నడప ధనంజయుండు
దన కడ్డం బైన భూరసేనసేనాకాననంబు పటుబాణపరంపర
యను మహావాతవేగంబున బడలుపడం జేయుచుఁ గవిసినం గని
గాంగేయుం డెదిర్చి వేర్చి డెబ్బదేడు క్రూరనారాచంబు లేసిన నప్పుడు
గూడుకొని ద్రోణుం డిరువదేనింటను శారద్వతుం డేనూటను వికర్ణుండు మూఁటను శల్యుండు తొమ్మిదింటను దుర్యోధనుం డఱువది
నాల్గింటను రభసోల్లాసంబున నేసిన. 84

క. అవి యెల్లను బైఁ గురియఁగ
నవికలమూర్తి యగు ననిమిషాధిపతనయుం
డవిరళవర్షము మీఁదం
గవియంగా నొప్పునగము కరణిం బొలిచెన్. 85

వ. ఇట్లు సుస్థిరుం డై. 86

సీ. ఇ వదేనమ్మొల సురనదీనందను
ద్రోణుని నరువదిబాణములను
దొమ్మిదిసునిశితాస్త్రమ్ములఁ గృపుని వి
కర్ణశల్యుల విశిఖత్రయముల
రారాజు నైదునారసము ల నొప్పించె
నప్పుడు గడఁగి సాత్యకియు మత్స్య
జనపాలకుండు ధృష్టద్యుమ్నుఁడును ద్రౌప
దీసూనులను సుభద్రాసుతుండు

తే. భీష్మునకుఁ దోడుపడువారి బెట్టు డాఁక
నతఁడు ఫల్గును నేబది శితశరముల
నేసి వేర్చినఁ గౌరవు లెల్ల నార్వ
నుఱుక యాతఁడు గురుసేనఁ దరియఁ జొచ్చె 87

వ. ఱట్లు క్రేడించి గాంగేయు డించి గాండీవి దనయరదంబు రయంబున.

క. పఱపి రథికులను సూతుల
నటిన క్రమోడుపడి యుండె నానారథముల్
వెఱ చరచిరి కురువీరులు
పటిపటి యై మనబలంబు భయముఁ బొందెన్. 89

వ. అట్టియెడ నీకొడుకు నీ తండ్రితో ని ట్లనియె. 40

చ. తన భుజసార మేర్పడఁగ దర్పితుఁ డై మనయందుఁ జేయఁగ
ల్గిన నృపకోటి నెల్ల నవలీలమెయిఁ మను మించి త్రుంచె న
ర్జునుఁ డదె నీవు చూడ ననుఁ బమె నీ కిది మన్ను కర్ణు భం
డనము దొలంగఁ జేసి తకటా యిటు లొప్పరికింపఁ జాడియే. 41

వ. అనిన విని యనిమిషనదీనందనుం డితం డింత యెప్పనివల్కు వల్కునే
యని మనంబునం గుత్సించుచు భీభత్సుదెసకు నడతటయు దుర్యోధన
వికర్ణులు వలపటను గురుపుత్రుండు చాపటను గూడుకొని యా క్రీడి
పై బటుశరపరంపరలు పరగించి రతనికి నన్నలుఁ దమ్ములు చాసట

యయి కడంగి కవిసి రిట్లు దొరలు దలపడిన నిరువాఁగును జింద
మ్మలు గర్జిల్ల సందడికయ్యంబుగాఁ బెనంగిన గాండీవి గాంగేయు
లొండొరుల చండశాణంబులఁ ద్రుంచుచు వర్మంబులు సించుచు నొక
శ్శాకళ్ళ వెలిమావులం బడగలం దాఁక నేయుచుం జేరి పోరుసమ
యంబున. 42

తే. ఆపగానందనుండు మురారియురము
శ రవితతిని భేదింప శోణితమునఁ
దోఁగి యతఁ డొప్పె దలిరాకు దురఁగలింప
మెరయు నవపారిజాతంబు తెరఁగు దాల్చి. 43

క. కనుఁగొని కోపంబున న
ర్జునుఁ డమరనదీతనూజసూతుని నొప్పిం
చిన నాతఁ డతనియరదము
మునుఁగంగాఁ జేసె శాణముల వెల్లువలన్. 44

క. ఆవెల్లువ శరజిహ్వాల
ద్రావి ధనంజయ మహాగ్ని దరికొని కవియం
గా వెగ డొందెడు కురుబల
దావము శాంతనవు. డంబుదము క్రియఁ గాచెన్. 45

వ. ఇత్తెఱంగున నెక్కువదక్కువలు లేక యక్కజంబుగాఁ బోరు వారిం
జారణసిద్ధగంధర్వాదులు గనుంగొనుచుండి తమలో నిట్లనిరి. 46

ఉ. ఒండొరు చండవిక్రమము లోర్తురు వీరల కాక వీరితో
నొండొకరుండు మార్కొనఁగ నోపునె వూని కృశాంతుఁ డైన నా
ఖండలుఁ డైన నివ్విధపుఁగయ్యము లెక్కడ నైనఁ గంటిమే
పాండవకౌరవోత్తముల బాహువిలాసము లిట్టు లుండునే. 47

ధృష్టద్యుమ్న ద్రోణాచార్యుల యుద్ధము

సం. 6-49-1

వ. అని యగ్గించి రంత మార్తాండుఁడు గగనమధ్యవర్తి యయ్యె నప్పుడు
ధృష్టద్యుమ్నుండు ద్రోణాచార్యుపయిం గవిసిన నతండు. 48

తే. మాతు నొక్కవాఁ మ్మున ప్రుక్కనేసి
యశ్వముల నాలుగింట నబ్బడఁగఁ జేసి
సిడము నడిమికి వెసఁ ద్రుంచె వెడఁదవాతి
దొడ్డతూపునఁ గురుసేన దొంగలింప. 49

క. ఆధృష్టద్యుమ్నుఁడు స
క్రోధుండై శాణవితతి గురిసిన దృఢసం
వేదం బగు నారస మ
య్యోధాగ్రణి యేసి నలుకె నుఱుక యతండున్. 50

క. ఆచార్యుఁ దీవ్రఘననా
రాచము లేయంగఁ ద్రుంచె గ్రక్కున నవి వ
మ్మై చెడిపోయిన నార్చెం
జూచి భవద్బలముఁ శాండుసుత సైన్యంబున్. 51

వ. ద్రోణుం డలిగి శరాసనంబు ద్రుంచిన. 52

ఆ. పార్షతుండు శక్తిఁ బరగింప నతఁడు ము
త్తునియఁ జేసె మఱియు ద్రుపదసుతుఁడు
వెక్కుళక్తు లొక్కవెట్ట వైచినఁ దును
మాడె రయము మెఱయ నగ్గురుండు. 53

తే. పృషతపౌత్రుండు గద వైవఁ బిడుగుఁబోలె
నడరునెడఁ బొడిగాఁ జేసె నస్త్రగురుఁడు
భల్లముల గట్టిమైమఱు వెల్లఁ జించి
యతని నెత్తుటిలో ముంచె శితశరముల. 54

ఉ. ఒండొకచాప మెత్తికొని యుగ్రత నాపృషతాన్వయాగ్రగ
ణ్యుం డడరించు నారసము లుచ్చి చనంగ గురుండు గ్రొవ్విరుల్
నిండినకింశుకంబురమణీయతఁ జూడఁగ నొప్పి వానివి
ల్వండియు రెండు సేసి యవలీల హయంబుల సూతుఁ జంపినన్. 55

మ. విరథుం డై పొలివోనిబంటుతనముఁ వేఱంబు నొప్పంగ వి
ట్టరదంబున్ డిగునప్డు చేతిగద ను గ్గై రాల నేసెన్ ధను
ర్ధరుఁ డవ్వీరుఁడు వాలునుం బలుకయుఁ ఘో రాకృతిం బుచ్చికొం
చు రయంబారఁ గడంగి బె ట్టడర సంక్షోభించె నీ సై న్యముల్. 56

క. గురుఁ డను నురుతరగిరి ని
ష్ఠురభంగిం బుట్టి వచ్చు సునిశితబాణో
త్కరచండవేగనదికి నె
దురు చన రా దయ్యె నప్పు డృపదసుతునకున్. 57

క. గతి గుందియుఁ బై ఁ దొరఁగెడు
శితశరములు పలక జడియఁ జేయుచు ద్రుపద
క్షితిపతి సుతుండు మెఱయఁగ
నతిరయమున ననిలతనయుఁ డడ్డము సొచ్చెన్. 58

వ. ఇట్లు సొచ్చి వృకోదరుండు గురుం గ్రూరాస్త్రప్రపంచకంబున నొప్పించి పాంచాలపతిసుతు నొండొకయరదం బెక్కించుటయుఁ గనుంగొని నీ కొడుకు కళింగపతికిం జేయి వీచి వాయుతనయుం దలపడ నియోగించిన నతండు మహాసైన్యసహాయత్వంబునం బేర్చి భీమసేను సై నురవడించి నడచేఁ గుంభసంభవుండును విజృంభితుం డై విరాట్ద్రుపదులం దాఁకె ధర్మతనయుండు ధృష్టద్యుమ్నుం గలసికొని వెన్నుదన్ని నిలిచేఁ జేదికరూశదేశంబులబలంబులు మహాబలనందను ముందటికి వచ్చె నట్టి యెడ. 59

తే. అడరేఁ గాళింగనాయకుం డగు క్రుకాయ
వునకుఁ దో డయి వీఁక మైఁ దన నిషాద
సైన్యమును దాను భీము పై సరభసముగఁ
గేతుమంతుండు ఫణికాజకేతుఁ డలర. 60

క. భీమునిముందటిబల ము
ద్దామతఁ గాళింగసేనఁ దలపడి వే•ఠి

స్తోమావృత మై వ్రాలెను
భూమిపయిఁ సగముసగము పొలుపటి విటి గెన్. 61

ఆ. మదము మిగిలి కేతుమంతుఁడు గొంతేయు
వైకిఁ గవిసి యతని బాణశిఖల
వ్రందిపోయెఁ గడఁగి మంటలో నుటికిన
మిడుతవోలె మెలఁగ మిడుక లేక. 62

చ. పవనసుతుం గళింగనరపాలసుతుం డగు శక్రదేవుఁ డు
గ్రవిశిఖవృష్టిఁ దేల్చి తురంగంబులఁ గూల్చినఁ గ్రోధదీప్తుఁ డై
యవిహతభంగి భూరిగద నాతఁడు వైచినఁ గూలె వాఁడు వ
వ్రజవిహతిఁ గూలుచైల మన సారథికేతుయుతంబుగా నిలన్. 63

వ. ద్విధంబున నద్భుతభయావహం బగు పరాక్రమంబునం బేర్చి భీమసే
నుండు ఘటితకాంచనబిందుసందోహసుందరంబును ధృఢవిశాలంబును
నగు పలకయుం గల్పాంతకృతాంతజిహ్వాభీలం బగుకరవాలంబును
బుచ్చికొని హతహాయం బగు నరదంబు డిగ్గిన. 64

ఆ. కొడుకుపాటుఁ జూచి కోపించి కాళింగ
పతి రయమునఁ దేరు వఱపి భీముఁ
బొదివి పిడుగుఁ గొదమ వోని నారసము బి
ట్టేసె నది యతండు వేసేఁ దునియ 65

క. మదమున క్రుతాయు వొక్కటఁ
బదునాలుగు తోమరములు వరంగించిన నే
ర్పొదవఁగ భవనజుఁ డన్నిటిఁ
జిదురుపలుగఁ జేసె ఖడ్గచిత్రనిహతులన్. 66

భీమసేనునిచేత భానుమంతుండు సచ్చుట

సం 6-59-90

వ. అప్పు డాకళింగపతియనుజుం డగు భానుమంతుండు దంతినికరంబుతో
నగ్రజునకుం దల మిగిలి పవమానసూనుపై నడరి నిజఘటలకుం దల

కడచి యతనిమేన నాఘాచఁబులు నాటించుచుఁ గదిసి తన యొక్కిన
యేనుంగు నేపునం బురికొల్పిన. 67

తా. కుంతీసూనుఁడు సింహనాదమున దిక్కుల్ పిక్కటిల్లంగ దు
ర్దాంత స్ఫారగతిం గరిం గదిసి రౌద్రస్ఫూర్తి లంఘించి త
ద్దంతంబుల్ వెస నెక్కి త్రొక్కి తునిమెఁ ధారాళరక్తచ్ఛటా
క్రాంతం బై నభ మొప్ప వానిఁ జటుఖడ్గస్ఫారధారాహతిన్. 68

వ. ఇట్లు భానుమంతు నంతకుపురికిం బనిచి 69

తే. మలఁగి గజకంధరము ద్రుంచి తొలఁగ నుటికి
కెంపు దళుకొత్త వానితోఁ గ్రేళ్లువాలు
నావృకోదరుపైఁ గవియంగఁ జేయి
వీచె సేనకుఁ గాళింగవిభుఁడు గడఁగి. 70

వ. ఇట్లు క్రుతాయువు సేయి వీచినఁ దచ్చతురంగంబులు వొదివినం బవన
తనయుండు నిజభుజశిఖరంబులు వెఱుగం దాను క్రాదచారి యగు
టయు నొంటి యైన తెఱంగునుం దలంపనిదర్పంబునం బేర్చి రణక్రీడ
కుం జొచ్చి కరవాలంబు కుండాలకుంభస్థలంబులు పగుల వ్రేసిన
మెద డంటి మొదక నైనం గేతుదండంబులు నటికి చులుకఁజేయుచు
రథికసారథి సహితంబుగా నరదంబులు చక్కడంచి మొక్కలువోయిన
నస్థిసారంబు లగునశ్వశరీరంబులు గోసి పారవైచి వాఁడి సేయుచు
నబ్బున గుఱ్ఱంబుల కుటికి బడలుపడ నలుముటి విఱిన నోరవోయిన
సురియం జెరివి యవలీలం గాలుబలంబులపైఁ బడి చక్కఁజేయుచు
మటియు నానాప్రకారంబు లగు చిత్రవధవిహారంబుల నమ్మోహరంబు
విఘటితవిశ్రాంతపలాయితంబు గావించి యసదృశాహ్లాదంబునం గళింగ
పతిం గవియు నవసరంబున. 71

తే. వివిధసన్నాహయుతముగాఁ బవనతనయు
తేరు దగురథ్యములఁ బూన్చి తెచ్చి సూతుఁ
డతనిముందట నిలిపిన నతడు వాని
నాదరంబునఁ గనుగొని యరద మెక్కి. 72

ఉ. చాపము వేడ్కఁ బుచ్చికొని సజ్యము సేయు నెడం గళింగుఁ డ
ష్టాపదదీప్తపుంఖనవశాతశరంబులు నాట నేసినం
గోపితుఁ డై కడంగి బరిగోలల పోటుల నుగ్రవారణా
టోపము వేర్చినట్లుగఁ గడుఁ వెస డగ్గటి భీముఁ డుద్ధతిన్. 73

ఆ. అయిదునారసముల నాతనిఁ జదికిలఁ
బడఁగ నేసి మూర్ఛపాలు సేసి
యతని చక్రరక్షు లైన సత్యుని సత్య
దేవుఁ జంపి నభము దివుర నార్చె. 74

వ. అట్లు శ్రుతాయువు మూర్ఛిల్లినం దదీయసారథి రథంబు దొలంగం
దోలికొనిపోయినఁ గర్ణధారుండు లేని యానపాత్రంబునుం బోలెఁ
దద్బలంబు దిరుగుడు వడియె నప్పుడు కిమ్మీరవైరి శంఖంబు
పూరించిన. 75

ఉ. విని గాంగేయుం డడరినఁ
గని ధృష్టద్యుమ్నుఁడును శిఖండియు నరిభం
జనుఁ డగు సాత్యకియు మరు
త్తనయుఁ గడచి యతనిఁ దాఁకి దర్ప మెలర్పన్. 76

తే. బెడిదముగ నేయ రథములపిండు మటీయుఁ
గవిసి తోడ్పడ నతఁడు శిఖండి యొకఁడు
దక్క సందఱుతనువులఁ బెక్కు నిశిత
విశిఖములు నాటి బకరిపు వెగడుపటిచి. 77

వ. అతని యరదంబు గుట్టుంబులం గూల నేసిన నతండు కోపించి. 78

క. ఘనశక్తి వైవ నది శాం
తనవుఁడు ముత్తునియ సేయ దానం గోపం
బినుమడిగా నుజ్జ్వలగదఁ
గొని యరదము డిగ్గి కవిసె ఘోరాకృతి యై. 79

క. తదవసరంబున సాత్యకి
మదమునఁ గౌంతేయుఁ గడచి మంత్రంబున బె
ట్టిదముగఁ బడవైచిన యొ
ప్పిదమున నస్త్రమునఁ గూల్చె భీష్మునిసూతున్. 80

వ. ఇట్లు సారథి వీడుటయు. 81

తే. వాయువేగంబు లైన తద్వాహనములు
భీష్ముతే రెత్తికొని పాఱఁ బృథివి యద్రువ
నపుడు మనసైనికులు గీచకారి నెదుర
నలికి పాసిన బయ లయ్యె నతనిమునుము. 82

వ. అట్టియెడ ధృష్టద్యుమ్నుండు గారవంబున నమ్మారుతిం దనరథం
బెక్కించుకొనియె నంతఁ గృష్ణానుజుండు దనతేరు నేరం దెచ్చి
యాపృకోదరు నవలఁకించి. 83

ఆ. ఒంటిమైఁ గళింగు నురవడిఁ దలపడి
పుత్రసోదరాప్తభూరిసైన్య
హీనుఁ జేసి కౌరవానీకములు సూడ
నుఱక భంగపెట్టి పఱపు టొప్పె. 84

వ. అని యగ్గించె నంతఁ గడంగి వచ్చు శల్యకృపాశ్వత్థామలం గని పార్ష
తుండు దనయరదంబున నున్న భీమసేనుని సవినయంబుగా డించి నీవు
నన్ను వెన్ను దన్ని చూడు మని పలికి యద్దెసం దేరు వఱపి యశ్వత్థామ
రథ్యంబులం బదిబాణంబులం బడ నేసిన నతండు శల్యునిరథంబు
వైకింబోయి పాంచాలపతిసూను మేన నిశితాస్త్రంబులు నించేఁ దక్కటి
యిరువురు నట్ల చేసి రివ్విధంబున నమ్మువ్వురచేత నతం డొక్కరుండును
బొదువంబడి యుంట దవ్వులంజూచి విజయనందనుండు నిజస్యందనంబు
దోలుకొనివచ్చి కృపాశ్వత్థామలం దొమ్మిదేసి యమ్ముల నొప్పించి
ద్రుపతి యంగమునఁ బంచవింశతివిశిఖంబులు నాటించె వారును
నతని బండ్రెండు శరంబు లేసి రాసమయంబున భవదీయపౌత్రుండగు

లక్ష్మణకుమారుం డయ్యభిమన్యుం దలపడి మర్మభేదు లయిన నారా
చమ్ములఁ 'నొప్పించిన నతం డతిబాలుమారుఁ బంచాశత్సాయకంబులం
గప్పి తనహస్తలాఘవంబు ప్రకటించిన. 85

తే. లక్ష్మకంబున కొలఁదికి లక్ష్మణుండు
వెడఁదయమ్మున నభిమన్యుపిల్లు దునియ
నేసి యార్చినఁ గౌరవు లెల్ల నార్వ
నతఁడు వేఱొకబలువింట నతని నొంచె 86

క. తనయుఁడు నొచ్చిన దుర్యో
ధనుఁ డర్జునతనయుమీఁదఁ దనతే రతికం
జన నిచ్చుట గనుఁగొని శా
తనవద్రోణముఖాధికతతి వెసఁ గవిసెన్. 87

క. అటిమునీ నడరినరథికుల
తటిచనకు సుభద్రకొడుకు దిలఁకక తా నం
దఱ కన్నిరూపు లై యే
డ్తెఱ నవ్వుచు నేటులాడె ధీరత మెఱయన్. 88

వ. తదవసరంబున. 89

మ. కని తే రుప్పరవీథిఁ దోలుకొని యాకౌరవ్యసైన్యంబు న
జ్జనినాథుం దటినీతసూజు గురుఁ జంచద్బాణవర్షంబులఁ
మునుఁగం జేయుచు దేవదత్త మెలమిఁ బ్రమోయించుచుఁ సంగరా
వని యల్లాడ వియచ్చరుల్ వొగడ విహ్వచ్ఛుండు వచ్చెన్ వడిన్. 90

వ. అంతయుఁ గనుంగొని యధిష్ఠిరుండు గడంగి సేనల కెల్లను జేయి
వీచిన నొక్కపెట్ట యురవడించి కురుసైన్యంబు దలంకం దలపడియె
నప్పు డాదిత్యం గప్పి ధరణీరేణువులు చీఁకట్లు గవియింపం గరితురగ
నరగాత్రగళిత రుధిరధారాసారం బది యడంగునట్లు సేసె నంత నర్జును
వివిధబాణపాతంబులఁ గౌరవానీకంబునం దునియలై నశరాసనశరకర
వాలపరిఘపరశ్వధాములును బటియలయిన హరిశిరఃకుంభికుంభపదాతి

కపోలప్రభృతులును దుమురు లైన రథాంగధ్వజచ్ఛత్రిచామరప్రము
ఖంబులుం గలిగి కయ్యంపునేల కరంబు ఘోరం బయ్యె నట్టియెడఁ
దమమీఁది మానుసులు వడినం జెడి తిరిగెడు హాయగజస్యందనఁబులును
దురంగమాతంగస్యందనంబులు రూపఱిన నేపటి మెలంగు నయ్యె
యారోహకులును నె యాకులతం బొంది మఱబలంబు దెఱలి మరల
వెఱచఱచి కనుకనిం బఱచినం గృష్ణార్జునులు పాంచజన్య దేవద త్తం
బులు పూరించిన మందాకినీనందనుండు గుంభసంభవున కిట్లనియె. 91

తే. కృష్ణసారథ్యమున నొప్పు క్రీడి యిపుడు
కౌరవానీకముల నెల్లఁ గసిమసంగి
కృష్ణసారథ్యమున నొప్పు క్రీడి యైన
నెట్లు సేయంగవలయుఁ దా నట్లు నేసె. 92

క. విను మలుక వొడమి మిక్కిలి
కనుదెఱచిన త్రిపురవైరికైవడి యీయ
ర్జునునందుఁ దోఁచుచున్నది
మన మొనలఁ బ వళము గావు మరలుపు మింకన్. 93

వ. పోక నిలిచిన బలుమానుసులుం బెద్దయు డస్సి యొహాటించిన య
ట్లున్నవారు వారిజమిత్త్రుండు నపరగిరిశిఖరంబునకుం జేరె నేఁటి'ఁ
గయ్యంబు సాలింత మని చెప్పి యతం డియ్యకొన నెల్లవారలం దినియ
నియమించి నడపించె నప్పుడు పాండవులు పాంచాల మాత్స్యాదిపరి
వార సహితంబుగా నార్పులు సెలంగి నింగి ముట్ట మరలి రిట్లు రెండవ
నాఁటి సంధ్యాసమయంబున రెండు దెఱంగులవారును దమతమ శిబిరం
బులకుం జనిరి మఱునాఁడు. 94

భీష్ముని తృతీయదివస యుద్ధము

సం. 6-52-1

క. రేపకడ రభసమున గం
గాపుత్త్రుఁడు సేనఁ గూర్చి గరుడవ్యూహం
బేపారఁ దీర్చికొని ము
క్కై పొలుపును బలుపు మెఱయునట్లుగ నిలిచెన్. 95

వ. దానికి ద్రోణకృతవర్మలు కన్ను లయిరి కృపాశ్వత్థామలు శిరంబయి నిలిచిరి త్రిగర్తులతోఁ గూడి భూరిశ్రవశ్శల్యభగదత్తులును సౌవీరజయద్రథులును గంఠత్వంబు నొందిరి మనుజపతి యనుజులుం దానును వెన్న డ్యె విం ాను నిందులుం గాంభోజుండును శూరసేనుండునుం బుచ్ఛం బైరి మాగధ కళింగాది గణంబులు దక్షిణపక్షం బయ్యును గర్ణాట కోసల ప్రముఖనికాయంబులు వామపక్షం బయ్యును బొలిచిరి తక్కు-ను గలవారలుఁ గలయం బన్ని రంతం ఛాండవబలంబులును భండ నంబునకు వెడలె నయ్యవసరంబున నర్జునుండు 96

క. మనమొనఁ గని ధృష్టద్యు
మ్నున కిట్లనుఁ బన్నఁ బంపు మోహర మర్థిం
దుని చంపంబున దుర్యో
ధనుసైన్యముఁ బొదువుననువు దలకొనవలయున్. 97

వ. అనిన విని యతం డట్ల చేసినం ఛాండ్యమగధబలపరివృతుం డై భీమ సేనుండు దక్షిణశృంగంబున నిలిచెఁ దదనంతరంబ విరాట్ద్రుపదులును మటీయు నీలుండును గాశకరూశగణసమేతుం డై ధృష్టకేతుండును నిలిచిరి శిఖండి సహితుం డగుధృష్టద్యుమ్ను మున్నిడికొని యుధిష్ఠి రుండు శుండాలమాలికాభీలంబు గా మధ్యప్రదేశం బలంకరించె నవ్వ లన సాత్యకి మొదలుకొని యోలిన కవలును ద్రౌపదేయులు నభి మన్యుండు ఘటోత్కచుండుఁ గేకయపతులుం బన్నిరి సకలలోకంబు లకు రక్షకుం డైన రాజీవాక్షుం డెవ్వానికి రక్షణం బోనర్పు నట్టి రథికశ్రేష్ఠుండు డాపలికొమ్మునం బన్నెఁ దక్కటి దొరలుం గలయ మోహరించి రి ట్లుభయసైన్యంబులు సన్నద్ధంబు లయి నడచి నిస్సా ణాదులరావంబులు సెలంగ రౌద్రంబు దలకొనం దార్కొనియెఁ దత్స మయంబున ధనంజయుండు మన పదాతులు బడలువడం దనరథంబు వఱపించి శరఁబులు నిగిడించి. 98

క. అగదములు రథికవరులును
హరిసారథి కేతుసహిత మై పొడిపొడిగా

గరులును జోదులు డొల్లఁగఁ
దురగంబులు రావుతులును దుత్తునియలుగన్. 99

క. చేయఁ దొడంగిన గాంధా
రేయులు వెస నొక్కఁ బెట్ట రేఁగి యతని పైఁ
గో యని కవిసినఁ గని కౌం
తేయులు నందఱు గడంగి తేరులు వఱపన్. 100

వ. కని తమకించి బలంబులు రెండును గలయఁ బెరయఁ గెందూళి
యెగసిన. 101

క. నామములఁ బితృపితామహ
నామంబుల ప్రభిన్నదనామంబుల సాం
గ్రామికు లెఱిఁగింతురు దము
నామొన నీమొనను జూపు లడరక యున్నన్. 102

తే. ఇవ్విధంబున గ్రందుపా టింత యైన
భీష్మకడఁక నీసైన్యంబు భీమఋలిమిఁ
జేసి యాసేనయును నప్డు సిక్కు వడక
పోరె నే మని చెప్పుదుఁ గౌరవేంద్ర. 103

క. శోణితము వెల్లి గవిసిన
రేణు వడంగుటయు మొనలు ప్రియపడి వెస గీ
ర్వాణాసుర సమరముక్రియ
బాణాదినిశాత హేతిపంక్తులు మెఱయన్. 104

వ. వెనంగునట్టియెడ గాంగేయుండును గురుండును బురుమిత్రుండును
సైంధవుండును సౌబలుండను వికర్ణుండును భాండవసేనపయి నడరిన
భీమసేనఘటోత్కచసాత్యకిపైబ్యచేకితాన ప్రౌపదేయులు వారిం
దలపడినం బోరు ఘోరంబయ్యె నప్పుడు రథబృందంబులతో భవద
గ్రనందనుండు వాయునందనతదీయనందను లన్నయెడకు నురవడిం
చినం గని భీష్మద్రోణు లతని మించి వారలం దాఁకినం జూచి సవ్య
సాచి యగ్రజునగ్రభాగంబునకు వచ్చి. 105

క. భూరిశరాసారంబునఁ
గౌరవులకడంక యుడిపె గాంధార బలాం
భోరాశిఁ డఱియఁ జొచ్చిరి
వీరాగ్రణి సాత్యకియును విజయసుతుండున్. 106

క పొదివికొని శకునిబల ము
న్మదగతి సాత్యకిరథంబు నఱికిన నాతం
డది దిగ్గదాఁటి ధైర్యా
స్పదమతి నభిమన్యుతేరిపైకిం జనియెన్. 107

క. వా రిరువురుఁ జలమున గాం
ధారపతిప్రముఖరథికతతులఁ జఁచ
న్నారాచతతుల నొంచిరి
క్రూరతఁ గవిసెన్ యుధిష్ఠిరుఁడు భీష్మోపయిన్. 108

క. భూరిబలఘోర మగునా
భూరమణుని కోలుతలుకుఁ బోవక భీష్మ
స్ఫారబలము ద్రోణునిదో
స్సారంబును నచ్చి నీమసైన్యము పెనఁగెన్. 109

దుర్యోధనుఁడు భీమునితో యుద్ధము సేసి మూర్ఛిల్లుట

సం. 6-54-15

చ. తదవసరంబునం బతి యుదగ్రత భీమునిఁ దాఁకి విస్ఫుర
త్ప్రదరము లేసినన్ నగుచుఁ బాండవవీరుఁడు రాజు మేన బె
ట్టిద మగుభాణ మొక్కటి వడిం గొని తూఱఁగ వేయఁ దేరిపైఁ
జదికిలఁ బడ్డ మూర్ఛ నృపసత్తము లేవగ నీక కప్పినన్. 110

ఆ. సంభ్రమమున నపుడు సారథి యచ్చోటు
దొలఁగ బెలుచఁ దేరు దోలుటయును
గని భయంబు నొంది కలఁగి యొక్కుమ్మడి
బలము లెల్ల దెరలి పాఱఁ జొచ్చె. 111

క. వెనుకొని విఱిగిసకైన ము
గనుకనిఁ బాఱంగఁ జేసి క్రౌర్యోద్రేకం
బున ధృష్టద్యుమ్నుడును
దనకెల ం దఱుమ వాయుతనయుం డెగిచెన్ 112

క అదలిచి ద్రోణుఁడు భీష్ముఁడు
మదమున నిలునిలు మనంగ మఱియును మొగక
ట్టద సేన భీమసేనుఁడు
గదిసి పిఱుఁద నంట నార్వఁ గౌరవనాథా. 113

క. సభయ మయి శకునికై ల్యం
బభిమన్యుఁడు సాత్యకియు రయంబునఁ దోలం
బ్రభ సెడి పఱచుట గని యా
ప్రభువు చలం బె ళి విఱిగె బంధులుఁ బానున్. 114

క. ఊర్జితశాత్రవసేనా
దుర్జయుఁ డగునర్జునుండు దోర్బలలీలా
స్ఫూర్జితుఁ డై యొక్కఁడెసన్
గర్జారౌద్రముగఁ దోలెఁ గౌరవబలమున్. 115

తే అంతఁ దెప్పిటి నీకొడు కనికి రథము
దోలఁగఁ దెచ్చుట గనుఁగొని యలిగి సూతుఁ
బలికి సరభసముగ నడుకలని కేఁగి
యెలుఁగు సూపిన బలషులు నిలిచి పొదివె. 116

తే. ఉన్నచోటున కదలకయున్నద్రోణ
భీష్ములను గోలుతల నేయఁ బెఱిగి సేన
చంద్రుఁ డుదయింపఁ బెఱిగిన శరధియట్లు
దోడ తోడుతఁ బొంగారి చూడ నొప్పె. 117

వ. ఇట్లు బలంబుల నిలిపి సుయోధనుండు సత్వరంబుగా భీష్మద్రోణుల
పాలికిం జని వారలతో ని ట్లనియె. 118

ఉ. ఉక్కున మూఁడులోకములు నొక్కటఁ దాఁకెన యేనిఁ బోర మీ
రొక్కఁ డొకండ గెల్చుటకు నోపుదు రక్షమవృత్తి నిట్టి మీ
ముక్కున నూర్పు గల్గ మనమోహర మీదురవస్థఁ బొందునే
యక్కట మున్న పాండవుల కల్గఁగ నొల్లమి సెప్పరైతిరే. 119

వ. అని పలికి గాంగేయుం గనుంగొని. 120

ఆ. నాఁడె చెప్పఁ గన్న నాకు రాధేయున
కెట్లు సూడఁ బోలె నట్లు వోలెఁ
బడినపాటుఁ బడుదు మడియాస నీచేత
భంగపడితి మింకఁ బలుకు లేల. 121

వ. అనిన విని చిఱునవ్వు నవ్వుచు మీతండ్రి నీకొడుకును ప్రియభాషణం
బులం దేర్చి యి ట్లనియె. 122

క. పురుహూతసహిత మగు ని
ర్జరబలమున కైన గెలువ శక్యమె సమర
స్థిరు లగు పాండుతనూజుల
నరనాయక నీకు ని ట్లనం దగ వగునే. 123

క. వృద్ధులు గతాయువులు దు
ర్బుద్ధులు నగువారిచేతఁ బోదురె శస్త్రో
స్తోద్ధతియు బాహుగర్వస
మృద్ధియుఁ గల పాండుసుతు లమిత్రధ్వంసీ. 124

క. ఐనను నోపినభంగిని
భూనాయక పాండురాజపుత్రసముద్య
త్సేనలఁ గూల్చెదఁ గనుఁగొను
మీ నీవును బంధులును సమీపస్థుల రై. 125

వ. అని పలికి సంరంభంబున విజృంభించిన ధార్తరాష్ట్రులు ముదితమా
నసు లై శంఖంబులు పూరింప భేరీమృదంగాది తూర్యస్వనంబులు
నెలంగుటయును. 126

క. విని పాండునందనులు శం
ఖనినాదము లుల్లసిల్లఁగా బహుతూర్య
ధ్వను లడరఁగఁ దిర మై తమ
మొన నిరతముగా నొనర్చి ముదము దలిర్పన్. 127

వ. నడచి రనిన విని సంజయునకు ధృతరాష్ట్రుం డి ట్లనియె. 128

క. దుర్యోధనుమాటకు భుజ
వీర్యోద్ధతి భీష్ముఁ డేచి విక్రమలీలా
ధుర్యతఁ గడఁగిన గయ్యం
కార్యస్తవనీయ యొట్టు లయ్యెం జెపుమా. 129

వ. అనిన విని సంజయుం డతని కి ట్లనియె నప్పుడు ప్రభాకరుండు నభో
మధ్యంబునకు వచ్చి వెలుంగుచున్న నతనితోడిపురుడునం దేజోమహిమ
దలకొన్న తెఱంగుం దనమెఱుంగు వాలమ్ము లను కిరణమ్ములు వర
గించుచుఁ బ్రభాపదీపితుం డగు దేవవ్రతుండు దేవేంద్రసుతుం డాఁకిన.

చ. కడఁగి సుయోధనప్రభృతికౌరవవీరులు భీష్మతోన బె
ట్టడరిన భీమముఖ్యు లగు నక్కడియోధులు నొక్కయుమ్మడిన్
వడిఁ దలపడ్డ సైన్యము లవారణ రెండును నేచి క్రోచి య
ప్పుడు రథసంబునన్ బెరసి పోరె వియచ్చరకోటి మెచ్చఁగన్. 131

వ. అట్టియెడ. 132

క. హుంకారములు నదల్పులు
జంకెలు ధిక్కరణములును సంస్తుతులును వీ
రాంకోక్తులు నిస్త్రాణజ
ధ్వాంక్షతులును గలసి యుద్భటంబుగఁ బెలిగెఁ. 133

క. తునిసిన బాహోమస్తక
తనుచరణంబులును బాణతరవారిగదా
ధనువులుఁ గిరీటకంకణ
కనదంగదములును దఱచుగా ధరఁ దొరఁగెన్. 134

తే. సగము సచ్చిన యొడళులు జలచరములు
రక్తపూరంబు దోయంబు ప్రచురమాంస
పటలిపంకబుగాఁ గల బహునదీప్ర
వాహములు వాఱె సంగరావని నృపాల. 185

క. అఱపఱు లైన రథంబులు
నెఱి దప్పఁగఁ బడినయశ్వనికరంబులు బెం
దఱచుగఁ గూలిన కరులు
న్నిరిగొనిరొన్ సమరమేదినీతల మెల్లన్. 186

వ ఇవ్విధంబున విషమం బగురణభూభాగంబునం జరియింప జతురులు గాక రథికజను లంతంత గుంపులు గట్టిరి గాంగేయుఁడు ప్రతియోధులం బేరువేరం బిలుచుచు నుక్కుమిగిలి దిక్కు లమ్మ్మలం బిక్కటిల్లం జేయుచు నెక్కడఁ జూచినం దానయై మెఱుంగు మెఱసిన తెఱంగునం గొఱవి ద్రిప్పినయొప్పున నింద్రజాలఁబు సూపిన చందంబునం దనరథంబు మెఱయ శక్తి శౌర్యంబులు నెఱయ నెవ్వరికి నిలువరింపరాక యెదిరిన రూపంబులం బెక్కంటినొక్కబాణంబునం బెక్కు బాణంబుల నొక్కంటిఁ గూల్చి కేళి సలుపుచు నఱమిపయిం బడిన వీరులం గీ లెడలిన జంత్రం బులుంబోలె నేలం గూలనేయుచు దృఢత్వలఘ్వ్యుద్ధిలాఘవంబులకు వియచ్చరులు పిచ్చలింప ననేకప్రకారంబు లగు క్రూరశరంబులఁ జతు రంగంబులఁ దునియలుం బటీయలుం దుమురులుం గుదులు నై బడలు వడం జేయుచుం గార్చిచ్చు పొదివినపోలిక మాయ గావించిన మాడ్కిఁ మంత్రించి పడవైచిన పగిదిం గసిమసంగి కౌంతేయసేనం గనుపు కొట్టుచుఁ బ్రళయకాలతాండవప్రవర్తి యైన ఫాలలోచనులీలనాజిరం గంబునం బరాక్రమనృత్యంబు సేయుచున్నం బాంచాలయాదవాది యోధులు హెఱఁగుపడి చూచుచుండఁ బాండవులును జేయునగిలేక చేష్టలు దక్కినం దదీయసైన్యంబులు రు పటి భయభ్రాంతంబు లై దీన దశకు వచ్చె నప్పుడు శౌరి యుగ్యంబుల పగ్గంబులఁ బట్టి పార్థునితో నిట్లనియె. 187

చ. కృపగురుభీష్మయుక్తముగ గెల్తు సుయోధనుసేన నంచు నీ
వపరిమితోగ్రశక్తి మెఱయం దటి గోరుచు నుండు దెప్పుడుం
గుపితయుగాంతరుద్రుగతిఁ గోలుమసంగినవాఁడు భీష్మునిఁ డే
చి పటుభుజాబలంబు విలసిల్లఁగ మార్కొన కున్కి యెప్పునే. 138

అర్జునుఁడు శ్రీకృష్ణప్రేరితుం డై భీష్మునిపైఁ గవియుట
సం 6-55-40

క. అనిన విని యర్జునుం డి
ట్లను నీ విం తనఁగ నేల యాతనిమీఁదన్
మనరథముఁ బఱపు మిప్పుడ
సునిశితబాణము నతని సొం పడఁగి^తున్. 139

చ. అనుటయు నట్లకాక యని యచ్యుతుఁ డుద్ధతిఁ దేరు వోవ ని
చ్చినఁ గని పొంగి యారథికసింహుఁ డుదంచితసింహనాదుఁ డై
నినిచేఁ దురంగదేహముల నీరజనాభునిమేనఁ బాండునం
దను నొడలం బ్రదీప్తఘనదారుణమార్గణపుంజముల్ వడిన్. 140

తే. తనదు నొవ్వున కలుకక ధైర్యవృత్తి
నయ్యు వేంద్రుండు నొచ్చిన హయచయంబుఁ
దడవి తేర్చి యుదగ్రతఁ దఱుముటయును
గుణరవం బుల్లసిల్ల ఫల్గునుఁడు గడఁగి. 141

క. భల్లం బొకటఁ బితామహు
విల్లు దునుమ వేఱొకఁడు వెస నెత్తిన న
వ్విల్లును దునిమిన లాఘవ
ముల్లంబునఁ బొగడి చేసె నొండొక వింటన్. 142

తే. ఇట్లు గాంగేయుఁ డేయు ననేకవిశిఖ
వితతి యసురారి రథచిత్రగతులఁ దప్పి
పోవఁ జేయంగ నతఁ డంతఁ బోక నొంచె
నరుని నారాయణుని బలునారసములఁ. 143

క. నొచ్చియు భీష్మునిపై వి
వ్వచ్చుఁడు బెడిదముగఁ గురిసె వాలమ్ము లతం
డచ్చెరువుతోడ వెసఁ గా
ర్చిచ్చు గవిసినట్లు పొదివె శితవిశిఖములన్. 144

వ. అంత నపరాహ్ణం బయ్యె నట్టియెడ. 145

క. హరి చాను నొచ్చి నొచ్చిన
నరునితెఱం గెఱిఁగి భీష్మునకు నించుకయుం
గరలాఘవ మెడలమియుం
దిరమై పరికించి తనమదిం దలపోయున్. 146

ఉ. పాండవసైన్యముల్ గలఁగి పాఱెడు సిగ్గటి పీరిలోన నొ
క్కుండను భీష్మ మార్కొని మగంటిమి సూపఁగ లేఁడ యింద్రపు
త్రుండును జాలనొ వ్వడరి తూఁగెడు నిట్టిద యైన నేఁడ తీ
ర్పండె యితండు కౌరవనృపాలుసమస్తమనోరథంబులున్. 147

క. యాదవకేకయపాంచా
లాదులు వాఱుటలు సూచి యస మెక్కి జయో
న్మాదంబుఁ గురుసైన్యము
లేదిక్కునఁ జామ యగుచు నేడ్తెఱఁ బొదివెన్. 148

వ. ఇప్పు డే నూరకున్నం బోవ దీ దేవవ్రతుం జంపి ధర్మతనయు గెలి
పింపవలయు నని యిట్లు దలపోయునెడ మఱియు మందాకినీనంద
నుండు బెట్టిదమ్మ లగునారసమ్ములు గురియం దేఁకువ సెడి యున్నం
గని కృపకృతవర్మాశ్వత్థామలును భూరిశ్రవస్సైంధవవికర్ణులును
నొక్కమొగం బై రథమ్ముల మొత్తమ్ములతోడం గడంగి వచ్చి
కవ్వడిపయిం బడి రాసమయంబున సాత్యకి సామజఘటలతో నురవ
డించి యిరుగెలంకుల యోధుల నాలోకించి. 149

క. మఱుతురె యాడిన మాటలు
భీఱుసని పోఁ దగునె మీకు బెరరక యెదుర్కొ

తఱుముఁడు భీష్ముని గీష్ముని
నెఱుఁగరె మున్నేను గలుగ నేలా వెఱవన్. 150

వ. అనుచు నేచి యెదిరిన బలంబుల నిలు నిలు మని యల్లుచు నర్జును
తేరికిం దలకడచి వచ్చునతనికి దనుజాంతకుం డిట్లనియె. 151

క. తిరిగినపందల నేటికిఁ
బురికొల్పఁగ నున్న వారు వోదుము గా కేఁ
గురుపతి జయంబు గొని యి
ద్ధర యేలం జూడ నేర్చెదనె విను నన్నన్. 152

శా. గంగానందనుఁ గూల్చి ద్రోణుపని సక్కంజేసి కౌరవ్య వీ
రాంగమ్ముల్ నుఱుమాడి తత్ప్రబలసైన్యం బెల్ల మాయించి యి
త్తుం గంతేయుల కిమ్మహీవలయమున్ దుర్దాంతచంచద్భుజా
సంగస్ఫూర్జితచక్రవిక్రమకళాసంక్రీడనోన్మాది నై. 153

శ్రీకృష్ణుఁడు చక్రంబు ధరించి భీష్మునిమీఁది కుఱుకుట

సం 6-55-54

వ. అని పలికి సుదర్శనంబు దలంచినం దత్క్షణంబ యది సన్నిహితం బగుట
యుం బద్మనాభుండు సునాభం బగు నాచక్రంబు గైకొని దక్షిణ
కరంబున నమర్చి వేచి యుగ్యంబుల పగ్గంబులు నొగల ముడిచి యర
దంబు డిగ్గ నుఱికి. 154

తే. అవని గంపింప లలితపీతాంబరంబు
చెఱఁగు దూలఁ జక్రాంకులు దుఱఁగలింప
సింహనాదంబు క్రోధరంజితభయంక
రాననంబునఁ జెలఁగంగ నడరుఁ బెలుచ. 155

శా. అంహోమర్దనుఁ డాజనార్దనుఁడు మాద్యద్భీష్మకుంభీంద్రుపై
సింహోల్లాసవిలాసి యై కవియు నుత్సేకంబు నాటోపమున్
రంహస్ఫూర్తియు దీప్తమూర్తియును సంరంభంబుఁ జూడన్ జగ
త్సంహారోన్ముఖుఁ డైన రుద్రుగతి రౌద్రప్రక్రియం బొల్చినన్. 156

చ. పులిఁ బొడగన్న లేళ్లగమివోలె సుయోధను నగ్రసైనికుల్
దలఁకి కలంగి నివ్వెఱఁగు దక్కినఁ జేష్టలు దక్కి చిత్రరూ
పులక్రియ నుఁడి రక్కురువిభుండును మాఱు దలంప లేని కొం
దలమునఁ బొందుడెందమునఁ దానును రూపటి యుండె వెల్లనై. 157

ఉ. అప్పుడు భీష్ముఁ డెంతయుఁ బ్రియంబున నిట్లను సంభ్రమంబు లే
కప్పురమేఱుతో నిటు కృతార్థునిఁ జేయుదె నీవు వచ్చి న
న్నిప్పుడు నీకుఁ బోలినటు లెల్లను జేయుదు గాని వేగ ర
మ్మొప్పదె నాకు నిట్టితెఱఁ గుజ్జ్వలఫుల్లసరోజలోచనా. 158

వ. అను నట్టియెడ నర్జునుఁడు రయంబున రథంబు డిగ్గనుఱికి పఱచి
పురుషోత్తము పిటీందిదెసం గ్రుచ్చి పట్టిన నతండు దీర్ఘబాహుం డగు
నతని నాయతబాహుఁ బగు విపులబాహుం గొనిపోవు మహావాతంబునుం
బోలెఁ గొనిపోవ నాతండు పదియడుగులకొలఁది నిలాతలంబు చిక్కం
ద్రొక్కి యీడిగిలంబడి నిలువం బట్టి యిట్లనియె. 159

ఉ. కోపము సంహరింపు యదుకుంజర పాండవకోటి కెల్లనుం
దేపవు గావె నీ విటు లధీరతఁ బూనికి దప్పినం బ్రతి
జ్ఞాపరుఁ డైన ధర్మసుతు శౌర్యము ధైర్యము బాహుపీర్యమున్
రూపటిపోక కాదె యనురూపమె నీ కిది లోకనాయకా. 160

చ. ఇటు దగునయ్య కృష్ణ భమియింపుము సాత్యకిఁ జంపినాఁడ విం
కట చనితేని నీదగుసహాయతఁ గౌరవసేన రూపు మా
పుట యవలీల నాకు ననుఁ బొల్లుగఁ జేయుట నీకుఁబాడియే
కటకట నా పరాక్రమము గాసిగఁ జక్రము చేత నంటితే. 161

వ. అనిన సవ్యసాచిసమయనిష్ఠకు శౌరి సంతోషించి రోషం బుడిపికొని
యతనికిం బ్రియంబుగా మగిడి నొగలపైకి వచ్చి దిక్కులు పిక్క
టిల్లఁ బాంచజన్యంబు పూరింప నాధనంజయుండును దేవదత్తం
బొత్తి గాండీవగుణ చండనిస్వనం బొండొండ నిగిడించుటయుం
గౌరవబలంబులు భేరీమృదంగాదితూర్యనాదంబులు సెలంగ మార్కొని
కడంగిన. 162

క. అగ్గలిక దూది దరికొను
నగ్గితెఱం గమర నప్పు డర్జునుఁడు గడున్
డగ్గటి మెఱుంగుటమ్ములు
ప్రగ్గించె వియచ్చరోత్కరం బగ్గింపన్. 163

వ. ఆసేనకుం దలకడచి భీష్మభూరిశ్రవశ్శల్యదుర్యోధను లడరి యర్జునుపై శక్తిగ దాసప్తనారాచతోమరంబులు ప్రయోగించిన నతండు శక్తియు గదయును దోమరంబును నొక్కొక్కభల్లంబునను నేసునారాచంబు లేడింటను దునిమి వేర్చి యైంద్రాస్త్రంబు ప్రయోగించిన నది నానా ప్రకార క్రూరశరకలాపరూపంబునం గవిసి కౌరవసైన్యంబు నొప్పింప మటియును దాను మందాకినీనందను నిశితనారాచజాలంబునం బొదివి భూరిశ్రవసుని చాపంబు ద్రుంచి తొమ్మిదివాలరమ్ములు శల్యమేనం గీలించి కురుపతివక్షంబు వెడందవాతియమ్మున ఛేదించె నప్పుడు పాంచాలపతివిరాటప్రముఖు లగు జోదులు గోలుతల నేసిరి మనబలంబులు గాండీవగుణనిష్ఠురనినదంబునం జెప్పడి యొల్లంబోయి వెల్ల నయి యుండ భవదీయసుతులు శౌర్యాతిరేకంబున నాకేళనందనునరదంబుఁ బొదివి రట్టిసంకులసమరంబున మహేంద్రబాణంబు చేత మనదిక్కువ. 164

ఆ. కెడసె హాయము లొడ్డగెడ వయ్యె రథములు
చాఁపకట్టు వడియె సామజములు
చదిసెఁ గాలుబలము చామరచ్ఛత్రికే
తువులు నాయుధములుఁ దునియ లయ్యె 165

వ. అప్పు డర్జునుండు కేళకలాపంబు శైవాలంబును బ్రేవులప్రోవులు ఫేన పుంజంబులును మేదోమాంసమస్థి పటలంబు పంకంబును నగురక్తనదీ ప్రవాహంబు భటదీయసేనామధ్యంబునం బఱపి బేతాళక్రవ్యాదిభూతంబుల నోల్లలార్చె నతండు దేవదత్తంబును దామోదరుండు పాంచజన్యంబును బూరించి సింహనాదంబులు సేసిరంత నరుణగభస్తియస్తగిరి మస్తకాంతరితుం డయ్యె నాసంధ్యాసమయంబున నిజసైన్యంబు నొవ్వునుం గవ్వడి దివ్యబాణజాలంబుల దుర్నివారత్వంబును విచారించి

భీష్మద్రోణకృపాహ్లికదుర్యోధనులు బలంబులఁ దివియం బంచి మరలి కర
దీపికలు వెలుంగ విడిదలకు వచ్చిరి పాండవులును గృష్ణసహితంబుగా
నుబ్బునం బొంగుచు వందిజనకీర్తనంబులు సెలంగ మగిడి శిబిరంబు
నకుం జని రమ్మ్యాఁడవనాఁటిరాత్రి గురుపతివీటిజనంబులు గిరీటి
పరాక్రమప్రకారంబులం దమదెస నానాదేశంబులచతురంగంబులు
వొలిసిన పెల్లును నంతంతం గుములుగట్టి చెప్పికొనుచుండ. 166

భీష్ముని చతుర్థదివస యుద్ధము

సం 6-56-1

క. వేగుటయు సత్వరంబుగ
నాగాంగేయుండు మించి యనికి నడచినన్
సాగరతరంగములగతి
వేగమ తరతరమ మొనలు వెడలఁ దొడంగెన్. 167

క. అతిరయమున గురుఁడు భవ
త్సుతుఁడును శాహ్లికుఁడు నెయిదితోడ్తో బలసం
తతి గూడికొనఁగఁ బటుబృం
హితవేఁషానేమిరవము లెసగెం దఱి చై. 168

క. కారుకొని మేఘమాలా
కారంబునఁ జాల నొప్పెఁ గౌరవసైన్యం
శారూఢవీరరసవి
స్ఫారం బై యంతఁ దోచె శాండవబలమున్. 169

క. కురుసేనఁ జూచి యప్పుడు
నరనారాయణులు దమమొనకు మిగిలి సము
ద్ధురలీల సూర్యచంద్ర
స్ఫురణము లొక్కెడన మెఱయుపోలిక నమరన్. 170

క. వెలిఁగిరి బలములు దూర్యం
బులు నార్పులుఁ జెలఁగ రెండుఁ బురికొని చతురం

గంసద్గతు లొప్పఁగ వడిఁ
దలపడియెుం గైదువులు నదరు లెగయంగన్. 171

వ. ఱట్లు దాఁకి తోమరప్రాసప్రముఖంబులం డొల్లివై చుచుఁ గుంతశూరికా
దులఁ గూలం బొడుచుచుం గరవాలపరశ్వథప్రభృతులం దునియ
ప్రేయుచు గదాముసలముద్గరంబులఁ జదియ మోఁదుచు నఖరప్రా
సంబులం బగుల ప్రచ్చుచు. 172

క. పురికొనుచుం దెరలుచు నో
హారిసాహారి నొక్కచోట నలవడు నొకచో
విరియు నొకచోటఁ దిరుగుం
దిరుగక యొకచోట రెండుదెఱఁగులు నొచ్చున్. 173

క. పలుచోటులఁ బలుభంగులఁ
బలుమొన లిమ్మాడ్కిఁ బోరఁ బార్థునివై న
గ్గలిక నడరెఁ దాటిసిడము
తలతల మని మెఱయఁ గురుపితామహుఁ డధిపా. 174

క. పతియును ద్రోణుండు వినిం
శతియుం గృపసోమదత్తశల్యులు గంగా
సుతుతోడఁ గడఁగి ధర్జున
సుతుఁ డయ్యెడ్వారను దాఁకె సురలు నుతింపన్. 175

క. వారలశరనిచయము దు
ర్వారవిశిఖపంక్తిఁ దునిమి వాసవపౌత్రుం
డారూఢకేజుఁ డై వెలుఁ
గారెను పృతవహ్నాక్రియ రణాంగణవేదిన్. 176

తే. భీష్ముఁ డభిమన్యుఁ గడచి యాభీలబాణ
జాలములు దీవ్రతరముఁగ సవ్యసాచి
మీఁదఁ గురియంగ నాతఁ డమేయశల్ల
తతుల నన్నింటిఁ దునుమాడెఁ దరతరంబ. 177

వ. ఇట్లు దొడంగి యుద్భటప్రకారంబున బెల్లు సెల్లు భీష్మార్జునులకయ్యం బయ్యెరువాఁగును గొఁడొకనేఁ నివ్వెఱపడి చూచుచుండె నశ్వత్థామ భూరిశ్రవశ్శల్యపుత్రచిత్రసేనులు మత్తమాతంగంబులు సింగంబుకొదమం బొదువపోలిక నభిమన్యుం బొదివిన నతండు. 178

క. కని యల్లన నవ్వుచు గురు
తనయుని యుర మేసి శల్యతనయుసిడముం
దునిమి వెస నీదుతనయుని
ధనువు నఱకి సోమదత్తతనయుని నొంచెన్ 179

క. వారును ముందటి యాయ్వారు
నీరసమున నొక్కవెట్ట యేయఁగఁ బటుదో
స్సారుం డగు సౌభద్రుఁ డు
దారస్ఫురణమున నద్భుతంబుగఁ బోరెన్. 180

ఆ. హస్తలాఘవమున నతులబలంబున
శౌర్యమహిమ నధికధైర్యమునను
సవ్యసాచితనయు సరి గార యమ్మహా
వీరు లంతవట్టుఁ గౌరవేంద్ర. 181

వ. ఇట్లు వెక్కండ్రతోడం బెనంగు పుత్రుం గనుంగొని యర్జునుం డంట నార్చి యడరి యందఱ కన్నిరూపు లై నొప్పించి చిక్కువటిచె నప్పుడు నీ కొడుకుపంపునం ద్రిగర్తులుఁ గృతవర్మయుఁ గేకయులును ముప్పదేనువేలరథంబులవారును గవిసి కిరీటిం గొడుకనుం బొదివి రట్టియెడ 182

మ. తలకిం బొంచి కడంగి పోరు విజయుఁ దౌదవ్వులం జూచి యే
డ్తెఱఁ బాంచాలసుతుండు సత్వరగతిం దే రద్దెసన్ సారథిం
బలుపం బంచి నిశాతబాణపటలీపాతంబునన్ వైరు లు
క్కఱఁ దాఁకెం దమసైన్యముల్ సెలఁగ శౌర్యస్ఫూర్తి
మోఖిల్లఁగన్. 183

వ. ఇట్లు ధృష్టద్యుమ్నుండు పురందరనందనునకుం దలకడచి తాఁకి. 184

క. శరములు మూఁటం గృపుఁ బది
శరముల మ్రదేశు నొంచి శర మొక్కట ను
ద్దురగతి యగుకృతవర్మ్మని
యరదముఁ దురగముల నొకట నవనిం గూల్చెన్. 185

వ. అప్పుడు శల్యనందనుండు. 186

క. పదిటన్ ధృష్టద్యుమ్ననిఁ
బదియమ్మ్మల నతనిసూతుఁ బటురయమున ను
న్మదుఁ డై నొప్పించినఁ గెం
పొదవిన మో మలఁతినవ్వునొప్పున నొప్పెన్. 187

క. ఆపృషతసోత్రుఁ డుద్ధత
కోపానలుఁ డగుచు శల్యుకొడుకుధనువు నా
టోపమునఁ దునిమి ఫణిరా
జోపమితాస్త్రంబు లతనియొడలం గొసపెన్. 188

వ. ఇవ్విధంబున. 189

క. నోనేసి సూతు హాయసం
తానముఁ జంపుటయు శల్యనయుఁడు విరథుం
డై నిరుపమాన మగు తన
మానమ వాహనము గాఁగ మవ మెలరారన్. 190

శల్యనందనుఁడు ధృష్టద్యుమ్ననితో యుద్ధంబు నేసి చచ్చుట

సం. 6-57-25

క. పలకయు వాలును గొని ఱె
క్కలు గలపెనుఁబాము పగిదిఁ గవిసినఁ గొంతే
యులు సూచి వెఱఁగుపడి రా
బలమును నీబలముఁ బొగడెఁ బటుశౌర్యంబున్. 191

వ. ఇట్లు గవిసి. 192

క, వెరవున ధృష్టద్యుమ్నుని
శరనికరం బెల్లఁ బలక జడియుచుఁ గిరణ
స్ఫురణాతిభీషణం బై
కరవాలము మెఱయఁ జిత్రగతులం గవిసెన్. 193

తే. కవిసి ప్రేసిన ప్రక్కున గద యమర్చి
యాఁగి వజ్రప్రహారంబు ననుకరింప
ద్రుపదనందనుఁ డడిచినఁ దునియ లయ్యెఁ
బలక రెండవవాటునఁ బగిలె శిరము. 194

క. తల ప్రయ్య లైనఁ ప్రాణం
బులును గృపాణంబు విడిచి భువిఁ ప్రెగ్గిలె నతం
డలుకొంది కురుబలం బా
కులతం బొందంగఁ గొండ గూలినభంగిన్. 195

తే. ఇత్తెఱంగున నిజపుత్రుఁ డీల్గుటయును
గ్రోధదీప్తుఁ డై శల్యుండు ద్రుపదసూతి
మీఁదఁ గవిసిన నాతఁ డమేయబాణ
పంక్తి వరగించె నుజ్జ్వలప్రభలు నిగుడ. 196

వ. అనిన విని ధృతరాష్ట్రుండు సంజయున కిట్లనియె. 197

క. మానుష మేటికి దైవా
ధీనము సర్వంబు నస్మదీయస్థాయ
త్నేనలఁ బాండునృపాలక
సూనులు గెల్చెదరు కంటె సూతతనూజా. 198

క. చావును నోవును మన యో
ధావలికిన్ గెలుపునుబ్బు నావలికిని నీ
చే విని యెదఁ దుది నెట్టులు
శ్రీవిభవము పాండవులకుఁ జేపడున కదే. 199

వ. దుర్యోధను దుర్నయంబున నేను దుర్వార్తలు వినుచు దుఃఖంబు ఁనుభ
వించు వాఁడ నై తిఁ గౌంతేయుల గెలుచునుపాయం బెద్దియుం గన్న
వారముగా మనిన సంజయుం డది యట్టిద నీసైన్యంబుల సేనాం
గంబు లనేకంబులు వొలిసె దొరలు మడిసెదరు దిగ మై విను మని
యి ట్లనియె నట్లు శల్యచేత బహుబాణంబులం బొదువంబడి పార్థ
తుం డతని సపరిమిత నిశితశరంబులం బొదువ నతం డతనివిల్లు
దునిమి వివిధాస్త్రంబుల వెగడు వఱచిన నాధృష్టద్యుమ్నుండు
నొచ్చుటయుఁ జూచి సుభద్రాసూనుండు మద్రపతిం దాఁకె
నప్పుడు కరుపతి పురి కొల్ప దుర్ముఖుండును దుస్సహుండును
దుర్మర్ష ణుండ ను సత్యవ్రతుడు ను జిత్రసేనుండ ను బురుమిత్రుం
డును వివింశతియ ను వికర్ణుండును నయ్యభిమన్యు మార్కొనుట కలికి
పాంచాలనంద నుపై నడరి యొక్కొక్కండ వెక్కమ్మ లేసిన
నాపృషతపౌత్రుండు చలింపక యొక్కొక్కరినిం బెక్కమ్మ లేసి కగ
లాఘవంబు నెఱపి యందఱకుం జాలి సమరంబు సేయుచుండె. 200

క. నకులుఁడు సహదేవుఁడు మా
మకు నచ్చెరువాటుఁ బ్రియము మదిఁ దలకొన నం
బకవృష్టి గురియ నస్త్ర
ప్రకరంబునఁ బొదివె మద్రపతియును వారిన్. 201

వ. వారికి బాసటయై పాంచాల మత్స్యపతులు సైన్యోపేతంబుగాఁ దటి
మిన మనయందుఁ గల దండిమగలు శల్యనకు సాహాయ్యంబు నేసి
రంత దినమణి యంబరమధ్యం బలంకరించె నట్టియెడ. 202

తే. భీమసేనుండు నేఁడు సంగ్రామమునకుఁ
దీఱుదల యగుఁగా కని తీవ్రకోప
దీప్తుఁడై గద సూచుచుఁ దేరు నీదు
తనయునకు సమ్ముఖంబుగఁ దఱుముటయును. 203

క. నీకొడుకు లందఱును వెఱ
వాకులతం బొంది రప్పు డగ్రజుఁడు గజా

నీకఘను మగధు వీరో
ద్రేకంబునఁ బనిచె మారుతిం దలపడఁగన్. 204

వ. పనుచుటయు నతం డురవడించిన. 205

చ. గజఘటలం గనుఁగొని వికాసము మోమునఁ బల్లవింపఁగా
భుజశిఖరంబునందు గద వూన్చి మదంబునఁ దేరు డిగ్గి వా
యుజుఁడు గడంగి భీషణసముద్ధతియై దలపడ్డఁ బర్వత
వ్రజముపయిన్ వెసం గవియు వాసవుచందము దోఁచె నత్తఱిన్. 206

క. నిజసింహనాదమున న
గ్గజములు గుండియలు వలిగి కలగుండు వడన్
విజయాగ్రజుఁ డిట్లుచి ది
విజవర్గము పిచ్చలింప విస్ఫురితగతిన్. 207

వ. విక్రమవిహారంబునకుం బొంచె నప్పుడు ద్రౌపదేయులు నభిమన్యుం
డును గవలును ధృష్టద్యుమ్నుండును గరిసముత్కరంబు వైశరనికరం
బులు నిగిడించుచు భీముని నిరుగెలంకులం జేసి కవిసి రందు నకుల
వందనుండగు శతానీకుండు హస్తికులమస్తకంబులు భల్లంబుల డొల్లి
నేయుచు నడరె నట్టియెడ. 208

చ. మగధమహీశుఁ డేచి యభిమన్యుని వైఁ గరిఁ గొల్ప న్వ్యుజ్జలం
బగు నొక నారసంబు దొడి యాతఁడుదగ్రత ఫాలకుంభసం
ధిగతము గాఁగ నేయ నది దీనత మ్రొగ్గఁగ నప్పు డక్కజం
బుగ వెస మాగధుం దునిమె భూస్థలి నయ్యురుపీనుఁగుం బడన్. 209

క. ధృష్టద్యుమ్నుఁడు నుజ్జ్వల
దష్టాపదపుంఖమార్గణాహతి నయ్యా
తృష్టగజఘటలఁ గలఁచె న
వష్టంభవిజృంభణంబు వైరులు వొగడన్. 210

ఉ. కొన్నిటి హస్తముల్ సదియఁ గొన్నిటిఁ గొమ్మలు దుమ్మ దూళిగాఁ
గొన్నిటిఁ గుంభముల్ వగులఁ గొన్నిటిఁ గాళులు నుగ్గునూచగాఁ

గొన్నిటిఁ కార్ష్ణ్యములే నలియఁ గొన్నిటి వీఁపులు పిండుపీఁచుగా
నన్నిటి భీముఁ డుద్భటగదాహతి నేనికవేఁట లాడఁగన్. 211

క. అభిమన్యుప్రముఖసుత
ప్రభృతు లతనితోన మెలఁగి బడలువడఁగ న
య్యిశచయము నిశితవిశిఖ
క్షుభితముగాఁ జేసి రేపు సొంపారంగన్. 212

క ద్విరదము లొఱగెడివియు నె
త్తురు ప్రక్కుచుఁ గూలెడివి గదుపు లై కలయం
దిరుగఁడు వడియెడివియు భువిఁ
బొరలెడివియు నయ్యోఁ బవనపుత్రుమునుమునన్. 213

క. ఏనుఁగునెత్తుట గగయుం
దానుఁ దడిసి విలయకాలదండధరుని చం
దానం బావని మాగధ
సేనం బీనుఁగు పెంటఁ జేసి చెలంగెన్. 214

క. శరములవేగంబున గద
పరుసదనంబునను గలఁగఁబడి చేడ్పడ నా
కరులం దోలెను భీముఁడు
వెరవున గోపకుఁడు గదుపు వెలిచినమాడ్కిన్. 215

క. వెనుగాలిఁ దూలు మొగిళులో
యన నిభములు విఱిగి నిజబలావలి సదియం
దనమీఁదఁ బాఱి దుర్యో
ధనుఁ డదలిచి సర్వసైన్యతతిఁబురికొల్పెన్. 216

క. పతిపురికొలిపిన నమవస
నతిశయముగఁ బొంగు జాది యనఁ గ్రమ్మినయు
ద్ధతబలము నిలిపె నమ్మా
రుతి నెలియలిఁట్టక్రియ నిరూఢస్థితి యై. 217

వ. ఱట్లు నిలిపి యార్చి తటీయం జొచ్చు వృకోదరునకుం దో డయి ధృష్ట
ద్యుమ్న సౌభద్రప్రముఖు లగు రథికజనంబులు. 218

క. విడువక దాపట వలపటఁ
గడిమి మెఱయ నిలిచి యపుడు కౌరవసేనం
గడుఁ జిక్కు వఱచి రొక్కు
మ్మడి నమ్ములవానఁ గురిసి మద మెలరారన్. 219

క. అడవి దరికొనిన పావకు
వడవున భీముఁండు గౌరవ వ్యూహంబుం
బొడి సేయుచుఁ బెచ్చెం దన
యొడలు మనము నంతకంత కుబ్బుచు నుండన్. 220

క. ఉరమునఁ గటిమైఁ దొడలం
జరణములం గౌరవేంద్రు చతురంగంబుల్.
ధరఁ జాఁపకట్టు వడ ని
ష్ఠురగతిఁ దాఁకుచు సమీరసుతుఁడు చరించెన్. 221

తే. తుంగమదువున నాడుమాతంగవిభుని
భంగి భవదీయసైన్యంబు బడలువడఁగ
లీల నిస్సంభ్రముం డయి కేలి సలిపె
గాలిచూ లప్డు గగనచరాలి వొగడ. 222

క. వెఱచఱచి వెగడువడి ని
వ్వెఱఁ గందుచుఁ గురుబలంబువీరు లతని డ
గ్గఱ కంత నంతఁ జూడఁగ
నుఱక నదీసుతుఁడు దాఁకె నుద్భటభంగిన్. 223

క. అరదంబురవము సెలఁగఁగ
శరములు వాయుజునిమీఁద సాంద్రముగ వెసం
గురియుచు నడచెడు భీష్ముని
సరభసముగ మాఱుకొనియె సాత్యకి గడిమిన్. 224

వ. ఇ ట్లైదిర్చినం జూచి. 225

క. అంబరము వగుల నార్చి జ
నంబు వొగడఁ గృష్ణనుజునకు మార్కొని తీ
వ్రాంబకములు పదియింట న
లంబుసుఁడు దదంగకంబులం గీలించెన్. 226

వ. ఇవ్విధంబున దాఁకి బెట్టు నొప్పించినం గోపించి. 227

చ. శినిమనుమండు నద్దనుజు శీఘ్రము నాలుగు నారసంబులన్
వెనుక కొదుంగఁ జేసి పటువిక్రమ మొప్పఁగ నార్చె నార్చినన్
విని కనుఁగ్రేవఁ గెంపడర వీరరసోద్ధతిఁ జూచి సోమద
త్తునితనయుండు ఖట్టతనితోఁ దలపడ్డ నుతించె సైన్యముల్. 228

వ. ఇత్తె అంగునం దలపడి. 229

క. భూరిశ్రవుండు దొమ్మ్మిది
నారాచము లతనిమేన నాటించిన నా
కౌరవ్యునిఁ బటువిశిఖా
సారంబున ముంచి నొంచె సైనేయుండున్. 230

ఉ. ఈసునఁ దానుఁ దమ్ములు నరేంద్రుఁడు గ్రందుగ సోమదత్తికిన్
బాసట యై కడంగ నట పాండవులున్ హరితమ్ముఁ కూడి వె
ల్లేసిరి వారిపై నధిప యేడ్తెఱమీఱ బకారి యప్డు సం
త్రాసన భాసురుం డగుచుఁ దాఁకి తెరల్చె భవత్కుమారులన్. 231

దుర్యోధనుఁడు భీముని మార్కొని మూర్ఛఁ బొందించుట

సం. 6-60-7

ఉ. తమ్ములు వీఁగినం బతి యుదగ్రత భీము నెదిర్చి యార్చుచుం
దొమ్మ్మిది యమ్ములం దనువు దూఁటులు సేసిన సూతుఁ బిల్చి వే
గమ్మ రథమ్ముపై కరిగి కన్నుల నిప్పులురాల నవ్వి యొ
క్కుమ్మడి నాతఁ డేసె నృపు నుగ్రగతిం బదినారసంబులన్. 232

సీ. అంతఁ బోవక నూతుఁ డగు నందకుని మూఁడు
శరముల నేసిన ధరణినాథుఁ
డరువది యమ్ములఁ నతని నాతనిరథ
చోదకుం డైన విశోకు మూఁట
నటిముటి నో నేసి మఱియు నొక్కమ్మున
ధనశరాసనము ద్రుంచినఁ బ్రదీప్త
కోపుఁ డై యొండొకచాపంబు గైకొని
యుగ్రశల్లమున వృకోదరుండు

ఆ. విల్లు దునుమఁటయును వేఱొక్కవింట వ
ఱ్ఱంబుఁ బోని నారసంబు దొడిగి
రాజరాజు వెస నురం బాడ నేసిన
మూర్ఛ వచ్చి యతఁడు మ్రొగ్గె నధిప. 283

క. కని కడు నలిగి సుభద్రా
తనయుడుఁ జాంచాలరాజతనయుఁడు గృష్ణా
తనయులు నొక్కమ్మడి నీ
తనయునిఁ బొదివిరి పటుప్రవరపుంజములన్. 284

ఉ. అంతకు సేద దేఱి విలయాంతకునాకృతి భీముఁ డేచి దు
ర్దాంతపరాక్రమస్ఫురణఁ దాఁకి నరేంద్ర తనూజు శల్యు న
త్యంతరయంబునం బటుశరావలి నొంచిన నీదుసైనికుల్
సెంతలఁ జేరసైరి బలుసింగముఁ గన్న గజంబు లట్ల యై. 285

వ. అప్పు డపరాహ్ణం బయ్యెఁ దత్సమయంబున భవత్సూనులు సేనాపతి సుషేణజలసంధసులోచనులు భీమ భీమరథ భీమబాహు దుష్పర్షధర్ష దుర్ముఖులును వివిత్సు వికటోగ్రాలోలుపసములు నీ పదునలువురు బహుశరంబు లడరించుచు నతనిం బొదివిన నజ్జరాసంధమర్దనుండు ధనశార్దూలంబు బాలమృగంబులం గని కవియుచందంబున నెదు ర్కొని సేనాపతిశిగంబు భల్లంబునం ద్రుంచి బాణత్రయంబున జలసంధు నంతకాలయంబున కనిచి సుషేణు వక్షస్థలంబున వలఁదనారసంబు నాటించి పడవైచి భీమబాహు నస్త్రపంచకంబునం జంపి యుగ్రు

నుత్తమాంగంబు వెడఁదవాతియమ్మునం గుండలమ్ములతోఁ గూల్చి
భీమ భీమరథుల నొక్కుమ్మడిం బెక్కమ్ములం గూల నేసి నగుచు
మిక్కుటమ్మగు నాలుగమ్ముల సులోచనుఁ గీటడంగించిన. 236

క. వెఱవార లధికభీతిన్
విఱిగి చనిరి భీష్ముఁడేచి వీరరథికుఁ లం
దఱఁ జూచి రాచకొడుకుల
నటుమాడెడు భీముఁడిట్లు నడుఁకం దగునే. 237

వ. అని పురికొల్పికొని తొడరునట్టియెడ. 238

క. మిగిలి పవమానసుతుపై
భగదత్తుఁడు మత్తగజముఁ బఱపి యతని నా
ఖుగములఁ బొదివిన నమ్మెయి
మొగిళులు రవిఁ బొదువు దర్పముం దఁలఁపించెన్. 239

చ. కని యభిమన్యుముఖ్యులవికంపితవృత్తిఁ గడంగి యేసినం
దనువున నెల్ల రక్తజలధారలు గ్రమ్మఁగ వారణేంద్రుఁడే
పున సెలయేఱు లొక్కమొగి బోరనఁ బెక్కడరంగ లీలఁ గై
కొని ఘనకేళి సల్పునడగొండగతిఁ సముదగ్రమూర్తి యై. 240

క. కవిసి బలముఁ జంపఁగఁ జాం
డవయోధులు నిల్వరించుటకుఁ జాలక టీ
చ్చఁపడినఁ గని పెల్లుగఁ గౌ
రవసైన్యము లడరె నుద్ధుభస్ఫురణమెయిన్. 241

తే. అప్పు డుబ్బి దుర్యోధనుఁ డతిరయమునఁ
దేరు వఱపించిఁ మారుతిఁ దెగువతోడఁ
గదిసి బలునారసంబు వక్షమున నాట
నొల్లఁబోవుచు సిడ మతఁ డూఁత గొనియె. 242

వ. అయ్యవసరంబున. 243

ఘటోత్కచుండు మాయాబలంబునఁ గౌరవసేనపై విజృంభించుట

సం. ౯-69-40

క. మనసేన పేర్చి వెల్లా
ర్చినఁ జూచి ఘటోత్కచుండు సెలఁగి జనకుఁ జే
కొని యిది మాయ ఘటింపఁగ
ననురూపంబైన వేళ యని తలఁచి వెసన్. 244

వ. కైలాసశైలాకారంబును జతుర్దంతసారోదారంబును నుద్దామగమన దుర్వారంబును నగు వారణంబు నెక్కి వజ్రజ్వాలాభీల భాహుదండుం డగుచు నయనసహస్రం బొప్ప నప్పాండవులకుం దోడుపడ నైరా వణా రూఢుం డై యింద్రుండు చనుదెంచె ననుబుద్ధి వైరులకుం బుట్టునట్టుగా నంజన వామనాది దిగ్గజంబు లెక్కటివి యని వినంబడు నాభంగి మత్తేభంబుల నెక్కి తక్కటి దిక్పాలుగపోలికం దోడిదాన వులు గెలంకుల నేతేరం గురుపతివైఁ దోతెంచి యతని కడ్డుపడు భగ దత్తుదంతిం బొదివి. 245

క. అమ్మల నేనుఁగుకొమ్మల
నమ్మత్తగజమ్మ నొంచి యటిమురి మనపై
న్యమ్మెల్లఁ జదియఁ బఱచె భ
యమ్మున మొగతిరిగి దిక్కు లద్రువ నొరలుచున్. 246

వ. ఇట్లాభీలంబుగా భగదత్తుకుండాలంబుఁ దోలి యురవడించి. 247

క. దనుజపతి యేచి దుర్యో
ధనుదెసకడరుటయుఁ దప్పి తామహుఁ డాచా
ర్యునకట్లను పైడింబుఁడు
దనమాయా గర్వమున నుదగ్రుం డయ్యెన్. 248

క. భగదత్తు నెగిచి కౌరవ
మగతీశ్వరుమీఁదఁ గవిసె సరభసవృత్తిం
దగ నడ్డపడక తడయుట
మగఁటిమి యే ఘోదువవలయు మనుజాశనునిన్. 249

చ. తలఁకెడువాఁడు గాఁడు భగదత్తుఁడు భీమతనూజుతోడ ని
ట్టలముగఁ బోరఁ జాలు నకటా కరి యోరువ దేమి సేయు వి
చ్చలవిడి భూవిభుం గవిసె సామజమున్ వెస నేయుఁ డంచు జో
దులకను జేయి వీచి మును దోలె నతండు రథంబు బల్విడిన్. 250

వ. ఆచార్యప్రభృతు లగు రథికవరులునుం గూడికొని కురుభూపతి కడ్డపడి హిడింబానందనుపైఁ గ్రందుకొని వివిధాస్త్రంబులు వరగించి రంత నక్కడ నతనికిఁ దోడై యుధిష్ఠిరాది పాండవులును బాంచాలమాత్స్య ప్రముఖదండనాయకులును బ్రతివీరులపై నానేక విశిఖంబులు గుఱియ నప్పుడు పోరు ఘోరం బయ్యె నందు మంచాకినీనందనుం డమంద పరాక్రమక్రీడం గౌంతేయ బలంబులం గనుపుగొట్టె నట్టియెడ నా ఘటోత్కచుం డుత్కటోద్దామవిక్రమాభిరాముం డగుచు సింహనా దంబు సేయ బృంహితోదాత్తంబులైన తదీయదంతావళంబులు నలి రేఁగి సీసైన్యంబుల బడలువడం జేసినం గని గాంగేయుండు గుంభ సంభవున కిట్లనియె. 251

క. ఈయనతో రణ మిప్పుడు
నేయఁగ మది గొల్ప దస్తశిఖరికిఁ జేరెం
దోయజమిత్రుఁడు నేటికిఁ
బోయి మనము వత్త మెల్లిప్రొద్దున ననికిన్. 252

ఆ. అనిన నట్లకాక యని ధనురాచార్యుఁ
డప్పు డాత్మపటు మైన రథిక
కోటి కెఱుఁగఁ జెప్పికొని యని సేయుట
నీలిపి తినియఁ బంచె బలము నెల్ల. 253

వ. తద్విధంబున. 254

క. కౌరవబలములు దిరిగిన
భేరీశంఖాదితూర్యభీషణరావో
దారపటుసింహనాద
స్ఫార విలాసంబు లయ్యెఁ బాండవబలముల్. 255

తే. చిన్నఁబోయి నీ కొడుకులు నేయఁగలుగు
దొరలు విడిదల కరిగిరి వరగ భీను
నేనుకొడుకు నగ్గించుచుఁ జెలఁగి వారు
చెన్నుసొంపారఁ జని రాత్మ శిబిరములకు. 256

వ. అని యిట్లు నాలవనాఁడు ధార్తరాష్ట్రులు దూలిపోవుట నెప్పిన విని
సంజయునకు నాంబికేయుం డిట్లనియె. 257

చ. అనితల నీవు పాండుతనయావలి కెప్పుడు మేలు చేయు నా
తనయులకుం బరాక్రమము తక్కువయుం బ్రకటింప విందు భీ
ష్మునిఁ గురు శల్యుఁ దక్కఁగలశూరుల నెల్లను వారు సీరికిం
గొన కిటు లింతవా రగుటకుం గత మెయ్యది నాకుఁ జెప్పుమా. 258

క. అనుటయు నాతం డిట్లను
విను మౌషధగుణము మంత్రవీర్యము మాయా
జనితసమగ్రోద్ధతి గా
దనఘా నీ కేను మున్న యది యెఱిఁగింతున్. 259

ఉ. పాడియు సత్యముం గలరు పాండుతనూజులు నీదుపుత్రు ల
ప్పాడికి నోడ రత్తెరఁగు పాపము సేయఁగఁ జూచి తీవు న
క్కి డిటు సేయ కే లుడుగు గెల్వఁదె ధర్మ్మవు వారిగెల్పు మీ
యోడుటయున్ ధ్రువంబు విదురోక్తులు వింటిమిగాదె యేర్పడన్. 260

క. నీయడిగినభంగిన గాం
గేయు నడిగె నట్లు వారు గెలిచి చనినయా
రేయి కురునాథుఁ డాతని
కాయన నెప్పినవిధంబు నభివర్ణింతున్. 261

వ. భీష్ముండు దుర్యోధనున కిట్లనియెఁ దొల్లియుం బలుమాఱుం జెప్పుదుఁ
గాండవులకు వాసుదేపుండు సహాయుం డై యుండు నట్లగుట నెయ్య
దియు నసాధ్యంబు లే దప్పర మేశ్వరు మహాత్వం బున్నరూ పెఱిం
గెడు వారు వెక్కండ్రు లే రెఱింగినవారల కాపదలు లేవు కౌంతేయు

లతని నెఱింగి యాశ్రయింతురు నీవు సరుకుసేయవు వినుము చెప్పెద మానససరస్సు నుత్తరపర్వతంబు నగ్రప్రదేశంబున దేవతాముని గంధర్వాప్సరోగణంబులు గొలువం గొలువుండి కమలసంభవుండు.

తే. మణిగణోజ్జ్వల మైన విమాన మొకటి
యంబరంబునఁ గాంచి సర్వాత్మఁ డందు
సన్నిహితుఁ డగు నెటిఁగి హర్షంబు సంభ్ర
మంబుఁ దలకొన లేచి నమస్కరించి. 283

క. లోకోత్పత్తి స్థితివిల
యాకలనవినోదమునిగణార్చితగుణర
త్నాకల్పనిర్గుణాత్మక
శోకభయాపహపదాబ్జ శుభకరమూర్తి. 284

వ. అని మఱియు ననేకప్రకారంబుల సంస్తుతించి యి ట్లని విన్నవించె.

క. నారాయణ నీ కేఁ గడు
గారవమునఁ బుట్టి యిజ్జగము లన్నింటిన్
సారమతిం గావించితి
నీరజఋణ వీని కెల్ల నిలు వై యుండున్. 286

క. ఇత్తఱి మనుష్యభువనం
బుత్తలపడుచున్న యది మహోగ్రాసుర దు
ర్వృత్తములి వీవు కరుణా
యత్తమతిం బుట్టవయ్య యదువంశమునన్. 287

క. నరసఖుఁడ నీవు సఖుఁడును
నరలోకమునన్ జనించి నానాదైత్యే
శ్వరులదెసఁ బీడ లుడుపుము
ధరణీభారంబు వాయుఁ దాత్పర్యమునన్. 288

వ. అని వేఁడికొని వినతుం డయి యద్దేవుని తోడినీడయుం బోని నర నామధేయుం డగు మహాపురుషుం బ్రార్థించిన నన్నారాయణుండునుం

గారుణ్యార్ద్ర కటాక్షంబున వీక్షించి యట్ల యయ్యెడుం గాక యని యానతిచ్చి యంతర్ధానంబు సేసిన నక్కొలువువా రెల్ల నచ్చెరువంది.

క. పరమేష్ఠి నీవు గడుఁద
త్పరతను వినయంబు సేసి ప్రార్థించితి వె
వ్వరొక్కో వీరలు నావుడు
సరసిరుహాసనుఁడు నెపై సంప్రీతిమెయిన్. 270

క. పరమమును లాదిపురుషులు
నరనారాయణులు వీరు నా కారాధ్యుల్
నరహితముగఁ ప్రార్థించితి
ధరఁ బుట్టుం డనుచు దానిఁ దలకొనిరి దయన్. 271

క. ఇలఁ ప్రీడగఁ బుట్టినవీ
రలఁ గేవలమర్త్యు లని సరుకు సేయని వా
రలు సెడుదు రెట్లఁగి భక్తిం
గొలచినవారలకు శుభ మగును వినుఁ డెందుఁ. 272

వ. అని యెఱింగించి బ్రహ్మ దనలోకంబున కరిగెఁ గొలువువారలు నిజ స్థానంబులకుం జని రిక్కడ నీకథ నారదజామదగ్న్యవ్యాసాదులచేత వింటిం దొల్లియు మహామునులు నిన్ను నరనారాయణులతోడివైరంబు వలవ దని వారించిర కాదే నీవు మదాంధుఁవై మాన వైతి వింక నైనను గృష్ణు నాశ్రయించి పాండవులతోడిపొత్తున మెలంగి బ్రదుకు మని చెప్పి భీష్ముం డూరకుండెఁ గౌరవపతియు నప్పలుకులు పెడ చెవులం బెట్టె మీరు దగువారు సేయు హితోపదేశంబు లాచరించెదరె యని పలికి సంజయుం డమ్మహీపతి కిట్లనియె. 273

భీష్మని పంచమదివసయుద్ధక్రమము

సం. 6-65-1

క. వేగినఁ గౌరవసేనలు
వేగమ కై సేసి యనికి వెడలెం దీవ్రో

ద్యోగత భీష్ముని ము న్నిడి
సాగరములు మేర దప్పు చందం బొందన్. 274

వ. ఇట్లు వెడలి మకరవ్యూహం బమర్చుకొని నిలిచె నంతఁ బాండవులుఁను
శ్యేనవ్యూహంబుగా మోహరించి రందు ముఖంబున భీమసేనుండును
నమునంబుల ధృష్టద్యుమ్న శిఖండులుఁను శిరంబున సాత్యకియును
గంఠంబునం గిరీటియు వామపక్షంబున విరాట ద్రుపదులును దక్షిణ
పక్షంబునఁ గేకయులుఁను వీఁపున నభిమన్యు ద్రౌపదేయులును బుచ్ఛం
బున నకుల సహదేవసహితుం డయి యుధిష్ఠిరుండును నిలిచి రివ్విధం
బున సన్నద్ధంబు లయిన యుభయవ్యూహంబులు మేదురతూర్యనినా
దంబులు రోదసీకుహరంబు నిండ నొండొంటిం గదిసిన. 275

క. మకరవ్యూహం బనియెడు
మకరాలయ మపుడు దర్ప మహిమోజ్జ్వలుఁ డై
మకరక్రీడం జండత
మకరాధీలముగఁ జొచ్చె మారుతి యధిపా. 276

ఉ. చొచ్చి పితామహుం గని యిషు ప్రచయంబునఁ గప్పె నాతఁడుం
జిచ్చున నేయి వోసినవిశేషము దోఁపఁగ భీము నొంచి ము
చ్చిచ్చును నేర్చునట్టులుగఁ జేసె దదూర్జితసేన నంత వి
వ్వచ్చుఁడు వచ్చి దివ్యశరవర్గనిరర్గళ విక్రమంబునన్. 277

క. భీష్మునిగర్వం బుడిపి మ
హోష్మలుఁ డై కౌరవేంద్రుయోధుల కెల్లన్
గ్రీష్మాదిత్యుని క్రియ న
ర్పిష్మత్త్వము సూపి యడరె సేనలు దెరలన్. 278

వ. అట్టియెడ నీకొడుకు గురునిం గదిసి యతని కిట్లనియె. 279

తే. పట్టి పాలార్చెదరు మీరు పాండుసుతుల
నీవు భీష్ముండు నలిగిన దేవతలకు
నైన మార్కొనవచ్చునే సేన నరుఁడు
నొంపగా నిట్టు లొప్పరికింపఁ దగునె. 280

వ. అనిన విని కుంభసంభవుండు గటకటం బడి యతనితో నిట్లనియె. 281

తే. ఎన్నఁడును మున్ను వారలయేపు నోపఁ
గాని మెట్లు సముద్రంబులోన బుట్టి
వైవఁ గొన్నంత గొనుఁ గాక వారి గెల్వ
మాకు శక్యంబె చవి గానిమాట లేల. 282

క. అనుచు మొన గడచి నడచినఁ
గని పాండుతనూజసైనిక వ్రాతంబుల్
గనుకని విచ్చిన సాత్యకి
యనిలజవం బెసఁగఁ దాఁకె నస్త్రాచార్యున్. 283

ద్రోణుండు దుర్యోధన ప్రేరితుండై పాండవసైన్యంబువైఁ గవియుట

సం. 6-65-21

సీ. తాఁకి యుజ్జ్వలబాణతతి గవియించిన
నవ్వుచు బెడిదంపు నారసములు
గురుఁడు శైనేయువైఁ గురిసిన నొచ్చియుఁ
దెరలక యాతండు తీవ్రభంగిఁ
బెనంగఁగఁ జూచి పావని యేచి గురునిపై
నిశితాస్త్రసంతతి నించి నొంచె
నంత శల్యుండును శాంతనవుండును
నతనికిఁ దోడ్పడి యడరి భీము

ఆ. నేయఁ దొడఁగుటయును నేడ్తెఱ ద్రౌపదే
యులును దానుఁ గవిసి యుగ్రలీలఁ
బటురయంబుమై సుభద్రాసుతుండు దు
ర్వారవిశిఖతతుల వారిఁ బొదివె. 284

చ. కడువడితోడ నప్పుడు శిఖండి ధనుర్గుణనిస్స్వనంబు పె
ల్లడరఁగ బాణజాలము వియత్తటిఁ గప్పఁగ నీదు సైన్యముల్
సుడివడ భీష్ముఁ దాఁకుటయుఁ జూచి మనంబున నాఁట దానితోఁ
బొడుతునె యంచు మార్కొనక పోయెఁ దొలంగి యతండు భూవరా

క. కనుఁగొని కురుపతి యాచా
ర్యునిఁ బురికొలుపుటయు నాతఁ డుద్దామగతిం
జని కడిమి మెఱయ నుజ్జ్వల
ఘఁమార్గణపుంజముల శిఖండిఁ దెరల్చెన్. 286

క. అమ్మెయిఁ గౌరవులను ద
ర్పమ్మలరఁగఁ జెలఁగుటయును బాండవబలముల్
సమ్ముఖమునఁ దలఁపడినను
సమ్మర్దం బుగ్ర మయ్యె సంగ్రామమునన్- 287

క. ధూళుల మేఘుంబులుఁ గర
వాలాదినిశాతవేఁతివర్గాంశుతటి
న్మాలయు గుణరవగర్జలుఁ
గీలాలపువృష్టికిం దగిఁ దొట్టియొడన్. 288

క. ప్రోవులు గట్టిన గుట్టపుఁ
బ్రేవులు నేనుఁగుల తఱచుఁ బీనుంగులు ర
క్తావిలత వెల్లచీరలు
గావులు నై భటనికాయ కాయంబులునై. 289

క. సమరాంగణంబు గడుఘో
రముగా నిరువాఁగుఁ బోరు రభసంబున ది
క్కనుమితి వడఁకాడెఁ బొగడెడు
నమరులయుల్ వడరెఁ జదల నతినిబిడముగాన్. 290

క. అనిలజభీష్ములు దమతమ
మొనలకుఁ గన్నాకు లగుచు మునుకొని వడి న
ర్జునకుంభసంభవులప్రా
ఫునఁ జూపిరి విక్రమంబు భూరిబలంబున్. 291

క. భీమునిదెసఁ గాళింగో
ద్దామగజానీక సంగతత్వస్ఫురణా

భీమగతిం దటిమెం గురు
భూమీశుఁడు భీష్మగురులు పోరెడుబలిమిన్. 292

చ. అటిమటి నీ కుమారవరు లత్తరి నందఱు నాబకారివై
నుఱక రథంబులం బఱుప నుజ్జ్వలశైలము మేఘబృందముల్
గిఱికొనఁ గప్పిన ట్లయినఁ గ్రీడి గుణస్వన మల్లసిల్ల నే
డ్తెఱ విశిఖప్రతాన మను తీవ్రసమీరము నేపు సూపినన్. 293

క. ఆరథ నివహంబులు న
వ్వారణములుఁ దెరలి మరలి వడిఁ బఱచుటయుం
గౌరవబల మెల్లను రణ
భూరుఁడు గాంగేయుమఱుపు సొచ్చె వికలమై. 294

వ. ఇట్లు సేన మొగతిరిగినం గని సుయోధనుండు బరవసంబునం బురి
కొల్పి చేయి వీచుచు నగ్గలిక నడచినం గాంభోజగోపాలసింధు
గాంధారసౌవీరత్రిగర్తకళింగప్రముఖబలసంగతు లై శకునిసైంధ
వులు దుశ్శాసనుం బురస్కరించుకొని యురవడించి భీమపార్థులం
బొదివిన ధర్మనందనుండు వెన్నుదన్ని యదల్చినం జెదిరి కాశకరూశ
పాంచాలసైన్యంబులతో ధృష్టద్యుమ్న పురోగములగు రథికముఖ్యులు
గడంగి కవిసి రప్పుడు విఁదానునిందులు గాశిరాజును సైంధవుండు
భీమసేనుని వికర్ణుండు సహదేవునిఁ జిత్రసేనుండు శిఖండిని దురోదర
నుండు విరటునిఁ ద్రిగర్తులు నకులుని ద్రోణుంబు చేకితానసాత్యకులను
గృహవార్ధిక్యులు ధృష్టద్యుమ్ముని సౌభద్రుండు సౌల్వకేకయులను ధృష్ట
కేతు ఘటోత్కచులు నీ కొడుకులం దలపడిరి యుధిష్ఠిరుండు దాను
మద్రేశ్వరుం దాఁకె నిట్లు సంకులసమరం బైన నస్త్రశస్త్ర సంఘట్ట
నంబున వెడలుమంటలు మింట నడరి మధ్యాహ్నప్రచండంబు లై
యున్న చండకిరణుకిరణంబుల మగిడింప నరదంబుఁ దాఁకి పడి
పొరలు కరులును గరివాస్తాకర్షణవిధ్వస్తంబు లగురథంబులును దురగ
ఖురపుటవిఘట్టితగాత్రు లగు పదాతులును బదాతివర్గానర్గళ ప్రహార
ధారాళరక్తసిక్తంబు లగుఘోటకంబులు నై చూచుఖేచరులకు వెక్క
సంబయ్యె నట్టియెడ. 295

క భీమునిపోరుట గడు ను
ద్దామంబై మెఱయుటయుఁ బితామహుఁడు శర
స్తోమవిదారితుఁ జేసె ము
హామర్షోత్కర్షుఁ డగుచు నతనిం బెలుచన్. 296

క. కనుఁగొని సాత్యకి యేనుం
గునకు సిడులు చూపినట్లు కోపంబున భీ
ష్మునిమీదఁ గవిసి యుజ్జ్వల
సునిశిత భల్లంబు లేసె సురలు నుతింపన్ 297

ఆ అలికి యతఁడ సూతునఁ దెగ నేసిన
నధిప వృష్ణివీరు నరద మిట్టు
నట్టుఁ దిరిచె నన్ను డాకలగతి ఘోట
కములు దద్భల బుగలఁ బడఁగ. 98

క. మరలుపుఁడు పట్టుఁ డిట తెం
డరదమునకు వేగ వేగ యడ్డము సనుఁ డా
తురుఁ డయ్యెను సాత్యకి నె
చ్చెరఁ జొరుఁ డను నులివు వారిసేనఁ జెలంగెన్. 299

తే. వికలరథుఁ డగు నావృష్ణివీరుమీఁద
నేయ నొల్లక మీతండ్రి యెసక మెసఁగ
బాహుబలమునఁ బాండవవ్యూహవిదళ
నంబు సేయఁ దొడఁగె భూనాథముఖ్య. 800

క. అంత విరాటుఁడు లయకా
లాంతకుఁడుంబోలెఁ బేర్చి యతిరభసమునన్
శాంతనవుఁ గదిసి యేసెం
గుంతీసుతు లలర ముఁడు క్రూరాస్త్రములన్. 301

క. ఏసి తురంగంబులనో
నేసినఁ గోపించి భీష్ముఁ డిషుసకమునం

జేసె నతని రక్తజలో
ద్భాసితగాత్రుఁడుగ రెండుబలములుఁ బొగడన్. 802

వ. అట్టియెడ. 803

కా. గంగానందనుఁ డాఁక నర్జునుఁడు వోఁగా నడ్డమై రాఁ మె
చ్చం గేలీగతి యుల్లసిల్లఁ జని యశ్వత్థామ షడ్వాణవి
ద్ధాంగుం జేసెఁ గిరీటి నవ్వుచుఁ దదీయం బైన చాపంబు ద్రుం
చెం గోదండము వే ఱొకండు గొని యేసెన్ ద్రౌణి వెక్కమ్మలన్.

క. గురుసుతు బెడిదపుటంపఱు
నరనారాయణులు నొచ్చినఁ నరుకడక
న్నరుణం బగుటయుఁ దద్రుచి
పరంపరలతోన నిగిడె బాణచయంబుల్. 805

క. ఉఱక నరుఁ డటు మెమఱు
వఱువుళ్ళుగఁ జేసి లీల సంగము నెల్లం
బఱియలుగఁ జేయ నాతం
డఱు మెడలక మఱియు నేసె నధికరయమునన్. 806

క. నొచ్చియుఁ బెనఁగినఁ గృపయును
మెచ్చు గదిరి విప్రుతోడ మెయికొని పోలి
ట్లచ్చుపడ నేటి కని వి
వ్వచ్చుఁడు గ్రీడించి యొండువలనికి నడచెన్. 807

వ. తదనంతరంబ. 808

ఉ. భీముఁ డుదగ్రదర్పమున భీష్మునిపైఁ జన నడ్డ మై కురు
గ్రామణి భల్లపంచకయుగంబున నాతనిమేను సించుడున్
భీమదృఢేషురప్రచయభిన్నతనుండుగఁ జేసె నాతఁ డా
భూమిపు నిట్లు నీదు ప్రియపుత్రకు లొండొరుతోడఁ బోరఁగన్. 809

వ. కనుంగొను జనంబులు. 810

క. చండవిరోధతిమిరమా
ర్తాండు లనఁగఁ దగిన వీరు దములో ని ట్లు
ద్దండతఁ బెనఁగుట ధృతరా
ష్ట్రుం డవినయలోభముష్కరుం డగుటఁ జుమీ. 311

వ. అని రట్టియెడ. 312

క. కురుపతికిఁ జిత్రసేనుఁడుఁ
బురుమిత్ర్తుండు వేల్పుఁబోటిపుత్ర్తుఁడుఁ బ్రా ప్తై
యురవడిఁ దరిమిన వారికి
నరనందనుఁ డెదురుపడె గుణధ్వని సెలఁగన్. 313

క. పురుమిత్ర్తుని నే డుజ్జ్వల
శరములఁ గంగాతనూజు సన్నతిఁ బాణ
స్ఫురణమునఁ జిత్రసేనునిఁ
బరమాంబకదళకమున నిపాటితుఁ జేసెన్ 314

తే. ఎన్నిశరముల నభిమన్యుఁ డేసెఁ దమ్ముఁ
డారు నన్నియు శరములఁ దరిమి చిత్ర
సేనపుత్ర్తి లతని సేసిరి సవోగ్ర
విశిఖములు నాఁటి భీష్ముఁ డవ్వీరుమేన. 315

ఉ. ఆతఁడు చిత్రసేనునిశరాసన మేడ్తె ఱఁ ద్రుంచి ఘోటక
వ్రాతము నొంచి మైమఱువు వ్రచ్చి శరంబులు మేనఁ గ్రుచ్చి యు
ద్ద్యోతితుఁ డైనఁ జూచి కర ముద్ధతి రాజతనూజవర్గమ ల్
వే తటీయంగఁ జొచ్చి పొదివెం బటుమార్గణవృష్టి నాతనిన్. 316

క. ఆ సౌభద్రుం డుగ్రపు
వేసవిదావాగ్ని కుష్కవిపినమ్ము నిరా
యాసంబుగ దరికొనుగతి
భాసితశరశిఖలు వారివైఁ బరగించెన్. 317

క. రంగత్ప్రథనస్తుత్యతు
రంగముఁ జై తాండవాభిరతుఁ డగు హరులీ
లం గడఁగి విరన్నృత్యము
సంగరరంగమునఁ జేసె శత్రులు మెచ్చన్. 818

వ. ఇట్లు పేర్చి కురుబలంబు నేర్చు నభిమన్యుఁ జూచి జనితమన్యుండై
శుభలక్షణుం డగు లక్ష్మణుండు. 819

అభిమన్యు లక్ష్మణకుమారుల యుద్ధము
సం. 6-79-30

క. తలపడి నానాస్త్రము ల
గ్గలికం గురియుటయు నతఁడు కాండము లా లీ
ట్లల మైన యలుక నాతని
లలితోరస్థ్సలమునం గలయ నాటించెన్. 820

చ. తెరలక లక్ష్మణుండు దృఢదీప్త శరావలి పార్థుపట్టివైఁ
దొరఁగఁగఁ జేసినం గినిసి తొత్తలహాయంబులఁ జంపి సారథిన్
ధరఁ బడ నాతఁ డేసె విరథత్వము నొందియు నీదుమన్మఁ డు
ద్ధురగతి శక్తి వైవ నది ద్రుంచె మహీంద్రునిమన్మఁ డమ్ములన్. 821

ఆ. శక్తిఁ ద్రుంచి తీవ్రసాయక హతదేహుఁ
జేయఁ దొడఁగు నతనిచేతి బలుపు
సూచి కృపుఁడు రాజసుతుఁ దన తేరిపై
నిడి తొలంగఁ దెచ్చె నెల్లఁ జూడ. 822

క. కురురాజు యోధవీరులఁ
బురికొలుపుచు భీష్మఁ డపుడు పోరికి నడరం
గరి హయ నర శర నిబిడత
ధరణి జలదనిబిడగగనతలముం బోలెన్. 823

ఉ. సాత్యకి యప్పు డేచి శరజాలము చిత్రలఘుస్ఫుటత్వసాం
గత్యవిరాజమానముగఁ గౌరవసేనఁ గలంగ జేసి యా
ద్ధత్యమునం దనర్చిన నుదాత్తమనస్కుఁడు సౌమదత్తి యా
హత్యభిరామవహ్ని క్రియ నుజ్జ్వలుఁ డై వెసఁ దాకె నాతనిన్. 824

చ. తలపడి యంత్యకాలశిఖి చారుణభంగి నమేయమార్గణా
ర్చులు వరగించుడున్ భయము సొచ్చి జనార్దనుతమ్ముతోడియో
ధులు పిఱుపన్నఁ దత్సుతులు దోర్బలదుర్దము లై పదుంద్రు న
గ్గలిక నెదిర్చి యి ట్లనిరి కౌరవసత్తముతో నుదగ్రతన్. 325

క. భూరిశ్రవసుఁడ యొక్కటి
వీరవినోదంబు సలుపు వేడుక మెయి దు
ర్వారత వచ్చితి మొక్కరుఁ
గోరికొనుము సంగరమునకున్ మాలోనన్. 326

చ. అన విని నవ్వి యొక్కఁడు మదస్త్రబలంబున కోర్వఁ డోపినన్
సునిశితబాణముల్ వఱపి సూరెల నందఱు నొక్కవెట్ట యే
పు నెఱపుఁ డన్న నారథికపుంగవు లేయ నతండు నమ్మి లె
ల్లను దునుమాడి వారిఁ జటులస్ఫురితాంబకవృష్టి ముంచినన్. 327

క. పాలి వోని శౌర్యరేఖం
జెలఁగుచు హార్దిక్యు లతనిఁ జేడ్పడఁ బెక్కు-
మ్మ్రోల నొవ్వ నేసినం గడు
నలిగి శరాసనము లెల్ల నాతఁడు ద్రుంచెన్. 328

క. కోదండదళకశిఖ్రి
చ్ఛేదం బొనరించి యపుడ శిరములు పదియున్
భూదేవికి బలిగా ని
ష్పాదించెం గౌరవేంద్రుబలములు సెలఁగన్. 329

వ. ఇట్లు వడిన కొడుకులం గని వృష్ణివీరుండు. 330

చ. వగపును గోపముం గదుర పైరిబలంబు దలంకఁ దేరు పై
నొగనొగ డాఁకఁగాఁ బఱపి నుగ్గుగఁ గౌరవసూతు నేసి బె
ట్టుగఁ దురగంబులం దునుముడఁ బెస నాతఁడు నట్ల చేసెఁ బా
టిగఁ గరవాలముల్ గొని వడిన్ దిగి నేలకు డాఁటి రిద్ధఱున్. 331

వ. అట్టి సమయంబున. 332

ఆ. వేగ మెయిది వృష్ణివీరు భీముఁడు గురు
వీఁరు గురువిభుండు గారవమున
వెనుకఁ జనఁగఁ దిరిచి తనతనరథముపైఁ
బెట్టికొనుచుఁ దొలఁగఁ బ్రీతిఁ జనిరి. 333

వ. అంత. 334

క. అపరాహ్ణసంగతుం డగు
తపనుం గని ప్రొద్దు గ్రుంకెఁ దడ వేఁగుదు రీ
రిపు లని కడఁగి నరుఁ డ
స్త్రపరంపర వఱపి నీదురథికుల నెల్లన్. 335

వ. నిహతులం జేయుచు విహరించుచున్నం గనుంగొని. 336

క. నైరింపక యే డ్తెఱఁ గురు
వీరాగ్రణి యిరువదేనువేలరథంబుల్
పోరికిఁ బురిఁకొలిపిన వి
స్ఫారగతిం గూడి కవిసెఁ జార్థునిమీదన్. 337

క. కడువెసఁ గవిసిన యవి గ
వ్వడి ఫాణజ్యాఖ లడర నడి దా వాగ్నిన్
మిడుతలు వొలిసినక్రియఁ బొడి
పొడి యయ్యెం గురుబలంబు పొం గడఁగంగన్. 338

క. కిరణంబు లడఁగి యంతకు
నరుణత్వను మెఱయఁ దరణి యపరాద్రిశిరః
స్ఫురణను నధికరణాలం
కరణం బొనరించుటయును గాంగేయుఁ డెడన్. 339

క. శ్రాంతం బయ్యెను వాహన
సంతానం బెల్ల నిపుడు సంధ్యాసమయం

వింతట నేఁటికి నని సా
లింతము గాకింకఁ బోర లెస్సై యున్నే 340

వ. అని తలంచి కుంభసంభవాదియోధముఖ్యుల కెఱింగించి బలంబులఁ
దివియ నియమించి. 341

క. సమరక్రీడనలీలం
దమక తమక తనిసి మరలి తమతమ యూవా
సముఁకు నరిగి రుభయసై
న్యములజనంబులను దీవియలు వెలుఁగంగన్. 342

తే. రెండువీళ్లజనంబులు రేలు వివిధ
హృద్యసంగీతములను సాహిత్యమధుర
లలితగోష్ఠివినోదంబులను బ్రమోద
భరితు లై ప్రొద్దు వుత్తురు భరతమ ఖ్య. 343

భీష్ముని షష్ఠదివస యుద్ధక్రమము

సం 6-71-1

వ. ఏనవనాఁటిరాత్రి సనుటయు దెలతెల వేగునప్పుడు ధనంజయుండు
సేనాపతి రావించి మకరవ్యూహంబు సంఘటింపు మని నియమించిన
నఖిలజనఁబులకుఁ బ్రీతి నెక్కొన నతం డమ్మోహారఁబు దీర్చునెడ
దానికిఁ ఖార్థపాంచాలపతులు శిరంబును గవలు గన్నులును భీమ
సేనుండు దుండంబును సౌభద్రద్రౌపదేయఘటోత్కచులు గండస్థలం
బులును సాత్యకిసహితుం డై యుధిష్ఠిరుండుఁ గంఠంబును ధృష్ట
ద్యుమ్నపురస్సరంబుగా విరాటుండు వెన్నును గేకయులు వామ
పార్శ్వంబును ధృష్టకేతుండును గరూశపతియును దక్షిణపార్శ్వంబును
గుంతిభోజశతానీకులు జఘనంబును శిఖండియు నిరావంతుండును
బుచ్ఛంబును నై పన్నిరి భీష్ముండు దానికిఁ బ్రతివ్యూహం బూహించి
క్రౌంచవ్యూహం బమర్చి యందుఁ జంచువునం దాను గురుసహాయుం
డై నిలిచి నేత్రంబులఁ గృపగురుపుత్త్రులను మస్తకంబునఁ గృత

వర్మయుఁ గాంభోజబాహ్లీకులును గళంబున శూరసేనపరివృతుం డై
సుయోధనుఁడును నురంబున సౌవీరసమేతుం డై భగదత్తుండును
వీపున విందానువిందులును వామపక్షంబున సుశర్మయు దక్షిణపక్షం
బున యవనపతియు నపరభాగంబున శ్రుతాయురుపేతుం డై భూరి
శ్రవసుతుండును నిలిచి రిట్లుభయసైన్యంబులు సన్నద్ధంబు లై నడచి
శంఖభేరీప్రముఖతూర్యనాదంబులు సెలంగం దలపడియె నట్టి
సమయంబున. 844

క. తలకడచి నడచుద్రోణుని
యలపుఁ బలంబును సహింప కనిలతనయుఁ డి
ట్టలమగు రోషంబునఁ ద
ద్బలమునయిం బఱపె రథముఁ బటువేగమునన్. 845

వ. ఇట్లు వఱపిన నతనికోల్తలకుం గాక. 846

క. తనముందటియోధులు పిఱు
సనుటయుఁ గుంభజుఁడు గినిసి శరనవకము భీ
మునిమేన నాఁట నాతఁడు
సునిశితభల్లమున నతని సూతుం దునిమెన్. 847

క. వాహనముఁ దాన నడపుచు
సాహసికత్వమున గురుఁడు సమరక్రీడో
త్సాహము వదలక వైరి
వ్యూహము దలఁకంగ భుజసముద్ధతిఁ గవిసెన్. 848

క. మీతండ్రి ద్రోణునకుఁ దో
డై తటిమినఁ గేకయులు భయాకులత మరు
ద్ధూతాంబుదగతిఁ దెరలఁగ
నాతతసృంజయబలంబు లటిముటి విరిగెన్ 849

అ. అధిప భీమసేనుఁ డడరినఁ గౌరవ
సైన్య మతనిచేతఁ జాపకట్టు

వడియె నపుడు ధరణిపతు లిద్దరును జేయి
వీచి తఱిమి రధికవిక్రమమున 350

వ. ఇవ్విధంబున ధర్మనందనదుర్యోధను లగ్గలికం బురికొలుప మొగ్గరం
బులు రెండును గండు మిగిలి తలపడియె ననిన విని ధృతరాష్ట్రుండు
సంజయున కిట్లనియె. 351

ఆ. మనబలంబునందు మంచిమగల్ సాల
గలిగి యాబలంబు గెలువలేమి
దైవకృతము గాదె తలఁప జోద్యము మున్న
యెఱుఁగఁ జెప్పె విదురుఁ డిట్టు లగుట. 352

క. అతఁ డెంత సాటి చెప్పిన
మతి హితముగఁ గొనఁడు కీడు మానఁడు కడుదు
ర్మతి యైన నాతనూజుఁడు
మతి కర్మము వెరుకఁజనక మానునె యెందున్. 353

వ. విధికృతం బెవ్వరికి నుడువవచ్చు నెట్లు గా నున్నది యట్లయ్యెడుం
గాక యనిన సంజయుం డతని కిట్లనియె. 354

ఆ. నీతనూభవుఁడు నెఱిగుఱి యెఱుఁగమి
యెఱిఁగియెఱిఁగి యతని నేలచెప్ప
మనయుపేక్షవలన విను నాఁటిజూదంబ
నేఁడు గయ్య మయ్యె నృపవరేణ్య. 355

వ. ఇంకఁ బశ్చాత్తాపం బుడిగి ధీరుండ వై సమరప్రకారంబు వినుమట్టి
యెడ భీమసేనుండు భవత్సేనాసాగరంబు పాయవడం దటిమి
చొచ్చి దుశ్శాసనుఁడును దుర్విషహుండును దుర్మదుండును దుస్స
హుండును జయుండును జయత్సేనుండును వికర్ణుండును చిత్రసేనుం
డును సుదర్శనుండును చారుచిత్రుండును సువర్మ్మండును దుష్కర్ణుం
డును నొక్కచో నున్నం గనుంగొని యక్కుమారులం దాఁకిన 356

తే. వారలందఱు నొండొరుఁ బేరుపేరఁ
బిలిచికొని వీఁడె నను దెంచె భీముఁ డీతఁ
డొంటి యగపడ్డచోటన యుక్కడంగఁ
బొదివి చంపుద మని యతిస్ఫురణ సేసి. 357

క. ఉగ్రగ్రహములు లయకా
లగ్రహపతిఁ బొదువుక్రియ నఘవిక్రమగ
ర్వాగ్రహమున ముట్టిరి రిపు
నిగ్రహలంపటుని భీమునిం జటులగతిన్. 358

వ. ఇట్లు నీకొడుకులు చతురంగబలంబుతోడం జుట్టుముట్టిన వృకోద
రుండు సంతసంబున బొదలి సారథిం గనుంగొని నీ వీరథం బిచ్చట
నిలిపికొని యుండు మని నియోగించి గద పుచ్చుకొని ధరణికి
లంఘించి. 359

చ. కవిసి యుగాంతదండధరుకైవడిఁ గోలు మసంగి కుంభముల్
పవులఁగఁ దుండముల్ దునియఁ బ్రక్కలు ప్రక్కలు గాఁగ దర్పముం
జవము బలంబు నొప్పఁగ గజంబుల ప్రేసిన నెత్తు లొల్కఁగా
నవి వడె ధాతునిర్ఝరమయాచలపంక్తులఁ బోలి మేదినిన్. 360

క. అరదంబులు పొడిపొడి యై
హరులగములు నుగ్గునూచ యై మొత్తపుఁ గా
ల్వురు సిదురుప లై పడ ని
ష్ఠురగతి విహరించె వాయుసూనుఁడు గదతోన్. 361

క. పెక్కుండ్రతోడ నిమ్మెయి
నొక్కరుఁడ రథమ్ము డిగ్గి యురవడిఁ జని వే
రుక్కునఁ బోరుట సూడఁగ
నక్కజ మై యుండెఁ గౌరవాన్వయము ఖ్యా. 362

ఆ. భీమసేను నపుడు పెక్కుబలంబులు
పొదువు టెఱిఁగి ద్రుపదపుత్త్రికుండు

శస్త్రగురునితోడ సరభసవృత్తి మైఁ
బోరిపోరి యుడిగి బుద్ధి గలఁగ. 363

క. భూరిరయంబున నద్దెఁ
దేరు వఱపఁ బనిచి యతనితేరిపయిం ద
ర్వారథిన కాంచి శోకము
గూరన్ గద్గదికనెలుఁగు గుత్తుకఁ దగులన్. 364

తే. ఆర్తుఁ డై యవ్విభోకుని నడిగె భీముఁ
డెచట నున్నాఁడు నాయెడ లెట్లు ప్రాణ
సహిత మై యుండు నతఁ డొక చంద మైన
నేమిగతిఁ బోదు నక్కట యెఱుఁగఁ జెపుమ. 365

వ. అనిన విభోకుండు ధృష్టద్యుమ్ను న కిట్లనియె. 366

చ. గొదగొని ధార్తరాష్ట్ర బలతిమిరవిధంబునఁ జుట్టుముట్టిన
న్మదమునఁ దేరు డిగ్గి హరిణంబులపైఁ జను సింహమో యనఁ
గదఁ గొని నన్ను నియ్యెడ నకంపితసుస్థితి నిల్వఁ బంచి బె
ట్టిదముగఁ జొచ్చె నాహవపటిష్ఠుఁడు భీముఁడు వారిసైన్యమున్.

వ. అని యవ్వల నెఱింగించిన నతండు. 368

ధృష్టద్యుమ్నుఁడు భీమసేనునకుఁ దోడ్పడుట

సం. 6-72-31

క. కడుఁవడిఁ జని యంతంతం
బుడమిఁ బడిన కరులగములు వొరలుటకతనన్
వడముడి యరిగినతెరు వే
ర్పడఁ గని వేవేగ రథము వఱపెం గదియన్. 369

వ. ఇట్లు భీమసేనుఁ జేరం బోయి. 370

క. ఇదె యేనుఁ గూడ వచ్చితిఁ
బదిలుఁడ వై పోరు మింక బకమర్దన యీ
కదిసిన వీరుల నెల్లం
గుదియించెద ననుచుఁ గవిసె గురువితతిపయిన్. 371.

క. అ త్తఱి నీతనయుం డెలుఁ
గెత్తి రథికవరులతోడ నిట్లను నీదు
ర్వృత్తునిఁ బొదువుఁడు భీమునిఁ
యు త్తలపా టుడుపుకడఁక నుడుపుఁడు గడిమిన్- 372

వ. అనిన విని యోధవీరులం గుమారులు నొక పెట్ట ధృష్టద్యుమ్నుం
బొదివిన నతండుఁ ద్రోణదత్తప్రమోహనబాణంబున వారి నందఱి
నిశ్చేష్టితులం జేసిన నప్పుడు దప్పిదీర్చుకొన నెడగని యనిలనందనుం
డొక్కమడువున మధురశిశిరజలంబులఁ బానంబు సేసి యుల్లసిల్లి యా
ద్రుపదపుత్రుం గూడికొనియె నట్టియెడ నాచార్యుండు గయ్యంబు
సేయుమనుమున ధృష్టద్యుమ్నుండు దొలంగిన తెఱపిం గదియఁ
బాంచాలపతి దటీమిన నప్పు డగ్గురుండు నవ్వుచు. 373

తే. అస్త్రవర్షంబుఁ గురియంగ నతఁడు పూర్వ
వైరబంధంబుకతన దుర్వార మైన
యతనిరోషంబు సైరింప నలవిగాక
జడిసి పోయిన నాతండు శంఖ మెత్తె. 374

వ. ఇట్లు ద్రోణుండు ద్రుపదుం దెరల్చి ధృష్టద్యుమ్ను చనినవల నరసి తదీయ
ప్రమోహనమార్గణమూర్ఛితం బయినశూరలోకంబు నాలోకించి
కరంబు రయంబునఁ బోయి. 375

క. వినుతప్రజ్ఞాబాణం
బున మోహనబాణశక్తి వోఁ జేసిన సం
జనితపాణోజ్జ్వలు లై
యనికిం గ్రమ్మిరి గడంగి రయోధవరుల్. 376

వ. ఇవ్విధంబున నాచార్యప్రాపునం జేసి యేచి నీకొడుకులు పవన
ద్రుపదుల కొడుకులపై నడరినం గని యుధిష్ఠిరుండు గేకయు లేవు
రను ద్రౌపదేయు లను ధృష్టకేతునిం జూచి మీ రభిమన్యుండు
ముంగలిగా రథంబులు వఱపి భీమసేన ధృష్టద్యుమ్నులకుం దోడుపడుం
డని పంచిన. 877

క. ఆపన్నిద్దఱు సైన్యా
టోపసమేతముగఁ గవియుడును శాంచాల
శ్మాపాలసుతుఁడు భీముడు
నేపారిరి నీదుసేన యెసకం బడఁగన్. 878

వ. తదవసరంబున. 879

తే. క్రందుఁ గయ్యంబులోన నరాతిభయద
శాహవిక్రమ నీ విట్లు పాదచారి
వగుట వల దని కేకయునరద మెక్కుఁ
బనిచె భీమునిఁ శాంచాలపతిసుతుండు. 880

క. అప్పుడు మధ్యందినమున
నొప్పిన యినుతోడఁ జాల నొరవచ్చి గురుం
డప్పాండవబలములపైఁ
దెప్పదెరలఁగురిసె శరతతిం దీవ్రముగన్. 881

చ. కనుఁగొని పార్షతుం డపుడు గట్టుపకా సయి వీకఁ దాఁకినం
దునిమె నతండు తద్ధనువుఁ దోడన పెక్కుశరంబు లేసె నా
తనిమొయి నొండువిల్లు ద్రుపదక్షితిపాలసుతుండు గ్రక్కునం
గొని శరసప్తతిం గురిసి కోపముఁ బెంచిన నాతఁ డుగ్రతన్. 882

క. ఆవిల్లు ద్రుంచి రౌద్రర
సావేశం బొప్ప నాలుగమ్ముల రథవా
హావలిని సూతు నొక్కట
దేవగుణము వొగడ వసుమతిం బడ నేసెన్. 883

మ. విరథుండై యభిమన్యు తేరిపయికిన్ వేగంబ పాంచాలభూ
వరసూనుం డరుగం దదీయబల మోర్వం జాల కొక్కుమ్మడిన్
మరలం బాఱె నతండు వాయుసుతుఁడున్ మానింప మానింప న
ద్ధరథానికముతోడ భీము: బొడవెన్ భూమీశ్వరుం డుద్ధతిన్. 384

ధృష్టద్యుమ్నుఁడు ద్రోణునితో యుద్ధము సేయుట

సం. 8-73-97

తే. అంత నొం డొకసారథి యతిరయమున
జటులహయములఁ బూన్పఁ బాంచాల సుతుఁడు
దనరథమునకు ద్రగ్గునఁ జని పరాక్ర
మాభిరాముఁడై గురునిపై నడరెఁ బెలుచ. 385

వ. ఇట్లు ధృష్టద్యుమ్నుండు గడఁగి యెప్పటియట్ల కుంభసంభవుతోడం
బెనంగుచుండ భీమసేనుండును. 386

క. తనయరదంబు విశోకుఁడు
గొని వచ్చిన నెలమి నెక్కి క్రూరోత్సాహం
బునఁ దనుఁ బొదివిన దుర్యో
ధనుమీఁద నిశాతవిశిఖతతి నిగిడించెన్.. 387

క. కురుపతి యొకనారాచం
బురమున నాఁటింప భీముఁ డుగ్రత నేసెన్
గురుతరశరత్రయంబున
గరములు వక్షమును నాఁటఁ గౌరవనాథున్. 388

వ. దాని కతండు చలింపక వృకోదరుపై వివిధశరంబు లేసె నతని
తమ్ములు దలకడచి యాభీమసేనుం బట్టికొన నుత్సహించి యెప్పటి
యట్ల బెట్టిదంబుగాఁ గవిసినం గని యక్కుమారుల నభిమన్యుద్రౌప
దేయులును ధృష్టకేతుకేకయులునుం దాఁకి రట్లు వారును నమ్మా
రుఱియుం గూడి దారుణభంగిం దలయుముట సైరింపం జాలక. 389

క. విటిగి భవత్సుతనివహం
బటిముటిఁ గనుకనిఁ జనంగ ననిలనుతుం డే
డ్తెఱ నెగచి వగచె వా రం
దఱుఁ దనచేఁ జచ్చు టపుడు దప్పుటకుఁ గడున్. 390

క. తమ్ములఁ దోలిన నతిరౌ
ద్రమ్ముగఁ గోపించి యన్న దలపడియెను సై
న్యమ్ముఁ బురికొలిపికొని రభ
సమ్మున భీమాదియోధసంఘముతోడన్. 391

క. అపరాహ్ణసమయమున న
ట్లుపమాతీతాతిఘోరయుద్ధం బయ్యెన్
రిపుభయదభుజుఁడు భీమున
కపరిమితబలుండు గురుధరాధీశునకున్. 392

సీ. తదవసరంబునఁ బొదివి వికర్ణుండుఁ
జిత్రసేనుఁడు పార్థపుత్త్రమీఁదఁ
గవిసిన నతఁడు వికర్ణురథ్యంబుఁ
గూల్చి యాతనిపయిఁ గుప్పె కోల
లిరువది నాఁటింప నరదంబు డిగి భీతి
యూన నాతఁడు చిత్రసేనురథము
పై కేఁగె ద్రౌపదిపట్టు లేవురు భీము
నకు నడ్డపడి కురునాథుఁ దాఁకి
తే. మేను నెత్తురు వఱ్ఱుగా మెఱుఁగుటమ్మి
లేయ వారలఁ దలపడి యేనునార
సముల రారాజువో నేసి సరభసముగఁ
దటిమె గాంగేయుఁ డరిసేనఁ దటియుఁ జొచ్చె. 393

క. చొచ్చి చతురంగ వితతులు
విచ్చనటులు సేయుటయును విల్వచ్చుఁడు వే
వచ్చి తలపడినఁ బురికొని
యచ్చట నిరువాఁగు నట్టలాడం బోరెన్. 394

అ. రక్తనదులలోన రథయానపాత్రముల్
వఱపి యోధవరులు బాహుబలము
వెలయ సమరకేళి సలిపిరి శూరత
నేచి కడఁగి యోల రాచి రాచి. 895

వ. అంత నరుణకిరణుం డన్వర్థాభిధానుఁ డగుచు వచ్చిన వేగిరపడి
వాయునందనుండు సుయోధను నేఁడ సమయింతు ననుసంరంభం
బున నతనికి సమ్ముఖంబుగాఁ దేరు పఱపించి కదిసి క్రోధమోదంబులు
మనంబునం బెనంగొన నతనిం గను గొని 896

సీ. కడుఁబెద్దకాలంబు గాంక్షించి యున్న యు
త్సవ మిప్డు సమకూర దైవ మిచ్చె
గొంతిసంకటపాటుఁ గోడలిబన్నంబుఁ
దీర్చెదఁ గృష్ణుంకు దెలుప నీవు
సరకు సేయమియును సభలో నులూకునిఁ
బంచి యాడించిన పరుసములును
గక్కించి బీరంబు దక్కించుకొన నీక
తెగఁజూడఁ గాంచితి మగతనంబు

తే. గలిగి మగుడక నిలు మని పలికి యుగ్ర
గతి నెదుర్కొని రథతురంగముల సూతుఁ
జంపి చాపంబు ద్రుంచి విస్ఫారకేతు
దండ మేడ్తెఱ నఱకె భీముండు సెలఁగి. 897

ఉ. వేలోకవిల్లు పుచ్చుకొను వేగము లోనన కౌరవేంద్రు మైఁ
దూఱ వృకోదరుండు పదితూపులు పాములు పుట్టలోనికిం
దూఱినయట్లుగాఁ బ్రబలదోర్బల మేర్పడ నేయ నెమ్మిలన్
గీఱిన మూర్ఛ వచ్చి యెఱుఁగెం దఱచై రుధిరంబు గ్రమ్మఁగన్. 898

వ. అట్టియెడ జయద్రథుండు రథికవరులతోడం గడంగి వడముడిపై
నడరె నప్పుడు కృపాచార్యుండు దుర్యోధనుఁ దనరథంబుమీఁదం
బెట్టికొని తొలంగం గొనిపోయె నఖిమన్యుండును ద్రౌపదేయులును

గేయులును మారితిని మీటి సైంధవుం దలపడినఁ జిత్రసేనుండును
జిత్రుండును జిత్రాక్షుండును జారుచిత్రుండును సులోచనుండును
నందుండును నుపనందుండును రౌద్రంబుగా సౌభద్రుం బొదివిన 399

క. బలియుఁ డగు పార్థపుత్రుఁడుఁ
వలనేర్పడ నొకనినొకని వడి నైదైద
మ్ములఁ జేసి నొంప వారలుఁ
దలఁకక వెస ముంచి రస్త్రధారల నతనిన్. 400

వ. సహోదరులకు సహాయత్వంబు సేయం బూని మున్ను విరథుం డై
పోయినవాఁ డగుటం జేసి. 401

చ. తటిమి వికర్ణుఁ డప్పు తనుఁ దాఁకిన నాయభిమన్యుఁ డల్గి బి
ట్టటు విలు ద్రుంచి సారథి వడఁ దురగంబులఁ జావ సేసి క్రొ
మ్మెఱుఁగులతోడఁ దద్ధ్వజము మేదినిఁ గూలఁగఁ జేసి యంగముల్
గిరికొన బాణములఁ నినిచెఁ గేలిమెయిం బటుదర్ప మేర్పడన్. 402

వ. ఱట్లు నొచ్చిన వికర్ణుం గనుంగొని కురుకుమారు లొక్కపెట్ట కవ్వడి
కొడుకుపై నురవడించిన. 408

ఉ. ఏవురుద్రౌపదేయులును నేడ్తెఱ నాతని కడ్డ మై తురం
గావళి నొంచియుం బడగ లన్నియుఁ ద్రుంచియు నంపవానలం
జేవ సెడంగ ముంచియునుఁ జేడ్పడఁ జేయఁగ నీతనూభవుల్
వోవక వారితో మఱియుఁ బోరిరి పిగ్గున బీర మెక్కఁగన్, 404

వ. అట్టియెడ నకులనందనుం డగుశతానీకుండు బహుప్రకారబాణంబుల
వివిధ విక్రమకీడ సలుపుబలుపుఁ గనుంగొని కేకయపాంచాలపతులు
బాసట యై చటులతరతురంగమాతంగస్యందనందోహంబులం బఱపి
కడిమి నెఱపి రిప్పరుసునం బ్రతివీరుల నఱుముటయు నప్పుడు పతం
గుండు పశ్చిమాచల శృంగంబు మఱుంగుపడుటయుం జూచి గాంగే
యుం డంత్యకాలకాలాకృతిం గడంగి పటువిశిఖవితానంబుల వేఁడిమి
సూపి యమ్మోహరంబు దెరల్చి తనమొనల మరల్చి కొని సమరంబు

సాలించి శిబిరంబున కరిగెఁ బాండు సూనులును మేనులు వెడవెడ
చెమర్ప విడిదలకుం జని రని యట్లు సంజయుం డాఅవదివసంబు నావా
వఁబుతెఱం గెటింగించె నప్పుడు. 405

క. క్ష్మీరమర్దనునిచే
నిమ్మొయి నోటారఁ బెక్కు లేటులు వడి ద
ర్ప మ్మొడలి మూర్ఛ మునిఁగియుఁ
గ్రమ్మఱఁ గురునాథుఁ డెట్లు గడఁగెనో యనికిన్. 406

వ. అని సకౌతుకంబుగాఁ బలికిన. 407

ఉ. భూరితపోవిశేషపరిపూర్ణమృదుస్థిరహృత్కరండవి
స్తార నివాసతంత్ర ఘనసారవిధాపరమాభిరామరే
ఖారమణీయ లోకహితకారిమహాకరణీయ ఘోరసం
సారదురామయాపదవసాయక నిత్యఫలప్రదాయకా. 408

క. పారాశర్యప్రముఖో
దారమునీంద్రాంతరంగ ధామాంతర్వి
స్ఫార ప్రభా పటల వి
స్తారోజ్జ్వల దీపరూపతా స్తవనీయా. 409

మాలిని. అసురదళనలీలా వ్యాప్తి దీప్తారళోచి
ర్లసిత పరశుగాఢాలంకృతప్రౌఢముద్రా
భ్యసనమహితబాహాప్రస్ఫురత్కాంతిహృద్యా
వాసనసురభివిద్యా హంసనాద్వైకవేద్యా. 410

గద్యము. ఇది శ్రీమదుభయకవిమిత్ర కొమ్మనామాత్యపుత్ర
బుధారాధనవిరాజి తిక్కనసోమయాజి ప్రణీతం బయిన
శ్రీ మహాభారతంబున భీష్మపర్వంబునందు
ద్వితీయాశ్వాసము.

శ్రీమదాంధ్ర మహాభారతము

భీష్మపర్వము - తృతీయాశ్వాసము

శ్రీవిలసనత్వగురుగౌ
రీవిభ్రమ రమ్యచాతురీస్ఫీకృశస
ద్భావ నిరుపాధికానం
దావహకరుణానుభావ హరిహరనాథా. 1

భీష్మ గాంధారేయుల సంవాదము

సం 6-7-8

వ. దేవా వైశంపాయనుఁడు జనమేజయున కిట్లనియె. 2

తే. భండనంబునఁ దనయుండు గం డడంగి
పోక విని తీవ్ర ఖేదంబుఁ బొంది యంబి
కాతనూభవుఁ డప్ప, డాసూతపుత్త్రి
నడిగె నుత్తరవర్తన మాదరమున. 3

వ. అడుగుటయు నతం డతని కిట్లను నాఁటిరేయి గాంగేయుతోడ
గాంధారేయుండు. 4

ఆ. మనము పూఁచి పట్టి మొన లేర్చికొని పోవఁ
బాండురాజసుతులబలము గవిసి
గాసి చేయునదియుఁ గాక నీముందటఁ
బవనతనయుచేత భంగపడితి 5

క. నిను గొని గెలిచెదఁ గుంతీ
తనయుల నని యున్నతలఁపు దప్పించెదు నీ

వనిమిషుల సైనఁ జేకొన
వని మొన వా రింతబలియు రగు టేమి యొకో. 6

క. అనిన విని నవ్వి యతఁ డి
ట్లను నిం తన నేల నన్ను ననినా యొడ లో
మినచోటుఁ గలదె పెఱయో
ధనికాయం బైన నకట తలఁకదె చెపుమా. 7

వ. పాండవుల జయింప నలవి గా దని యెప్పుడుం జెప్పుదు సైన నఱలేక
నీకు జయంబు గోరి పోరెద వగవ కుండుము. 8

భీష్ముని సప్తమదివసయుద్ధక్రమము
నం. 6-77-11

క. అన విని యూఱుడి నిద్రా
జనితసుఖం బంది రేప జనపతి యనికిం
జనుటయు భీష్ముఁడు బలమె
ల్లను నెఱయఁగఁ దీర్చె మండలవ్యూహముగన్. 9

వ. అందు నడుమ నరనాథుం డొప్పి యుండెఁ దమ్ములుఁ జేయం గల
దొరలును సూరెల నిలిచి రంతం బాండవులును భండనంబునకు వెడలి
రయ్యుధిష్ఠిరుండు మనమొనలం గనుంగొని వజ్రవ్యూహంబు గల్పింపు
మని సేనాపతిం బనుప నతండును దత్ప్రకారంబున సైన్యంబు
సన్నద్ధంబు సేసిన నది పరబలంబు మెచ్చక తటిమి తూర్యధ్వను
లెసఁగం దాఁకె నప్పుడు ద్రోణుండు విరాటుని ద్రౌణి శిఖండిని
దుర్యోధనుండు ధృష్టద్యుమ్ను ని మద్రపతి గవలను విందానువిందులు
యుధామన్యునిఁ బెక్కండ్రురాజులు భీభత్సుని మార్కొనిరి భీమ
సేనుండు గృతవర్మను సౌభద్రుండు చిత్రసేన దుశ్శాసన వికర్ణులను
ఘటోత్కచుండు భగదత్తుని సాత్యకి యలఁబుసుని ధృష్టకేతుండు
భూరిశ్రవసునిఁ జేకితానుండు గృపాచార్యుని ధర్మసూనుండు శ్రుతా
యుపును బలువురు భూపతులు భీష్మునిం దలపడి రట్టియెడఁ గృష్ణు
నితో జిష్ణుం డి ట్లనియె. 10

తే. భీష్ముఁ డొడ్డిన మేర్చిన బెడఁగు సాల
నొప్పెఁ గౌరవయోధుల యుబ్బు మెఱసె
నృపు లసేకులు వామీఁద నిగిడి రేను
బిక్కు వఱచెదఁ జూడ మీ యుక్కు మెఱసి. 11

వ. అని పలికి గొనయంబు సారించి. 12

క. జననాథులవైఁ బెల్లే
సిన వారలు నొక్కఁ బెట్ట చెలఁగి ముకుందా
ర్జునులఁ బటుబాణవర్ష ం
బున ముంచిన నార్చె నీదుపుత్రబలంబుల్. 13

వ. అప్పు డింద్రనందనుండు గోపించి యైంద్రాస్త్రంబు ప్రయోగించిన. 14

మ. అది యాబాణము లెల్ల మాన్చి నరనాథాంగంబులన్ గీఱి యు
న్మదశుండాలహయాళిఁ గూల్చి రభసోన్మాదక్రియన్ సంభ్రమ
ప్రద మై మందర మంబుధిం గలఁచు దర్ప ం బొప్ప నొప్పించుడుం
దదనీకంబులు వాఱి భీష్మరథ మాధారంబుగా నిల్చినన్. 15

వ. త్రిగర్తపతి మెద లయిన యమ్మహీపతులం దెరలి తమతమ సైన్యం
బులు సన్న నెలవులకుం జని యొదుంగుటయు గాంగేయుండు గడం
గుటయుం గని రాజులతో రారా జిట్లనియె. 16

క. సేనాసమేతుఁ డగు నరు
వై నొక్కఁడ భీష్ముఁ డడర బలువిడిమైఁ దో
ర్వై నడవ వలదె యింతటి
మానిసులకు నేను జూడ మరలం దగునే. 17

వ. అనిన విని యాభూపాలనికరం బాలంబునకు నూలుకొని సురనదీసూను
నిరుగెలంకులం గూడుకొనియె నప్పుడు. 18

సీ. గురుఁడు విరాటుని కోదండకేతుదం
డఁబులఁ ద్రుంచె రెండంబకములఁ
నతఁడు వేఱొకవింట నాచార్యమేనును
సూతుని మూఁడేసి సునిశితాస్త్ర
ముల నొంచి ఘోటకమ్ముల నాలుగింటనో
నేసి చాపమునిడ మెడల రెంట
నేసిన నతఁడు ద న్నెనిమిదియమ్ముల
విరథుఁ జేసిన సుతునరద మెక్కి

తే. యతఁడు దానును గూడి వాలంప వెల్లి
ముంచుటయుఁ గుంభజుండు గోపించి దొడ్డ
నారసం బేయ నమ్మత్స్యనాథతనయు
నురము వడిఁ గాఁడి వీఁపున నుచ్చిపోయె. 19

వ. ఇట్లు క్రూరనారాచఁబు బెట్టు దాఁకిన. 20

క. విల్లును నమ్ములు విడుచుచుఁ
ద్రెళ్లుటయును శంఖుఁ జూచి ధృతి గలఁగి జనం
బెల్లను జూట విరాటుఁడు
దల్లడమునఁ బాఱి విచ్చే ద త్సైన్యంబుల్. 21

వ. అట్టిసమయంబున శిఖండి గురుపుత్త్రిఫాలంబునఁ బటునారాచత్ర
యంబు నాఁటించిన నతం డలిగి యొక్క వెట్ట వెక్కమ్ములఁ
దురంగసూతకేతు చాపంబుల నుగ్గు సేసినం బలకయు వాలునుంగొని
నేల కుటికి పాంచాలనందనుండు సాళువంబు చందంబునం గవిసి
యశ్వత్థామ యేయుబాణంబులు గృపాణంబునఁ ద్రుంచుచుం గదిసిన
నతండు కోపించి. 22

తే. పలక పటీయలుగాఁ జేసి యలుఁగు దునిమి
యొడల వాలంపపొది నింప నొల్లఁబోక
ద్రుపదపుత్రుండు గరవాలు దునియ వైవ
నడుఁము బొడి నేసె నాచార్యనందనుండు, 23

వ. శిఖండియు సాత్యకిరథం బెక్కఁ దదవసరంబున ధృష్టద్యుమ్నుండు.

ధృష్టద్యుమ్ననిచే దుర్యోధనుండు విరథుఁడై పోవుట

సం. 6-78-44

క. శరములు కురుపతిమీఁదం
గురిసిన నతఁ డతనిమేనఁ గ్రూరాస్త్రంబుల్
సరభసమున నింపఁగ స
త్వరముగ నాద్రుపదసుతుఁడు దచ్చాపంబున్. 25

వ. తుండంబులు గావించి. 26

క. మఱియు నొకవిల్లు గొనున
త్తెఱపిన విరథుఁడుగఁ జేయ ధృతిఁ గరవాలం
బుఱక గొని విభుఁడు నేలకు
నుఱికి యతనిమీఁద నడరె నుగ్రాకృతి యై. 27

వ. అట్టియెడ సౌబలుండు రయంబున నెయిది యన్నరపతిం దనరథంబు మీఁదికిఁ దిగిచికొని పోయె సాత్యకి యలంబుసుని నలఘువిశిఖవృష్టిం బొదివిన నద్దనుజుం డర్ధచంద్రబాణంబున దద్బాణాసనంబు దుండంబులు సేసి యంగమ్ముల వాలమ్ములు గీలించి మాయ లొనర్చి యతిఘోరంబుగాఁ బేర్చిన నాశినివంశవరుం డచలుం డై యైంద్రాస్త్ర ప్రయోగంబున నమ్మాయ మాయించి యతని వెగడుపఱచిన నతఁడు వెఱచఱచి పఱచిన నయ్యాదవసింహుండు సింహనాదంబు సేసి కురుబలంబులపయిం గవిసె నప్పుడు. 28

క. కృతవర్మ యేచి మారుత
సుతుపయిఁ దఱుముటయు నతఁడు సూతుని దురగ
ప్రతతిం బడ నేసి మహో
ద్ధతి మార్గణమయము సేసెఁ దద్గాత్రంబున్. 29

వ. ఇట్లు విరథుండను విశిఖశతదేహుండును నై యతం డేదువెరిఁగినట్లు నీదుమఱంది యగు వృషకునరదఁబుమీఁది కరిగె ననిలతనయుండును

మనగఱుఘటలవైఁ జటురయంబునం దనరథంబు బఱవె ననిన విని
ధృతరాష్ట్రుండు సంజయున కిట్లనియె. 30

క. విఱుగుట నొచ్చుట మనదెసఁ
దఱచుగ నాడెదవు పాండుతనయులబల మే
డ్తెఱ దఱుఁగక పెనఁగుట పలు
మఱుఁ జెప్పెద వకట యేమిమాయయొ తలఁపన్. 31

వ. అనిన విని సంజయుం డతని కిట్లను మనవారుఁ దా మోపినభంగి
బెనంగుదురు సముద్రంబు సొచ్చిన యేరులుం బోలెఁ బాండవసేనం
బొచ్చి తమ దర్పంబులు మెఱయ లే రది తప్పుగాఁ గొనరాదు నీ
తప్పునఁ బాటిల్లిన చేటునకు శోకింపం బని లేదు సమరప్రకారం బవ
ధరింపు మవంతిదేశాధీశు లగు విందానువిందులం బటుబాణపరం పరలం
గప్పి యుధామన్యుం డేచి యనువిందు విరథుం జేసిన నతండు విందు
స్యందనం బెక్కుటయు నప్పాంచాలవంశవరుండు. 32

క. విందునిసారథి నొక కో
లం దునిమిన వాహనములు గలంగంబడి పా
ఱెం దేరు దిగిచికొని మగు
డం దద్బల మెల్లఁ దల్లడముఁ బొందె వడిన్. 33

వ. అట్టి సంకులసమరంబున. 34

క. భగదత్తునేనుఁ గడరిన
వెగడునఁ బాండవుల మొనలు విఱుగుటయు మహా
నగ మేటివేగ మూఁగిన
పగిది ఘటోత్కచుఁడు దాని పరు వుడిగించెన్. 35

సీ. దనుజేంద్రు నిలుచుట గని సైన్యమెప్పటి
యట్టుల పురికొని యనికిఁ బొంచె
నా ఘటోత్కచుడు బాణావళి వఱపిన
భగదత్తుఁ డదియెల్ల మగుడఁ జేసి

పటుతోమరంబులు పదునాలు గడరింప
నవి ద్రుంచి డెబ్బదియమ్ము లేసి
యసుర యార్చినఁ బేర్చి యాతఁడు విరథుఁ జే
సినవాఁడు శక్తి వైచిన నతండు

వే. నడుమఁ దునుమాడి వడిఁ బెక్కు నారసముల
నొంప దైత్యుండు నముచి నిలింపపతికి
కాఁగినట్లోడి పాఱె నబ్బలముఁ గడిమి
నెగచెఁ బ్రాగ్జ్యోతిషాధీశుఁ డిభముఁ బఱపి. 86

ఆ. శల్యుమీఁదఁ గవలు శరవృష్టి గురిసిన
నగుచు విరథు జేసె నకులు నతఁడు
వార లప్పు డొక్కతేరెక్కి యడరిన
రౌద్ర మెసఁగ నొంచె మద్ర విభుఁడు. 87

చ. ధృతి బలు పొప్ప నిల్చి సహదేవుఁడు ద్రేకనినారసంబు గ్రూ
రత నుర మాడ నేయ నది రక్తము సోఁకక యుచ్చి పోవుడున్
మృతుఁడునుబోలెఁ దేరిపయి మేటిమగం డగు మద్రమేదినీ
పతి వడినం గలంగె నరపాలక కౌరవరాజసైన్యముల్. 88

ప. ఇట్లు మూర్ఛితుం డయిన శల్యుం జూచి సారథి రథంబు దొలంగందోలి
కొని పోయిన గనుంగొని కవలు సింహనాదంబు నేసి శంఖంబులఁ
బూరించి రంతం గమల కాంధవుండు దివస మధ్యోపేతుం డయ్యె
నట్టిసమయంబున యమసూనుండు భ్రుకుటాయువ్వై దొమ్మిదియ
మ్ములు నిగిడించిన నతండు వాని మగిడించి నిశాతసాయకస్తకంబు
శరింంబున గ్రుచ్చినం గోపించి యుధిష్ఠిరుండు వరాహకర్ణశరాసా
రంబున వాని వక్షస్థలంబు ద్రచ్చి వెడందవాతి యమ్మునం గేతు
వుం దునిమిన నతండు. 89

ఉ. వెండియు నేడుబాణములు వే తొడి ధర్మజు నొవ్వ నేయ నా
తండు మహోగ్రకోపమునఁ దత్తురగంబులఁ జంపి తద్ధను
ర్దండముఁ ద్రుంచి తత్తనుపు రక్తమయంబుగఁ జేయ వాఁడు భీ
తుం డయి పాఱె నీబలము దూలఁగ నబ్బల ముబ్బి క్రాలఁగన్. 90

చేకితానకృపాచార్యుల ద్వంద్వయుద్ధము

సం 6-81-'0

తే. చేకితానుండు గృపుపై శితశరములు
గురిసె నాతండు విల్లును గుఱ్ఱములను
వ్రయ్యలుగఁ జేయ గద గొని రథము డిగ్గి
సరభసంబుగఁ జని కృపు విరథుఁ జేసి. 41

వ. అయ్యాదవసింహుడు వెనుకకు లఘించి పోయినం గృపాచార్యుండు పదాఱమ్మ లెమ్మిలం గీలించుటయు నతండు గదాదండంబు వైవ నగ్గాతముండు తుండంబులు సేసినం జేకితానుండు రయంబున రథంబుమీఁదికరకరవాలంబు గొని మెఱుంగు మెఱిసినట్లు పఱతెం చిన శారద్వతుండు నిశాతకృపాణపాణియై ధరణి కెఱఁగి యేడ్తెఱ నతనిం గవిపి నొప్పించి యతనిచేత నొచ్చె న ట్లిరువురు మూర్ఛిల్లి మేదిని వ్రాలిన.

క. ఇద్దెస సుబలతనూజుఁడు
నద్దెసఁ గరకవ్షణుఁడు రయం బెసఁగఁగ న
య్యిద్దఱఁ దమరథములపై
గ్రద్దన నిడికొని తొలంగఁగఁగా జని రధిపా. 43

వ. చేదిపతి యగుధృష్టకేతుండు భూరిశ్రవసునిం దొంబదితూపుల నేపారి యేసిన నొచ్చి కోపించి యాసోమదత్తతనయుండు.

క. నానాస్త్రంబుల హయముల
మేనులు దునియలుగఁ జేసి మెయి నారసముల్
వే నాటించిన నతఁడు శ
తానీకునిరథముపైకి నరిగెం బెలుచన్. 45

వ. దుశ్శాసన వికర్ణ చిత్రసేనులతో సుభద్రాసూనునకు మహాయుద్ధం బయ్యె నందు వారల నందఱ నాసంక్రందనపౌత్త్రుండు విరథులం జేసి వృకోదరు వచనంబులు దలంచి యలంచుచుండెం గాని సము

యింపం డయ్యె నట్టి సమయంబున శాంతనవుండు వారిం గైకొని యనేక రాజరథికులతోడం గూడ నన్నరనందనుపై నురవడించిన నాభూపతులు పలుపురు ప్రౌఢు లగుటయు నయ్యభిమన్యుఁ డొక్కరుండు బాలుండు నగుటయుం జూచి సవ్యసాచి శౌరితో నిట్లనియె.

క. ఉక్కు మిగిలి జగతీశులు
వెక్కండ్రు రయంబు మెఱయ భీష్మ సహితు లై
యొక్కటఁ దోఁతెంచెద రా
దిక్కునఁ బోనిమ్ము రథము దీవ్రస్ఫురణన్. 47

వ. అని వారలవలను సూప నచ్యుతుం డట్ల చేయం ద్రిగర్తపతి దన మొనలకుం దలకడచి కవ్వడి మార్కొనుటయు నతండు.

క. మీపీటి కెల్ల మేటివి
నీ విట్లు గడంగి తిచట నిక్కమ పోరం
గావలయుఁ జుమీ యనుచు శ
రావృతుఁ గావించె సూతహయసహితముగన్. 49

వ. అట్టియెడం గౌరవసైన్యంబు గాండీవిపై నొక్కపెట్ట యడరినం బాండవ బలంబు లతనికిం దలకడచి తలపడిన సందడి కయ్యం బయ్యె నా సంక్రందననందనుండు రాజులగపులకుం గవిసి కేతనంబులు నటీకియు సారథిరథికరథ్యంబుల ప్రాణంబులు వెఱికియు నాతపత్రచామరంబులు పొడిసేసియుఁ జాపంబులు రూపఱఁ జేసియుఁ వర్మంబులు వ్రచ్చియు మర్మంబుల మార్గణంబులు గ్రుచ్చియు సర్వాంగంబులు నొంచియుఁ దలలు ద్రుంచియు విహరించుచుండ నపరాహ్ణం బయ్యెఁ ద్రిగర్తనాథుండు వెండియుం బేర్చి యెదిర్చిన. 50

తే. అతనిరథరథకులు శక్రసుతునీమీఁద
గడఁగి ముప్పదియిద్దఱు గవియుటయును
నవ్వి యఱువదినాలుగు నారసముల
నక్కిరీటి యారథికుల నవనిఁ గూల్చె. 51

క. ఇలఁ బడిన సహాచరులఁ గని
యలిగి సుళర్మ్ముండు దాఁకె నర్జును నతనిం
దలకడచి శిఖండిప్రభృ
తులు నిగిడిరి వారిమీఁద ద్రుపపజ్ఞాతుల్. 52

వ. ధనంజయుండును దనకు దుర్యోధనసైంధవు లగ్గం బై యున్నను
గ్రేఁగంటం జూచుచు గాంగేయుపై నడరె నప్పుడు దన్నుఁదొడర
వచ్చు శల్యు నాదరింపక ధర్మ్మతనయుం డనితలనయమాద్రీతనయ
సహితుండై పార్థునకు బాసట యై భీష్మ్ముని దెసకు నడరె నిట్లు
పాండవపంచకంబుతోఁ బెనంగు శాంతనవుం గనుంగొని కురుపతి
యును సింధురాజును బరవసంబు నేసి యప్పాండవేయులం దాఁకిన.

క. శలశల్యచిత్రసేనులు
బలియుం డగు కృపునిఁ గూడి పాండుకుమారా
వలిమీఁదఁ గవిసి వాల
మ్ములు గురిసి రతండు సూచి మోదం బందన్. 54

వ. తదవసరంబున శిఖండి దేవవ్రతున కెదిర్చిన నొండు సేయ నొల్లమి
నాతండు కోదండంబు దుండంబులు సేసి పిఱుసనఁ జేయుటయుఁ
బాండవాగ్రజుండు వానిప్రతిజ్ఞావచనంబు లెత్తి చెప్పి మొగమోడక
యదల్చినం బురికొని యప్పాంచాలపతిసూనుండు సురనదీసూను
మార్కొనుటయు మద్రనాథుం డెడసొచ్చి మహోనలాస్త్రంబు ప్రయో
గించిన దానికిం దలంకక వారించి వాఁడును వారుణాస్త్రం బేసిన
నతండు తత్ప్రతిహతి గావించె గాంగేయుండును ధర్మ్మతనయుకేతు
చాపదండంబులు ద్రుంచి యార్చినం బేర్చి భీముండు గదగొని రథఁబు
డిగ్గి రారాజుపయిం గవియుటయుఁ దత్సమయంబునం దలమిగిలి
జయద్రథుండు రౌద్రం బెసంగ వేగంబు మెఱసి మెఱుంగుటమ్మి
లేనూ అతనిపై నడరింప నతండు సరకు సేయక శరంబులు గద
జడియుచుం గదిసి యమ్మారుతి సింధురాజ వాయంబులం జదియ
మోఁదిన నాసైంధవుండు. 55

క. ఉక్కటి యొండొకని రథం
బెక్కుటయున్ దొరలు దెరలి యేడ్తెఱ సెడి రా
దిక్కు ప్రజ విచ్చె నప్పుడు
గ్రక్కునఁ బతి భీముమీఁదఁ గవిసెం బెలుచన్. 56

క. ఎడఁ బొంచి చిత్రసేనుఁడు
వడముడివై నేయ నతఁడు వై చెం గోపం
బడరఁగ గద నది యుగ్రపుఁ
బిడుగుక్రియన్ మెఱసి పఱచె బిట్టుగఁ జనలన్. 57

తే. అట్లు వచ్చు నాగదఁ గని యచటియోధు
లనికి తమతమమీఁదన యడరు ననియుఁ
దలఁచి యొదిఁగిరి రాజుఁ దలఁప రైరి
ప్రాణభయ మెట్టివారిఁ గీడ్పఱుప కున్నె. 58

క. అడిదముఁ బలుకయునుం గొని
చిడిముడి వడ కపుడు చిత్రసేనుం డులికెం
బుడమికి రథహయసూతులఁ
బొడిపొడి గావించెఁ బవనపుత్త్రనిగదయున్. 59

వ. ఇట్లు చిత్రసేనుండు విరథుం డైన వికర్ణుం డతనిం దనరథం బెక్కించుకొని పోయె నట్టియెడ. 60

ఆ. గంగాపుత్రుఁడు పాండవాగ్రజునియుగ్యంబుల్ మహిం గూల్చి స
ర్వాంగంబుల్ వెస నొంప నాఁతడు సమున్యగ్రోధుఁడై శక్తి వై
చెం గంపింపక త్రుంచెఁ దాత విభుఁడున్ శీఘ్రంబ మాద్రీసుతో
త్తుంగస్యందన మెక్కి నొంచెను సరిత్సానుండు మాద్రేయులన్. 61

క. తమ్ములఁ నొంచిన నగ్రజుఁ
డుమ్మలికముతోడ బెరయు నుత్సాహమునం
ద మ్మంతఱఁ బురికొలుపఁగ
నమ్మొన నృపు లెల్లఁ దాఁకి రప్పుడు భీష్మున్. 62

వ- ఇట్లు పలువురు ధరణీశు లురవడించినం బెక్కుమృగంబులు మార్కొని నం జెలంగు సింగంబుచందంబున నలిరేఁగి సురనదీసూనుండు వెరవు గలవనపాలకుండు శాఖఫలంబులు దిగఁ ద్రోడు చందంబున మెఱుంగు లడరువెడందవాతీయమ్మల నమ్మహీశుల తలలు డొల్ల నేయుచు మండలచారి యై విహరించుచున్న వెఱఁగుపడి పాండవులు సూచు చుండ శిఖండికోదండపాండిత్యంబు మెఱయుచుం గదిసినఁ గ్రీడించి యతండు సృంజయసైన్యంబు పయిం దఱిమి దైన్యంబు నొందించె నట్టిసమయఁబున. 68

సీ. సాత్యకి యేచి ధృష్టద్యుమ్నుఁడును దానుఁ
గురుసైన్యములఁ గలగుండు వెట్ట
విందానువిందులు వెసఁ దాఁకి ద్రుపదుని
కొడుకుగుఱ్ఱంబులఁ గూల్చుటయును
విరథుఁ డై హరితమ్మునరదంబుపై కతఁ
డేఁగిన ధర్మ్మజుఁ డెల్లబలముఁ
గవియించి యిరువురఁ గైకొని తటిమినఁ
బ్రజకుఁ జేపిచి రారాజు గడఁగఁ

తే. దమ్ములును భీష్ముఁడును ధర్మ్మతనయు సమద
సేనఁ బొదివిన వాసవసూనుఁ డడర
ద్రోణుఁ దాతని మార్కొని బాణజాల
పిహితముగఁ జేసె రోదసీకుహర మెల్ల. 64

వ. ఇవ్విధంబున నాచార్యుం డేచిన నతనిప్రాపున భవత్సేనలు సెలంగి పైకొనియె నయ్యవసరంబున ధర్మ్మతనయుండు దనయెలుంగు సూపిన నగ్గలిక నాతనిమొగ్గరంబున మొనలు బెరసి పరుసఁదనంబు సూపి యేపునం బెనంగుచుండ నినుండు దర్శనీయమండలుం డగుచు నపర శైలశిఖరగతుఁ డయ్యె నయ్యెడ సంజకెంజాయ నెఱయ నెత్తురుఱే ఱులపయి వడిం దేలిపోవుపీనుంగులం దివిచికొని చనుభూతభేతాళ సమ్మర్దంబులను సమరతలప్రాంతపతితంబు లైనశవంబులం గైకొని చెలంగు సృగాలంబులరవంబులను దత్సమయం బతిఘోరం బగుటయుఁ

ద్రిగర్తపతి ప్రముఖు లగుజగతీశుల వెగడుపఱచి మెఱసిన సవ్య
సాచియు సైంధవాదివసుంధరాపతులం జిక్కువడం జేసి యుక్కు
మీఱిన మారుతియుం దమయన్నకుం బొడసూపి నిలిచిన నతండు
సైన్యంబుల నివర్తింప నియమించి సమస్తపరిజనపరివృతుం డై. 65

తే. విడిదలకుఁ బోయె నపుడు నీకొడుకు లెల్ల
నాపగానందనునికడ కరుగుదెంచి
బలము లన్నింటిఁ దివియంగఁ బనిచి మరలి
రాత్మసన్నివేశంబుల కతఁడుఁ దారు. 66

వ. సప్తమదివసరజనీసమయావసానం బగుటయు. 67

భీష్ముని యష్టమదివస యుద్ధక్రమము

సం. 6-88-1

క. భూపోత్తమ విను పాండు
ధ్మాపాలతనూభవులును గౌరవులును నా
టోపంబున సంగరకే
లీపరు లై వెడలి రుగ్రలీలలు మెఱయన్. 68

వ. అట్టియెడం గురుపితామహుండు గూర్మవ్యూహంబు దీర్చినం గనుం
గొని ధర్మతనయుండు ధృష్టద్యుమ్ను నాలోకించి కౌరవవ్యూహంబు
సూచితే దీనికిఁ బ్రతివ్యూహం బెయ్యది దాని సంఘటింపు మనిన నతండు
శృంగాటకవ్యూహంబు వన్నె నిట్లు రెండుసైన్యంబులు మోహరించి
యుత్సాహంబులు మెఱయ భేరీమృదంగాదితూర్యంబులు మొరయం
దలపడినఁ బటువేతిత్రాతపరస్పరసంఘట్టనంబులం బొగలేమి మంట
లెగయం జటులస్యందనమాతంగతురంగభటకదంబకంబుల గమనవే
గంబున నెగయు పరాగపటలంబు లంబరంబునం బరఁగనీక తత్తద
నీకానేకరక్తధారాసారంబు లడరి యడంగించిన నతిరౌద్రంబునఁ
బెనంగు నాసమయంబున. 69

క. మీతండ్రి సింహనాద
స్ఫీతముఖుం డగుచు నాత్మసేన గడచినన్
భీతిం జాండవయోధ
వ్రాతము మార్కొనక యొయ్యెగె వసుధాధీశా. 70

చ. అనిలతనూజుఁ డొక్కరుఁడు నార్చుచు భీష్మ నెదిర్చి సూతుఁ జం
పిన రథ మీడ్చికొంచుఁ గురుబృందము గొందల మంద నశ్వముల్
వెనుకకుఁ జాఁప నప్డు పృథివీవర పాండవసేన యుబ్బె నీ
తనయుఁడు భీరుకట్టెమరఁ దాఁకె సునాభుఁడు విక్రమోద్ధతిన్. 71

సునాభుఁడు మొదలగు కురుకుమారులు భీమునిచేఁ జచ్చుట

సం. 6-94-12

ఆ. అట్లు దాఁకుటయు బకాంతకుఁ డంత్యకా
లాంతకుడు వోలె నలిగి బొమలు
ముడి వడంగ నొక్కవెడఁదయమ్మునఁ దల
నటికి వైచి పెలుచ నవ్వె నధిప. 72

వ. ఇట్లు సునాభుండు వడుట గనుంగొని కోపాటోపంబునఁ దత్సోదరు
లగు నాదిత్యకేతుండును నపరాజితుండును బవ్యోశియుఁ బండితుం
డును గుండధారుండును విశాలాక్షుండు మహోదరుండును వృకో
దరుపై నొక్క పెట్ట కదిసి పెక్కువిధమ్మ లగు నమ్మాలం బెక్కింట
నొప్పించిన నప్పాండవ వీరుండు రోషాతిభీషణుండై యేరికిం దేటి
చూడరాక పటుభల్లంబున నతిశితక్షురప్రముఖంబున శితప్రదరంబున
శాతక్షురికాముఖంబున దీప్తార్ధచంద్రాంబకంబున ఖరనారాచంబునఁ
గ్రూరబాణంబున నక్కనూరసప్తకంబు సమవర్తిసమీపంబున
కనిచినం దక్కటికుమారు లుక్కుదక్కి వెఱఁగుపడి యంతంత
నొదిఁగిన. 73

తే నాఁడు సభ నాడినంతయు నేఁడ చేయు
నట్టు లున్నాఁడు మొనతల ననిలసుతుఁడు

విదురుఁ లుకులు దలకూడె వేయు నేల
యనుచు వెఱఁ జూచు చుండిరి మనుజపతులు. 74

క. నీవు తనూజుల దుర్వినయావేశం బుడుపవై తి వది దుర్దళలం
గావింప నింకఁ జావక
పోవచ్చునె వారి కనిలపుత్త్రుని చేతన్ 75

వ. అది యట్లుండె నప్పుడు సుయోధనుండు దనచుట్టు నున్న యోధ
వీరులం గలయంగనుంగొని భీమసేను మార్కొనం బంచి భీష్ముకడకుం
జని శోకగద్గదకంఠుం డగుచు నతనితో ని ట్లనియె. 76

ఉ. ఇమ్మెయిఁ గిట్టి వాయుసుతుఁ డేపునఁ గోలుమసంగి పొంగి నా
తమ్ములఁ జంపఁగా నకట తప్పక చూచెదు గాని రోషశో
కమ్ములు లేవు తోడువడఁ గా దని నిశ్చితో యున్న వారు నొ
క్కమ్మడిఁ జావఁ గోరి యిటు లూరక యుండితొ కౌరవోత్తమా 77

వ. అనిన విని నదీసూనుండు దాను నెదురు శోకించి యతని కి ట్లనియె. 78

క. ఇది మున్న యేను ద్రోణుఁడు
విదురుండును జెప్పినదియ విన వప్పుడు బె
ట్టిదు లగుపాండుతనూజుల
కెదు రై నిర్జింప వళ మె యీశున కై నన్. 79

తే. మనకుమారులలోన నయ్యనిలతనయు
ఖారి కగపడువాని నెవ్వారి కై నఁ
గావఁ దలకొన శక్యంబు గాదు మనకు
నడలఁ బనిలేదు దీనకి నధపతనయ 80

క వీరస్వర్గము ధనముఁగఁ
బోరుము నీ వింక నొండుబుద్ధు లుడుగు మేఁ
బోరెద నోపినమెయిఁ దెగి
పోరఁ జయ మైన దానిఁ బోఁ ద్రోచెదమే. 81

వ. అనియె నని చెప్పిన విని వైచిత్రవీర్యుండు. 82

తే. గురు.డు భీష్ముండుఁ గలుగంగఁ గురుకుమారు
లిట్టు వొలిసెపరే మున్న యింతవట్టు
దల్లియును నేనుఁ జెప్పినఁ బొల్ల సేసి
దానిఫల మిప్పు డాసుయోధనుఁడు గనియె. 83

వ. ఇంక నమ్మాట లాడుట గతజల సేతుబంధనంబు దానిం జాలింపు మట్లు కురుకుమారులచావు గనుంగొని గాంగేయకుంభసంభవులు పదంపడి యేమి సేసి రని యడుగుటయు సూతనందనుం డంబికానందనున కిట్లను భీష్ముండు భయంకరాకారుం డై మారుతిపయిం దేరు వఱపె నతనిం గని ధర్మనందనుఁడు సేయి వీచిన ధృష్టద్యుమ్నశిఖండిసాత్యకులు దలకడచి యతనితోఁ దలపడి రంతకు మున్న దుర్యోధనుపనుపునఁ గవిసినరథికులమీఁదం జేకొనా ద్రౌపదేయసహితంబుగా సవ్యసాచి యడరె నభిమన్యుండును హైడింబుండును ధార్తరాష్ట్రులదెసం దటీమి రిత్తె ఱంగున మూఁడుగట్టిమొత్తమ్ములు బెట్టిసంబు సేయ మనబలంబులుం బోక వెనంగుచుండె నట్టియెడ. 84

క. ద్రోణాచార్యుఁడు ద్రుపద
క్షోణీశ్వరుమోహారంబు సుడివడి దివి గీ
ర్వాణులు గీర్తింపఁగ బటు
బాణపరంపర లనేక భంగులఁ బఱపెన్. 85

క. కరిఘటలు మీఁద భీష్ముఁడు
సరభసముగ నేయునారసంబుల ద్రెళ్ళ్ ై
ధరఁ బడి రూపఱినను దిన
కరుకరములఁ దమము విరియుగతి దో.చె నృపాఁ 86

క. ఆటీముటీ గుట్టుపుదడములఁ
గటికి కవలు రౌద్రరసమహోగ్రాకృతు లై
నటుకిన నచ్చట రథములు
వటుపఁగ రా దయ్యె నుభయబలయోధులకున్. 87

తే నరుఁడు రథికజనంబుపై సరభసముగ
నేయఁ గేయూరహారతశ్శ్యాయశకల
వితతి నిల యొప్పె రాలిన విఁధపుష్ప
పుంజమునఁ బోల్పు నుద్యానభూమి వోలె. 89

వ. అప్పు డిరావంతుండు. 89

క. తురగనికరంబుతోడం
గురుసైన్యము దటీయఁ జొచ్చుకోల్తల సూడం
గర మొప్పె ఘనివహంగో
త్కరముపయిం గవియు డేగతండంబుగతిన్. 90

వ. ఇట్లుక్కుమిగిలి యెక్కిన యర్జునునందనుం గనుంగొని శకునితమ్ములు
శకుండును శర్మవంతుండును వృషకుండును నార్జవుండును గజుండును
గవాక్షుండును గుట్టపుమొత్తంబులతో నగ్గలిక నతనిపై వాహనంబు
లం బఱపి పిఱుదివియక చాయిచాయి దాఁకినట్లు దాఁకి రయ్యారు
వాఁగును విచిత్రంబుగాఁ బోర నయ్యార్వ్వురు గాంధారకుమారులు
నయ్యిరావంతుం బొదివి సెలకట్టెలవాట్ల డొంకెనపోట్ల నొప్పించిన
బరిగోలలపోటులు దాఁకినం గినిసినగంధగజంబుచందం బై. 91

ఆ. అతఁడు ధన్వి యగుట నళ్వంబు దొలఁగ దాఁ
టించి తిరిగి యాకడిందిమగల
నారసములు పెక్కు నాఁటించి నొప్పించి
వెగడు వఱచె సురలు వొగడుచుండ. 92

వ. అట్టియెడ. 93

క. మునుపోటులఁ బడి నొచ్చుట
దనగుఱ్ఱము వడినఁ బడక ధరణికి లంఘిం
చెను వెఱపు లేక వేరు
క్కునఁ బటుఖడ్గంబు వెఱికికొనుచు రయమునన్. 94

వ. ఱట్లు భూచారి యయిన భుజగరాజదౌహిత్రుం జూచి యేచి యా
సుబలసూనులు సుట్టుముట్టి. 95

క. పొడువఁగ వ్రేయఁగ నతఁడుం
గడు నుఱి వగు నేర్పు కడిమికలిమిం దనవ్రై
బడకుండఁ గృపాణమ్మునఁ
గడుఁజిత్రపుగతుల జడిసెఁ గైదువు లెల్లన్. 96

వ. ఆకౌతులు వీఁడు గాలుమానిసి యగుటం జేసి మనకు నొప్పింప వెర
వుగా దయ్యెడు ననుదుర్విచారంబున. 97

ఆ. ఆర్వురును గడంగి హాయముల డిగిపటు
ఖడ్గదీప్తు లడరఁ గదియుటయును
భ్రమరి తిరిగి వారిఁ బంభ్రెండుదునియలు
సేసి క్రీడికొడుకు సెలఁగి యార్చె. 98

క. వెక్కస మందుచుఁ గురుపతి
రక్కసుతో ననియె నియ్యురగదౌహిత్రుం
డొక్కడఁ మనసైన్యంబు
ల్సక్కడఁచుచు నున్నవాఁ డలంబుస కంచే. 99

అలంబుసునిచేత నిరావంతుఁడు మృతుం డగుట

సం. 6-86-48

వ. అని యాతనివలన చూపినం గనుంగొని వైతేయనాథుండు. 100

ఆ. కడఁగి నడచి మాయ గావింప నయ్యారా
వంతు నశ్వసేన యంతసేన
పుట్టి వారిమీఁద బురికొని తలపడి
సమయఁ జేసె నదియు సమసె నధిప. 101

వ అయ్యారావంతుం డొక్కరుండును బొలివోనివిక్రమంబున నలంబసుని మార్కొని రయంబు మెఱయ మెఱుంగు మెఱసినట్లు గవిసి కరవాలంబున విల్లు దునిమిన దనుజుండు వినువీథి కెగసి మాయాశరంబుల నతని నొప్పించినం గోపించి గగనంబునకు లంఘించి. 102

క. ఘనఖడ్గంబున వానిం
దునుమ నలంబసుఁడు దోడుతో నుజ్జ్వల యౌ
వనరూపము గ్రొత్తగఁ గై
కొని పెనఁగం బెనఁగఁ బార్థుకొడు కచలుం డై. 103

క. జననీవంశంబునఁ గల
యనుపమమాయానుభావ మాత్మఁ దలఁచి శే
షునిచందం బగు రూపం
బున బేర్చి యనేకనాగపుంజముతోడన్. 104

చ. ఆడరిన దానవుండు గరుఁడాకృతిఁ గైకొని మాయతోడ లో
పడ భుజగంబులం బొదివి పట్టి రయంబున ద్రుంగి యప్డు చే
డ్పడు నరుపట్టి కంఠము గృపాణమునం దెగ వ్రేయ మేదినిం
బడి మొగ మెవ్వో బూర్ణశశిభాతి వికారము లేని చెన్నునన్. 105

వ. అంత వియత్తలం బుదాత్తమిహిరమండలమండితమధ్యం బయ్యె నని చెప్పిన విని ధృతరాష్ట్రుం డయ్యారావంతుండు వడినం బాండవులును వారి యోధవీరులును జేసినతెఱంగు సెప్పు మనవుడు సంజయుఁ డతని కిట్లనియె. 106

తో. తోడంబుట్టువు పాటు సూచి యలుకన్ దుర్వారశుంభద్గతిన్
హైడింబుండు మహాసురేంద్రులు గజేంద్రారూఢు లై సంగర
క్రీడాలోలతఁ దన్ను మీఱి విలయాగ్నిం బోల దిక్చక్ర మ
ల్లాడన్ బెట్టుగ నార్చి చొచ్చె గురుసైన్యంబున్ మహోగ్రంబుగన్. 107

చ. కరమున నున్న శూలమునఁ గ్రమ్మి మెఱుంగులు శత్రుసైన్యభీ
కరములుగా గజాశ్వభటకాయములన్ గుది గ్రుచ్చినట్లుగాఁ

జెరువుచు వచ్చువానిఁ గురుసింహుఁడు సూచి మదాంధసింధురో
త్కరరథసాతిభీషణముగాఁ గవిసెం బటువిక్రమోద్ధతిన్. 108

క. వంగాధిపతియు శౌర్యో
త్తుంగతనుం డగుచు నీసఁతుం డలరఁగ దై
త్యుం గదిసె గాఢమదమా
తంగఘటలతోడ నపుడు దారుణభంగిన్. 109

వ. ఇట్లు దన్ను బెట్టు గిట్టిన కరినికరంబులం గని పొంగి కరవాలంబు
గొని యడరి ఘటోత్కచుండు. 110

క. కరదంతకర్ణమస్తక
చరణము లవి తోఁపకుండు చందముగా ని
ష్ఠురవిక్రమకేళివి
స్ఫురణంబున రూపుమాపె సురలు నుతింపన్. 111

వ. ఇవ్విధంబున గజంబులు వొలిసిన గజపురనాథుండు రోషంబున నురవ
డించి నారాచవృష్టి ముంచి వేగవంతుండును విద్యుజ్జిహ్వుండును
బహ్వోశియు ననుదనుజప్రధాననాయకులం బ్రేతపతిపురంబున కనిచి
యాభీమసేనతనయు తనువున నిశాతశరములు నించినం గోదండపాణి
యై క్రోధాగ్నిజ్వాలలు నిగుడువడువునఁ బటుబాణజ్వాలలు నిగిడించి
కదిసి కురుపతి నవలోకించి యాఘటోత్కచుం డిట్లనియె. 112

ఉ. పాడియు సత్యముం గలుగు పాండుతనూజుల కీవు దొల్లి యె
ప్పాడిమెయిన్ సభం గరము భంగ మొనర్చితి నాఁటియందఱుం
జూడఁగ నేఁడు తత్ఫలము సూపెద నీ కని మూదలించి మై
నాడఁగ నేసెఁ గృష్ణభుజగావలిఁ బోలిన నారసంబులన్. 113

క. దానికిఁ జల మెడలక నీ
నూనుం డాపవననూనుసూనునిమేనం
దా నుగ్రశరము లిరువది
యేను వెసం గీలుగొలిపె నిభపురనాథా. 114

తే. అసుర కినిసి కృతాంతజిహ్వాయునుబోని
శక్తి యెత్తిన నమ్మహీశ్వరున కపుడు
వంగపతి యడ్డపడుటయు వానిగజముఁ
గూల వైచిన నాతండు నేల కుఱికె. 115

క. ఏనుంగు వడిన నచ్చటి
సేనలు దెరలుటయు రాజసింహుఁడు దన్నుం
దాన పురికొల్పికొనిన వెఱి
వూనక దానవునియెదుర నొక్కఁడ నిలిచెన్. 116

క. నిలిచి మహాస్త్రం బెఱుమం
టలు గ్రమ్మఁగఁ బెలుచ నేయుటయు నడుమన చె
క్కలు గాఁగ నేసి దిక్కులు
నలిగులిగా నతఁడు సింహనాదము సేసెన్. 117

వ. ఱట్లు సేసిన విని గాంగేయుండు గురుపక్షయోధవీరులం గలయం
గనుంగొని. 118

క. భీముని తనయుం డత్యు
ద్దామగతిన్ రాజుఁ దొడరి తత్కరటిఘటా
స్తోమంబు గూల్చి యాతని
పై మారి మసంగినట్లు బలువిడిఁ గవిసెన్. 119

వ. ఆఘటోత్కచుండు దనిజులకు దుర్జయుండు మీరు వేవేగ రారాజుం
గూడికొనుం డనిన సేనాపతి పలుకులకు గురుకృపాశ్వత్థామ చిత్ర
సేనులు బృహద్బల శాల్వకావంతీనాథభూరిశ్రవసులును సైంధవసోమ
దత్తవివింశతి వికర్ణులు నేకోద్యోగంబునం దమతమ యనుచరు లైన
యోధవీరసహస్రసంబులతో రథంబులు దోలికొని చని భవత్తనయుం
బరివేష్టించి హిడింబాతనయుం దాఁకిన నతండును దైతేయబలంబులం
గొని బలిమి మెఱసి నిలిచి మార్కొనియె నారెండుసైన్యంబులు
నొండొంటి కెదిర్చి వేర్చి వెనంగుచుండ నాభీమసేననందనుం డాచార్య

ప్రభృతులగు నాహన్నిద్దఱపై బహుప్రకారక్రూరబాణంబులు వరగింప నందు. 120

ఘటోత్కచుండు ద్రోణాచార్యప్రభృతులతో యుద్ధంబు సేయుట.

సం. 6-88-25

క. కొందఱ సూతులు వొలిసిరి
కొందలి చాపములు దునిసెఁ గొందఱ చటుల
స్యందనహయాళి వడియెను
గొందఱ యంగములు ద్రవ్సెఁ గురుకులముఖ్యా. 121

వ. ఇట్లతిరథమహారథులం జిక్కుపఱచినరక్కసున కలిగి రయంబున సాధనంబులు సమకట్టికొని రభసంబున నాకుంభసంభవాది ద్వాదశ రథికవరులు నొక్కపెట్ట చుట్టుముట్టి మహాస్త్రజ్వాలాజాలంబులం బొదివిన. 122

ఆ. ఓర్వరాక దానవోత్తముఁ డంబర
వీథి కెగసి పోయి విపులరవము
నెలఁగఁ బెలుచ నడరి జీమూతభంగి దు
ర్దాంతుఁ డైనఁ జూచి ధర్మసుతుఁడు. 128

వ. భీమసేనునితో ని ట్లనియె నిక్కడ భీష్మాహారిం బడిన పాంచాలబలం బులఁ బరిపాలింపను నక్కడ నాచార్యాదుల కగపడ్డ ఘటోత్కచుం గావను వలసి యున్నయది యివ్వలనం గవ్వడి గలండు నీ వవ్వలనికి వేగంబ యరుగు మనిన సింహానాదంబు సేయుచు. 124

క. కౌరవబలములు సుడివడ
మారుతి గవియుటయు మెఱసి మార్కొని ఱురుధా
త్రీరమణుఁ డర్ధచంద్రా
కారశరము దొడిగి ధనువు గ్రక్కునఁ దునిమెన్. 125

తే. తునిమి తోడన క్రొవ్వాఁడి దొడ్డనార
సంబు భీమునివక్షస్థ్సలంబు దూఱి

నేయుటయు సోలఁ గని ద్రౌపదేయు లడరఁ
గడఁగె సౌభద్రుఁడును ఘటోత్కచుఁడుఁ గలనె. 126

వ. ఇట్లు దండ్రి నొచ్చినఁ బాండుపౌత్త్రులు నీపుత్త్రునివై నొక్కవెట్ట
మిక్కుటం బగుకోపంబునం గవిసిన. 127

చ. కని కృపకాహ్లికాదిరథికప్రకరంబు గడంగి వారి మా
ర్కొని పెనఁగంగ దేజీ కడుఁ గ్రూరత నేచిన మాఁకతాత్మజుం
డెనసి గురుండు రక్తపరిషిక్తునిఁ జేసిన నాతఁ డల్గి యా
తని నొకనారసంబున నుదగ్రత మూర్ఛ మునుంగ నేసినన్. 128

మ. ధనురాచార్యునిఁ జూచి తత్తనయుఁడున్ ధాత్రీశుఁడున్ భీము మా
ర్కొని రాతం డెలనవ్వు చెన్నుగ గదాఘోరాకృతిం దేరు డి
గ్గిన యాలోనన తేజీ ద్రోణుఁడు గడంగెం జూచి తోడ్తె కృపా
దినికాయంబుఁ గడంగి వాయుసుతుపైఁ దీవ్రాస్త్రముల్ నింపఁగన్. 129

క. ఏపున హిడింబసుతుఁడును
ద్రౌపదిపుత్త్రులు సుభద్రతనయుఁడుఁ గోపో
ద్దీపితు లై వారలయా
టోపముఁ గుదియించి రతిపటుప్రదరములన్. 130

వ. అప్పు డనూపభూపాలుండును భీమసేనసఖత్వశోలుండు నగు నీలుండు
నశ్వత్థామం దొడరి నొచ్చినం గని ఘటోత్కచుండు. 131

క. తలపడి యగ్గురునందనుఁ
జలమున నొప్పింప గురుఁడు సరభసముగ ను
జ్జ్వలబాణావృతుఁ జేసిన
బలమతి దనుజుండు మాయఁ బన్నెఁ గుపితుఁ డై. 132

వ. ఇవ్విధంబున హిడింబాసూనుండు సేసినమాయం జేసి. 133

క. గురుఁడు మొదలైనయాప
న్నిరువురుఁ గురుపతియు నొవ్వనేటులఁ బడి నె

తురు దొరఁగ సోలి సంగర
ధరణిం బడినట్లు దోఁచెఁ దత్సేనలకున్. 184

చ. కనుఁగొని సైన్యముల్ వెఱిగి క్రందుకొనన్ వెసఁ జారఁ నాపగా
తనయుఁడు సేన నాగి యివి దైత్యులమాయలుగాని బొంకు బొం
కని యెలుఁగెత్తి చెప్పఁగ భయంబున నమ్మకపోయె నట్లువో
యినఁ జనుదెంచెఁ గౌరవమహీశుఁడు దీనత భీష్మపాలికిన్. 185

వ. వచ్చి యిట్లనియె. 186

క. నీవును ద్రోణుఁడు గలుగం
గా వైరులచేత నేను గష్టపడితిఁగా
దే వారితోడఁ దలపడి
చావొండెను విజయమొండె సంపాదింతున్. 187

చ. అన విని నవ్వి పాండవులయంతటివారికిఁ గాక నీకు మా
ర్కొన నగు నయ్య యిప్పరుసు కుత్సితవర్తన మిట్టి దుస్తరం
బునఁ దగులావు సేయ మముబోఁటులు లేరె చలంబు డింపు మీ
వని పతితోడఁ జెప్పి సరిదాత్మజుఁ డప్పుడు ప్రాభవంబునన్. 188

వ. భగదత్తు నాలోకించి, 189

క. దనుజు లొనరించు మాయలు
నినుఁ జేరవు వారి గెలుతు నీ విప్పుడ యీ
జనపతి మెచ్చఁగ నా దై
త్యుని గెలువుము నీదు సేనతో నడరి వడిన్. 140

వ. అనినం ప్రాగ్జ్యోతిషపతి మేటినుగండు గావున నమ్మాటకుం బొంగి
సింగం బడరిన చందంబున నార్చి సుప్రతీకంబు నెక్కి సేనా
సమేతుం డై. 141

తే. పరగి తోఁతెంచు పాండవబలముమీఁదఁ
గవియుటయు నంతనంతఁ గౌరవులమూఁక

మరలి యేఁప్పడఁ జూచి యమ్మాట యపుడు
నిజముగాఁ గొని యాజికి నిగిడె మగుడ. 142

వ. ఇట్లుభయసైన్యంబులుం దలపడిన సందడికయ్యంబున నపరాహ్ణం బగు
చునుండ. 143

క. నగపతియుఁ బోనిగజపతిఁ
దగ నేడ్తెర నెక్కి ప్రబల దైత్యబలముతో
నిగుడఁగ ఘటోత్కచుం డా
భగదత్తునిమీద గవిసెఁ బార్థివముఖ్యా. 144

వ. తదవసరంబున వృకోదరుం డరదంబు రయంబు మెఱయ నయ్యభిమన్యు
ద్రౌపదేయప్రముఖులుం దానును హైడింబునకుం దోడై కడంగె
నట్టియెడ. 145

ఆ. పొదివి పలుపు రేయఁ బొడువ వ్రేయఁగ భగ
దత్తుదంతి రక్తధార లొప్పెఁ
జెలువు రెట్టిగాఁగ జేవుఱు సెలయేఱు
లున్నతాచలమున నురలునట్లు. 146

క. శూలంబున హైడింబుఁడు
గాలాకృతితోడ వైవఁగా నది పొడి యై
రాలెడునట్లుగ మగఁటిమి
వ్రాలిన భగదత్తుఁ డేసె వడి భల్లమునన్. 147

వ. ఇ ట్లేసి యార్చి వెండియు 148

ఆ. భీముహారుల గూల్చి వేర్చి సౌభద్రాది
యోధవరులనెల్ల నుఱక తఱచు
టంపవానఁ దడిపి హాయరథభటసమూ
హాంబుఁ జంపె సమదహస్తిఁ బఱపి. 149

క. మందరము మహాంభోనిధి
యందుఁ దిరుగునట్లు పాండవానీకములో
నం దిరిగి సుప్రతీక మ
మందగతిం జంపెఁ బెక్కు మాతంగములన్. 150

క. అలిగి దశార్ణాధీశుఁడు
గొలిపెను భగదత్తుమీదఁ గ్రూర గజమును
జ్వలము లగు నతనితోమర
ములతాఁకున నది చలించి మొగతిరిగె వెసన్. 151

వ. అవ్విధంబునం బోరు భగదత్తుం గనుంగొని గండుమిగిలి కురు విభుండు
గురు కృపాది యోధవీర సమేతంబుగాఁ, దటిమినం దమబలంబులు
గోలాహలబహుళంబు లగుటయుఁ బాండవాగ్రజుండు పార్థపాంచాల
పురస్సరుం డై యవ్వలనికిం గ్రొవ్వలరం గోల్తఁ జేసె నట్టి సమ
యంబున. 152

—: అర్జునుఁ డిరావంతుఁడు చచ్చుట భీమునిచే విని దుఃఖించుట :—

సం. 6–92–1

క. నరుఁడు ధనుర్గుణరావ
స్ఫురణంబును దేవదత్తభూరిరవము నం
బరము పగిలింప నానా
శరములఁ గురుసైన్యసరభసత్వం బుడిపెన్. 153

ఆ. అపుడు సేరి భీముఁ డతనికి భుజగేంద్ర
కన్యకాసుతుండు గలనఁ బడుట
నల్లఁ జెప్పుటయును నడలి యెచ్చట నని
యడిగి యతఁడు సూప నచటి కరిగి. 154

వ. దనుజఖండితుండయి పడియున్న యయ్యిరావంతు శరీరంబు గనుంగొని
యాధనంజయుండు. 155

చ. ఘనతర శోకవేగమునఁ గన్నుల నీళులు నించి యాసుయో
ధను నవినీతియుం బిదప ధర్మతనూజుఁడు సంధి గోరి ప
ల్కినతగవుం గడంగి యనికిం దలకొన్న నిజోద్యమంబుఁ దో
చిన విధిఁ బట్టుచున్ వినుతి సేయుచు రోయుచునుండె నయ్యెడన్. 156

వ. ఇట్లు పుత్రశోకానలసంతప్తచిత్తుండగు సవ్యసాచిం జూచి గోవిందుండు
మందస్మితంబు సేసిన. 157

క. కని యతఁడు దెలిసి నీచే
వినినది యిది మున్ను దీని విడిచితి నహితం
బన తేరు నడపు కురుబల
వినిపాతనపాటవమున విహరించుటకున్. 158

వ. అని బలికినం బద్మనాభుండు రథంబు రయంబున మనమొనపయిం
బఱపం బార్థుండు పటుబాణపరంపరలు వరగింప భగదత్తుండును
గృపాచార్యుండును ద్రిగర్తపతియును భీష్ముం గూడుకొని యా క్రీడి
నెదిర్చిరి సాత్యకి యడరినం గృతవర్మ బాహ్లికులు మార్కొనిరి
మారుతి గవిసినం గుంభసంభవుండు దలపడియె నతని ప్రాపున నేపు
మిగిలి నీపుత్త్రికు లాబకమర్దను మర్దింపం గడంగి కవిసిన. 159

క. గురునంపవెల్లి నాఁగుచు
సరభసముగ వారిమీఁద శరవర్షంబుల్
గురియుచు వారలయమ్ములఁ
దెరలక భీముండు పటుగతిస్యందనుఁ డై. 160

వ. సమరక్రీడ సలిపి కురుకుమారులు దొరగించు నారావధారల నొచ్చి
యాజ్యధారాక్రాంతుం డైన యర్చిష్మంతుండునుంబోలె మం డి
యుద్దండకోదండసైపుణ్యంబు సూపినం గుండభేదియు ననా
ధృష్యుండును గనకధ్వజుండును విరావియు సుబాహుండును దీర్ఘ
లోచనుండును దీర్ఘనిద్రం బొందిరి వెఱవారు వెఱచఱచి విఱిగిపఱచిన
నజంబుల వెనుకొను వృకంబు విధంబున వృకోదరుండు దోర్విలాసంబు
మెఱసె నప్పుడు ప్రౌద్ధగ్రుంకుచుండ నీ వెద్దకొడుకు బలుమొనలం

బురికొల్పికొని చలంబున గోల్తలు నేసినం గాంతేయవ్యూహంబులు
నఖినవోత్సాహంబునం బోక వెనంగిన. 161

తే. ధరణి నెత్తుటఁ దోఁగి యాభరణకాయ
శస్త్రఖండజాలంబులఁ జాలఁ బొలిచెఁ
బలుచగాకుండఁ గుంకుమ మలఁది పెట్టి
తెఱఁగు తొడవులు దొడిగిన తెఱువవోలె. 162

వ. అంత. 163

క. తిమిరము గవిసినఁ బాండవ
సమితియుఁ గౌరవులు రణము సాలించి నివా
సములకుఁ దగఁ జని రయ్యా
ష్టమయామిని ముదితపటువిషాదం డగుచున్. 164

క. కురువిభుఁడు నగరు సొచ్చియుఁ
జొరమిన గాంధారవిభుని సూతతనూజుం
ద్వరితముగఁ బిలువు మని యా
తురతం బలుమాఱుఁ జెప్పె దుశ్శాసనుతోన్. 165

వ. చెప్పిన నతండు వారిం గూర్చికొని వచ్చుటయు నేకాంతంబున నమ్మహీ
కాంతుండు వారలతో నిట్లనియె గాంగేయగురుకృపాశ్వత్థామలు
మధ్యస్థు లై పాండవబలంబులం జెలఁచునట్టి సంరంభంబునకుం జొరరు
మన సేనలు నానాఁటికి సన్నంబు లై సమయుచువచ్చెనేమి సేయంగల
వార మనిన విని రాధేయుండు రణక్రీడాలంపటుం డై. 166

క. నరనాథ యింక భీష్మని
దురమునకుం దేకు మేను దోర్బలవిభవో
ద్ధురతం బాండుకుమారో
త్కరముం దఱ్ఱునలన్ మదం బడఁగింతున్. 167

క. అని పలికిన విని దుశ్శా
సనుఁ గనుఁగొని మనము వోయి శాంతనవునిభం

డన ముడిపి వ త్త మని చె
ప్పి నరేంద్రుఁడు వీడుకొల్పఁ బెఱవారిఁ దగన్. 168

వ. ఱట్లు కర్ణసౌబలుల నిజనివాసంబుఁకుం బోవంబనిచి బహుప్రకారసౌరభ
సంవాసితంబు లగుజలంబుల జలకం బాడి పరమసురభిచందనాను
లేపంబులను జీనిచీనాంబరపరిధానంబులను మహనీయ మాల్యాభర
ణంబులను బ్రస్ఫీతమణిమయభూషణధారణంబులను దగ నలంకృతుం
డై తమ్ములుం దగు వారలుం బరివేష్టింపఁ బరిమళపరంపరాభాసిత
నూతనతైలధారాభిషేకప్రదీపితంబు లయిన కరదీపికాసహస్రంబులు
వెలుంగ వేత్రహస్తులు దొలంగు తొలంగుం డని సందడి నెడఁ గలుగ
జడియ వందిసందోహంబులు సంకీర్తనంబులుఁ జేయ మాగధమంజుల
గానంబులు వీనులం బొరయఁ శాతకపఠనరవంబుల మనంబు రంజిల్ల
రమణీయరత్నఖచితం బగు రథం బెక్కి మందమందగమనంబున
మందాకినీనందనమందిరంబు సేరం జని తదీయద్వారంబునం దేరు
డిగ్గి దుశ్శాసనుమఁ జేయి కరతలంబున నవలంబించి యల్లన నడచి
యుచితప్రకారంబునం బ్రవేశించి యప్పితామహపాదంబులకుం బ్రణా
మంబులు సేసి తత్పీఠసమీపంబున సమంచితకనకాసనఁబున నతం డనుప
నాసీనుం డై చేతులు మొగిచి యమ్మనుజపతి యతనితో ని ట్లనియె.

మ. నిను ము న్నెంతయు నమ్మి పాండవుల యున్మేషఁబు నేఁ జీరికిం
గొన సీపోరెడుచందముల్ దెలియఁ బెక్కుల్ సూచితిం జేరి చే
రి నయం బిచ్చుచు నొంప నూల్కొనక వారిం బట్టి పాలార్చె దొం
డన నేరం గురుముఖ్య యింక నిట నీవాలంబు సాలింపవే. 170

చ. అనిమొన దేవదానవుల కైనను మార్కొన రాదు నిన్ను నేఁ
డెనిమిదినాళ్ళు లయ్యె సమయింపవు నొంపవు సవ్యసాచి న
ప్పని యటు లుండనిమ్ము నినుఁ బ్రార్థన సేసెద నింతవట్టు నా
చనవునఁ బోవ నిచ్చి నృపసత్తమ పోరికిఁ గర్ణుఁ బంపవే. 171

వ. అనవుడు. 172

క. అమ్మాట మనమునకు వా
లమ్మై కాఁకుటయు భీష్మఁ డత్యంతవిషా
దమ్మున నించుకవడి మౌ
నమ్మున దగం చాల్చియుండె నతవదనుం డై. 173

వ. పదంపడి నిట్టూర్పు నిగిడించి మొగం బెగయించి భూపాలు నాలో
కించి. 174

క. తలకొని సీకుం బ్రాణం
బులు డాఁపక యోపినట్లు పోరఁగ నిమ్మై
బలుకఁ దగునె యక్కట నా
వలనం గల భక్తి యొల్ల వమ్మునఁ గలయన్. 175

వ. అని పలికి యలుక వొడమి వెండియు. 176

సీ. కాల్వఁడే మహనీయభాండవం బింద్రుని
నమరగణంబుతో విముఖుఁ జేసి
బహుదివ్యశరములు వడయఁడే యెక్కటి
బవరాన మెప్పించి శివునిచేత
గంధర్వులకు నోడి కర్ణుండు నీతమ్ము
లునుకాఁ విడిపించికొనఁడె నిన్ను
నిను ననుఁ ద్రోణు నాతనిపుత్రుఁ గృపుఁ గర్ణు
గెలిచి విరాటుగోవులఁ గొనండె

ఆ. తక్కుఁ బెక్కు లెడలఁ బెక్కండ్ర నేమేమి
నేసె వినమె యట్టి జెట్టి నిన్ని
దినము లిట్లు దొడరి పెనఁగియు నీచేత
నేఁడు వినఁగ వలసె వేఁడిపలుకు. 177

క. తగనిపని యని తలంపక
పగగొంటి వజేయు లైన పాండుసుతులతోఁ
దెగి యింక నీవు రణమున
మగఁటిమి వాటింపు రిత్తమాటల నగునే. 178

వ. అని పలికిన 179

క. గాండీవి గెలువ రాదు వి
ఖండిని జంపంగ వాకుఁ గాదు వినుము న
న్నొండుమగలు మార్కొనినం
జెండుదు నుగ్రముగ మున్న చెప్పితి నీకున్. 180

క. ఏనును నాదళమున ద్రుప
దానీకవిరాటసైన్యయాదవబలసం
తానములతోడఁ బెనఁగెదఁ
బూనుఁడు మీ రెల్లఁ గాండపుత్రుల గెలువన్. 181

ఆ. నడికిరేయి వచ్చి ననుఁ నొవ్వఁ బలికినఁ
గలుగునయ్య భయము గడఁగి నీవు
నడవు మనికి నెల్లి నాచేతిఁ బలుపు సూ
చెదవుగాక వేయి సెప్ప నేల. 182

క. అనినఁ బ్రియమంది నగరికిఁ
జని పతి సుఖనిద్ర సేసి సముచితసమయం
బున మేలు కాంచి కవ్యం
బున కాయిత మయ్యె మేను వొంగారంగన్. 183

వ. ఇట్లు సన్నద్ధుం డయి బలంబుతో వెడలి నీపుత్రుండు భీష్మ నుపల
ఖించి భూపతిప్రకరంబులతో ని ట్లనియె. 184

భీష్ముని నవమదివస యుద్ధము

సం 6-95-1

తే. ఇతఁడు పాంచాలు రాదిగ నెల్ల బలముఁ
జంపి పాండుతనూజుల సమరభూమి
గెలువఁ గలవాఁడ నని రాత్రి వలికె నేఁడు
దటిమి మనలావుఁ జేవయు మెఱయవలయు. 185

క. అని యాడు తులువమాటలు
విని భీభత్సంబు సిగ్గు విపులవిషాదం
బును నొక్కఁ బెట్ట పుట్టఁగ
ననిమిషతటినీతనూజుఁ డతిదుఃఖితుఁ డై. 186

వ. తన్నుం దాన యుపశమించుకొని యున్నం గనుంగొని కౌరవేశ్వరుం డతని క న్నెఱింగినవాఁ డై దుశ్శాసనునితో ని ట్లనియె 187

క. మన మెల్ల బితామహునో
ద్దన యుండుద మదియుఁ గా కితనిముందటఁ బె
ట్టన వలయు శత్రుబలమ
ర్దను లిరువదిరెండువేల రథములవారిన్. 188

వ. అని నియోగించిన నతం డట్ల చేసె నద్ధరణీశుండు గురుకృపా శ్వత్థామల నాలోకించి గాంగేయుం జూపి సత్యవ్రతుం డగు నీతండు శిఖండి మన మెత్తి విడియునాఁడ చెప్పుట మీరెఱుంగుదుర కాదె యన్నీచునకు గోచరంబు గాకుండ నిమ్మహానుభావుం బొదివి కొని రావలయు ననిన వారలు నట్లకాక యని రయ్యమరనదీ సూనుండు సర్వతోభద్రవ్యూహం బొనరిచె నందుఁ గృపాచార్యకృత వర్మశల్యశకునిసుదక్షిణైంధవులును గురుకుమారులుం దానును ముందట నిలిచేఁ దదనుమతిం గుంభసంభవభూరిశ్రవోభగదత్తులు వల పటను సోమదత్తద్రోణవుత్రవిందానువిందులు దాపటను హలాయుధా లంబుసశ్రుతాయువులు వెనుకను ద్రిగర్తప్రకరపరివృతుం డై జన నాథుండు నడుమను నిలిచి రంతకు మున్న కౌంతేయులు సైన్య సమేతంబుగా వెడలి రట్టియెడ నర్జునుండు మనమొగ్గరంబు సూచి ధృష్టద్యుమ్ను న ట్లనియె 189

తే. కంచె గాంగేయు నతని చక్కటి శిఖండిఁ
బెట్టు మీతని మన మెల్లఁ బిండుగట్టి
పొదివికొని వత్త మివ్విధంబునకుఁ దగ ద
శంబుగా మోహరింపు బలంబు నెల్ల. 190

అని విని యతం డట్ల చేయుదు నని సాత్యకివిరాటులు వలపటను
నభిమన్యు పాంచాలకేకయులు దాపటను నకులసహదేవద్రౌపదేయ
పురస్సరుం డైన యుధిష్ఠిరుండు నడుమను జేకితానకుంతిభోజులు
వెనుకనుంగా నొనర్చి యగ్రభాగంబున శిఖండి నునిచి యతనికెలంకుల
డాసి భీమసేనఘటోత్కచు లొక్కవలనను శార్ధుండు దాను నొక్క
దిక్కునను నిలిచి తక్కినయోధవీరుల గలయం జేర్చి గట్టిమొనగా
నమర్చె ని ట్లుభయసైన్యంబులుం బన్ని భేరీశంఖాదినిస్వన
గర్జాస్ఫూర్జితబహుళంబుగా నొండొంటిం దాకె నట్టిసమయంబున.191

క. చెంగట నభిమన్యుండు పి
శంగతురంగప్రచారచంచద్రథుం డై
పొంగి మనదిక్కుప్రజమీం
దం గవిసెం జిచ్చు దూది దరికొనుమాడ్కిన్. 192

వ. ఇట్లు గవిసి.

తే. మెఱసి మండలచారి యై కొఱివి ద్రిప్పి
నట్లు గురుకృపసింధురాజాదు లైన
యోధవీరులు వెగడంద నులివు మిగిలి
తరువఁబడునభ్రిక్రియ సేన దిరుగఁ బడఁగ. 194

వ. ఇట్లు మాఱులేక తఱుముచున్న సౌభద్రుం గనుంగొని కౌరవపతి
యలంబుసుతో నిట్లనియె వీఁడు రెండవయర్జునుం డై మనబలంబులఁ
గలంచుచున్నవాఁ డర్జుననందను నెదుర్కొన నీవకాని మాఱు లే
దేము పాండవుల కడ్డపడి యెదము నీపు వీనిం బొదివి భంజింపుము. 195

అలంబసుఁడు దుర్యోధన ప్రేరితుం డై యభిమన్యునివైఁ గవియుట

సం. 6-86-24

క. అనపుడు నతండు దుర్ధమ
దనుజావలి మున్ను గాఁగఁ దటిమెం గుంభీ
తనయబలము గారాకులు
పెనుగాలిం దూలునట్లు భీతిం జెదరన్. 196

ఉ. అప్పుడు ద్రౌపదేయులు రయంబున నడ్డము సొచ్చి దైత్యులం
గుప్పలుగా మహిం బెలుచఁ గూల్చిన దానవనాథుఁ డమ్ములం
గప్పెఁ గడంగి వారల నఖండ పరాక్రమలీల వారు వాఁ
డొప్పటి తేరికూబరమ యూఁతగ వ్రాలఁగ నేసి యార్చినన్. 197

క. ఆలోనన తెప్పరి లయ
కాలుండునుఁ బోలె నసురగన్నుల నిప్పుల్
రాలఁగ వారలసిడములు
నేలం బడవేసి చాపనికరము ద్రుంచెన్. 198

వ. త్రుంచి నవ్వుచు. 199

తే. ఒకనినొకని నైదైదు మహోగ్రశాసు
రాస్త్రముల నేసి నొంచిన నతనిమదము
సొంపు సోదరవ్యథయును జూచి యడరె
నప్పు డాతనిపై సుభద్రాత్మజుండు. 200

వ. అప్పు డుభయసైన్యంబులవారును వెఱఁగంది 201

క. దనుజుఁడు మాయాధికుఁ డ
ర్జున తనయుఁడు దివ్యశరధరుం డెట్లగునో
యనుచుండఁగ నయ్యిరువురు
నని నేసిరి వృత్రవాసవాకృతి దోఁపన్. 202

క. ఇతరేతరశరకృత శో
ణితధారలు నిగుడ నపుడు నిర్ఝరధార
ద్యుతు లడరఁ బొలుచు నగముల
గతిఁ బొలిచిరి వారలప్రకంపోన్నతు లై. 203

క. దనుజేశ్వరుండు మాయం
బొనరించినఁ దమము గవిసె భూనాయక ఫ
ల్గునసుతుఁడు భాస్కరాంబక
మున వెలుఁ గొనరించె సురసమూహము వొగడన్. 204

తే. అసుర వెండియుఁ బెక్కు మాయలు ఘటింప
శక్రపౌత్త్రేండు దివ్యాస్త్రజాల మడరఁ
జేసి యన్నింటి నడఁగింప చెలఁగి నొంప
రథము డిగి పాఱెఁ బెలుచ నారాఱసుండు. 205

క. రక్కసుఁడు విఱిగినం గడు
నుక్కున సౌభద్రుఁ డడరునురవడి గని న
ల్దిక్కులం బఱచెం దమలోఁ
జిక్కువడుచుఁ గౌరవేంద్రుసేనలు భీతిన్. 206

వ. అప్పుడు పెక్కేంద్రు రథికులతోడం గూడి గాంగేయుం డభిమన్యు
పయిం గవిసిన. 207

తే. అతఁడు దానికిఁ దలఁకక యందఱికును
నన్నిరూపు లై పోరంగ నర్జునుండు
సరభసంబుగ భీష్ముపై నురవడింపఁ
బొంగి యిరువాఁగు నిరువురఁ బొదివె బెగసి. 208

వ. అట్టి సంకులసమరఁబున నభిమన్యుపై నడరు కృపాచార్యుం దాఁకి
సాత్యకి బెడిదంపునారసంబు లేసిన వాని నన్నింటిని నశ్వత్థామ తునిమి
యతని విల్లు ద్రుంచినం గోపించి. 209

క. ఆ సాత్యకి వేఱొకవి
ల్లాసురగతి నెత్తి యుగ్రమగునారాచం
బేసిన నాతడు కేతు
వ్యాసక్తుం డయ్యె మూర్ఛ వచ్చి నరేంద్రా. 210

క. ఆలోనన తెలిసి మెఱుఁగు
వాలికతూ పాతఁ డతని వక్షము నడుమం
గీలించి సిడము గ్రక్కున
నేలం బడనేసి యార్చె నింగి వడంకన్. 211

వ. దానికిం గినిసి శినిమనుమండు పొగరు మిగులు నారాచనిచయంబులం బొదివిన నశ్వత్థామ రావుగ్రస్తుం డగు నుగ్రగభస్తియుంబోలె నైనం గనుంగొని. 212

క. ద్రోణాచార్యుండు సుత
త్రాణపరత్వమునఁ గృష్ణుతమ్మునిపై న
తీణోద్ధతిఁ గవియుడు గీ
ర్వాణాధిపసుతుఁడు వచ్చి వడి నెడఁ జొచ్చెన్. 213

చ. అనవుడు నాంబికేయవసుధాధిపుఁ డిట్లను ద్రోణుఁ డాత్మ న
ర్జునునకు గూర్చు నాతఁడు గురుం గని యెంతయు భక్తి సేయు వా
రని దమలోన నట్లు వెస నప్పుడు చార్కొని యెట్లు వోరిరో
వినఁ గల దేర్పడం జెపుమ విశ్రుతభంగిగ నాకు సంజయా. 214

వ. అనిన నా సూతనందనుం డతని కిట్లనియె. 215

క. శాత్రము దలకొని సంగర
ధాత్రికి నేతెంచి గురులు దండ్రులు దమ్ముల్
పొత్తులు శిష్యులు మామలు
పుత్త్రి లనం గలదె తొడరి పోరనవలయున్. 216

అర్జునుఁడు ద్రోణాచార్యులతో యుద్ధము సేయుట

సం. 6-92-4

వ. వినుము. 217

సీ. అర్జునుం డడరి ద్రోణాచార్య మూఁడు నా
రసముల నేసి యుగ్రంపుటంప
వెల్లువ వఱపిన వెగడొంద కాతఁ డా
తని మేనఁ దూపులు దఱుచు గాఁగ
వాఁటించె నంత భూనాథుండు పురికొల్పఁ
గా ద్రిగర్తులు గురుఁ గడచి కవియ

నరుఁ డేచి వాయుబాణమ్మున నమ్మొనఁ
దూలింపఁ గుంభజు శైలశరము 218

ఆ. వైచి యుడుప నలిగి వాసవి నారాచ
వర్ష మునఁ ద్రిగర్తవరుని పుత్ర
చయముఁ దెరలుచుటయు జనపతి కృపశల్య
బాహ్లికులునుఁ దానుఁ బార్థుఁ దాఁకె.

వ. ఇట్లు దాకుటయు వారల నతండు గన్నెరాకమ్మలం జీకాకుపఱిచె నట్లు గురుండు మొదలైన యందఱకును నా ధనంజయు పోరు దలమునుక లయ్యె గురుపితామహుండు ధర్మసూతి యున్న తిట్ట కుఱికి తలలు చెండాడె శకుని భూరిశ్రవసులు గవలఁదలపడిరి కళింగపతియును భగదత్తుండును నిభసేనలతోడం దొడరి భీమసేనుం బొదివిన. 219

క. గిరి డిగు కేసరిచాడ్పున
నరదము డిగి భ్రమితపటుగదాభీలత నా
కరువలిపట్టియుఁ గవిసినఁ
గరులుఁ దెరలెఁ బవనధూతఘనపంక్తి గతిన్. 220

తే. క్రందుకొని యిట్లు మాతంగఘటలు వీఱుగ
నా శ్రుతాయువుఁ బ్రాగ్జ్యోతిషాధిపతియుఁ
బోక నిలిచి యమ్మారుతపుత్త్రిజోడుఁ
దనువుఁ జించిరి వివిధాస్త్రతతులు వఱపి. 221

వ. అప్పుడు గాంగేయుండు సేయు దారుణ రణంబు ధర్మపుత్రునకు భరం బైన నతం డెలుంగెత్తి పేరుపేరం బిలిచి చేయి వీచిన నా కళింగ నాథ భగదత్తుల విడిచి యపుడుగఱచుచు. 222

క. కలయఁగఁ గరములఁ జరణం
బుల నురమున శోణితంబు బోరనఁ దొరఁగం
దలి రెసఁగిన నడమామిడి
చెలువునఁ బఱతెంచె భీమసేనుఁ డచటికిన్. 223

వ. అంతకుమున్న ధృష్టద్యుమ్న శిఖండి విరాటద్రుపదులు ధర్మనందనున కడ్డపడి భీష్మునై నడరి బహుప్రకార విశిఖంబుల వెగడు పఱచిన నతం డలిగి శిఖండి నేయ నొల్లక యమ్ముల్వువ్వురను మూఁడేసి వాఁడి తూపుల నేసిన నా వీరరథికులు హుతాగ్నిత్రయంబునుం బోలెఁ బ్రజ్వలించి బాణజ్వాలలు నిగిడించి యతని నొప్పించిరి వృకోదరుఁ డద్దెసం గవియుటం గనుంగొని కేకయగణ మైనేయ ద్రౌపదేయులు గూడుకొని కవిసినం గౌరవసేనం జేయంగల మేటిమగ లెల్లను మిన్నేటి కొడుకునకుం దలకడచి వారిం దలపడిన నిరుదెఱంగుల దొరలును బలంబులును నొక్కుమ్మడిం గ్రందుకొన బెరసి పోట్లాడుచుండం జండ రశ్మి వినుపీథి చక్కసగంబునకుం జనుదెంచె నట్టియెడ. 224

తే. రథములను సామజములఁ దురంగమముల
నుఱక నెత్తుటేఱుల నీఁది తఱియ నడచి
పోరి రేటును వ్రేటును బోటు నొక్క
యలవిఁ జెలఁగంగ నుభయసైన్యములవారు. 225

వ. అప్పుడు మన బలంబులజనంబులు 226

క. ధృతరాష్ట్రేండును బుత్త్రులు
నతిలోభంబునఁ బ్రజాక్షయము సేసిరి ధ
ర్మతనూజు గెలువవచ్చునె
మఱి లేరై రింక నేటిమాటలు మనకున్. 227

ఆ. అనుచు వగచు పలుకు లాలించు భీష్మాది
యోధవరులతో సుయోధనుండు
చెనఁటిమాట లేమి వినియెద రనిన వా
రదియు నదియు విననియట్ల పోలె. 228

వ. పరాక్రమక్రీడలు సలుపుచుండి రాసందడికయ్యంబునం గిమ్మీరమర్ద నుండు గదపండువు సేయుచుండె నప్పుడు. 229

క. సరభసముగ సారథి దన
యరదముఁ దెచ్చుటయు కిన్కి యతని శితశర
స్ఫురణాపరిణతి శాఖ్లీకు
విరథుం గావించె సురలు వినుతింపంగన్. 280

తే. చిత్రసేనుండు సౌభద్రుఁ జిత్రబాణ
పాతమున నొంచి యార్చినఁ శాండుపౌత్రుఁ
డతనిసారథిఁ బడ నేసిఁ యంతఁబోక
తురగములఁ జంపి యాతని త్రుళ్లడంచె. 281

వ. అక్కుమారుండును దుర్ముఖునిరథం బెక్కిఁ శాంచాలపతి గుంభ
సంభవుపై నడరి యతని మేన నానాస్త్రంబులు నించిన. 282

క. ద్రోణుఁడు గోపించి తను
త్రాణం బఱువుళ్లు సేసి తనువున రాజ
ద్బాణంబులు గ్రుచ్చిన సం
క్షీణబలుం డై యతండు సిగ్గటి తొలఁగెన్. 283

సీ. తటిమి సుళర్మ్ముండు దాఁకి యర్జును నొంచి
కృష్ణుపై నమ్ములు గీలుగొలుప
నలిగి యన్నరుఁడు వాలంపకాలువలోలి
నడరించుటయు వాని యఖిలబలముఁ
జేతిసమ్మోటలను చేరుకోలల వ్రేసి
యంకుశంబుల నూఁటి యతిరయమున
వాహనంబులఁ దోలు వారును విఁడ్లును
బలకలు వై చుచుఁ బరచువారు
తే. నైన మితండ్రి క్రీడిపై నడర నడుమఁ
జొచ్చె సాత్యకి యన్నదీసుతుఁడు శక్తి
వైవ మెయి వాల్చి యది పట్టి వైచె మగుడ
నాతఁ డాభీష్ముఁ డెడఁ దునుమాడె నధిప. 284

వ. ఇట్లు త్రుంచి. 285

క. ఆలోనన మెయిఁ దొమ్మిది
వాలమ్ములు నాఁటఁ బాండవ వ్యూహము శుం
డాల రథఘోటసుభటా
ళీతలఁ దల కడచి పొదివె భీష్ముని నంతన్. 286

దుర్యోధనుఁడుశకుని దుశ్శాసనుల భీష్మునకు సహాయులుగా బంపుట

సం. 6-101-1

క. కని కౌరవపతి దుశ్శా
సనతో ని ట్లనియెఁ గంఱుఁ శాంతనపునిపై
ఘనసేన ద్రోఁచెఁ జని కై
కొనుఁ డీవును సొబలుఁడు నకుంఠితవృత్తిన్. 287

క. అనవుడు నయ్యిరువురు నే
పునఁ గదియుడుఁ జూచి ధర్మపుత్త్రుఁడు మాద్రీ
తనయులు నడరిన దుర్యో
ధనుఁ డపుడు తురంగమాయుతముఁ బురికొలిపెన్. 288

వ. ఆపదివేవురు నెఱరావుతులు నొక్కపెట్ట శకునిదుశ్శాసనులకుం దలకడచి
యెక్కినం బాండవబలంబు మహామత్స్యసమూహావిహారంబునం
గలంగు మడువునుంబోలె సంక్షోభించినం గోపించి కౌంతేయాగ్రజుం
డును గవలును వివిధవిశిఖపరంపరలు వరగింప ముందటికాళ్లు
దునిసిన ద్రొగ్గతిలంబడియును మోరలు పఱియ లైన నెఱిదప్పం
గూలియు గుండియ లవిసిన నెగసి కెడసియు వాగెలు ద్రెవ్విన
వలియం బాఱియు వాళ్వికులు నేల కొఱగినం జెనఁటి దిరిగియు ననేక
ఘోటకఁబులు రూపఱిన నేపఱి యత్తురంగని కరంబు లేటమొగంబు
వడి చెదరి కనుకనిం బఱచిన. 289

క. భేరీశంఖాదిరవ
స్ఫారత నప్పాండుపుత్రబల మేచుటయుం
గౌరవపతి శల్యునితో
గారవమున నిట్టు లనియెఁ గడు దీనుం డై. 290

క. వెలివిరిసి వచ్చు జలనిధి
పొలుపునఁ దోఁతెంచు ధర్మపుత్రుని బలుగో
ల్తల నిలువరింప నీ వొక
చెలియలికట్ట వయి మమ్ముఁ జేకొను మిచటన్. 241

ఆ. అనుడు నతఁడు పాండవాగ్రజుఁ గవలను
దాఁకి విపులభావమదర్ప మొప్ప
నారసములఁ బొదివి మారిమసంగిన
ట్లయినఁ జూచి నరుఁడు ననిలసుతుఁడు. 242

క. ఒక్కటఁ గడంగి శల్యునిఁ
బెక్కమ్ముల నొంచుటయును భీష్మద్రోణుల్
గ్రక్కునఁ దటి మిన నయ్యిరు
దిక్కుల సైన్యములు నత్యుదీర్ణత బెరసెన్. 243

వ. ఇట్లు గలయఁ బెరసి యపరాహ్ణంబున నుభయచతురంగమథనం
బగు ప్రధనంబు చెల్లె నట్టియెడ భీష్మగ్రీష్మాదిత్యుండు వేఁడి మిగిలి
వాఁడి మెఱసిన నారసంబు లను కిరణంబుల పరగించి. 244

సీ. పండ్రెంట బండ్రెంటఁ బాండవాగ్రజుని భీ
మని మాద్రికొడుకుల మూఁట మూఁట
నేడింట నేడింట నేచి సాత్యకిని ధృ
ష్టద్యుమ్ను నొప్పించి సమదవృత్తి
నార్చిన మాత్స్యపాండ్యానీకములును సో
మక వరూథినియును మగధబలముఁ
గాళసైన్యంబుఁ గరూశసేనయు నొక్క
పెట్ట రయంబున భీష్ముమీఁద

తే. నురవడించిన పాండవోత్కరముఁ గృష్ణు
తమ్ము పాంచాలనందను సమ్ముఖమున
కడరనీ కాఁగి యందఱి కన్నుఁ గపు
లై మహారణ మొనరించె నస్త్రగురుఁడు. 245

ఉ. శాంతనవుం డనేకబలసంతతి నుద్భటశౌర్యసారదు
ర్దాంతపరాక్రమస్ఫురణ దాఁకి సముజ్జ్వలశాతసాయక
క్రాంతపరీతనిర్మథితకంపితపాతితమూర్ఛఁ జేసి య
త్యంతరయంబునం దనరథంబుగతుల్ మెఱయం బ్రదీప్తుఁడై. 246

మ. గజరాజోజ్జ్వలఘంటికావళిఁ దురంగప్రస్ఫురత్కింకిణీ
వ్రజముం గాహళదుందిభిప్రభృతితూర్యశ్రేణులన్ సుందర
ధ్వజఘంటాతతులన్ శరాసనగుణవ్రాతంబు దున్మాడి ధ
ర్మజసేనాతతి ముంపఁ జేసెఁ బటుదోర్గర్వం బఖర్వంబుగన్. 247

వ. ఇట్లు బల్లిదుం డయి మల్లడిగొని మార్కొను మగలు లేక మదంబునం
బొంగి గాంగేయుండు పాండవేయులు వెఱగుపడి యుండ మఱి
యును గడంగి దుర్వారఁబు లగు దివ్యాస్త్రంబులు దీటుకొల్పి యే
దిక్కు సూచినం దాన యై రథికులను హాస్తికులను నాశ్వికులనుం
దునిమిన గంధసింధురక్రీడనంబున మ్రోడుపడిన యుద్యానంబు
చందంబున నగుచున్న చోట్లును గాలుబలంబులం గనుపుకొట్టిన గాలు
చేయి తల డొక్క యని యేఱుపాటు లేక వండం దఱిగినయ ట్లున్న
యెడలును బెక్కు దెఱంగుల చప్పుళ్లు నిగుడ రథచయంబు నవయ
వంబులుం గరిహయనికరంబుల యెమ్మెలు విఱుగం గార్చిచ్చు
పొదివిన వెదురుటడవి తెఱంగునం దోఁచుపట్లును దఱిచు గొడుగులు
విటతాటనంబు సేసినం బెనుగాలిం జిక్కువడిన కుసుమితకాశవనంబునుం
బోలు చక్కట్లును బహురత్నమయమకుటాది భూషణవ్రజంబు వివిధ
వర్ణచామర జాతఁబు నఱికిపడవైచినం బ్రబలోద్ధతలులాయలులితం
బయి కమలకైరవోత్పలాకీర్ణం బగుకొలని ననుకరించు ప్రదేశంబును
నై పాండవసైన్యంబులు సైన్యంబు నొందియుఁ గలగుండుగొనియు
బెండువడియుఁ గలంగం బాఱియుఁ దొలంగం దెరలియుం గోలాహల
బహుళంబు లగుటం గనుంగొని గోవిందుండు. 248

ఉ. అర్జున చూచితే మఱబలావళి నెల్లఁ గలంచు చున్నవాఁ
డూర్జితశౌర్యసంపదయు నుగ్రభుజాబలవైభవంబు వి
స్ఫూర్జితవిక్రమోద్ధతియుఁ జూపె నదీసుతుఁ డిట్టిచోట నీ
దుర్జయదర్పవిభ్రమము దోఁపఁగఁ జేయక యున్కి యొప్పునే. 249

వ. అనిన విశ్వచ్ఛుండు విశారడోలాయత్తం బగు చిత్తంబుతోడ నిరుశ్వా
హుం డై యున్నం జూచి వెన్నుం డతని కిట్లనియె. 250

క. మును మత్స్యనాథునగరం
బున సంజయుతోడ నీవు పొంగుచు బెట్టా
డినమాట లెల్ల మఱచిన
నిను నగరే రథికవరు లనిఁద్యచరిత్రా. 251

వ. అనుటయు నర్జునుండు. 252

ఆ సకలబంధుజనులఁ జంపి కౌరవహీన
మైన రాజ్యమహిమ యేను బడసి
యనఘ యేమి సుకృత మాచరించినవాఁడ
నగుదు మనసు గొలుపదయ్యె ననికి. 253

వ. అయిన నీతో నప్పటప్పటి కేటిమాటలు గలవు మిన్నేటికొడుకుం బడవై
చెదం దేరు నడపు మనుటయు నా నారాయణుండు నదీనంగను స్యందనంబు
నకు సమ్ముఖంబుగా రథ్యమ్ములం ద్వరితగతి నడపినం దెరలి సైన్యం
బులు గూడికొని గాంగేయుపయిం గవియ నతండు సెలంగి మహాస్త్ర
నికరంబులు నిగిడించి యబ్బలంబు నిలువరించి సింహనాదంబు సేసి 254

మ. ఖరనారాచపరంపరోగ్రనిహతిన్ గాండీవి యంగంబు లా
తురతం బొందఁగ నేసి బాణమయగాత్రుం జేసి గోవిందు ని
ష్ఠురలీలం దురగంబులం బటుశరస్యూతాస్యముల్ గాఁగ స
త్వరుఁ డై యేసి రథంబు గూడఁ బొవెఁ వాలంపమొత్తంబునన్. 255

వ. అప్పుడు. 256

తే. వీఱువోయి రథ్యంబులు మాఱుమొగము
వడినఁ దా నొచ్చి యుండియుఁ దడవి శౌరి
నూలుకొసఁ జేసి తఱిమిన వ్రాలి తీవ్ర
ఖల్లమునఁ గ్రీడి భీష్ముని విల్లు దునిమె. 257

క. అతఁ డొండొకవి ల్లెత్తిన
నతిరయమున నదియుఁ దునుమ నాతం డొరా
శతమఖనందన యనుచును
ధృతి వేఱొకవింట శరతతిం బరఁగించెన్. 258

క. ఆబెట్టినంపుటంపఱి
చే బీభత్సుండు నొచ్చి చేష్పడి మఱియుం
దా బంటుతనమ పటుబా
హాబలముగఁ బోరుచుండె నంగము దూలన్. 259

క. విచ్చునొవ్వు నెంతయుఁ
గ్రొవ్విన భీష్ముండు గడఁగుకోలలయుం ద
క్కెవ్వరు నాతనిఁ జేరక
దవ్వుల నిల్చుటయుఁ జూచి తనచిత్తమునన్. 260

క. దారుణరోషం బడరఁగ
నారాయణుఁ డపుడు సైరణం దొఱఁగి వెసం
దేరినొగలఁ బగ్గము లిడి
క్రూరత మునికోల యెత్తికొని యిల కుఱికెన్. 261

శ్రీకృష్ణుఁడు రథంబు డిగి భీష్మునివైకి బోవుట

సం. 6-102-52

వ. ఱట్లు లంఘించి. 262

మ. ధరణీచక్రము గ్రక్కునం గదల దిగ్దంతావళశ్రేణికం
ధరముల్ గ్రొగ్గఁబడన్ దిశావలయ ముత్కంపంబు గా నీబలం
బురులంబాఱ గ భీష్ముపైఁ గవిసె రౌద్రోద్రేకముం జూచి ఖే
చరలోకంబును సంచలింప హరి చంచద్బాహుఘోరాకృతిన్. 263

తే. లలితపీతాంబరంబు విలాస మొప్ప
సింహనాదోద్భటం బగుచెలువుతోడ

మెఱుఁగు వెలుఁగును గర్జయు మెఱయ వచ్చు
కారుమొగి లనఁ గృష్ణునాకార మొప్పె. 264

వ. అట్టియెడ. 265

క. బలుజీవము వోయిన వెలు
వెలఁ బాఱుచు నీదు యోధవీరులు పొలిసెం
బొలిసె నదె భీష్ముఁ డనుచును
గలఁగం బడి యట్టు లెత్తి కనుఁగొనుచుండన్. 266

చ. కనుఁగొని భీష్ముఁడుల్లము వికాసము నొందఁగ నల్ల నవ్వి యి
ట్లనుఁ జనుదెమ్ము వేగమ మహోత్మ వికస్వరపుండరీకలో
చన యిది లెమ్ము నా కిచట శాశ్వతమైనయశంబు నచ్చట
న్వినుతికి నెక్కుసద్గతియు నీదయఁ జేకుఱుఁ జేయు మిష్టమున్. 267

వ. అని పలుకునంత జంభాంతకసూనుండు సరభసంబుగా రథంబు డిగ్గ
నుఱికి వెన్నుని వెనుక నెయిది కరంబులఁ గ్రుచ్చి పట్టిన నతండును
దిగిచికొని వెండియుం బోవం బోవఁ బదియడుగులకొలంది నా
కాంతేయుండు పదస్థైర్యంబును బాహువీర్యంబును మెఱయ మహీ
తలం బూనిమెట్టి నిలువంబట్టి నిట్టూర్పు నిగిడించుచు నద్దనుజ
మర్దనునితో నిట్లనియె. 268

ఉ. కయ్యము సేయ నేనని యకల్మషబుద్ధిఁ బ్రతిజ్ఞ సేసి నీ
వియ్యెడఁ దప్పితేని జగ మేమను నించుకసేపు పోరుల
డయ్యట దప్పె నాపయిఁ గడంగిన భీష్మునిపాటు సూతు రా
వయ్య రథంబుమీఁది కిటు లాశ్రితమానము వీటిఁ బుత్తురే. 269

వ. అని ప్రార్థించినం బార్థుపలుకులకుం బ్రియం బంది ముకుందుం డూరక
మరలె నయ్యిరువురు నెక్కిన యరదంబు శిఖరద్వయసుందరం బైన
శైలంబునుంబోలెఁ బొలిచి నిలిచినం బ్రళయకాల భైరవరవం బగు
వారిదంబు కరణి గర్జిల్లుచుఁ బటునారాచపటలాసారంబు నిగిడించి
వారల వెగడు వఱచి యచ్చట నొండొరుల మెచ్చక యటమి తటమిన

వైరుల రూపుమాపి భీష్ముండు భీషణాకారుం డై పరిశ్రాంతులైన కృష్ణార్జునులును భీతు లగు భీమసేనప్రముఖులును జేయునది లేక చూచుచుండం శాంచాలబలంబుల శారిసమరునప్పుడు బలుమానిసి చలిచీమల గాలం జముకు చందంబు దోచె నయ్యవసరంబున. 270

క. తా నస్తశిఖరి మఱువడఁ
బోనియపుడు పాండురాజపుత్రీ విరాజ
త్సేన పొడ వడఁగు ననుకృప
నో నలినాప్తుండు గ్రుంకె నుర్వీనాథా. 271

వ. అట్టియెడ ధర్మతనయుం డతిఘోరం బగుసంధ్యాసమయంబునం బంక నిర్మగ్నమైన గోవునుం బోలె నున్న నిజసేనంజూచి యొక్కింతసేపు చింతాక్రాంతుం డై యప్పటికిం దగుచుటయు కర్జంబుగాఁ దలంచి తగు వారల నెల్లం దివియ నియమించి. 272

క. గాంగేయుచేత నెంతయు
భంగపడితి మనుచు వగచుపార్థాదులు ద
న్నుం గొలిచి చనఁగ విడిదల
కుం గడువిన్న నయి పోయెఁ గురువంశనిధీ. 273

వ. ఇట్లు పాండవవ్యూహాంబు లోహాటించి పోయినం దారును దమ బలంబులఁ దివియ నియమించి. 274

చ. ఎలమి నమస్కరించుచు నహీనపరాక్రమభంగు లేర్పడం
బలికి యుదాత్తవాక్యములఁ బ్రస్తుతి సేయుచు భీష్మ నందలు
న్నలసి భవత్తనూజులు మనంబులు నిండి ముదంబు మోములఁ
దెలి విరియంగ నేఁగిరి నవీనవిభూతి నివాసభూమికిన్. 275

వ. ఇట్లు ధర్మతనయుండు దొమ్మిదవనాఁటి బవరంబున బెండువడి యా నివాసమయంబునందు రహస్యప్రకారంబున. 276

క. మనమున విషాద మడరఁగ
ననుజులఁ గూర్చికొని దానవాంతకుసదనం

ఖనకుం జని యి ట్లను నా
తనితో నాత్మీయకార్యదళ దెలియుటకున్. 277

క. కార్చిచ్చు గవిసి మృగతతి
నేర్చుకరణి నేఁడు భీష్ముఁ డేచినకడిమిం
బేర్చి మనసేనఁ బొదివె శ
కార్చుల నవ్వీరఁ గన్నులారం గంచే. 278

మ. మనవా రెవ్వరు నోర్వ రాతనికి దుర్వ్యానంబునం జేసి యే
మును గార్యస్థితిఁ గాన నైతి విను నీర్ష్యాలఁబుగాఁ బోరఁ జ
చ్చిన సామ్రాజ్యము కొన్న యట్లగునె నిశ్చింతంబునం గాననం
ఖనకుం బోయెదఁ దమ్ములం గొనితపఃపూజ్యుండ నై యుండెదన్.

క. మున్నును నేఁ గారణముగ
నన్నియిడుమ లనుభవించి రనుజులు వీరిం
గన్నారఁ జూతుఁ గాని జ
గన్నుత భీష్మునకుఁ గోలుగా నీఁ జాలన్. 280

వ. నీకు మాదెస ననుగ్రహంబు గలదేని కయ్యంబు దక్కి ధర్మవిరోధంబు
గాకుండునట్టి యొక్కతెరువు సెప్పు మని సకరుణంబుగాఁ బలికిన విని
శౌరి సాంత్వనవచనంబుల ననునయించి యతని కి ట్లనియె. 281

క. సత్యప్రతిజ్ఞుఁడవు నీ
వత్యద్భుతభావవీర్య లనుజన్ములు దౌ
ర్గత్యము గల్గునె నీకు న
మాత్యుఁడ నై యేను రాజ్యమహిమ నొనర్తున్. 282

క. వగవఁగ నేటికిఁ జార్ఙుఁడు
దెగువకుఁ జొరకున్న భీష్ముఁ దెగఁ జూచి వెసం
బగ యడఁగించెద నన్నున్
మగిడింపక చూచుచుండు మనుజాధీశా. 283

తే. సఖుఁడు సంబంధి శిష్యుండు సవ్యసాచి
నాకు నతనికి నై యేను నరవరేణ్య
కూర్మిమై నిత్తుఁ గండలు గోసి యైన
నరయ నాతండు నాయెడ నట్టివాఁడ. 284

వ. ఉపప్లావ్యఁబున నితండు సంజయుతో నాడిన మాటలకు నులూకుండు వచ్చినప్పు డతని పలుకులం బుట్టిన బెట్టిదంపుఁదనంబునకుం దగినయంత నాకుం జేయవలయు నేను నీ రెండెడలం బెక్కులు వలికినవాఁడ మీకిరువురకు నొండొరువుల పలుకులు పరిపాలించుట సమయం బయి యుండు ననిన వసుదేవనందనునకు ధర్మనందనుం డి ట్లనియె. 285

క. కయ్యము సేయక తగుసా
హాయ్యము సేయఁ గలవాఁడ నని పలికితి ని
న్నియ్యెడ నేఁ బొంకితునె
దయ్యము నా కేల యిట్టి దైన్యము దెచ్చెన్. 286

వ. దాకు దేవవ్రతునకు నొక్క సమయంబు గల దమ్మహోత్సుండు కౌరవులకు నయి కయ్యంబు సేయుటకును వాకు హితం బగు కార్యంబు బుద్ధిం దలకొనుటకుం బూనినవాఁడతండు నాకు రాజ్యం బొసంగు నని పలికి సభేదంబుగా ని ట్లనియె. 287

ఆ. అకట తండ్రి సచ్చినంతనుండియు మమ్ము
నరసి ప్రోచినట్టి యన్నఁగుఁదాతఁ
జంప మది దలంచుతెంపు సూచితె రాజ
ధర్మ మింత క్రూరకర్మ మగునె. 288

వ. అనవుడు. 289

తే. విని మురాంతకుఁ డితఁడు శాంతనవుకడకు
నరుగఁ జూచినవాఁ డని యాత్మ నెఱిఁగి
క్రమ్మరంగ నేతెంచెదుగాక యనిన
యన్నదీసూను తొంటి వాక్యములు దలఁచి. 290

వ. అజాతశత్రునకి ట్లనియె. 291

-: ధర్మరాజు రహస్యప్రకారంబున భీష్మునియొద్దకుఁ బోవుట :-

సం 6-108-50

ఆ. నీతలంపు లెస్స నీవు మున్ననినట్ల
కాక భీష్ముఁ డలుక గదిరి పోరఁ
జక్క జూచెనేని శత్రువుల్ వొలియరె
యిప్పు డతనిపాలి కేఁగు మధిప. 292

పీ. నీవు ద న్నడిగిన నిజవధోపాయం బ
వశ్యంబుఁ జెప్పు దేవవ్రతుండు
మనము రహస్యవర్తనమున నందఱి
మ్మును జని యమ్మహాత్మునకు భక్తి
నెరఁగి తెల్లంబుగ హితకార్యగతి విన
యంబు మైఁ బ్రార్థించి యడిగి యతని
సదయమంత్రోపదేశంబున నెగడుద
మని యిట్లు హరి నిశ్చయంబు సేయ

ఆ. నయ్యజాతశత్రుఁ డనుజులు నతఁడును
దాను సౌమ్యవేషధరణ మొప్ప
నతినిగూఢవృత్తి నాపగాసుతు మంది
రమున కరిగి సముచితముఁగఁ జొచ్చి. 293

వ. అతనిం గాంచి యధికభక్తిం బ్రస్తవనపూర్వకంబుగాఁ దత్పాదంబు
లకుం బ్రణమిల్లిన నతం డత్యాదరంబునఁ బేరువేర వార లందఱ
నేమంబు లడిగి యి ట్లనియె. 294

క. ఇచ్చటికి మీర లందఱు
వచ్చినపని యేమి యేది వలసిన నడుగుం
డిచ్చెద దుష్కర మైనను
దెచ్చెదఁ దలకొని ఘటింపఁ జేసెద బ్రీతిన్. 295

వ. అని తెలి వొందిన మొగంబుతో నడిగిన దీనాననుం డగుచు ధర్మసూనుం డతని కి ట్లనియె. 296

క. మా కెమ్మెయి సామ్రాజ్యము
సేకుఱు నెబ్బంగి బహుళ సేనోత్సాద
వ్యాకులత రాక తక్కుం
జేకొని యత్తెఱఁగు కరుణఁ జెప్పఁగవలయున్. 297

క. అనవుడు నేఁ బెనఁగఁగ మీ
కనఘా నైన్యక్షయంబు నగు సామ్రాజ్యం
బును గా నేరదు గావున
ననుఁ నిర్జింపంగ శోభనము లెల్ల నగున్. 298

వ. అని పలికిన శాంతనవునకుం గౌంతేయాగ్రజుం డి ట్లనియె. 299

ఉ. చిచ్చుఱకన్ను మూసికొని చేతిత్రిశూలము డాఁచి లీలమై
వచ్చిన రుద్రుచందమున వ్రాలుదు వీ వనిలోనఁ నోర్వఁగా
వచ్చునె నిన్ను నెట్టిమగవారికి నీకృప నాశ్రయింపఁగా
వచ్చితి మెవ్విధిఁ గెలువవచ్చు మహాత్మ యెఱుంగఁ జెప్పవే. 300

క. అనుటయు ని ట్లను గంగా
తనయుఁడు నీ చెప్పినట్ల తథ్యం బది న
న్ననిమిషులు గెలుతురే చే
ధను వుండఁగ వినుము తద్విధము దేటపడన్. 301

తే. ఇట్టివానిఁగ నన్ను మీ రెఱిఁగి యిచటి
కిందఱును వచ్చి యక్కటా యిట్టు లడుగ
మీకుఁ బ్రియ మైన కార్యంబు మెయికొనంగఁ
గనుటకంటెను సుకృతంబు గలదె నాకు. 302

వ. ఏ నాయుధవ్యాపారంబువలన నుదాసీనత్వంబు నొందిన ననుం జయింప
సమకూరు జోడు వుచ్చినవానిని గైదువు బెట్టినవానిని సిడంబు డించిన

వానిని నంగనను నంగనాపూర్వుని నంగనాభిధానునిఁ దలచీర పీడిన
వానిని భ్రాతృహీనుని నపుత్రకునిం గని యేటుఁ బోటుఁ దక్కి
సమరంబు సేయ మానుదు మటీయు నొక్కవ్రతంబు పూనినవాడం
బుట్టినప్పుడు లేక నడుమ దైవం బిచ్చిన పురుషత్వంబు గలవానితోడఁ
గయ్యంబు సేయంగావున మీకు నొక్క యుపాయంబు నెప్పెద
ద్రుపదు నపత్యం బైన శిఖండి యట్టివా డగుట మీ రెరుంగుదురు కాదె
విశేషించి ముందటి పుట్టువున నంగన యగుట వాని కెదురేయకుండుదు
నర్జునుండు వానిం బురస్కరించుకొని వచ్చి యే నేయుట మానిన
యెడ నొప్పించి పడవై చునది పదంపడి బంధుమిత్రులగు ధార్తరా
ష్ట్రుల గెలుచుట సుకరం బగు నిది నాపను పేను బవిచినట్ల చేయుం
డని సహృదయంబుగాఁ జెప్పిన నట్లు దేవవ్రతునిచేత ననుజ్ఞాతులై
వార లతనికి నమస్కరించి వీడ్కొని విడిదలకుం బోవుచున్న సమయం
బున భీభత్సుండు. 803

అ. సురనదీసుతుండు పరలోకగతి నిరీ
క్షించుటకును దాను గృతకవృత్తిఁ
జంపవలయుటకును సవిషాదమానసుం
డగుచు నిట్టు లనియె నచ్యుతునకు. 804

క. గురునిఁ గృతప్రజ్ఞుని ధ
ర్మ్మరతు వయోవృద్ధు లోకమాన్యు దయాళున్
సురతటినీసుతు వంచనఁ
బురుషోత్తమ చంపబుద్ధి పుట్టదు నాకున్. 805

ఆ. నన్నుఁ గాంసుకేళి నున్న నర్మ్మిలి నెత్తి
మేనిదూళి దనదుమేను వొరయఁ
బ్రీతిఁ గౌఁగిలించి మా తండ్రిగుణము ల
గ్గించి కన్ననీరు నించు నతఁడు. 806

ఉ. అక్కట తండ్రి లేని మము నమ్మయిఁ బెంచిన తాత నిమ్మొయిం
దెక్కొనఁగా దతండు సముదీర్ణభుజాబలశౌర్యశాలి యై

యిక్కడిసేనఁ జక్కడిచె నేనియుఁ జూతున కాక ధర్మము
దక్కుట కోర్వఁ జాలుదునె ధర్మజుతమ్ములు క్రూరకర్ములే. 807

వ. అనిన విని కృష్ణుం డా జిష్ణున కిట్లనియె. 808

ఉ. క్రూరత కోర్చి యించుకయు రోయక వైకొని యెల్లభంగుల
వైరులఁ జంపి భూప్రజకు వర్ధనముం గలిగించి పాడిమిఁ
గో రరి గొందు సద్వ్యాయము గోరి యొనర్చుట రాజధర్మవి
స్తారముగా బలారికి వచస్పతి సెప్పుట యప్రసిద్ధమే. 809

చ. అనిమొన నోర్తు భీష్ము నని యాడిన నీదగు వూన్కి లోక మె
ల్లను వినియుండఁగా నిటు చలం బెడలం జన దెట్టులైనఁ జం
పన తగు రాజధర్మపరిపాలన గా కిది క్రూరకర్మమే
సిను విధి పఁచె శాంతనవునిం దెగటార్పఁగ వేయు నేటికిన్. 810

చ. అనుటయుఁ గ్రీడి యిట్టు లను నాద్రుపదాత్మజుజన్మ మాపగా
తనయవధార్థ మం ద్రడియుఁ దప్ప దతండును వాని నేయఁ డే
ను నతని నేయుచందమున నూల్కొని యన్యుల నేయుచుండు వాఁ
డనితరవధ్యకాయుఁ డగు నాయనఁ దాఁ బడనేయు నుగ్రతన్. 811

వ. అనవుడు నవ్వి కవ్వడికిం గమలనాభుం డిట్లనియె. 812

ఉ. నీ వొకరుండు దక్కఁగ ననీద్యపరాక్రమశాలి భీష్మునిం
జావఁగ నేయ నెవ్వఁడును జాలఁడు నీతలఁ పెన్నిభంగుల
దైవము చూపువోలెఁ దుదిదాఁకునె యవ్విధ మిట్టు లుండఁగాఁ
ద్రోవఁగ వచ్చునే యెటులు ద్రోచినఁ బోవదు చూచియుండుమీ. 813

వ. అని పలికిన విని యతండట్ల గాక యప్పటికి నెట్లయిన నట్లయ్యెడు
నని యర్జునుం డియ్యకొనిన గోవిందుండును ధర్మనందనాదులుం
బ్రమోదంబు నొంది రివ్విధంబున శిబిరంబున కరిగి పాండవులు పుండరీ
కాక్షుని నిజనివాసంబున కనిచి తమతమ నికేతంబులకుం జని యా
రాత్రి సుఖనిద్ర సేసి రని చెప్పిన సంజయునకు ధృతరాష్ట్రుం
డిట్లనియె. 814

క. పాండుసుతు లేమిభంగి శి
ఖండిం గూర్చికొని యాపగాసుతు పై ను
ద్దండగతి నడచి రెట్లు ప్ర
చండతతో సమరకేళి సలిపిరి చెపుమా. 815

భీష్ముని దశమ దివసయుద్ధానుక్రమము

సం. 6-104-3

వ. అనుటయు నా సూతనందనుం డతని కిట్లను సూర్యోదయ సమయం బున శాండుసూనులు సేనాసమేతు లై వెడలి మోహరించునప్పుడు ముందట శిఖండిని నిలిపి యతని కెలంకుల భీమార్జునులు వెనుక నభి మన్యు ద్రౌపదేయులును వారి యిరువంకలం జేకితానశై నేయులును నట పిఱుంద ధృష్టద్యుమ్నాదిపాంచాలకుమారుల మున్నిడుకొని కవల నుభయపార్శ్వంబులం బెట్టికొని యుధిష్ఠిరుండును వీరి సూరెలం బొదివికొని విరాటద్రుపదముఖ్యు లగు వృధ్వీపతులును గేకయపంచక ధృష్టకేతులును నిలిచి రి త్తెఱంగున గట్టిమోహరంబు దీర్చుకొని నడచి రంతకు మున్న మనవారును వెడలి భీష్ముం డగ్రభాగంబున నుల్లసిల్లి నీకుమారు లమ్మహాత్ముం బరివేష్టింపఁ గుఁభసంభవతత్సంభవులుం దక్షిణవామభాగంబులను బృహద్బలకాంభోజముఖ్యు లైన మహీ పతు లమ్మను జేంద్రుచుట్టును ద్రిగర్తు లపరభాగంబునను బన్ని బలు మొన యమర్చుకొని త్రోచినడచి రిట్లిరువాఁగును గవిసి వివిధతూర్య స్వనంబులు నింగిముట్ట నొండొంటిం దాఁకిన. 816

క. సమరం బప్పుడు దనుజులు
నమరులునుం బెనగు చందమై తోఁపఁగఁ భూ
రమణ వినుమేమి సెప్పుదు
జముపురమున నగ్గలంపుసందడి యయ్యెన్. 817

వ. అట్టియెడ. 818

మ. కవ లుద్దామపరాక్రమస్ఫురణ మైఁ గౌరవ్యసైన్యంబు సి
క్కువడం జేయఁగ భీమపార్థులును గో కొమ్మఁచు నొక్కమ్మడిం

గవియం బాండవసేన యుబ్బి యడరంగాఁ జూచి కల్పాంత భై
రవభీమాకృతి నేచి భీష్ముఁడు శరవ్రాతంబు గుప్పించినన్. 819

ఆ. కాలుకాలు వెనఁగి కాలుబలంబులు
నొడ్డగెడవుగా రథోత్కరంబు
వ్రమొగ్గతిలఁగ గుఱ్ఱములు నేల యద్రువ మా
తంగఘటలు గూలెఁ దద్భణంబ. 820

క. కనుఁగొని శిఖండి వెస మా
ర్కొని భీష్ముని నేసె మూఁడుక్రూరాస్త్రములం
గని యతఁడు మరల చూడ క
తని నుద్దేశించి పలికె దరహాసముతోన్. 821

ఉ. ఎవ్వత నేని ధాత సృజియించెఁ దగన్ మగవానిఁ గాఁగ నా
కొవ్వమిఁ జేసి యట్టినిను నుగ్మలి నేయఁగ నొల్ల నాపయిం
గ్రొ వ్వెసలార నీవు శరకోటి వెసం బరగించితేని నే
నవ్వుదుఁ గాని కోపము మనంబునఁ బుట్టదు సూ శిఖండినీ. 822

వ. అనినం గోపించి శిఖండియు నతని కి ట్లనియె. 823

క. గెలిచితి రాజుల నెల్లను
బలియుం డగుపరశురాముప్రతివీరుఁడ వై
యలవుకలిమి నెఱపిన నీ
చలము బలము నాకుఁ జూపఁ జాలవు కంచే. 824

క. ఏయు మొకనేర్పువాఁడై ని
ష్లేయక క్రీడించి యరుగు మెట్లయినను ను
ష్వాయకముల నినుఁ గూల్చెదఁ
జూ యెవ్వత నైతి నేమి సూచెదు నన్నున్. 825

క. నేఁ డెమ్మొయి నైనను నీ
పోడిమి నెడఁ దోన తపిలి పొదువుదు నిన్నున్

వాఁడిమగఁ డనుట యుడుపుదు
వేఁడిమి సొంపెసఁగ నస్త్రవిద్య మెఱయుదున్. 326

వ. అనుచు మఱియు నయిదమ్ము లేసె నప్పలుకులు విని ఫల్గునుం డాత్మ
గతంబున నేఁడు శిఖండిచందంబు వింత యయి యున్న యది నదీనంద
నుండు సమయుటకు సమయం బై నదై వదత్తోత్సాహంబున నేచి పలికెం
గావలయు నని యూహించి యుపోద్బలంబుగా నతని కిట్లనియె. 327

అర్జునుఁడు శిఖండికిఁ బ్రోత్సాహంబు గలిగించి భీష్మువైఁ గవియించుట

సం. 6–104–51

ఆ. ఇట్టు లాడి పిదప నేమియుఁ జేయంగ
జాల కున్న మనల జగము నవ్వు
నేను గలుగ నిన్ను నెవ్వరి కేమియుఁ
జేయరాదు భీష్ము నేయు మడరి. 328

వ. అనియె నప్పుడు గాంగేయుండు దొలంగి పాంచాల బలంబుపైఁ దటి
మినం దెఱపి గని పాండవబలంబులు గాండీవి మున్నుగాఁ గవిసినం గౌర
వసేన దెరలి మరలినం జూచి కురురాజు సురనదీసూనుతోడ నీవు గలుగ
మన సైన్యంబు సైన్యంబు నొంద నగునే యనవుడు రారాజుతో
నతండు. 329

క. మను పదివేవురఁ జంపుదు
ననియిచ్చినబాస వచ్చె నవనీశ్వర నీ
మనిచినబుణంబు దీర్చితి
విను లా విటమీఁదఁ దఱుఁగువిధ మై తోఁచెన్. 330

ఆ. నేఁటిభంగి సూడ నృపవర పాండవు
లొండె నన్ను వారి నొండె నేను
సమయఁ జేత గలుగు సమసెదరే యొక
మర్త్యచేత వా రమర్త్యబలులు. 331

వ. ఐనను నాచేతి బలుపు సూడుమీ యని పలికి పేర్చి పటుతరశరార్చులం
బ్రచండనరనాథయూథంబులం బొదివికొని పాండవులకుం దేజీ చూడ
రాక నిర్ధూమదహనస్వభావుం డైన పితామహుప్రాపున భవత్పుత్త్రులు
శత్రుబలంబుల బడలువడం జేయం దొడంగిన వాఁడం గనుంగొవి. 382

ఆ. పాండవేయమాత్స్యపాఁచాలయాదవ
పాండ్యకేకయాదిబలము లొక్క
మొగిన త్రోవ నీదుమొనలు మార్కొనుటయు
నపుడు పోరు ఘోర మయ్యె నధిప. 383

వ. అట్టియెడ నర్జునుండు శిఖండి నాలోకించి. 384

తే. నీవు భీష్మున కలికినఁ బోవ దేను
గలుగ వెఱ వేల యతనిపైఁ గవియు మెయిది
కొని మదీయబాణంబులఁ గుప్పఁగూరఁ
బఱపి కూల్చెద నీతనిఁ బటురయమున. 385

వ. అనిన నాతనిపలుకులు విని యెలుంగెత్తి ధృష్టద్యుమ్నుండు. 386

క. మన యోధు లందఱును శాం
తనవునిపైఁ దఱుముఁ డింద్రతనయుఁడు గలుగన్
మన మతనికి శంకింపఁగఁ
బని లే దని పలికి యార్చి బలువిడి నడచెన్. 387

వ. అప్పుడు ధర్మజభీమనకులసహదేవులును సుభద్రాతనయద్రౌపదేయు
లును ద్రుపదవిరాటులును సాత్యకిచేకితానధృష్టకేతుకేకయమాగధు
లును మఱియునుం జేయంగలదొరలు నొక్కపెట్ట బెట్టడరిన నిక్కడ
గురుపుత్రశూరిశ్రవసులును గృతవర్మకృపకాంభోజపతులును వికర్ణ
దుర్ముఖవివింశవిచిత్రసేనులును లోనైనయోధులు దేవవ్రతునకుం
దలకడచి వారిం దలపడి రిట్లు మందాకినీనందనుపయిం గవియు
పాండవసైనికులును నతని కడ్డుపడు కౌరవ్యవీరులును జూచునెడ
సురల కనిమిషత్వంబు సార్థకం బయ్యె నయ్యవసరంబున. 388

క. మొనసి శిఖండిని మున్నిడి
కొని యురవడిఁ దఱుము నరునకును వెస దుశ్శా
సనుఁ డడ్డపడియెఁ బొంగిన
వననిధికిని వేలవోలె వసుధాధీశా. 839

వ. ఇట్లు నిలువరించి. 840

క. ఇరువురఁ గృష్ణుల నాతం
డిరువదిబలునారములఁ నేసెఁ గోపిత
స్ఫురితుఁ డయి నొంచెఁ గ్రీడియు
నరనాయక యతని మూఁటునారాచములన్. 841

తే. అతఁడు నొచ్చియు నాఁటించె నైదుతూపు
లింద్రసుతుఫాలమునఁ నాతఁ డేచి విల్లు
దునిమి వెల్లేయఁ దలఁకక దుస్సనేనుఁ
డన్యధనువున నిరువదేనమ్మ్ల లేసె. 842

క. ఆతూపులు నటీకి పరి
స్ఫీతం బగు నారసంబు పృథుతరవక్ష
స్స్నాతంబు సేసి విజయుఁడు
నీతనయుని మూర్ఛ వుచ్చె నిష్ఠురవృత్తిన్. 843

వ. ఇట్లు దుశ్శాసనుండు సోలి వ్రాలుటయు. 844

క. సారథి యరదము భీష్మని
తేరి వెనుక కెగిచె నంతఁ దెలివొంది ధృతి
స్ఫారుఁ డగు నీకుమారుఁ డు
దారగతిన్ మగిడి వచ్చి తాఁకెం గ్రీడిన్. 845

వ. తదవసరంబున సాత్యకితో నలంబుసభగదత్తులును నభిమన్యుతో సుదక్షి
ణుండును విరాట్ద్రుపదులతో నశ్వత్థామయు సహదేవునితోఁ గృపా
చార్యుండును నకులునితో విశర్ణుండును ఘటోత్కచునితో దుర్ముఖుం

డును భీమసేనుతో భూరిశ్రవసుండును జేకితానుతోఁ జిత్రసేనుండును ధర్మనందనుతో నస్త్రగురుండును దలపడిన బెట్టిదం బగు బవరం బయ్యె నం దిరుదెఱంగుల యోధులు ననోన్యధ్వజభంజనంబును బరస్పర తురగహాననంబును నితరేతర సూతనిపాతనంబును మిథఃకోదండఖండ నంబును జేయుచుండం బటుతరశరసంపాతసంపాదితశంపాజాలకాభీ లంబును భీషణగుణరణనగర్జాస్ఫూర్జితంబును రక్తధారాసారఘోరం బును నగు నపూర్వపర్జన్యసమయంబు దోఁచె నప్పుడు గయ్యంబుకల రూపంతయుం గనుంగొనుటకు మింటికేవ నున్న వెరవు గాదను పరు సున సవిత్రుండు సగమిఁటికిం జనుదెంచె నట్టియెడ. 846

మ. పటుదుశ్శాసనబాణపంక్తి నతిదర్పస్ఫూర్తిమైఁ ద్రుంచి యు
త్కటకోపానలదీప్తవక్త్రి డగుచున్ గాండీవి పెల్లేయుడుం
ద్రుటితజ్యాలతికాధనుర్ధ్వజుఁడు నిర్లూనాఖిలాంగుండు నై
రటదశ్వం బగుతేరితో నతఁడు సంత్రాసంబునం బాటినన్. 847

తే. ఫల్గునుఁడు భీష్మముందటిబలము నెల్లఁ
జటులరథవల్గనుం డయి చంపుచున్నఁ
జూచి ద్రోణుండు గుణరవస్ఫురణఘూర్ణ
రోదసీభాగుఁ డగుచు మార్కొనఁ గడంగి. 848

ద్రోణాచార్యు లశ్వత్థామను భీష్మునకు సహాయముగాఁ బంపుట

సం. 6-108-1

వ. అక్కడ నడచినం గొంతేయాగ్రజుండు తోడన తవిలి సేనాసమేతం బుగా నడ్డపడి పోనీక పెనంగుచుండ నక్కుంభసంభవుండు. 849

క. అప్పుడు క్రోధమునం గను
నిప్పులు రాలంగఁ దనకు నెఱసంగడ మై
యొప్పినతనయున కిట్లని
చెప్పెం దత్కాలగతివిశేషము లెల్లన్. 850

చ. తడఁబడె దివ్యబాణముల తంత్రము మంత్రము దప్పెడుం గడు
న్వడఁకెడుఁ జాపదండము మనంబును నాకు వశంబు గాదు వీ
డ్వడియెడుఁ జెయ్వు లంగము గడంక దొఱఁగెడు నేఁటిభంగిఁ గ
వ్వడి తనపూన్కి దీఱ్చుట ధ్రువం బని బుద్ధి జనించెఁ బుత్రకా. 351

వ. అతనిమును మటు తల యెత్తి చూడుము. 352

క. కూలెడు గుఱ్ఱంబులు ధర
వ్రాలెడు నేనుఁగులుఁ గెడయు రథములు నై యా
ఖిలయుగాంతసముద్భట
కాలపురోభాగరేఖ గానఁగ నయ్యెన్. 353

వ. అదియునుం గాక. 354

తే. అడరి కురుసేన వై ధ్రద్ద లాడఁ జొచ్చెఁ
బడుచునున్నవి యుల్క లిక్కడ వినంగ
వచ్చె నతిరూక్షభంగి శివారుతంబు
లాపగానందనునకుఁ గీ డావహిల్లు. 355

వ. యుధిష్ఠిరు మొగంబునం ధ్రోధం బగ్గలం బై తోఁచుచున్నయది ద్రౌప
దేయ నకుల సహదేవసహితుం డయి తఱుము నతని మిగిలి నాకు
రా రాదు నీవు దేవవ్రతుపాలిం బోయి యతని చాపట వలపటం
ద్రావై నిలువు మిది ప్రాణంబులు డాఁచు సమయంబు గా దని పలికి
పనిచిన నశ్వత్థామ యుద్ధామగతిం జనియె నక్కడ భీమసేనుండు. 356

క. నరుఁ డేచి శిఖండిఁ బుర
స్సరుగాఁ గొని యవుడు భీష్ముసమయింపఁగ స
త్వరుఁ డగుటకుఁ దగ రణత
త్పరుఁ డై కురుసేనమీఁదఁ దఱిమెం బెలుచన్. 357

వ. ఇట్లు దఱిమి గాండీవయుముందటిబలంబులం బారిసమరం దొడంగిన
భగదత్తకృపకృతవర్మశల్యసైంధవచిత్రసేన దుర్మర్షణవిందానువింద

వికర్ణులు పదుంద్రు నొక్కపెట్ట భీమునిం బొదిని నానాస్త్రసంతానం
బుల నొప్పించిన నొచ్చియుం జలింపక పోరు నమ్మారుతిం గనుంగొని
క్రీడి తోడ్తె తటీయనుజీకి ధనువుల తునియలను బాణంబుల పటీయలను
గేతుచ్ఛత్త్రచామరంబుల చెక్కలను భూషణంబులపొళ్లను బుడమిం
గప్పినం జూచి సుయోధనుండు సుశర్మాదిభూపాలకుల నాలోకించి
యా భీమార్జునులం దాఁక నియోగించిన. 853

క. ముందటిపదుంద్రు నానృపు
లందఱునుం గూడి వెనఁగి యయ్యురువుర చే
తం చూలపోవఁ జొచ్చినఁ
గ్రందుగ బలుమొనల నెల్లఁ గవియం బనిచెన్. 859

వ. ఇవ్విధంబున బెళ్కుమొనలు పయింబడిన నయ్యిరువురకుఁ బోరు
ళరం బగుట యెఱింగి సౌభద్రసాత్యకిప్రముఖు లగు రథికజనంబులు
సైన్యోపేతంబుగాఁ ద్రోచి యేచిన. 860

క. పాండవబలములయత్యు
ద్దండపరాక్రమము సూచి దర్పోద్ధతవే
దండములఁ గనిన కేసరి
చండత భీష్ముండు వొదివె శరనఖరములన్. 861

క. డొల్లెళ్ళుసూతుఁ బెలుచం
ద్రెల్లెడు తురగముఁగా నతిక్రూరగతిం
బెల్లయుచు సత్వరముగ
నెల్లెడలం దాన యగుచు నేడ్తెఱఁ బొదివెన్. 862

వ. ఇట్లు పెద్దయుంద్రొద్దు విహరించి యపరాహ్ణం బగుటయు నతం డాత్మ
గతంబున. 868

తే. ఉత్తమక్షత్రియుల నెల్ల నుగ్రవృత్తి
నేఁడు పదినాళ్లగోలె నానిశితశరచ
యములఁ గూల్చితి వేసరినట్టు లయ్యె
మేనితోడి పొత్తిం కిట మాను టొప్పు. 864

వ. అని తలంచి తొలంగి బలంబులం దెరల్చికొనుచుం గయ్యంబు సేయు చందంబునం గొంతేయాగ్రజుం గదిసి యల్లన యతనితో ని ట్లనియె.

క. జనియించినంతనుఁడియు
జనతతులం గ్రూరవృత్తిఁ జంపుచునుండం
జనియెం గాలము విసివితి
ననఘా యే నింకఁ జాల నాసురవిధికిన్. 866

ఆ. మీరు నాహితంబు గోరుదురేని శి
ఖండి మున్నుగాఁగఁ గడఁగి యంత
ట్టువారు నొక్కవెట్టకాఁ బ్రేఁబడి
యేయుఁ డింకఁ దడవు సేయవలదు. 867

వ. అని పలికి సమరప్రకారంబునం దేరు గ్రేళ్లు దోలి పాంచాలబలంబుల పయి నడరె నప్పు డజాతశత్రుండు సమీపవర్తి యగు ధృష్టద్యుమ్ను నాలోకించి. 868

క. దేవవ్రతుపలుకులు విం
చే వేగమ పనుపు మొక్కటిఁగఁ దలుమఁగ యో
ధావళి నెల్లను భీముఁడు
సీవును నరుతోడఁ గూడి నిగుడుఁడు పెలుచన్. 869

వ. అనవుడు నతండు 870

సీ. మాత్స్యకై కేయాది మనుజేంద్రులకుఁ జేయఁ
గలయట్టి యోధవీరులకుఁ జేయి
సూపి మరున్నదీసూనువైఁ గవియింప
భవనజపార్థుల ప్రాపుకలిమి
వెలి వేది యందలుఁ దలుమఁ గౌరవపతి
తమ్ములు దొరలును దానుఁ దాతఁ
గడచి తాఁకినఁ బోరు ఘన మయ్యె నప్పుడు
సౌభద్రుఁ డమ్మహీశ్వరుని నొంచె

తే. ద్రోణతనయుండు శైనేయు ఘాణమయిన
రీతిఁ గావించెఁ జేదీశ పౌరవు లప
మాన విభ్రము లై యొప్ప మారుతాత్మ
జుండు చారాజు నేనిఁపిండుఁ జదిపె. 871

వ. మఱియు నందు నిందును మందాకినీనందనుపయిం ద్రోవను నతనిం
గావను గడంగిన సైనికు లనేకులు నానాప్రకాంబుల వివిధాయుధం
బులం బెనంగుచుండ 872

క. మొనసి మృగేంద్రు మృగేంద్రుఁడు
చెనయంజను పగిది నరుఁడు శీఘ్రగతిఁ శాం
తనవుపయిఁ గవియ దుశ్శా
సనుఁ డడ్డము సొచ్చె దేవసంఘము వొగడన్. 873

ఆ. అతని కప్పు డెదుర నమ్మొన నెవ్వరుఁ
జాల రైరి సవ్యసాచి యొకఁడ
నిశితవిశిఖపం క్తి నిగిడించి నొప్పించి
యొత్తి భీష్మువెనుక కొదుఁగఁ జేసె. 874

వ. తదవసరంబున సరభసంబున. 875

క. భగదత్తుని నాకవ్వడి
వెగ డొందఁగఁ జేసి యతని వెల్లేనుఁగుఁ గెం
పుగఁ జేసిన నాతండును
నిగిడెం శాంచాలమేదినీపతిమీఁదన్. 876

వ. ఆఖండలనందనుండును శిఖండిం దటిమి తెఱపి సూపి దేవవ్రతునేయు
మని పురికొలిపె నంత. 877

క. మనయోధప్రకరము శాం
తనవుం దలకడచి యత్యుదగ్రత నయ్య
ర్జునుఁ బొదివె నతం డలిగినఁ
బెనుగాలిం దూలు మొగిలిపిండునుబోలెన్. 878

వ. (తూలె) నట్లు దూలిన. 379

ఆ. అట్టియెడ శిఖండి యాపగాసుతుమీఁద
వాలటమ్ము లేయ వాని నేయ
నొల్లకతఁడు గెలని యోధవీరావళి
నేయుచుండె శౌర్య మెసఁక మెసఁగ. 380

క. నరుఁడు శిఖండిం దఱిమిన
శరము లతఁడు భీష్మునుఁ భుజామధ్యమునం
గరియఁగ నవ్వుచు నుండెం
గరి యంత్రజలంబు దొరఁగఁగా నున్నక్రియన్. 381

వ ఇట్లు దేవవ్రతుండు శిఖండి యేయుట సరకుసేయక యతం డడ్డ మైన
నేయక సాయకంబులు సవ్యసాచిపయి నిగిడింప మగిడి దుశ్శాసనుండు
గడంగి కవ్వడి వెగడుపడునంత కయ్యంబు సేసి నొచ్చి పాసినం గౌరవ
పతి గనుంగొని యెలుంగు సూపి చేయి వీచి పురికొల్పినం గళింగ
మాళవశాల్వకవిదేహకూరసేనప్రముఖబలంబులు బలమర్దనుతనయు
దెసకుం గవిసిన. 382

తే. అతడు దివ్యాస్త్రజాలంబు నతిశయంబు
సూపి చతురంగబలముల రూపు మాపి
యుఱక తఱిమి శిఖండికిఁ దెఱపి సూప
వాఁడితూపులు భీష్మునై వాఁడు నిచె 383

వ. ఆ సమయంబునం గృపశల్యవివింశతివికర్ణులం గూర్చికొని పేర్చి దుశ్శా
సనుండు శాంతనవున కడ్డపడినం బార్థుం డయ్యేవరను విరథులం
జేసిన. 384

క. కురుపతియు ననుజవర్గముఁ
బరమక్రోధమునఁ దెంపు బలుపును మెఱయన్
సురనాథనందనునిపై
నురవడిఁ ద్రోచుటయు సేన లుగ్రత నడచెన్. 385

క. పాండవబలములు దలపడి
ఖండనమొనరింప నగ్రథాగంబున ను
ద్దండతఁ బోరెడు మనుమల
తండము గని మెచ్చి యప్పితావహుఁడు వెసన్. 886

తే. అరిబలంబుపై నొక్క దివ్యాస్త్ర మేయఁ
దలఁచి యరిఁ బోసి తిగిచి యుదగ్రవృత్తిఁ
గవిసి ముందట నున్న శిఖండిచూడ్కి
దొడరుటయుఁ దాల్మిమైఁ దెగ యుడిపె నధిప. 887

వ. అంత. 888

క. సోమకమాత్స్యప్రముఖో
ద్దామ బలము లేచి పెలుచఁ దలయుమటయును సం
గ్రామతలము సేనాంగ
స్తోమాంగమయంబు సేసె దుర్దాంతగతిన్. 889

క. సేనల నిమ్మొయి భీష్ముఁడు
దీనతఁ బొందింప నలిగి ధీరత్వము వీ
రానీకం బగ్గింప శ
తానీకుఁ డెదిర్చె నతని నాసురభంగిన్. 890

విరటుతమ్ముఁ డగు శతానీకుండు భీష్మునిచేఁ జచ్చుట

సం. 6-113-24

వ. ఇట్లు దాఁకి విరటుతమ్ముండు వాలమ్ముల నొప్పించినం గోపించి. 891

శా. విల్లుం గేతువుఁ ద్రుంచి సూతు వెస నుర్విం గూల్చి రథ్యంబులన్
డొల్లం దివ్రత నేసి యాతఁడు భుజాటోపంబు శౌర్యంబు శో
భిల్లన్ వైచిన శక్తియుం దునిమియాభీలద్యుతిప్రస్ఫుర
ద్ఫుల్లం బొక్కటి భీష్ముఁ డేసి నఱకెం దన్మస్తకం బుగ్రతన్. 892

వ. అవ్విధంబున శతానీకుం జంపిన. 883

క. మొన లెల్ల విఱుగ షధ్యం
దినమున యినుమాడ్కి బయలఁ దేజోనిధి శం
తనుసూను డొప్పె నప్పుడు
గనుఁగొని యి ట్లనియె శౌరి గాండివితోడన్. 884

క. మన మోహరములు సెడి కను
కనిఁ జాఁపెసు నిప్పు డాపగాసుతునకు |గ
క్కున సీవు మార్కొనక త
క్కినఁ గార్యము దప్పుఁ బొదివి గెలువుము కడఁకన్. 885

వ. అనిన విని యతండు రథరథ్యసారథిసహితంబుగా సురనదీనందను నమందమార్గణపుంజంబునం బొదివె శిఖఁడియుం జేరి నారాచంబుల నొప్పించిన దేవవ్రతుండు వాని నేయనొల్లని సందున వాసవ్యసాచి యతని విల్లు దునిమి పెల్లేయుచున్నం జూచి సైరింపక శలశల్య కృపకృతవర్మచిత్రసేనశూరిశ్రవఃప్రభృతివీరలోకం బతిలోకంబుగ దివ్యాస్త్రజాలంబులు నెఱపుచు నేయుచు భీష్మున కడ్డపడుండు దలకడవుం డను నెలుంగులు నింగిమిట్ట బలసమేతంబుగా నడరినం గని సమీరనందనసాత్యకిసౌభద్రవిరాటద్రుపదఘటోత్కచప్రముఖ యోధ వర్గం బనర్గళభంగిం దఱుమం దత్సైన్యంబులు గూడుకొని కవిసిన దివిజదానవసంపాతసమయసమరం బయ్యె నందుఁ బురందర నందనుండు మన సైనికుల కందఱ కన్నిరూపు లయి యొంద్రవారుణా గ్నేయా ది మహోశరంబులం దెరల్చుచు సురక్షితుం డైన శిఖండిం బురి కొల్పికొని మీ తండ్రి నేయించుచు నతం డుగ్రశక్తి నుపయోగింప నదియునుం ద్రుంచి సూతునిం గేతనంబునుం గూల్చిన. 886

సీ. మనమున భీష్ముఁ డి ట్లని వితర్కించుఁ జాం
డవుల నాయొక్కవింటన కడఁగి
గెలువనే వీరిఁ గృష్ణుండు ప్రాపు గా
కున్న నిం కది యట్టు లుండనిమ్మ

కృష్ణుఁ దోడుగ గొని కీడ్పడి వీరలు
వచ్చినఁ జెప్పితి వధవిధంబు
సమర ముపేక్షించి శాంతిమై నుండెద
నడచిపా చేటికి ననఁగ నెఱిఁగి

తే. చదల సుర లిట్లు మే లిది సమ్మతంబు
మాకు నని ప్రీతిమైఁ జెప్పుమాట లాతఁ
డొక్కరుండును వినియె నేనొకఁడు వింటి
మునిమహానుభావంబున మనుజనాథ. 397

వ. తదవసరంబున సూక్ష్మజలశీకరశిశిరంబగు మారుతంబు మరుత్తటినీ
తనయుమీఁద సుడిసె సురదుందుభులు మ్రోసేఁ గుసుమవర్షంబులు
గురిసె నవియు నన్యగోచరంబు లయ్యె నిట్లు నిశ్చయించియు నమ్మ
హాత్ముం డూరకున్న గెలని కొకభంగియై తోఁచు నని తలంచి. 398

తే. ఒక్కవి ల్లెక్కు పెట్టంగ నుఱక వెస శి
ఖండి పటుమార్గణంబులఁ గడఁగి యేయ
నతఁడు మిసిమింతుఁడును గామి కల్ల నవ్వి
పఱపెఁ దనయమ్ము లతనిపై ఫల్గునుండు. 399

వ. శాంతనవుండును సముల్లాసంబున నేసిన. 400

క. నరుఁడు దనమీఁదఁ దొరఁగెడు
శరములు వారించి యతని చాపం బధిక
త్వరితగతిఁ ద్రుంచి యతిని
స్థిరనారాచంబు దనువు సొర నేయుటయున్. 401

వ. తమకుం దమయోధవరులకును వారింపం జేరం జెనయం గొలఁది
కాక వెల్లివిరిసిన శరనిధిభంగిం బొంగినవివ్వచ్చు వెఱఁగుపడి చూచుచుం
దమ్ము విడువక కెలంకుల నున్న నీకొడుకులం గలయం గనుగొని మీ
తండ్రి రారాజుతో నిట్లనియె. 402

మ. అని దేవాసురకోటి కైనను నళక్యం బిమ్మహావీరు మా
ర్కొన్న వీఁ డల్గిన మర్త్యు లేయెదు రుదారుం డైన యీక్రీడి ద
క్కిన నిప్పాండవసైన్య మింతయును బ్రమ్గింపంగ వేఁ జాలుదున్
వినుఁ సత్యం బిది వీనివిఁటి కెదురున్ వి ల్లెత్తలేఁ డెవ్వఁడున్. 403

క. అనునెడ శిఖండిచాపము
వెనుకం దనవిల్లు నిల్పి వెస నాతం డే
సినభంగిగ నరుఁ డేసెను
జననాయక దొడ్డనారసంబుల భీష్మున్. 404

వ. అప్పుడు దేవవ్రతుండు దుశ్శాసను నాలోకించి. 405

సీ. అశనికల్పము లివి యర్జును బాణముల్
గాని శిఖండివి గావు సుమ్ము
కర్కటిగర్భంబు కరణి గాత్రము వ్రచ్చె
నిట్టివి వీనికి నెందుఁ గలవు
బ్రహ్మదండంబులపాటి యై మర్మంబు
లిటు నోనాఁటునే యితనిచేత
జముదూత లట్ల ప్రాణముల వెలార్వంగ
నీద్రుపదాత్మజుఁ డెన్నఁ డేసె

ఆ. దృఢవిముక్తములును దీప్తాకృతులు లక్ష్య
శుద్ధిమంతములును సుశిశితములు
సైనవారసంబు లతనివి గాక యీ
తనివి యగునె యెవ్విధమునఁ జూడ. 406

క. అనుచుఁ బటుశక్తి నప్పా
ర్థుని వైచిన నది యతండు తునుమాడుచు శాం
తనవుఁడు వాలుఁ బలకయుఁ
గొని యరదము డిగ్గిఁ జూచుకొలఁదిం బెలుచన్. 407

తే. ఏసి యారెంటిఁ దునియలు చేసి యెలుఁగు
సూపి యే నుండ వెఱపేల నాపగాత
నూజుఁ బొదువుఁడు మీ రని యోజఁ జెప్పె
శక్రతనయుండు తనయోధజనుల కెల్ల. 408

వ. అప్పలుకు లాకర్ణించి. 409

క. ఏయుఁడు పొడువుం డడ వుఁడు
వ్రేయుఁ డనుచు వారు జాహ్నవీతనయుఁ గడున్
డాయుడు మనసై నికులుం
గో యని తలపడ్డఁ బోరు ఘోరం బయ్యెన్. 410

వ. అప్పుడు. 411

తే. ఏసి గాండీవి కురుసేన నెగువ నతని
వారు వెఱువక భీష్మునిఁ జేరి యొడల
వ్రేలెఁ డెడ లేనియట్లుగ వివిధభంగి
నిష్ఠురాస్త్రశస్త్రంబుల నినిచి రధిప. 412

భీష్ముఁడు శరతల్పగతుఁ డగుట

వ. అంత నంశుమంతుండు శాంతుం డగుచు వచ్చె నట్టియెడం గదిసి కవ్వడి గాంగేయు వ్రైఁ గ్రూరనారాచనికరంబులు నిగిడించి పడం ద్రోచిన. 413

క. తూర్పుతల గాఁగ నీసుతు
లేర్పడఁ గనుఁగొనుచు నుండ నిల కంపింపన్
దర్పోజ్జ్వలుఁ డా భీష్ముఁ డ
హర్పతి యస్తాద్రి చేరునట్లుగఁ బడియెన్. 414

తే. తనుపు ధరఁ బొందక ండఁగఁ దల్పభంగి
శరము లూతయై పొలుపారె నరవరేణ్య
యట్లు శరతల్పగతుఁ డగు నమ్మహాను
భావు దేవవ్రతుని దేహభావ మొందె. 415

చ. అనిమిషు లప్పుడూ చి మృతుఁ డయ్యెడు నక్కట దక్షిణాయనం
బునఁ గృతపుణ్యుఁ డంచు వగఁ బొందిన భీష్ముఁ డెఱింగి వారి కి
ట్లను సురలార కాలగతి నాత్మఁ దలంచియ కాదె మేనిలో
నునిచినవాఁడఁ బ్రాణముల నుమ్మలికింపకుఁ డించుకేనియున్. 416

వ. సత్యవతీవివాహం బొనర్చుటకు మాతండ్రి మెచ్చి యవధ్యత్వంబును స్వచ్ఛందమరణంబును నిచ్చినవాఁడు కావునఁ దద్వరప్రభావంబున

నావధంబున కే నొడంబడక కానేర దయ్యె బ్రాణంబులు నావళంబ
యనిన విని వారలు సంతోషించి రాసమయంబున భాగీరథిపనుపునం
గొందఱు మునివరులు హంసరూపంబుల నమ్మహాత్మునకు దక్షిణా
యనం బెఱింగింపం జనుదెంచి యతండు తెలిసియునికి నతనిచేత
నెఱింగి ప్రియం బంది యేగి రట్టియెడ దుర్యోధనుండు పుచ్చిన
దుశ్శాసనుండు కుంభసంభవుపాలికిం బోయి భీష్మునపాటు చెప్పిన
నతండు మూర్ఛిల్లి యొక్కింత తేఱి దీనాననుండగుచు నమ్మహీనాథు
కడకుం జనియె నయ్యవసరంబున. 417

సీ. పాండవేయులు మాత్స్యపాంచాలయాదవ
సహితంబుగా సంతసమునఁ బొదలి
రాదెప బొబ్బలు నార్పులు బహుతూర్య
కోటియుఁ జెలఁగె నీకొడుకుగమియు
నీదిక్కుదొరలును నెలుగెత్తి యేడ్వంగ
నంబరచరుల హాహారవంబు
లులియంగ రోదసి గలయంతవట్టును
ఘనశబ్దమయ మయ్యె మనుజనాథ

తే. కాలు సే యాచ్ఛటలు లేక కన్నుఁగవల
నశ్రు లొలుకంగఁ జిత్తంబు లడఁల ఁబాండు
సూనుతతిఁ జూచుచుండిరి కాని యించు
కయును గడఁగరు మనవారు కయ్యమునకు. 418

వ. తదవసరంబున నంబరమణి యపరరత్నాకరంబు సొచ్చె ననిన విని
ధృతరాష్ట్రుండు సంజయున కిట్లనియె. 419

క. నాయుల్ల మరయ నినుమో
ఱాయో కా కిట్లు రూపఱుక విన నోర్చెన్
సాయకసముదయఖరభవ
దీయవచనచయము గవియుదేరం దిరమై. 420

వ. ఇంక నేమేనియుం జెప్పఁ గొఱంతకలదే యనుటయు నానూతనంద
నుండిట్లను నప్పుడు కౌరవులుం దారును దమవారును మైమఱువు
లూడ్చి యాయుధంబులు పెట్టి గాంగేయుకడకుం బోయిరి కొంతే
యులు నట బంధుమిత్రసహితు లయి యచటికిం జనిరి ధనంజయుం

డొక్కరుండును ధనుష్పాణి యై యరిగె నిట్లయ్యురుదెఱంగుల వార
లుం దశ్కాలప్రశాంతస్వాంతు లై యన్యోన్యవిషయరోషంబులు
దక్కి తన్నుం బరివేష్టించినం గుఱగురుం డగు నమ్మందాకినీనందనుండు
వారి నభినందించి కొలిపించికొని యుండె. 421

తే. తనకుఁ గ్రీఁదల యని భవత్తనయులకు నె
ఱుంగఁ జెప్పిన వారు కడంగి మెత్తఁ
దనము గల తలగడలు దేఁ బనుచుటయును
జూచి చిఱునవ్వుతో సవ్యసాచిఁ బిలిచె. 422

క. పిలుచుటయు నతఁడు బాష్పము
లొలుకఁగ గాండివము వెట్టి యొయ్యెన చనినం
దలగడతూపులు సెజ్జకు
నలవడఁ జెట్టు మని భీష్ముఁ డాతనిఁ బనిచెన్. 423

వ. ఇట్లు పనిచినం జార్థం డట్ల చేయుము నని గాండివంబు వుచ్చికొని
మఱియు ననుజ్ఞ గొని మూఁడువాలమ్ము లభిమంత్రించి పెడతలఁ
దాఁకి యెత్తి పట్టుకొని పుంఖంబులు భూమి మోచి నిలుచునట్లుగా
నేసినం దాత ప్రీతుండై తల్పంబునకుం దగిన యుపధానంబు పెట్టి
తని యతనిం గొనియాడి సకలపౌత్రులను ధాత్రీపతులను
నవలోకించి. 424

క. రవిఁ గొల్చి యుత్తరాయణ
మవునంతకు నంపపాన్పునం దిట్లు మహో
త్సవలీల నిలుతు నా కీ
దివసంబులఁ జేయవలయుఁ దృఢరతి తగన్. 425

క. అలయ కరయ నోపినవా
రలు గ్రక్కునఁ బరిఘతోడిప్రాకారం బి
ట్టలముగఁ గావింపుఁ డనుడుఁ
దలకొని నీసుతులుఁ గాండుతనయులు భక్తిన్. 426

వ. అత్తెఱం గాచరింపనుం దాత్పర్యంబున రక్షింపనుం దమతమయందుఁ
దగిన వారల నియోగించి రంతఁ జికిత్సకులు వచ్చి శల్యచికిత్స చేసెద
మని కొడంగిన గాంగేయుండు వారించి నారికభిమతార్థంబు లొసంగి

వీడుకొల్పె గీతవాద్యనృత్తప్రవీణంబు లగు పాత్రంబు లమ్మహాత్మునకు
వినోదంబు సలుపుచుండె నట్టియెడ నా దేవవ్రతుండు నీళ్లు ద్రావ
నడిగినం దనుపారునీ రనేకులు కొనివచ్చిన నతండు. 427

తే. వినుఁడు శరతల్పగతుఁడ నై యునికిఁ జేసి
యన్యసలిలంబు సేవింప ననుచితంబు
నాకుఁ దేజోమయాస్త్రవిన్యాసవిధిప
ముత్థితం బైన భూజల మొకఁడు దక్క. 428

వ. అనుటయుఁ గౌరవులఁను వెఱఁగుపడి యున్నం గవ్వడిం గనుంగొని
గాంగేయుండు. 429

క. శరవేదన సర్వాంగము
నెరియఁగ నా కిపుడు పెపవు లెండెడుఁ దృష్ణా
భర ముడుపఁ దగిన నీళులు
వెరవునఁ దే నేర్తు వివ వే తె మ్మనఘా. 430

వ. అనిన నట్లకాక యని యతం డతనికిం బ్రదక్షిణంబు చేసి తేజోమయం
బయిన మార్గణంబు పర్జన్యమంత్రాభిమంత్రితంబుఁ గావించి మహీత
లంబు గాఁడ సేసిన భాసురచ్ఛాయం బగు తోయఁబు ధారారూపంబున
దివ్యగంధరసో పేతం బయి యెగసిన. 431

ఆ. కౌరవులు ప్రకంపగాఢవిస్మయు లై రి
పాండుసుతులు వారిబలము నుబ్బి
యార్చి సంకు లొత్తి రాజలంబుల నమ్మి
వాత్మ్మఁ దృప్తుఁజేసె నర్జునుండు. 432

వ. ఇట్లు తృప్తిఁ బొంది మందాకినీనందనుండు పురందరనందనున
కి ట్లనియె. 433

ఉ. నారదుచేత నిన్ను మునినాథుఁ గాఁగ నెఱింగి యుండుదున్
శౌరియు నీవుఁ గూడిన నసాధ్యము లెవ్వియు లేవు దర్పదు
ర్వారుఁడ వైన నీవలనివై రము కీడని చెప్పఁ జెప్ప నీ
కౌరవరాజు మానఁడు తెగం జెడుఁ గా కిట మీఁద భీముచేన్. 434

వ. అని పలికి దీనమానసుం డగు చున్న భవత్సూనుతో నిట్లనియె. 435

మ. నరుఁ డత్యద్భుతవిక్రముం డతని కా నారాయణుం డాప్తుఁ డె
వ్వరికిన్ వీరి జయింపరాదు సమరావష్టంభముం దక్క ధ

ర్మరతుం డైన యజాతశత్రునకు నింద్రప్రస్థ మి మ్మర్ధ్రా
జర్యమం బొందుము మీరు కొంద అయినం జాకున్న నీ కొప్పదే. 486

వ. అని పలికి యూరకుండినం గౌరవపాండవులును మాఱు పలుకక
యతనికి నమస్కరించి నిజనివాసంబులకుం జని రట్లు చనునెడ
గోవిందుండు కౌంతేయాగ్రజుం గనుంగొని 487

క సురలకు నజయ్యుఁ డగునీ
సురసరిదాత్మజుని గెలువఁ జొప్పడునే యె
వ్వరి కైన నద్భుతావహా
పరికరు లగుమీకుఁ దక్కఁ బౌరవముఖ్యా. 488

క. అనుటయు నతఁ డిట్లను నే
మనఁగా నొకమానిసులమె యప్రతిహతవీ
రుని నిన్నుఁ బడసి యింతటి
పనులకుఁ జాలితిమి గాక భక్తాధీనా. 489

కర్ణుఁడు భీష్మునియొద్దకుఁ బోయి వినతుం డగుట

వ. అని యిట్లయ్యిరువురు నొండొరులం బ్రశంసించుచు నఖిలజనపరివృతు
లై శిబిరంబుఁ గదిగిరి తదనంతరంబ కర్ణుండు గాంగేయుకడకుం
బోయి భక్తివినయంబులు తోఁపం బాదప్రణామం బాచరించి. 440

ఆ. అలుక తక్కి నన్ను నధికవాత్సల్యశీ
తలము కాఁగఁ జూచి తగినమాట
లాడవే మహాత్మ యనుటయు నాతండు
గారవమున నతనిఁ జేరఁ బిలిచి. 441

వ. ఒక్క కరంబు మలంచి కౌఁగిలించుకొని యచ్చట నున్న రథికాది
జనంబుల నవులం బోవం బనిచి యతనితో ని ట్లనియె. 442

క. నీ దెసఁ గోపింతునె కుల
భేదముగాఁ బలుకుటయును బిడ్డల జెఱుపం
గా దని కినియుదు లే దన
రా దలఁతును నిన్ను నిష్ఠురంపుఁ బలుకులన్. 443

వ. అది శిక్ష గాని రోషంబు గా దట్లుం గాక. 444

క. నీయుదయము దైవికగ
ర్మాయత్తము నీకు మర్త్య లసదృశులు కౌం
తేయుఁడవు కాని విను రా
ధేయుండవు కావు నీవు ధీరవిచారా. 445

వ. ఇది కృష్ణద్వైపాయనుండు నాకు నేకాంతంబున నెఱింగించె నేనును భవదీయ తేజోవిశేషంబులనను గనుంగొనియుండుదుఁ బాండు తనయుండ వగుటంజేసి నీయెడ వాత్సల్యంబ కాని మాత్సర్యంబు లే దొక్కటి చెప్పెద విను మేను గురుపాండవులవైరంబుడిపి పుచ్చితి నప్పాండవేయు లజయ్యు లప్రమేయుం డగు కృష్ణుండు వారికి విధేయుండు కావున వారలతోడివిరోధం బొప్పదు నీవును నొండుదలంపు దక్కి యక్కౌంతేయులం గలిసి యుండు మనినఁ గర్ణుం డతని కిట్లనియె 446

క. కౌంతేయుండ నగుదు నిది
యంతయుఁ దొల్లియును వింటి నార్యులచే ని
ట్లింతయు నెఱిఁగినఁ గుంతీ
సంతానము తోడిపొత్తు చనునే నాకున్. 447

ఉ. వారు మహాబలుల్ హరియు వారికిఁ బ్రాపు కలండు వారలన్
బోర జయింపరామియును బుద్ధి నెఱుంగుదు నైనఁ గౌరవ
ష్కారమణుండు చేయు తగుమన్నన లెల్లఁ దలంచి చూచినన్
భూరివివేక యే విడిచి పోవుట ధర్మమె వీరకర్మమే. 448

వ. అదియునుం గాక. 449

ఉ. మాటలు చెక్కు లాడి యనుమానము లేక సభం గడంగి ప
ల్మాటుఁ బరాభవించితిఁ జలంబునఁ బాండవకోటి కెప్పుడుం
జేటు దలంచి యేబలువు చేసితి వైరము నాకు నింక నీ
వీటికి వారివీటికిని వెక్కస మయ్యెడు కయ్య మొప్పగున్. 450

శా. దైదాధీవము సర్వమున్ మనమతిం దప్పింపఁగా వచ్చునే
నీ వింకన్ ననుఁ నొండు పల్కక పరానీకంబువైఁబంపు మ
త్సేవాధర్మము నిర్వహించెద బలోత్సేకంబు లోకంబునం
భావింపఁ విహరించెదన్ మురరిపుం బార్థుం దలంకించెదన్. 451

చ. అన విని భీష్ముఁ డిట్టు లను నంతకుఁ జాలు నెఱుంగనే సుయో
ధనునకు నెప్డు నీదఁ భుజదర్పము కాదె నహాయ మెద్ది యా
తనికిఁ బ్రియంబు దానిన యుదాత్తమతిం దగ నాచరింపు నీ
మనమున సంతసిల్లు మనుమానము దక్కు మనుజ్ఞ యిచ్చితిన్. 452

వ. అని తెలి వొంది పలికిన దేవవ్రతుబంధుభావంబునకుం బరమానందంబు
నొంది రాధేయుండును నిజనివాసంబునకుం జనియె నని సంజయుండు
ధృతరాష్ట్రునకుం జెప్పె నని జనమేజయునకు వైశంపాయనుండు
సెప్పుటయు. 453

ఉ. మర్దితతాపసంకలనమంజులనామ దురంతదుర్దశా
కర్దమలేపనిర్హరణకారికృపామృతపూరకర్మసం
మర్దనిరాసకర్మఠ సమత్వపరిస్ఫుటరూపభావనా
నిర్దళితారివర్గమహనీయ మవోరమణీయవైభవా. 454

క. భసితపరాగవేలా
లసితశ్రీవత్సలలితలాంఛనపించ
ప్రసృమరరుచిశబలోరగ
విస్ఫురదీధితికలాపవేష్టిత మౌళీ. 455

మాలిని. కరణరహితవృత్తీ గ్రాహ్యభక్తిప్రవృత్తీ
కరణగమనలీలా గాఢకారుణ్యశీలా
స్మరణశుభదమూర్తీ మధ్యరశ్మిప్రవర్తీ
చరణవినమదింద్రా సంతతానందసాంద్రా. 456

గద్యము. ఇది శ్రీమదుభయకవిమిత్ర కొమ్మనామాత్యపుత్ర
బుధారాధనవిరాజి తిక్కనసోమయాజిప్రణీతం బయిన
శ్రీమహాభారతంబున భీష్మపర్వంబునందు
సర్వంబును తృతీయాశ్వాసము.

శ్రీమదాంధ్రమహాభారతమునందలి భీష్మపర్వము సమాప్తము

202

Check List

Book Number	KnlSRolB215	Date	22-8-2022
Front Cover	yes	Back Cover	yes
Blank Pages	CI, VIII, 201		
Missing Pages	NIL		
Prepared By	Shameera	Cutting By	Shameera
Scanned By	P. Bagathi	Pages	257